సంపుటము VIII
నెం. 5

24 డిసెంబరు, 1993,
శుక్రవారము,
(శక సం. 1915,
పుష్య - 3).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ నెం.

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. .. 409

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - సమాధానములు. .. 432

సభా కార్యక్రమము. .. 447

రూలు-258 (ఎ) క్రింద స్త్రీ, శిశు సంక్షేమ సమితి నియామకం: ఆంధ్రప్రదేశ్ విధానసభ కార్యవిధాన కార్యక్రమ నిర్వహణ నియమావళి ననుసరించి రూలు-258(ఎ) క్రింద స్త్రీల మరియు శిశుసంక్షేమ సమితి నియామకం గురించి. .. 457

అనధికార తీర్మానము: 459

"చేనేత పనివారలు, వడ్రంగులు, కల్లుగీత కార్మికులు, చర్మకారులు, కుంభకారులు, మున్నగునటువంటి చేతివృత్తి పనివారలకు వారి వృత్తులు హామీగా పాసు

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1993.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ డి. శ్రీపాదరావు
ఉప సభాపతి	:	
అధ్యక్షుల పేరిన పట్టిక	:	డాక్టర్ బి. వెంకయ్య
	:	శ్రీ బి. వేద వ్యాస్
	:	శ్రీమతి మేరీ రవీంద్రనాథ్
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ మహమ్మద్ రజన్ అలీ
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎ. పద్మనాభన్
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎ. సత్యనారాయణ మూర్తి
	:	శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఎన్. స్వామిదాస్
	:	శ్రీ ఎం. శ్రీరామమూర్తి
	:	శ్రీ టి. సుబ్బారావు
	:	శ్రీ పైడి. మణిభూషణాచారి
	:	కుమారి ఓ. ఇందిరాదేవి
	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
	:	శ్రీ సి. విద్యాసాగర్
	:	శ్రీ టి.వి. శర్మ
	:	శ్రీ ఎమ్. పైడి. కేశవరావు
	:	శ్రీ కె. తులాజానంద్ సింగ్
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ

పుస్తకములద్వారా వడ్డీలేని రుణాలను, ఆవృత పరపతి హక్కును సమకూర్చుటకు తక్షణం న్యాయపరమైన, పరిపాలనాపరమైన చర్యలను తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి ఈ సభ సిఫారసు చేస్తున్నది."

(ప్రతిపాదించబడినది)

6. సభా కార్యక్రమము. .. 460

7. సభా సమక్షములో ఉంచిన పత్రాలు. .. 472

8. ప్రభుత్వ బిల్లులు:

(1) 1993, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (రెండవ సవరణ) బిల్లు. .. 472

(ప్రవేశపెట్టబడినది)

(2) 1993, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూముల పన్ను నిర్ధారణ (సవరణ) బిల్లు. .. 473

(ప్రవేశపెట్టబడినది).

(3) 1993, ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు (బిల్లు) 1993 స.పు) 7 నెం. ఎం.ఎల్.ఎ. బిల్లు. .. 473

(ఆమోదించబడినది).

(4) 1993, ఆంధ్రప్రదేశ్ భూమిహక్కుల రికార్డు మరియు పట్టాదారుపాసు పుస్తకముల (సవరణ) బిల్లు. .. 508

9. ప్రకటన:

27.12.93న తీసుకొనబోవు బిల్లుల గురించి. .. 546

(సభ ఉదయం 8:30 గంటలకు సమావేశమ్మైనది.)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

Mr. Speaker:- On the request of the Member the question 31(9020) is postponed.

లాల్‌బహదూర్ స్టేడియంలో విషపులకు అద్దెల వసూళ్ళు

32–

*9026–సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర), ఎన్. రాఘవరెడ్డి (నక్కికల్), పి. రామయ్య (నీడుమోలు), డి. రాజగోపాల్ (ఆచంట):– యువజన సంక్షేమం, క్రీడలు, స్వయం ఉపాధికల్పనా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, లాల్‌బహదూర్ స్టేడియంలో అద్దెకిచ్చిన ఆవరణకు గత అనేక సంవత్సరాలనుండి లక్షలాది రూపాయల అద్దెల మొత్తాన్ని వసూలు చేయవలసివున్న విషయం వాస్తవమేనా; అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి;

(ఆ) అద్దెలు వసూలు చేయుటకు యిప్పటివరకు తీసికొన్న చర్య ఏమి?

యువజన సంక్షేమం, క్రీడలు, స్వయం ఉపాధికల్పనా శాఖామంత్రి (శ్రీ డి. ప్రసాదరావు):– (అ) అవునండి 1–4–1993 నాటికి 25 లక్షల, 35 వేల, 733 రూపాయల 70 పైసల మొత్తం వసూలు కాకుండా బకాయిలుగా వుండిపోయింది. వసూళ్ళను మిరుగుపరచడానికి 1–4–1993 లగాయితు ప్రత్యేక కృషి జరపడమయింది. ఇటీవల 1993, నవంబరు చివరివరకు 10 లక్షల, 61 వేల. 359 రూపాయల 35 పైసల మొత్తాన్ని వసూలు చేయడమయింది. 14 లక్షల 74 వేల 374 రూపాయల 35 పైసల మొత్తాన్ని ఇంకా వసూలు చేయవలసి ఉంది. మిగిలిన ఈ మొత్తాన్ని కూడా వసూలు చేయడానికి కృషి జరుగుతున్నది.

*An asterisk before the name indicates confirmation by the Member.

(ఆ) అవునండీ· బకాయిలను వసూలు చేయడానికి నోటీసులను జారీ చేయడమయింది· వసూళ్లు కొనసాగుతున్నాయి· పెద్ద మొత్తంలో బకాయిలను చెల్లించని వారికి సంబంధించిన కొన్ని కేసులలో, ఆంధ్రప్రదేశ్ క్రీడలసంస్థవారు, బకాయిలను వసూలు చేయడానికై సిటీ సివిలుకోర్టులో 3 దావాలకు దాఖలు చేశారు· ఈ దావాల పరిష్కారం పెండింగులో ఉంది·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, యిక్కడ తమకు గమనించవలసింది ఏమిటంటే, పెద్ద మొత్తంలో అంటే, ప్రశ్న యిచ్చిన తరువాత మాత్రమే యీ వసూళ్లు ప్రారంభం చేశారనేది స్పష్టమవుతోంది· 1·4·1993 నుంచి మాత్రమే వసూలు చేస్తున్నారు కాని దానికంటే ముందు ప్రశ్న పంపించాము· యీ బకాయిలు పెరిగిపోవడానికి గల కారణాలు ఏమిటి? దీనికి ఎవరు బాధ్యులు? బాధ్యులైన వారిపై ఏమి చర్య తీసుకున్నారు? దానితో పాటు మిగతా 14 లక్షలు ఎన్ని రోజులలో వసూలు చేయగలుగుతారు?

శ్రీ డి· ప్రసాదరావు:– అధ్యక్షా, యీ మొత్తాన్ని వసూలు చేయడానికి, గత సంవత్సరం నుంచి ఒకసారి పరిశీలిస్తే, ఒక సంవత్సరకాలం నుంచి ప్రయత్నం గట్టిగానే జరుగుతున్నది· యిది, యిప్పటికి కూడా ప్రతి నెల వుండే డిమాండు కాకుండా సుమారు 60 లక్షల 50 వేల రూపాయలు ఏరియర్స్ కూడా కలెక్టు చేసే ప్రయత్నం జరుగుతున్నది· యిది అధికారులతో చర్చించిన తరువాత రెండు సంవత్సరాలలో మూర్తి ఎరియర్స్ని కలెక్టు చేసుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకొంటున్నట్టు సభ్యుల దృష్టికి తెస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– యీ షాపుల్లో వుండేవారు పేదవారు కనుక రెండేళ్లు వసూలు చేస్తారు, నాలుగేళ్లు ఆగుతారు· ఏ ప్రతిపదికమీద యివ్వవలసి వచ్చింది· అసలు వీటిని వేలం వేస్తే ఎక్కువ రావడానికి అవకాశం వున్నది కదా· వేలం అంటే అమ్మడం అని అర్థం కాదు· రెంటు మాత్రమే· అసలు, రెంటు రూపంలో కూడా వున్నవారు అంతా ధనవంతులే కనుక కొల్యూషన్తో అడగకుండా పెట్టారు· రు· 25 లక్షలు వసూలు ప్రశ్న వేసిన తరువాత మీ దృష్టికి వచ్చింది· చిల్లరవారు అయితే అట్లా వుండరు· అందుకని, ఏ ప్రతిపదిక మీద ఎలాటు చేస్తున్నారు అనేది ఒక విషయం· రెండవది, యీ రెండు సంవత్సరాలు ఆగవలసిన అవసరం వుందా· ఎప్పటికప్పుడు రెంటు చెల్లించాల్సింది పోయి, యింతకాలం ఎందుకు ఆగారు? వారిని ఎందుకు తొలగించకూడదు జవాబు చెప్పాలి· వసూలు చేయకపోవడానికి ఎవరు బాధ్యులు, అధికారులా, కమిటీవారు బాధ్యులా?

శ్రీ డి· ప్రసాదరావు:– రెండు స్టేడియంలు కలిసి, ఎన్·బి· స్టేడియంలో 27, ఫుట్బాల్ స్టేడియంలో 14 రూమ్స్ కలిపి చాలా సంవత్సరాల నుండి డిపాజిట్ చెల్లిస్తే ఆ ప్రతిపదిక మీద ఎలాట్ చేయడం జరిగింది· ప్రస్తుతానికి అందులో వుండే, రెండు స్టేడియంలలో ఎక్కడా ఖాళీ వుండే పరిస్థితి లేదు· ఎప్పుడైనా యివి వేకెన్సీస్ ఏర్పడినప్పుడు ప్రొపోజర్ ఏమిటంటే, స్థానికంగా న్యూస్ పేపర్సులో నోటిఫికేషన్ యిచ్చి ఎవరు ఎక్కువ డిపాజిట్ చెల్లిస్తే వారికి యిచ్చే ప్రతిపదిక మీద ఎలాట్చేయడం జరుగుతుంది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఎంత డిపాజిట్ పెట్టారండి?

శ్రీ డి· ప్రసాదరావు:– డిపాజిట్స్ రూపేణా యిప్పటివరకు 27 మరియు 14 షాపులకు మొత్తంమీద 6 లక్షల 45 వేల 850 రూపాయలు డిపాజిట్ చేశారు· చెల్లించిన వారికి మళ్లీ ఇంటరెస్టు చెల్లించే కండిషన్ మాత్రం యిందులో లేదు యిది కాకుండా ప్రతి రూమ్‌కు తీసుకునే రెంటు స్క్వేర్‌ఫీటు ప్రాతిపదిక మీద యిది ఎలాట్ చేయడం జరిగింది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, 6 లక్షల డిపాజిట్ వుంటే, 25 లక్షలు బాకీ వున్నది· అసలుకు వడ్డీ చెల్లించేది లేదని, అసలు యివ్వడమే మహాభాగ్యం అన్నట్లు చెప్పుతున్నారు· మంత్రిగారు 25 లక్షలు బకాయి పడితే ఎందుకు వసూలు చేయకుండా వున్నారు? వారు ఏమైనా డబ్బు లేనివారా అని అడుగుతున్నాను· దానికి సమాధానం లేదు·

శ్రీ డి· ప్రసాదరావు:– ముగ్గురి మీద సిటీ సివిల్ కోర్టులో కేసులు పెట్టారు· ఇతరులు, యిది చూసి స్పందించి కోర్టు ప్రయత్నం చేస్తున్నారు· అధికారులు చేస్తున్న కృషిలో మొత్తం అంతా కలెక్టు అయ్యే అవకాశం వున్నదని సభ్యులకు మనవిచేస్తున్నాను·

శ్రీ పి· రామయ్య:– అవకాశాలున్నాయని చెప్పారు· ఉద్దేశ్యం మాత్రం స్పష్టంగా వున్నది· వారు ధనవంతులు· వీరు అడిగిన దానిలో సగం వసూలు చేయడానికి రెండేళ్లు పడుతుంది· మనం నోటీసు యిచ్చిన తరువాత అడిగేవరకు అది మళ్లీ మూలపడుతుంది· మళ్లీ క్వశ్చన్ వేసేవరకు అట్లాగే వుంటుంది· బాకీలు వసూలు చేయడానికి బాకీలు పడడానికి ఎవరు కారణం? అటువంటి అధికారులు ఎందుకు ఈ చర్యలు తీసుకోలేదు? నిర్లిప్తంగా వున్న అధికారులపై చర్య తీసుకుంటారా?

శ్రీ డి· ప్రసాదరావు:– అధ్యక్షా, యిప్పుడిప్పుడే అన్నిరకాల చర్యలు తీసుకుని బాకీలు అన్నీ కలెక్టు చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది· ఎక్కడైనా నిర్లక్ష్యం పవిస్తే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము·

CLEARANCE OF TOURIST SCHEMES BY GOVERNMENT OF INDIA

33–

*8909–Q.–Sarvasri K. R. Suresh Reddy (Balakonda), and Ch. Jayarambabu (Guntur-2):– Will the Minister for Tourism and Culture be pleased to state:

(a) whether it is a fact that the Government of India have cleared many Tourism Schemes relating to our State; and

(b) if so, the number of schemes cleared together with their location and the quantum of funds earmarked to implement them?

Minister for Tourism and Culture (Dr.J. Geeta Reddy):- (a) Yes sir.

(b) A statement showing the details of the schemes cleared by the Government of India is placed on the table of House.

Statement showing the details of schemes sanctioned by Government of India.

(Rs. in lakhs)

S.No.	Name of the Scheme	Govt. of India	
		Sanction.	Released
1.	2.	3.	4.
1.	Yatrinivas, Hyderabad	26.29	25.29
2.	Additional Accommodation at Ramappa, Warangal Dist.	20.81	20.81
3.	Additional Accommodation at Pakhal, Warangal Dist.	2.33	2.33
4.	Boats at Hussainsagar, Hyderabad.	5.30	4.75
5.	Cafetaria at Nagarjunasagar	23.70	23.00
6.	Cottages at Rishikonda, Visakhapatnam	20.80	20.80
7.	Wayside amenities at Hindupur, Anantapur Dist.	16.08	16.08
8.	Restaurant at Tank Bund, Hyderabad.	4.25	4.00
9.	Sound & Light Show at Golconda Fort, Hyderabad.	49.40	48.40
10.	Illumination of Borra Caves, Visakhapatnam District.	4.50	4.00
11.	Kuchipudi Festival, Krishna Dist.	4.50	4.50
12.	International Pearls & Bangles Festival, Hyderabad.	1.94	1.90
13.	Marketing and Publicity.	4.00	4.00
14.	Water Sports at Rishikonda, Visakhapatnam.	10.74	9.65
15.	Water Sports at Bhavanipuram, Vijayawada.	7.80	7.02
16.	Water Sports at Nagarjunasagar	4.74	4.28
17.	Wayside amenities at Palamaneru, Chittoor Dist.	17.18	6.00
18.	Cottage Complex at Pulicat, Nellore Dist.	13.48	6.00

(Rs. in lakhs)

1.	2.	3.	4.
19.	Snack Bar at Kondapally, Krishna Dist.	4.40	2.00
20.	Cottage & Restaurant at Shamirpet, R.R. District.	16.59	8.00
21.	Tourist Lodge at Kallur, Khammam Dist.	9.48	5.00
22.	Water Sports at Shamirpet, RR Dist.	9.09	4.50
23.	Film on Tourism	1.40	0.70
24.	Golconda Festival	2.75	2.00
25.	Trekking Equipment at Araku, Visakhapatnam Dist.	2.35	1.18
26.	Camping Tents & Trekking Equipment at Tirupati	2.658	2.00
27.	Camping sites at Horsley Hills	3.00	1.50
28.	Tourist Lodge at Talakona, Chittoor Dist.	9.48	5.00
29.	Tourist Lodge at Annavaram, East Godavari Dist.	8.43	4.00
30.	Wayside amenities at Suryapet, Nalgonda Dist.	13.79	5.00
31.	Tourist Complex at Zarasangam, Medak Dist.	9.57	4.00
32.	Tourist Lodge at Penukonda, Anantapur Dist.	9.48	5.00
33.	Tourist Lodge at Pembarthi, Warangal Dist.	9.45	5.00
34.	Tourist Lodge at Vinukonda, Guntur Dist.	8.28	4.00
35.	Tourist Lodge at Tuppilipalem, Nellore Dist.	7.60	4.00
36.	Wayside amenities at Beechpally, Mahaboobnagar Dist.	13.90	10.00
37.	Cottage & Restaurant at Bhavani Island, Vijayawada.	17.50	8.00
38.	Tourist Bunglow at Anupu, Nagarjunasagar.	8.50	4.00
39.	Floatel at Hussainsagar, Hyderabad.	28.50	10.00
	Grand Total:	434.038	307.69

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, హైదరాబాదు సిటీలో, భాగ్యనగరానికి ఒక చరిత్రాత్మకమైన కట్టడము గోల్కొండ కోట వున్నది· ఆ కోట యిప్పుడు భూఆక్రమణలో వుండి, చాలావరకు ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ రోజురోజుకు పెరిగిపోతున్నాయి· దీని విషయంలో గత 10 సంవత్సరాల నుంచి ప్రభుత్వదృష్టికి కేంద్ర ప్రభుత్వదృష్టికి చాలాసార్లు తెచ్చినప్పటికి – ఎన్నోకోట్లు ఖర్చుచేస్తున్నారు: పర్యాటకశాఖవారు దాని వరించి· ఆ ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ రాకుండా, ఆ భూములను కాపాడడానికి–చరిత్రాత్మక కట్టడాలు, పురాతన కట్టడాలను కాపాడడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా అని అడుగుతున్నాను· తీసుకుంటే ఏరకంగా తీసుకున్నారని మీద్వారా అడుగుతున్నాను·

డా· జె· గీతారెడ్డి:– సార్, అసలు యీ క్వశ్చన్‌కు సంబంధం లేదు· Please put separate question. Clearance of this encroachment is not with the department of Tourism.

శ్రీ జి· నాగిరెడ్డి (ధర్మవరం):– అనంతపురం జిల్లాలో కదిరి ప్రాంతంలో నాటిబెల్లు దగ్గర వందల సంవత్సరాల చరిత్ర కలిగిన మరిచెట్టు దాదాపు 10 ఎకరాల ఏర్పాటులో వున్నది· ఈ మరిచెట్టు ప్రాంతం నేచురల్‌గా టూరిస్ట్ సెంటర్· ఇది ప్రశ్నకు సంబంధం లేకపోయినా అడుగుతున్నాను· దీనిని టూరిస్ట్ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏమయినా ప్రయత్నిస్తుందా?

డాక్టర్ జె· గీతారెడ్డి:– నేను ఎప్పుడూ నా స్టేట్‌మెంట్ ఇచ్చేప్పుడు చెబుతూ వుంటాను· Andhra Pradesh has exploring tourist potential. 5 దగ్గరే కాదు· ప్రతి డిస్ట్రిక్ట్‌లో, ప్రతి గ్రామంలో కూడా టూరిస్ట్ కేంద్రం వుంది· మీరు చెప్పిన పాటును కూడా టూరిస్ట్ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పగలుగుతున్నాను·

శ్రీ జి· నాగిరెడ్డి:– ఇది ఆసియాలోనే పెద్ద మర్రిచెట్టు· దీనికి తర తరాల చరిత్ర వున్నది· దీనిని ప్రత్యేకంగా మంత్రిగారు ఒకసారి సందర్శించి, దీని విలువ తెలుసుకుని దీని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను·

డాక్టర్ జె· గీతారెడ్డి:– మీ సజషన్స్‌కు కృతజ్ఞతలు· నేను తప్పకుండా ప్రయత్నం చేస్తాను·

శ్రీ జి· శ్యామసుందర శివాజి (సోంపేట):– అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ప్లేస్ చేసిన రిపోర్ట్‌లో నెంబర్ 6 మాస్టర్ అందులో విశాఖపట్టణంలో రుషికొండలోని కాటేజెస్ నిర్మాణానికి రు· 20 లక్షల 80 వేలు రిలీజ్ చేసినట్లు, ఖర్చు చేసినట్లు చూపించారు· వాస్తవానికి సంవత్సరం పైబడి ఈ రుషికొండ కాటేజెస్ పూర్తి అయ్యాయి· అయితే మాకు తెలిసిన బోగట్టా ప్రకారం పర్యావరణశాఖ వారిద్వారా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు అభ్యంతరం పెట్టినందువలన అది ప్రారంభోత్సవంకు పూర్తిగాకుండా వున్నట్లు తెలుస్తున్నది· ఇది ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

డాక్టర్ జె· గీతారెడ్డి:– హూర్తి అయి ఒక సంవత్సరం అయింది· అయిపోయిన వాటి సంగతి అడుగుతున్నారు· క్లియరెన్స్ ముందు రాకుండా వున్నమాట వాస్తవమే· ఆ ప్రాబ్లం ఇప్పుడు లేదు· లీజుకు యివ్వడానికి సర్మెన పార్టీ దొరకలేదు· గవర్నమెంట్ రన్ చేయాలంటే ఆర్థికపరమైన అడ్డంకులు వున్నాయి· We renovate it shortly and the Government it self will start running it.

మిస్టర్ స్పీకర్:– ప్రారంభోత్సవం ఎప్పుడు చేస్తారని అడుగుతున్నారు· ఇక్కడ ఆర్థికపరమైన అడ్డంకులు కాదు·

డాక్టర్ జె· గీతారెడ్డి:– దానికి ఇంకా కొంచెము రినోవేషన్ అవసరం వున్నది·

శ్రీ డి· శివరామరాజు (అత్తిలి):– అధ్యక్షా, విశాఖపట్టణం డిస్ట్రిక్ట్ బొర్రా కేవ్స్‌కు రు· 4·50 లక్షలు శాంక్షన్ చేసినట్లు రిలీజ్ రు· 4 లక్షలు చేసినట్లు వున్నది· మేము ఆ బొర్రా కేవ్స్‌కు రెండు, మూడు సార్లు వెళ్ళాము· కనీసం ఒక టాయ్‌లెట్ కూడా ఏర్పాటు చేయలేదు· అక్కడ ఖర్చుపెట్టారని అన్నారు· కాన ఖర్చు పెట్టినట్లు అక్కడ కనిపించడం లేదు·

డాక్టర్ జె· గీతారెడ్డి:– నాకు ఆశ్చర్యంగా వున్నది· ఎంతో పెద్ద పబ్లిసిటీతో మేము మ్మెసూరుల్యాంప్స్‌వారి చేత రు· 10 లక్షలు ఖర్చుపెట్టి యిల్యుమనేషన్ ఆఫ్ బొర్రా కేవ్స్ అని చేయడం జరిగింది అలాంటి పొగ్రామ్‌కు సురభి నేషనల్ కవరేజ్ కూడా రాబోతున్నది· ఇప్పుడు వెళ్ళి చూడండి·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, పర్యాటక సాంస్కృతిక శాఖామంత్రిగారు చాలా ఉత్సాహం, పట్టుదల ఉన్నవారు· పెద్దగా డాక్టర్ కూడా· మేము అడిగిన ప్రశ్నలకు వారు ఆవేశం తెచ్చుకోవద్దు· మనరాష్ట్రంలో అనేక జిల్లాల్లో అనేకచోట్ల ఇతర దేశస్థులను ఆకర్షించే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి అవకాశాలు ఉండి కూడా మనం చేయడం లేదనేది నా భావన· ఇప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఉన్నది· దానికి ఫండ్స్ ఎంత కేటాయించింది, ప్రభుత్వం ఎంత ఇచ్చిందనేది చెప్పారే తప్ప దాని అభివృద్ధికోసం మనం తీసుకున్న చర్యలు ఏమిటి? మొన్నటివరకు ఆ మ్యూజియం దగ్గరకు వెళ్ళడానికి పడవ కూడా లేదు· అలాంటి పరిస్థితి వున్నది· ఖమ్మం జిల్లాలో తీర్థాలు అనేకోట సంగమేశ్వర దేవాలయం వున్నది· నేను, పువ్వాడ నాగేశ్వరరావుగారు అక్కడకు వెళ్ళాము· ఆ దేవాలయానికి గ్రామస్థులచేత 70 ఎకరాల భూమిని దానం చేయించి ఉద్యానవనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది· దానిని ఒక పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసే అవకాశం వున్నది· దాని విషయం ఏమయినా ఆలోచిస్తారా? మేము గవర్నమెంట్‌కు లెటర్ కూడా వ్రాస్తాము·

డాక్టర్ జె· గీతారెడ్డి:– నాకు ఆవేశం రాలేదు· నా మాట తీరే అలాగ వుంటుంది·

శ్రీ పి· నాగేశ్వరరావు:–(ఖమ్మం):– నిన్ననే ఆ స్థలానికి వారిని ఆహ్వానించాము·

Dr. J. Geetha Reddy:– I am happy to know that so many Members are interested in tourism suddenly. I am happy that senior Membes like Sri Bodepudi Venkateswara Rao, have asked

mportant questions. వారు చెప్పినట్లు దాని గురించి తప్పకుండా ఆలోచిస్తాము· ండ్ను బట్టి దానిపైన చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను·

Sri K. Vidyadhara Rao (Chintalapudi):- Speaker Sir, the Minister has just said that we have plenty of facilities for developing tourism in Andhra Pradesh, but due to shortage of funds we are not in a position to develop to the maximum. Since there is shortage of funds, will the Government think in terms of privatisation to develop these tourist centres for attracting tourists.

Dr. J. Geeta Reddy:- The Hon'ble Member has put a very valid question. He does realise the position of tourism department. The Hon'ble Chief Minister himself thrown upon the doors to industrialists and other entrepreneurs like V.S.T. etc. while he was participating in the function of illumination of Charminar. We don't actually call it privatisation. The State Government and the Government of India are looking forward to improve the position. Some steps are taken. In the month of July I called for a meeting of the industrialists and the hoteliers in my room. On 1st of November I had meeting with the hoteliers and industrialists and the newspaper people at Delhi in my chambers so that we get more publicity for Andhra Pradesh and more people are interested and there have been project reports submitted by fews of them and they have been gone into by the Government. The 'Surabhi' authorities are going to have programme on the T.V. I have placed details of the scheme cleared by the Government of India.

Sri K.R. Suresh Reddy (Balakonda):- Sir, I was held up in the traffic jam and hence I am late. You should give me an opportunity to speak. The Minister has placed on the Table schemes which have been cleared by the Government of India. What is the criteria for selection of these schemes? There are certain schemes like Pochampad, Srisailam Project which have been pending. Can the Minister enlighten us about those schemes?

Dr. J. Geeta Reddy:- The Government of India has a master plan in which we have to fit in. I will submit the details and the resources that can be put in by the Government, the tourist worthiness of the area. Regarding Sriramsagar Project we are thinking about it and if anything concrete develops, I will keep the Member informed.

హైదరాబాదు నగరములో ట్రాఫిక్ సిగ్నల్స్

34–

*8717–శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– హోంశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు నగరంలోని చార్మినార్ చౌరస్తా, అశోక్‌నగర్ చౌరస్తా, ఇందిరా పార్కు చౌరస్తాలలో మరియు శాసనసభ భవనానికి ఎదురుగాను ట్రాఫిక్ సిగ్నల్స్ లేని కారణంగా ప్రజలు ప్రమాదాలకు గురియగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమి;

(ఇ) పాతనగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుచేయటానికి ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఈ) అయినచో, వాటిని ఏయే కూడలులలో ఏర్పాటు చేస్తారు?

హోంశాఖామంత్రి (శ్రీ ఎ· ధర్మారావు):– (అ) కాదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

(ఇ) ఉందండీ·

(ఈ) (i) మలక్‌పేట రోడ్డులో మెహబూబ్ మాన్షన్ వద్ద·

(ii) జాతీయ రహదారి–7లో బహదూర్‌పురా క్రాస్‌రోడ్డు వద్ద·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అసెంబ్లీ ఎదురుగా ట్రాఫిక్ సిగ్నల్స్ వున్నాయి అన్నారు· కానీ రోజుకు ఎన్నో యాక్సిడెంట్స్ జరుగుతూ ఉన్నాయి· ఇది వాస్తవమైన విషయం· రెండవది ఈ నెల 15వ తారీఖున కమీషనర్ ఆఫ్ పోలీస్ అడ్వయిజరీ కమిటీ ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించడానికి కొన్ని సూచనలు ఇచ్చిన విషయం వాస్తవమా, కాదా? పాత పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ విషయం చెబుతున్నాను· హైదరాబాద్ సిటీలో సగం జనాభా పాత పట్టణంలో వున్నది· క్రొత్త పట్టణంలో వున్నపోలీసు ట్రాఫిక్ సిబ్బంది సంఖ్యలో 40 శాతం మాత్రమే పాత పట్టణానికి ఉపయోగిస్తున్నారు· ఈ వ్యత్యాసం ఎందుకు? పాత పట్టణంలో రోజుకు ఎన్నో యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి· ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు· పాత పట్టణాన్ని అభివృద్ధి పరచడానికి ట్రాఫిక్ సిగ్నల్స్ కానీ, సర్కిల్ కానీ, లేకపోతే ఇంకా ఏమయినా క్రమబద్ధం చేయడానికి తీసుకునే చర్యలు ఏమయినా వున్నాయా? ఈ మధ్య కాలంలో డి·సి·పి· విదేశాలకు పర్యటనకు వెళ్ళి వచ్చినట్లు తెలుస్తున్నది· మరి ఆ డి·సి·పి· విదేశాలలో పర్యటించినందుకు ఇక్కడ ట్రాఫిక్ సిబ్బందిని ఏ రకంగా క్రమబద్ధం చేసి యాక్సిడెంట్స్ గాకుండా ఏ పరిజ్ఞానంతో, ఏ పట్టుబద్ధతతో ముందుకు తీసుకువస్తారు?

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్షా, అసెంబ్లీ ఎదురుగా ట్రాఫిక్ సిగ్నల్స్ లేనందున చాలా యాక్సిడెంట్స్ జరుగుతూ వున్నవి అనేది వాస్తవం కాదు· కంపారిటివ్‌గా చూస్తే అప్పుడప్పుడు ఇక్కడ కూడా జరుగుతూ వుండవచ్చు· సిటీలో జరుగుతున్న యాక్సిడెంట్స్‌తోకంపేర్‌చేసి చూసుకుంటే వారు పాయింట్ అవుట్ చేసిన ఆ సిగ్నల్స్ నాలుగువోట్ల ముఖ్యంగా అసెంబ్లీ ఎదుట జరిగే యాక్సిడెంట్స్ నెగ్లిజబుల్· అయినప్పటికీ అసెంబ్లీ ఎదుట ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది· రెండవది ఇటీవల ట్రాఫిక్ కన్జెషన్ గురించి మీటింగ్ జరిగిన మాట నిజమే· కన్జెషన్ తగ్గించడానికి, యాక్సిడెంట్స్ తగ్గించడానికి కొన్ని

చర్యలు తీసుకోడానికి నిర్ణయించారు· మూడవది పాత పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ వున్నాయి· కానీ వాటిని గురించి శ్రద్ధ తీసుకోవడం లేదు, సెగ్రిగేట్ చేశారని అంటున్నారు· అది వాస్తవం కాదు· పోవే ట్రాఫిక్ వున్నచోట దానికి తగిన వసతి ఉన్నచోట మాత్రమే సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది· పాతపట్టణంలో కూడా చాలాచోట్ల సిగ్నల్స్ వున్నాయి· ఆ వున్నవి గాక ఇప్పుడు అదనంగా రెండుచోట్ల పెట్టబోతున్నాము· ఒకటి మలక్‌పేట రోడ్డులో మెహబూబ్ మెన్షన్ వద్ద, జాతీయ రహదారి–7లో బహదూర్‌పురా క్రాస్ రోడ్డువద్ద· ఇంకా కన్జెషన్ తగ్గించడానికి కూడా కార్పొరేషన్ వారితోను, ట్రాన్స్‌పోర్ట్ వారితోను సంప్రదించి చర్యలు తీసుకోబోతున్నాము· డి·సి·పి·గారు ఈ మధ్య ఫారిన్ వెళ్ళి వచ్చారు· ఏ విధానాల మీద అంటే విధానాలు వున్నాయి· వాటిని గురించి అప్ టు డేట్ మోడరన్ మెథడ్స్‌ను అడాప్ట్ చేసుకోవడం కోసం ఫర్‌దర్ స్టడీస్ ఎప్పటికప్పుడు చేసుకుంటాము· లేటెస్ట్ మెథడ్స్‌తో వీలయినంత వరకు ట్రాఫిక్ కన్జెషన్ తగ్గించుకోడానికి, యాక్సిడెంట్స్ తగ్గించుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఒక్కటే సమాధానం రాలేదు· పాత పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు లేరు·

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్షా, పాత పట్టణంలో ప్రత్యేకంగా సిబ్బంది తక్కువగా వున్నారనే మాట వాస్తవం కాదు· మొత్తంమీద ట్రాఫిక్ సిబ్బందిని పెంచడానికి చర్యలు జరుగుతూ వున్నాయి·

శ్రీ కె·ఆర్· సురేష్‌రెడ్డి:– ట్రాఫిక్ సిగ్నల్స్ పెట్టడంవలన మరోవైపు కన్జెషన్, మరియు యాక్సిడెంట్స్ జరిగే ప్రమాదం వున్నది· ఒక కిలో మీటర్ రేంజ్‌లో రెండు, మూడు చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ వుంటే అవి సరిగ్గా సింక్రనైజ్ కావడం లేదు· ఒక చోట నుంచి ఇంకోచోటికి పోయేసరికి రెడ్ లైట్, మరల ముందుకు పోయేసరికి రెడ్ లైట్ వస్తుంది· Will the Hon'ble Minister look into it and improvise the signals especially within a minimum distance of the Kilometer?

శ్రీ ఎ· ధర్మారావు:– రెండు అంశాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది· అలాంటిది ఏదయినా, ఎక్కడయినా ఉపయోగానికి వ్యతిరేకంగా, తక్కువ ఉపయోగంగా వున్నదా, లేకపోతే వాటివలన అపకారంగా వున్నదా అనేది పర్టిక్యులర్‌గా పాయింట్స్ చూపెడితే వాటి గురించి పరిశీలన చేసి తగిన చర్య తీసుకుంటాము· బాల్‌రెడ్డిగారు చెప్పినది, సురేష్‌రెడ్డిగారు చెప్పిన రెండు అంశాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం చేయడం జరుగుతుంది· తక్కువ లేకుండా ఎక్కువ లేకుండా చూసి నిర్ణయం చేయడం జరుగుతుంది·

శ్రీ కె· సాయిరెడ్డి (హుజూరాబాద్):– అధ్యక్షా, రెడ్ సిగ్నల్స్ ప్రాబ్లమ్ తమరికి లేదు· ఎర్ర బల్బు వున్నా తమరి కారు, డాక్టర్ పి·వి· రంగారావుగారి కారు ఇలా కొందరికి ప్రాబ్లమ్ లేదు· కానీ ఈ ప్రాబ్లమ్ మాలాంటి వారికి వున్నది· మా మీద

కొంచెము సానుభూతి ఉండాలి. ఇప్పుడు సురేష్‌రెడ్డిగారు చెప్పినట్లుగా కొన్ని ముఖ్యమైన స్థలాల్లో గ్రీన్‌ల్నెట్‌కు తక్కువ టైమ్ పెడుతున్నారు టైమ్ ఎక్కువ పెట్టడంతో సాయంగు వెహికల్స్ పోవడంతోటే ఎర్ర లైట్ వస్తున్నది. ఈ విధంగా వుండడం వలన ఇప్పుడు మేము అసెంబ్లీకి రావడానికి 8 గంటలకు బయలుదేరితే 5 నిమిషాలు లేటుగా వచ్చాము. ఇంపార్టెంటు టైమింగ్స్‌లో ఇంపార్టెంట్ ప్లేసెస్‌లో గ్రీన్ సిగ్నల్ ఎక్కువ వుండేటట్లు చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్.– మీరు 9 గంటలకు అసెంబ్లీ పెట్టినా, 12 గంటలకు అసెంబ్లీ పెట్టినా లేటు లేటే. సాయంత్రం 4 గంటలకు అసెంబ్లీ పెట్టినా ఆకలీ అనీ బయటకు వెళ్లిపోతారు. ఈ ప్రశ్న ఎందుకు వేస్తారు.

శ్రీ ఎ. ధర్మారావు.– సభ్యులు చేసిన సూచన ఉపయోగంగా వుంటుందేమో పరిశీలిస్తాము.

రాష్ట్రంలో చవ్వనీటి ప్రాంతపు సర్వే

35–

*8878–సర్వశ్రీ పి. అశోక గజపతిరాజు (విజయనగరం), బి. జనార్ధన్ (చెన్నూరు):– మత్స్యాగారముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములుతెలిపెదరా:

(అ) సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థవారి అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో 'ఆక్వాకల్చర్‌కు 1.5 లక్షల ఎకరాలు చవ్వనీటి ప్రాంతము తగియున్నదని అంచనా వేసిన విషయం వాస్తవమేనా;

(అ) అయినచో, ఆ ప్రాంతాల వివరాలేవి; అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'ఆక్వాకల్చర్'ను అభివృద్ధి చేయుటకు రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

మత్స్యాగారముల శాఖామంత్రి (శ్రీ మల్లాడిస్వామి):– (అ) అవునండీ

1979–80 సంవత్సరంలో జరిపిన సర్వే ప్రకారం, 9 జిల్లాలలో ప్రయివేటు భూములతో పాటు 64 వేల హెక్టార్ల ఉప్పునీటి కయ్యల వనరులు లభ్యంగా వున్నాయి ఉప్పునీటి కయ్యలలో రొయ్యల పెంపకాన్ని అభివృద్ధి చేయడానికి యోగ్యంగా వున్నట్లు కనుగొనడమయింది 1989 సంవత్సరంలో, మొదటిసారిగా 18 మత్స్యకార్ల సహకార సంఘాలు, 187 టెక్నోక్యాట్లు, 35 అభ్యుదయ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు 2361.5 హెక్టార్ల భూమిని కేటాయించడమయింది. కేటాయింపు రెండవదశ క్రింద భూమిని వాస్తవ సర్వేచేసిన తర్వాత కేటాయింపుకు లభ్యంగా ఉన్న భూమి విస్తీర్ణాన్ని నిర్ణయించవలసిందిగా కలెక్టర్లను కోరడమయింది. ఉప్పునీటి కయ్యల భూములను కేటాయిస్తుండడంతోపాటు రాష్ట్రంలో చేపల పెంపకాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తీసుకున్న తగు చర్యలు ఈ విధంగా ఉన్నాయి.

(1) ప్రపంచబ్యాంకు ప్రాజెక్టు క్రింద లబ్దిదారులకు అప్పగించవలసిన 2వేల హెక్టార్లను రొయ్యల పెంపకంకోసం అభివృద్ధిచేయడం·

(2) ఉప్పునీటి కయ్యల అభివృద్ధి ఏజెన్సీల క్రింద సబ్సిడీలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రయివేటు రైతులు ఉప్పునీటి కయ్యలతో చేపల పెంపకాన్ని అభివృద్ధిపరచడం·

(3) షెడ్యూలు కులాల ఆర్థిక సహాయ సంస్థ కార్యక్రమాల క్రింద షెడ్యూలు కులాల లబ్దిదారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీల క్రింద సన్నకారు, పేదరైతులు, చేపల పెంపకాన్ని అభివృద్ధిపరచడం·

Sri P. Ashoka Gajapathi Raju:- My concern is very simple Sir. The Minister has said that 64,000 acres have been identified as far back as 1988-89 as for brackish water in the State, out of which commercially suitable is 17,000 acres in the State. They have, through fishermen cooperatives, technocrats, progressive enterpreneurs, given 2,361 hectares and for the development under the World Bank is 2,000 hectares. This falls far short of the potential. By what time, this Government plan to harness this potential so that the State benefit from the Acquaculture. In all these allotments, a lot of dishonesty has crept in. Has the Minister or the Government received any complaints; if so, what action has been taken on those complaints, the House may be kindly informed.

ముఖ్యమంత్రి (శ్రీ కె· విజయభాస్కరరెడ్డి):- అధ్యక్షా, వారు చెప్పినట్లుగా చాలా కంప్లయింట్స్ వచ్చాయి· ఏదయినా డిలే జరిగిందంటే దీనివల్లనే జరిగింది· సర్వేచేసి ఒక నెలలోగా బీదవారి పొలాలను ఎంతమంది ఆక్రమించుకున్నారు· ఏ విధంగా చేశారన్న రిపోర్టు పంపమని జిల్లా కలెక్టర్లకు చెప్పడం జరిగింది· రిపోర్టు తెప్పించి, త్వరగానే చేస్తాము, కంప్లయింట్స్ రాకుండా, బీద ప్రజలకు ఇచ్చిన తరువాత, పెద్దవారెవరయినా ఉంటే ఇవ్వాలనే ఆలోచన ఉంది· రెండు, మూడు నెలలలో ఫైనలైజ్ అవుతుందనే ఆశ·

శ్రీ ఎం· వెంకటేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారు స్పందించి వెంటనే చెప్పారు కనుక ఎక్కువ చెప్పే పరిస్థితి రాకుండా చేశారు· గ్రహించినందుకు సంతోషం· అప్లికేషన్స్ తీసుకోవడము, చాలామంది వద్ద డబ్బు కట్టించుకోవడం జరిగింది· ఎలాట్‌మెంట్‌లో వారికే ఇస్తారా? ఫ్రెష్ అప్లికేషన్స్ పిలుస్తారా? చాలామంది నాలుగయిదు సంవత్సరాల నుండీ ల్యాండ్ ఎక్స్‌పెక్ట్ చెయ్యకుండా ఉన్నారు· ప్రయివేట్ ల్యాండ్ కొనకుండా అయింది· గవర్నమెంట్ ల్యాండ్ ఎలాట్‌మెంట్ కాలేదు· ప్రభుత్వం త్వరగా యాక్షన్ తీసుకుంటుందా?

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:- త్వరగానే చేస్తాము· ముందే చెప్పాను· పేదల పొలాలు ఆక్రమించి చెయ్యడం , ఇతరులు తీసుకోవడం జరిగింది· బాగా పరిశీలించి న్యాయం

చెయ్యడం జరుగుతుంది· అదనంగా ఉంటే క్రొత్త అప్లికేషన్స్ తీసుకోవచ్చు· ఉన్న వాలాన్ని పంచడానికి వ్హాపవర్ కమిటీ వేస్తాము· దానిద్వారా ప్రభుత్వానికి వస్తుంది· త్వరలో చేస్తాము·

శ్రీ ఎం· మహీధర రెడ్డి: విప్లవాత్మకమైన భూసంస్కరణలను ప్రవేశపెట్టిన ఆంధ్ర ప్రదేశ్‌లో వందలాది ఎకరాలను ఈ విధంగా ధనవంతులకు ఇవ్వడం న్యాయమా? వారిజనులు· గిరిజనులు పేర్ల మీద చాలా ఎకరాల భూమి ధనవంతులు తీసుకున్ని వారి పేరు మీదే ఎస్·సి·, ఎస్·టి కార్పొరేషన్స్ ద్వారా ఆర్థిక సహాయం పొందుతూ, బినామీ పేర్లతో కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేసే వారిపైన తీసుకునే చర్య ఏమిటి?

శ్రీ కె· విజయ భాస్కర రెడ్డి: నేను చెప్పింది అదే· ఈ లోపాలు కొన్ని చోట్ల కనపడినందు వల్లనే····

మిస్టర్ స్పీకర్: సరిచెయ్యడం జరుగుతుంది·

శ్రీ బి· వెంకటేశ్వర రావు: మన రాష్ట్రంలో దాదాపు 9 వేల కిలో మీటర్ల సముద్రతీర ప్రాంతముంది· బ్యాకిష్ వాటర్ల మనకు పెద్దయెత్తున ఆదాయం లభించే రొయ్యల పెంపకంలో కేటాయింపు విషయంలో ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి సమాధానం ఇవ్వడం సంతోషం· కానీ మీ ద్వారా వారి దృష్టికి ఒక విషయం తెస్తున్నాను· ఈ బ్యాకిష్ వాటర్ ఉన్న చోట్ల బెక్నాక్యాట్స్ పేరుతో, సొసైటీల పేరుతో అనేకమంది బినామీ సొసైటీలను ఏర్పాటు చేశారు లేగల్లాంటి పేదలకు అవసరమైన సహాయం అందడం లేదు· అక్కడ గల మత్స్యకారులను వెంటనే గుర్తించి, అక్కడున్న స్థాల అండ మార్పినల ఫార్మర్స్‌కు మాత్రమే దక్కేట్లు చూడాలి· ఆ విధంగా స్వయం ఉపాధి కల్పించి సహాయం చెయ్యాలి· గత రెండు సంవత్సరాలుగా ఆందోళన జరుగుతోంది· ముఖ్యమంత్రిగారినీ కోరుతున్నాను· ఇప్పటికే చాలా అక్రమాలు జరిగాయి· విచారణ చెయ్యాలి· బోగస్ సొసైటీలను రద్దు చేసి అక్కడ గల పల్లెకారులకు, ఈ వృత్తి మీద జీవించే వారికి అవసరమైన ఆర్థిక సహాయం చేసి తోడ్పడుతారా?

శ్రీ కె· విజయభాస్కర రెడ్డి: అయనకూ, నాకూ డిఫరెన్స్ లేదు· దాని వల్లనే ఆలే అయింది· మా లక్ష్యం కూడా ముందు మత్స్యకారులకు ఇచ్చి తరువాత మిగతా వారికి ఆలోచించాలనే· దొంగ సొసైటీలు ఉన్న దానిని క్షుణ్ణంగా మీచారించమని ప్రతి కలెక్టర్‌కు చెప్పడం జరిగింది· నెల లోగా రిపోర్టు ఇవ్వమని వ్యాశాము· మత్స్యకారులకే కాకుండా ఇతరులకు కూడా వచ్చే అవకాశం ఉంది· ముందు మత్స్యకారులకే న్యాయం చేసి ఇతరులకు ఇస్తాము· ఇదే ప్రభుత్వ విధానం·

సిరిపూర్ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలి నియామకం

36–

*8153–శ్రీ పి· పురుషోత్తమరావు(సిరిపూర్):– ఆర్థిక, ఆరోగ్య వైద్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అదిలాబాద్ జిల్లాలోని సిరిపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత 5 సంవత్సరాలనుండి మహిళా వైద్యురాలిని నియమించని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణములేవి? ఆ పదవిని ఎంతకాలంలో భర్తీచేస్తారు?

ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖమంత్రి (శ్రీ కె· రోశయ్య):– (అ) లేదండీ· అది వాస్తవం కాదు· ఇద్దరు లేడీ డాక్టర్లను నియమించడమయింది· కాని, వారు తమ డ్యూటీలో చేరలేదు·

(ఆ) నాలుగు పదవులలో నుంచి ఆదిలాబాదు జిల్లా, నీరీపూరు కమ్యూనిటీ ఆసుపత్రిలో ఒక మహిళా వైద్యాధికారి పదవిని మంజూరు చేయడమయింది· డా·వి· ఉమాదేవిని 1988, జనవరిలో నియమించడమయింది· కాని, ఆమె డ్యూటీలో చేరలేదు· అటు తర్వాత డా· ఇ· వసుమతిని 1990 మార్చిలో నియమించడమయింది· కాని, ఆమె కూడా డ్యూటీలో చేరలేదు· ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తులో లేడీ డాక్టర్లకొరత ఉంది· ఆదిలాబాదు జిల్లా ఆసుపత్రి నుంచి ఒక లేడీ డాక్టరును డిప్యూట్ చేయడానికి పరిషత్తు కమీషనరును ఏర్పాట్లు చేస్తున్నారు·

శ్రీ పి· పురుషోత్తమరావు:– మంత్రిగారు తమ సమాధానంలో లేదు అంటూనే రెండుసార్లు డాక్టర్లను పోస్ట్ చేస్తే జాయిన్ కాలేదు· లేడీ డాక్టర్ల కొరత ఉంది· డెప్యుటేషన్ మీద వేస్తాము అన్నారు· ఇది పాత తాలూకా హెడ్‌క్వార్టర్స్· మారుమూల కాదు· నిజాం గవర్నమెంట్ కాలంలో శాంక్షన్ అయిన హాస్పిటల్ ఇది· 20 వేల జనాభా ఉన్నప్పటికే 5 సంవత్సరాల నుంచీ పోస్ట్ చేస్తున్నా, జాయిన్‌కావడం లేదని సమాధానం చెబితే ప్రజలకు మేమేమి సమాధానం చెప్పుకోవాలి· మారుమూల ప్రాంతం అని రాలేదంటే వీరు· తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో నియమించకపోవడం ఎంతవరకూ సమంజసం? ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? స్పెసిఫిక్‌గా చెప్పాలి·

శ్రీ కె· రోశయ్య:– నేను విషయం దాచలేదు· లేడీ డాక్టర్స్ వెళ్లలేదు అనడం వేరు· పోస్టు చేసినా వెళ్లకపోవడం వేరు· వారు అర్థం చేసుకోవాలి· అనేకసార్లు చెప్పాము· డాక్టర్లను రిక్రూట్ చేస్తున్నాము· వారికి ఇష్టంలేని చోట్లకు వెళ్లడం లేదు· వారెవరి నయితే విల్లింగ్‌గా గల లేడీ డాక్టర్‌ను తీసుకువస్తే అరగంటలో ఆర్డర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను· వారిమీద బాధ్యత పెట్టి, ప్రభుత్వం బాధ్యత వదులుకుంటుందని కాదు· సకల ప్రయత్నాలూ చేస్తున్నాము· ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు ట్రయిబల్ ఏరియాస్‌లో డాక్టర్లు వెళ్లి జాయిన్ కావడం లేదని, ప్రత్యేకమైన క్యాడర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు· రిక్రూట్‌మెంట్ త్వరగా చెయ్యడానికి చాలా చర్యలు తీసుకుంటున్నాము· కానీ దురదృష్టవశాత్తు డాక్టర్స్ ఎ·పి· అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్లి స్టే తెచ్చుకోవడం· వాటి పరిష్కారం వల్ల జాప్యం జరుగుతోంది· వేకెన్సీలలో డాక్టర్లను సెలెక్ట్ చేసి, నియామకం చెయ్యాలనేదే ప్రభుత్వ లక్ష్యం· ఎవరికయితే పోస్టింగ్స్ ఇస్తున్నారో, వారు కనీసం తమ విద్యుక్త ధర్మాన్ని కొంతకాలమయినా నిర్వహించాలనే భావనతో ఉన్నాము· ఈ పోస్టింగ్స్ గురించి మళ్లీ చూస్తాను· 1988, 1990 లలో వేస్తే వెళ్లలేదు· ఇప్పుడు డెప్యూటేషన్ మీద పంపే ప్రయత్నం చేస్తున్నాము·

డా· టి· రాజేశ్వరరావు(పల్నాడుపేట):– మన మంథనిలో కూడా లేడీ డాక్టర్ లేరు· గతంలో ఇదే విషయం చర్చకు వస్తే రోశయ్యగారే ఉన్నారు· ఎవరినయినా చూపిస్తే అరగంటలో వేస్తామన్నారు· క్రొత్త డాక్టర్‌కు ఇస్తారా? సర్వీస్‌లో గలవారికా? చాల్లా తాలూకా, జిల్లా కేంద్రాలలో లేడీ ఆఫీసర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి· ఈ పోస్టులు భర్తీ చెయడానికిగాను ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె· రోశయ్య:– మొదటి ప్రశ్నకు ఎవరినయినా చూపండి అంటే క్వాలిఫైడ్ డాక్టర్ బయట ప్రయివేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నవారు కాదు· సెలెక్టెడ్ లిస్టులో ఉన్నవారు·

మిస్టర్ స్పీకర్:– సెలెక్టెడ్ లిస్టులో కన్‌సెంట్ ఇచ్చిన వారు జాయిన్ కాలేదు· కన్‌సెంట్ ఇచ్చిన లేడీ డాక్టర్స్‌ను ట్రయిబల్ ఏరియాస్‌లో సెలెక్ట్ చేసేదుకు అభ్యంతరం ఉందా?

శ్రీ కె. రోశయ్య.– ప్రభుత్వ లక్ష్యం వేకెన్సీలు ఫిలప్ చెయ్యాలని, సెలెక్షన్‌కు గాను ఒక ప్రొసీజర్ ఉండాలి. ప్రొసీజర్ చెబితే ఆలస్యం అవుతుంది. ఈ ప్రాసెస్‌ను పూర్తి చెయ్యడానికి కావలసిన చర్యలన్నీ తీసుకుంటున్నాము. 1988లో ఒకరు పిటిషన్ వేసి కోర్టుకు వెడితే దానిని స్టే చెయ్యడానికి ప్రయత్నం చేసి స్టే తెస్తే మరొకరు వెళ్లడం, ఈ విధంగా జరిగింది. కోర్టు చిక్కులున్నాయి. రాష్ట్రంలో ఆంధ్ర రీజియన్ క్రింద 260 పోస్టులు, తెలంగాణా క్రింద 185 మొత్తం 445 పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. సంవత్సరానికి పి.జి. కోర్సులలో లీవ్‌మీద వెళ్లే వారివి 150 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మేము ప్రయత్నం చేస్తున్నాము. కోర్టులలో గల కేసులు విత్‌డ్రా లేదా వెకేట్ చేయడానికి ఏదయినా చెయ్యాలనే ప్రయత్నం చేస్తున్నాము.

డా. టి. రాజేశ్వరరావు:– లేడి మెడికల్ ఆఫిసర్స్‌ను రిక్రూట్ చేసే ప్రయత్నం చెస్తారా?

శ్రీ కె. రోశయ్య:– 30 శాతం చొప్పున లేడిస్‌ను రిక్రూట్ చేస్తాము. ఆ పద్ధతిలో వచ్చిన వారిని వెయ్యడానికి వీలుంటుంది.

శ్రీ పి. వెంకటరావు.– రోశయ్యగారు గతంలో కూడా ఇట్లాగే చెప్పారు. సెలెక్షన్ చేసుకునేటప్పుడే చేరేవారికి ఇచ్చేలా ఉండాలి. రూల్స్ ఫ్రేం చేసే దానిలోనే అట్లా ఉండాలి. సంవత్సరాల తరబడి డాక్టర్లు లేకుండా, శాంక్షన్ చేశాం కానీ వారే వెళ్లడం లేదు అంటే ఎట్లా డిపార్ట్‌మెంట్ స్టెడ్‌నుంచి లోపం ఉంది రెక్టిఫై చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. సరిగ్గా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– నియమ నిబంధనలో ఎక్కడా లోపాలు లేవు. చాలా క్లియర్‌గా ఉన్నాయి. డాక్టర్లు సెలెక్షన్ అయిన తరవాత ఎక్కడకు పోస్టింగ్ ఇస్తే అక్కడకు వెళ్లాలని ఉంది. కానీ డాక్టర్స్‌తో మనందరకూ పరిచయాలున్నాయి. టీవర్లయితే మన పిల్లల ద్వారా వస్తారు కానీ డాక్టర్లు నేరుగా నా చెయ్యి, మీ చెయ్యి, వారి చెయ్యి అందరి చేతులూ పట్టుకుని చూస్తారు. ఎటాచ్‌మెంట్ ఉంటుంది. అనేక సందర్భాలలో మన శాసనసభ్యులే ఈయనకు ఈ పోస్టింగ్ ఇచ్చారు. మార్చమనిచెప్పే మాట ఉంది. రూల్స్ తక్కువేమీ లేవు. కొన్ని కోర్టులలో ఆగిపోయాయి. వారి ఆందోళనను అర్థం చేసుకున్నాను. గవర్నమెంట్ సీరియస్‌గా ఆలోచిస్తోంది. సెలెక్షన్ అయిన తరువాత రూరల్ ఏరియాలలో 2 సంవత్సరాలన్నా పని చెయ్యాలి. ఆ తరువాత సౌకర్యాలు ఇస్తామని చెప్పడం కూడా జరిగింది. పరిశీలన చేస్తున్నాము. రూల్స్ ఉన్నాయి.

శ్రీ బి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):– జిల్లా కేంద్రాలలో గల బి.బి. హాస్పిటల్స్‌లో లెప్రసీ హాస్పిటల్స్‌లో డాక్టర్లు లేరు. మందులు లేవు. ఏ సౌకర్యాలు లేవు. వీటి గురించి చర్య తీసుకుంటారా? రోగులను రోగాల నుంచి విముక్తి చేస్తారా? చాలా ఇబ్బందిగా ఉంది. మా జిల్లా కేంద్రంలో కూడా డాక్టర్స్ లేరు. చర్య తీసుకుంటారా?

శ్రీ కె. రోశయ్య:– డాక్టర్స్ కొరత జనరల్‌గా ఉంది. లెప్రసీకి సంబంధించి మందులు లేవు. డాక్టర్లు లేదని అన్నారు చాలావరకూ లెప్రసీ కంట్రోల్‌లో మనం చాలా ప్రోగ్రెస్ ఎచీవ్ చేశాము బి.బి కి సంబంధించి స్పెసిఫిక్‌గా ఏదయినా ఉంటే చూస్తాను.

శ్రీ కె. బోడ్జు (భద్రాచలం) – ప్రజలకు ఆరోగ్యమే మహాభాగ్యం, ఖమ్మం జిల్లాలో భద్రాచలం నియోజకవర్గంలో ఏడుగురాళ్లపల్లి, హాస్పటల్‌లో డాక్టరు లేరు. చింతూరు, వాడేరు, పేరూరులలో కూడా డాక్టర్లు లేరు. రోశయ్యగారు లెటర్ ఇవ్వండి అంటే

ఇవ్వాము· గిరిజనులకు 300కిలోమీటర్ల పరిధిలో హాస్పిటల్ లేదు· మొన్న పేపర్‌లో వచ్చింది· 650 కొత్త డాక్టర్ల పోస్టులను వేసుకున్నారంటే మాకు వస్తారనుకున్నాము కానీ రాలేదు·

శ్రీ కె· రోశయ్య:– వారి ప్రశ్నకు ఊహించి కాదు కానీ జనరల్‌గా ముందే చెప్పాను· ట్రయిబల్ ఏరియాస్‌కు డాక్టర్లు వెళ్లడం లేదని కనుక స్పెషల్ క్యాడర్‌ను క్రియేట్ చేసేందుకు సి·ఎం·గారు నిర్ణయం తీసుకున్నారు· అది ఫైనల్ స్టేజ్‌లో ఉంది· లా డిపార్ట్‌మెంట్‌లో ఉంది· ట్రయిబల్ ఏరియాస్‌లో పనిచేసేవారికి స్పెషల్ ఇన్‌సెన్‌టివ్స్ ఇస్తే వెడతారు· కాబట్టి తప్పకుండా త్వరలోనే చేస్తాము·

శ్రీ డి· చినమల్లయ్య(ఇందుర్తి):– ఉస్మానియా హాస్పిటల్‌లో గత 10 రోజుల క్రితం రోగులు నీరులేక అవస్థలు పడ్డారు· ఎక్స్‌రే తియ్యడానికి రీల్స్ లేవు· రోగులు అయోమయ స్థితిలో ఉన్నారు· కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

o శ్రీ కె· రోశయ్య:– అది సెపరేట్ ప్రశ్న అయినా, తప్పనిసరిగా I am taking notes and I will attend to it.

శ్రీమతి కె· జయమ్మ(చిలకలూరిపేట):– అధ్యక్షా, చిలకలూరిపేటలో ఉన్న గవర్నమెంట్ డిస్పెన్సరీలో లేడీ డాక్టరు లేదని మంత్రిగారిదృష్టికి తీసుకొని వస్తున్నాను· మట్టుపల్లిక్కల 50 గ్రామాలు ఉన్నాయి· ఆ గ్రామప్రజలు డెలివరీ కేసుల సందర్భంలో చాల ఇబ్బందులు పడుతున్నారు· ఒక సంవత్సరం నుండి లేడీ డాక్టరు లేక మహిళలు బాధ పడుతున్నారు· మీరు అరగంటలో కాకపోయినా, 60 రోజుల్లోనైనా లేడీ డాక్టరును వేయాలి· అంతేకాకుండా ఈ హాస్పిటల్‌లో పోస్ట్‌మార్టమ్ రూమ్ లేకపోవడం వల్ల కూడ చాల ఇబ్బందిగా ఉంది· ఈ విషయాన్ని కూడ పట్టించుకొని వెంటనే పోస్ట్‌మార్టమ్ రూమ్‌ను ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, వారు కూడ లేడీ డాక్టర్· కాకపోతే గవర్నమెంట్ డాక్టర్ కాదు· చిలకలూరిపేట కాదు· మొత్తం రాష్ట్రంలోని పరిస్థితిని వివరించడానికి ప్రయత్నం చేసాను· అధ్యక్షా, హైకోర్టులో ప్రస్తుతం ఉన్న స్టేను వెకేట్, చేయించేదానికి ప్రయత్నం చేస్తున్నాం· అది వెకేట్ కాగానే, 93–94 సంవత్సరానికిగాను మార్చిలోపల రిక్రూట్ చేయడానికి ప్రయత్నిస్తాను· ఒకటే అధ్యక్షా, గౌరవసభ్యులకు పదే పదే మనవి చేసేదేమిటంటే, ఈ డాక్టర్ల రిక్రూట్‌మెంట్‌లో we are helpless. కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి· జయమ్మగారు చిలకలూరిపేట హాస్పిటల్ గురించి చెప్పారు· అది హాస్పిటల్ కాదు· It is only a Civil Dispensary. సివిల్ డిస్పెన్సరీలో పోస్ట్‌మార్టమ్ రూం కట్టడం అనే ప్రశ్న ఉండదు·

శ్రీమతి కె· జయమ్మ:– కాదు సార్, ఆ హాస్పిటల్ నేషనల్ హైవేకు ప్రక్కనే ఉండటం వల్ల చాల యాక్సిడెంట్ కేసులు వస్తుంటాయి· S-, post-mortem room is very very essential and please look into that matter Sir.

మిస్టర్ స్పీకర్:– సివిల్ డిస్పెన్సరీలో పోస్ట్‌మార్టమ్ క్లాజ్ లేదు· మీ నియోజకవర్గ ప్రజల ఇబ్బంది గురించి చెప్పారు కాబట్టి వారు తప్పకుండా చూస్తారు·

శ్రీ సి· నర్సిరెడ్డి (మక్తల్):– అధ్యక్షా, రాష్ట్రంలో లేడీ డాక్టర్స్ సంఖ్య చాల తక్కువగా ఉంది· ముఖ్యంగా తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో చాలాకాలం నుండి ఎక్కడయితే లేడీ డాక్టర్ల అవసరం ఉందో, అక్కడ లేదు· ఈ రోజుల్లో మేల్ డాక్టర్స్ కంటే లేడీ డాక్టర్స్ ఉండటం అత్యవసరం· మరి ఆ విషయం రోశయ్యగారికి తెలియదా? లేడీస్ అంటే వారికి గౌరవం సరిగ్గా ఉన్నట్లు లేదు· దయచేసి ఇప్పటికైనా లేడీస్‌కు ఇబ్బందు లేకుండా, లేడీ డాక్టర్స్ సంఖ్యను పెంచడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె· రోశయ్య:– కొత్తగా లేడీస్‌ను చూసే అవకాశం వస్తే, చాలా ఇబ్బందికరంగా ఉంటుంది· పాత అనుభం కూడ ఉంది కాబట్టి ఇది ఏదో చెప్పగలుగుతున్నాను· లేడీస్‌పట్ల

నిరాధరణ కాని మరొక భావన గానీ లేదు· వారి యెడల గౌరవభావం ఉంది· వారికి తక్కువ ప్రాధాన్యత ఇవ్వలేము· మీకొక ఉదాహరణ చెప్పుతాను· తెలంగాణా ప్రాంతంలో నర్సుల పోస్టులు చాల ఖాళీగా ఉన్నాయి· అడ్వర్టయిజ్‌మెంటులో "Only to serve in Tel Telangana. Those who are interested, please apply. Others need not apply." అని క్లియర్‌గా చెప్పి సెలక్టు చేశాం· 16 మంది నర్సులు సెలెక్టు అయ్యారు· సెలెక్టు అయిన తరువాత వారు వచ్చి మమ్మల్ని అందరినీ గుంటూరు, ప్రకాశం: ప్రకాశం కూడ వద్దు· కృష్ణా గుంటూరు జిల్లాల్లో వేయండి అని అన్నారు· ఏమిటమ్మా, తెలంగాణాలో పనిచేయాలనీ కూడ అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చాం అంటే, అడ్వర్టయిజ్‌మెంట్‌లో అలాగే ఉంటాయి· మమ్మల్ని అక్కడ అపాయింట్ చేయండి అంటే కుదరదు అని చెప్పాను· కుదరకపోతే మేము చేరమండి అన్నారు· ఇదిగో ఇటువంటి యాటిట్యూడ్ ఉంది· మరొకమాట, 33 సంవత్సరాలు హైదరాబాద్‌లోనే సర్వీసు చేసిన ఒక డాక్టర్‌కు ప్రమోషన్ ఇచ్చి, కర్నూలుకు వేస్తే, 170 మంది ఎం·ఎల్·ఏ·లు సంతకాలు చేసి, ట్రాన్స్‌ఫర్ ఆపుచేయించుకొన్నారు· చెంపలు వేసుకొని, నేను ఆ బదిలీ ఆపుచేయవలసి వచ్చింది·

శ్రీ సివిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– మీరు ఎందుకు ఆపుచేయవలసి వచ్చింది? రూల్స్ ఇవాల్వ్ చేయండి· ఒక పద్ధతి ప్రకారం చేయండి· సార్, రోశయ్యగారు మాటలు కన్నా తీవ్రస్థాయిలో స్మెగలు చేస్తారు· స్మెగలు ఎక్స్‌పంక్ష్ చేయలేరు· నేను డాక్టర్స్ విషయంలో ఇచ్చిన ఏ అప్లికేషన్ మీదన్నైనా మంత్రిగారు ట్రాన్స్‌ఫర్ చేసినా, ట్రాన్స్‌ఫర్ ఆపినా, నేను దేనిక్కైనా ఒప్పుకొంటాను· తోటి శాసనసభ్యులు ద్వారా అప్లికేషన్లు పెట్టినట్లయితే, సెక్రటరీ డిసిప్లినరీ యాక్షన్ నోటీసులు ఇస్తున్నారు· ఇన్‌ఫ్లుయన్స్ చేయలేని వారు "రాబ్" అవుతున్నారు· మీరు ట్రాన్స్‌ఫర్ రూల్స్ ఇవాల్వ్ చేయండి·

శ్రీ కె· రోశయ్య:– నేను ఈ ప్రశ్న రాగానే చెప్పాను డాక్టర్లకు, మనకు··· మనకే కాదు పబ్లిక్‌తో ఉన్న సంబంధం గురించి··

శ్రీ పి· కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):– అధ్యక్షా, తాడేపల్లిగూడెంలోని తాలూకా హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌లో లేడీ డాక్టర్స్ లేరు· దయచేసి లేడీ డాక్టర్లను అపాయింట్ చేయమని కోరుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఇప్పుడే విద్యాసాగరరావు చెప్పాడు· ఒక ఎం·ఎల్·ఏ· చెప్పితే ఎందుకు వింటారని· అయినప్పటికీ, వారు (శ్రీ పి· కనకసుందరరావు) చెప్పిన సలహాను, if it is not against the rules and procedures.పరిశీలించి తాడేపల్లిగూడెం హాస్పిటల్‌లో లేడీ డాక్టర్స్‌ను వేయడానికి ప్రయత్నిస్తాను·

శ్రీ కె· సాయిరెడ్డి:– సార్, తెలంగాణా ప్రాంతంలో నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రిగారు అన్నారు· తెలంగాణాలో నర్సింగ్ స్కూల్స్ లేనప్పుడు బ్రెయిన్డ్ క్యాండిడేట్స్ ఎలా దొరుకుతారు? తెలంగాణా జిల్లాల్లో ఒకటి, రెండు నర్సింగ్ స్కూల్స్ పెట్టండి· డాక్టర్లు ఉన్నా, నర్సులే లేకపోతే హాస్పిటల్స్ కుంటుపడతాయి·

శ్రీ కె· రోశయ్య:– వారు చెప్పిన సలహాను సెపరేట్‌గా ఎగ్జామిన్ చేయవలసి ఉంటుంది· కాబట్టి వి పిల్ ఎగ్జామిన్ ఇట్·

మిస్టర్ స్పీకర్:– సభ్యులు అడిగింది – ట్రైబల్ ఏరియాలలో లేడీ డాక్టర్లను వేయడానికి కన్సిడర్ చేస్తారా అని·

శ్రీ కె· రోశయ్య:– తమరికి ఇదివరలో కూడ చెప్పాను· కొన్ని రిమోట్ ఏరియాలలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతాలలో డాక్టర్లు పనిచేయడానికి తయారుగా లేరు· పోనీ ఎవర్నైనా పిల్చింగ్‌గా ఉన్నవారిని స్ట్రైట్ అవే అపాయింట్ చేయడానికి రూల్స్‌లో ఎక్కడా ప్రొవిజన్ లేదు· ప్రొసీజర్ లేదు· ఒకవేళ అపాయింట్ చేస్తే it will be questioned again in the Court. అందువల్ల, న్యాయనిబంధనలు ఒకప్రక్క రిక్రూట్‌మెంట్ ప్రొసీజర్ మరొప్రక్క ఉండటంవల్ల, మనం ముందడుగు వేయలేకపోతున్నాం·

30 శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్ష, గతంలో ఈ ప్రశ్నకు ఈ శాసనసభలో రోశయ్యగారు అనేకసార్లు సమాధానం చెప్పి ఈ యిబ్బంది వుందన్నారు· మీరు రిక్రూట్ చేసినా చేరరన్న మాట వాస్తవం· అనుమానం లేదు· ఎప్పుడో మేము సూచన చేశాం· మీ రిక్రూట్‌మెంటు విధానంలో మార్పులు తీసుకువస్తే తప్ప ఈ రూరల్ ఏరియాలలో ఆసుపత్రులలో నియామకాలు భర్తీచేయలేరు· మీరు వచ్చేక రెండుసార్లు రిక్రూట్‌మెంటు చేశారు· చేసినా భర్తీ చేయలేకపోతున్నారు· అందుచేత మనవిచేసేది, ప్రత్యేకంగా రూరల్ ఏరియాలలో నియామకం చేస్తే వాళ్లు తప్పకుండా జాయిన్ కావాలి· ఆ విధంగా కండిషన్సు మారుస్తారా?

మిస్టర్ స్పీకర్:– అది ఫండమెంటల్ రైట్‌కు భంగంకాదా?

శ్రీ కె· విద్యాధరరావు:– అది ఖాళీల భర్తీకొరకు మాత్రమే· అదీకాక 30 పడకల ఆసుపత్రులలో లేడీస్ పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి? అసలు లేడీ డాక్టర్ల పోస్టులు ఆసుపత్రులలో ఎన్ని వున్నాయి?

శ్రీ కె· రోశయ్య:– టోటల్ నెంబరాఫ్ వేకెన్సీస్ ఎన్ని వున్నాయో చెప్పగలను కానీ ప్రత్యేకంగా 30 పడకల ఆసుపత్రుల వివరాలు నా వద్ద యిప్పుడు లేవు· విద్యాధరరావుగారు చెప్పిన సలహా మరింత వివరంగా పరిశీలించడం చేస్తాం· రిక్రూట్‌మెంట్ చేసేటప్పుడు రూరల్ ఏరియాల్లో కేవలం పనిచేయడానికి వీలు వుండేలా నిబంధన పెట్టవచ్చునేమో చూడాలి· రిక్రూట్ అవుతున్న వాళ్ళలో నూటికి 70 మంది రూరల్ ఏరియాల్లో పుట్టి పెరిగి, చదువుకున్న వాళ్లే· వాళ్లకేమీ చెబుతున్నాం అంటే మొదటి రెండు సంవత్సరాలు, సెలకు్ల కాకపోయినా రూరల్ ఏరియాలలో పనిచేయండి· తరువాత మెరుగైన అవకాశాలు కల్పించడానికి చూస్తాం· 30 సంవత్సరాల సర్వీసులో 2 సంవత్సరాలు అలా చేస్తే, మిగిలిన 28 సంవత్సరాలు మెరుగైన ప్రదేశాల్లో మీ కోరికలకు అనుగుణంగా పనిచేయడానికి అవకాశం ఉంటుంది· అయినా మరోసారి లీగల్‌గా పోవడానికి ప్రయత్నిస్తాం·

పోలీసు రవాణా సంస్థలో నిధుల దుర్వినియోగం

37–

*8499–సర్వశ్రీ టి· జీవన్‌రెడ్డి (జగిత్యాల), ఎం·డి· రజబలీ (సుజాతానగర్), ఎం· ఓంకార్ (నరసంపేట), సి· విఠల్‌రెడ్డి (నర్సాపూర్), డి· చినమల్లయ్య, జి· యాదగిరిరెడ్డి, వి· నారాయణరావు (మునుగోడు), కె· బిక్షం (బూర్గంపహాడ్), పి· నాగేశ్వరరావు:– హోంశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:

(అ) 1988వ సంవత్సరంలో హైదరాబాదు, పెట్లబురుజులోని పోలీసు రవాణా సంస్థకు చెందిన స్పేర్స్ డిపార్ట్‌మెంటులో అధికారులు లక్షలాది రూపాయలను దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ విషయమై హైదరాబాదులోని సి·బి·సి·ఐ·డి· విచారణ జరుపుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) విచారణ ఏ దశలో ఉన్నది, దానితో సంబంధమున్న వ్యక్తులపై తీసుకొనబోవు చర్య ఏమి?

హోంశాఖామంత్రి (శ్రీ ఎ· ధర్మారావు):– (అ) నిధుల దుర్వినియోగం ఏదీ జరుగ లేదు· అయితే, విడిభాగాలు లెక్కకంటే తక్కువగా ఉన్నట్లు కనుగొనడమయింది·

(ఆ) అవునండీ· ఈ విషయాన్ని పోరబాటుగా వారికి నిర్దేశించడమయింది·

(ఇ) శాఖ లెక్కలను ఆడిటు చేసి 3 లక్షల, 31 వేల, 10 రూపాయల, 14 పైసల మొత్తం మేరకు స్పేర్సులో నష్టం ఉన్నట్లు కనుగొన్నారు· బాధ్యులైన వ్యక్తులపై తదుపరి చర్యను తీసుకోవడమవుతుంది·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– కృతజ్ఞతలు సార్· విడిభాగాలు లెక్కలకంటే తక్కువగా వున్నాయి· రూ· 3లక్షల, 31 వేల 10 రూపాయల 14 పైసలు నష్టం జరిగినట్లు మంత్రిగారు చెప్పారు· దుర్వినియోగం లేకుండా నష్టం జరిగిందని వివరాలు చెప్పారు· దానికి బాధ్యులైన వారి పేర్లు చెప్పాలి· వారిపై చర్య ఎప్పుడు తీసుకుంటారు? పేరాలు మంత్రిగారు చెప్పి, ఈ అవినీతికి, దుర్వినియోగానికి పోలీసుశాఖ చేపట్టిన చర్యలు, దానిని అరికట్టడానికి నూతనంగా చేపట్టబోయే చర్యలు చెప్పండి·

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్షా, ఈ విషయం 1987వ సంవత్సరానికి సంబంధించింది· అప్పట్లో ఈ నిధుల దుర్వినియోగం గురించి సి·బి·సి·ఐ·డి·వారు ఒక రిపోర్టు యిచ్చారు· నిధుల దుర్వినియోగం ఏమీ లేదు· కాని మెటీరియల్ డిస్క్రిపెన్సీ ఉంది·అందు చేత ఈ విషయంలో సి·బి·సి·ఐ·డి· ఫ్రేమ్ కావడం సాధ్యంకాదు· మెటీరియల్ పరించి ఆడిట్ చేయించి, ఆ తర్వాత అవసరమైతే చర్య తీసుకోవలసిందిగా సి·బి·సి·ఐ·డి· వారికి

ప్పటో్ల రిఫర్ చేశారు· ఆ తర్వాత ఆడిట్ జరిపించేక 30·11·93న ఆడిట్ రిపోర్టు ద్వింది· ఈ ఆడిట్‌లో రూ·3,31,010·14 పైసల కిమ్మతు చేసే వస్తువులు స్టోర్సుల్లో కువగా ఉన్నాయి· మిస్‌ఎప్రాప్రియేషన్‌కు బాధ్యుల్నెన అధికారులను ఫిక్సు చేయడానికి టీవల ఐ·జి·కి అప్పగించడం జరిగింది· వాళ్ళనుండి రిపోర్టు రాగానే రెస్పాన్సిబిలిటీ ప్పచేసి క్రిమినల్ లయబిలిటీ వుంటే క్రిమినల్, సివిల్ లయబిలిటీ వుంటే సివిల్ యాక్షను కోవడం తప్పకుండా జరుగుతుంది· ఆడిట్ రిపోర్టు 30·11·93న మాత్రమే వచ్చింది· ని డి·జి·పి· గారు ఈ మధ్యనే సంబంధిత ఐ·జి·కి రిఫర్ చేశారు· రెస్పాన్సిబిలిటీ ఫిక్సు క్రిమినల్, సివిల్ యాక్షన్సు కొద్దిరోజులలో తీసుకుంటామని చెబుతున్నాను·

ఓటర్లకు ఫొటో గుర్తింపు కార్డులు

*9063–సర్వశ్రీ డి· కిరణ్‌కుమార్ (అచ్చంపేట), కె·వి· నర్సిరెడ్డి (గురజాల):– మనుంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెల్పెదరా:

అ) 1995 లోపుగా ఓటర్లు అందరికీ గుర్తింపు కార్డులను జారీ చేయవలసిందిగా భారన్నికల కమీషన్ రాష్ట్రాన్ని కోరిందా;

ఆ) అయినచో, దానికగు ఖర్చు ఎంత; ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొనదలచిన చర్యలే

*క శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):– (అ) అవునండీ· 30·11·1994 తేదీకి ముంద ఎన్నికల గుర్తింపు కార్డులను జారీ చేయవలసిందిగా భారత ఎన్నికల సంఘం రాష్ట్రపతిత్వాన్ని కోరింది·

(ఈ విషయాన్ని పరిశీలించడం జరుగుతున్నది·

శ్రీ కె·వి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, మినిస్టరుగారు చెప్పినదానిప్పె ఎప్పటిలోగా చర్యలు సుకుంటారు? ఓటర్లందరికీ గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఏ సంవత్సరం లోపున ర్యడం పూర్తి చేస్తారు?

శ్రీ కె· రోశయ్య:– తేదీ 30·11·94 నాటికి అందరికి ఫొటోలతో గుర్తింపు కార్డులు యివ్వాలని ఎన్నికల సంఘం చెప్పింది· అయితే ఈ కార్డులన్నీ జారీ చేయడానికి రమారమి రూ· 50 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనా· దానిలో సగం ఖర్చు రాష్ట్రప్రభుత్వం తాను భరిస్తానని, మిగిలిన సగం కేంద్రప్రభుత్వం భరించాలని వారికి వ్రాయడం జరిగింది· అంతేకాకుండా ఒక్కమాట· ఎలక్షన్ కమీషన్ ఇష్యూ ఆఫ్ కాంప్రహెన్సివ్ ఇన్‌స్ట్రక్షన్సు అని షెడ్యూలు కూడా యిచ్చారు· దానిప్రకారం కార్డులు యివ్వడానికి 30·11·94 ఆఖరు తేదీ· ఏమయినా 1994 సంవత్సరాంతానికి జరిగే ఎన్నికలకు ఈ గుర్తింపు కార్డులు వర్తించవు· 1·1·95 తేదీ తర్వాత జరిగే ఎన్నికలకు మాత్రమే * కార్డులు అమలులోకి వస్తాయి· ఇది మన రాష్ట్రానికే కాక దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఎలక్షను కమీషను యిచ్చింది· రాష్ట్రప్రభుత్వ ఆర్థికపరిస్థితిని బట్టి కేంద్రం సగం భరించాలని కోరాం· ఇది పరిశీలనలో ఉంది·

వ్యవసాయ పరిశోధనా కేంద్రాలకు నిధుల కొరత

39–

*7882–శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు):– వ్యవసాయ శాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు చెందిన 70 పరిశోధనా కేంద్రాలు నిధుల కొరతను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

(ఆ) వివిధ వ్యవసాయ పరిశోధనా కేంద్రాలలో అనేక పదవులు ఖాళీగా నున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ పదవులను భర్తీచేయుటకు తీసికొన్న చర్యలేవి?

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ కె· జానారెడ్డి):– (అ) కాదండీ·

(ఆ) కాదండీ· అయితే, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ నియంత్రణ క్రింద గల పరిశోధనా కేంద్రాలలోని వివిధ బోధనా శాఖలలో కొన్ని పదవులు ఖాళీగా ఉన్నాయి·

(ఇ) అన్ని ఫ్యాక్టరీలలోను ఖాళీగా ఉన్న పదవులకు ఎంపికలు జరుగుతున్నాయి· త్వరలోనే ఖాళీ పదవులను భర్తీచేయడం జరుగుతుంది·

శ్రీ సివెచ్· రామచంద్రరావు:– అధ్యక్ష, వ్యవసాయ పరిశోధనా కేంద్రాలలో నిధుల కొరత ఉందన్నది వాస్తవం కాదని మంత్రిగారు చెప్పారు· అయితే వ్యవసాయ పరిశోధనా కేంద్రాలకు మీరు ఎంత కేటాయించారు? ఈ రాష్ట్రానికి గాని, దేశానికి గాని అభివృద్ధి అంతా వ్యవసాయం పైననే ఆధారపడి వుందని చెప్పుకుంటున్నాం· ఇటీవల పరిస్థితులలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, అధిక దిగుబడి ఇవ్వడానికి చీడలు, తెగుళ్లు నివారించడానికి, అనావృష్టిని తట్టుకోడానికి పరిశోధన చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది· అయినా ఈ సంవత్సరం చాలా తక్కువ కేటాయించిన మాట వాస్తవమా? అధ్యక్ష, మరి 91–92, 92–93, 93–94 కు మీరు ఎంత కేటాయించారు? ఈ పరిశోధన కేంద్రాలను మనం పంజాబ్ రాష్ట్రంతో పోల్చినప్పుడు మనకు 6వ వంతు మాత్రమే వైశాల్యం ఉన్న ఆ రాష్ట్రంలో రు· 6కోట్లు కేటాయించారు· ఈ రాష్ట్రంలో అంతకంటే తక్కువ కేటాయించారు· అందువల్లనే అక్కడ ఎక్కువ దిగుబడి వస్తోంది· దీనిని దృష్టిలో పెట్టుకొని ఎంత కేటాయిస్తున్నారు అని ఒకటి· ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి అంటే కాదన్నారు· కొన్ని ఖాళీగా ఉన్నాయన్నారు· కొన్ని అంటే ఎన్ని ఖాళీగా వున్నాయి? రిక్రూట్‌మెంట్ జరగలేదా? జరిగితే అవకతవకలు వచ్చాయా? ఈ మధ్యనే త్వరలోనే భర్తీచేస్తామని చెప్పారు· ఎప్పుడు చేస్తారు?

మొదటిది ఎంత కేటాయిస్తున్నారు? ఎన్ని పోస్టులు వున్నాయి? ఎప్పుడు భర్తీ చేస్తున్నారు? నిర్ధారణగా చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ కె· జానారెడ్డి:– అధ్యక్షా, ఈ పరిశోధనల కొరకు యూనివర్శిటీ బడ్జెట్‌లో ఎక్కువ మొత్తాన్ని కేటాయిస్తున్నాము· సుమారు 25 శాతం యూనివర్సిటీ బడ్జెట్‌లో పరిశోధన కొరకు కేటాయించాము· అది రు· 14,91,39,000 అని మనవిచేస్తున్నాను· యూనివర్సిటీలో అధికభాగం ఇందుకోసం కేటాయిస్తున్నాము· దీని ప్రాధాన్యతను గురించి అధికభాగం ఖర్చుపెడుతున్నామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను· ఇక వివిధ ఫేకల్టీలలో ప్రొఫెసర్స్ 9, అసోసియేటెడ్ ప్రొఫెసర్స్ 46, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ 84· ఈ మొత్తం ఖాళీలు వారు ప్రశ్నవేసే సమయానికి ఖాళీగా ఉన్నాయి· ఇప్పటివరకు 69 అసోసియేట్ ప్రొఫెసర్స్‌ను భర్తీచేశాము· 20 పోస్టులు జనవరి మొదటివారంలో భర్తీ చేస్తున్నాము· సుమారు ఈ 89 పోస్టులకు నోటిఫై చేశాము· పోతే 40 ఖాళీలు వున్నాయి· ఇందులో 36 ఎస్·సి·, ఎస్·టి·లకు సంబంధించినవి· వాటి కొరకు పిలిచినా ఎవరూ అప్లయి చేయలేదు· ఒక్కరు అప్లయి చేస్తే ఇచ్చాము· వాటిని కూడా ఎస్·సి· ఎస్·టి·లతోనే భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఇప్పుడు నేను 9063 ప్రశ్నకు సమాధానం చెబుతూ పొరబాటు చెప్పాను· వీటి అన్నిటికి 50 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెబుతూ సగం గ్రాంటు కేంద్రప్రభుత్వాన్ని అడిగాము అన్నాను· అది కరెక్టు కాదు· కావలసిన వ్యయం రు· 50 కోట్లు మీరే భరించాలని మనం కేంద్రాన్ని కోరాము·

ESTABLISHMENT OF NATIONAL INSTITUTE OF ANIMAL PHYSIOLOGY BY I.C.A.R.

40-

*8966-Q.-Sri K.V. Narsi Reddy:- Will the Minister for Animal Husbandary and Dairy be pleased to state:

(a) whether the Indian Council of Agricultural Research has decided to establish a National Institute of Animal Physiology and Nutrition at Visakhapatnam;

(b) if so, what are the Research activities to be taken-up by this Institute; and

(c) when the project will start functioning?

పశుసంవర్ధక శాఖామంత్రి (శ్రీ ఎన్· రఘువీరారెడ్డి):– అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న ఐ·సి·ఎ· ఆర్ వాళ్లు జాతీయ

శ్రీ టి· విజయసింహారెడ్డి:– అధ్యక్షా, నాగార్జున సాగరు లెఫ్ట్ కెనాల్ క్రింద 18 కో–ఆపరేటీవు లిఫ్టు ఇరిగేషన్స్ ఉన్నాయి దాని క్రింద దాదాపు 40 వేల ఎకరాలు పారుదల ఔతోంది, ప్రభుత్వం 1992లో 18 లిఫ్టు యిరిగేషన్సును, ఎన్·ఎస్·పి· (నాగార్జున సాగరు ప్రాజక్టు) లోవిలీనము చేస్తూ ఒక జి·ఓ· 161 జారీ చేశారు, మిగతా లిఫ్ట్ యిరిగేషన్‌తోబాటు ఎన్·ఎస్·పితో బాటు దానిని చేసుకోవాలని····అధ్యక్షా, ఇది తమరు వినాలి, ఇది చాలా ముఖ్యమైన విషయం··· అధ్యక్షా, మన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు, ఇప్పుడు ఎన్·ఎస్·పి వారు ఈ నెల ఆఖరుకి నీరు ఇవ్వమని చెప్పి ఒక మెమో జారీ చేసారు, ఇప్పుడు రైతులు చాలా తీవ్రంగా ఆందోళన చెందుతున్నాను· కనీసం 1982 నుంచి ఎన్·ఎస·పితో బాటు ఆరు తళ్లకు ఈ లిఫ్ట్ యిరిగేషన్ ద్వారా నీరు ఇస్తున్నారు కానీ ఈ సంవత్సరం 1993–94కి రెండవ పంటకు నీరు ఇవ్వక పోవడం బాలా విచారంగా ఉంది· ఈ విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తేలియజేస్తూ స్పందించ వలసినదిగా కోరుతున్నాను· న్యాయం చేయాలని కోరుతున్నాను 1969లో తెలంగాణా ప్రాంతంలో 6 అక్షల ఎకరాలు లెఫ్ట్ కెనాల్ ద్వారా ఇవ్వాలని చెప్పి ఒప్పందం జరిగింది తద్వారా ఇప్పటికి దానిలో సగం కూడా లక్ష్యాలు చేరుకోలేరు· అక్కడ లక్షల ఎకరాలు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అయినా లక్ష్యాన్ని చేరుకోవాలన్న ప్రయత్నాలలో భాగంగా ప్రభుత్వ అప్పుడు ఒక ఒప్పందం చేసుకుంది· కానీ యిప్పటివరకు కొన్ని వేల ఎకరాలు వున్నా అక్షన్ని పూర్తి చేయలేదు· దానిలో భాగంగా యిప్పుడు 40 వేల ఎకరాలకు బాలా ముప్పువాటిల్లుతున్నది కోట్లాది రూపాయలను యిప్పుడు భూమి మీద రైతులు పెట్టడం చరిగింది· వారంతా చాలా ఆందోళనతో వున్నారు· దయచేసి మిగతా లెఫ్ట్‌కెనాల్‌లో వున్న లిఫ్ట్ ఇరిగేషను విధానం ఏవిధంగా ఏ పద్ధతిలోవుందో, మరి కోపరేటివులో వున్న వాళ్లకు ప్రభుత్వం 1982లో 163వ జి·ఓ· ప్రకారం ఏ విధానం అవలంభించిందో దాని ప్రకారం, ఈ మిగతా 18 లిఫ్ట్ ఇరిగేషనులకు కూడా అదే పద్ధతిని అమలు చేయాలనీ, వసతులు కల్పించాలనీ మీ ద్వారా ప్రభుతమునకు తెలుపుతున్నాను·

శ్రీ పి· శంకరరావు:– నోట్ చేసుకున్నాను·

Dr. T. Rajeswara Rao:- Sir,

Mr. Speaker:- I am not giving now....Send the petition.. I am not going to here.. Send the petition..

డా· టీ· రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఇది డాక్టర్లకు సంబంధించినది· డాక్టర్లను కన్‌జూమర్లు కోర్టులకు పిలిచి నానా యిబ్బందులకు గురి చేస్తున్నారు· వాళ్లకు హ్యాబిటక్షను లేకుండి పోతోంది· వారు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు·

మిష్టరు స్పీకరు:- నేను వినను· మీరు పిటిషను పంపించండి·

డా· టీ· రాజేశ్వరరావు:- అధ్యక్షా, చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారండీ· ట్రీట్‌మెంటు విషయంలో కష్టం అవుతోంది·

మిష్టర్ స్పీకర్:- నేను వినను· మీరు పిటిషను పంపించండి·

(సభాపతికి పిటిషన్ పంపడం జరిగింది·)

శ్రీ డి· చిన్నమల్లయ్య:- అధ్యక్షా, మెదక్ జిల్లా పటాన్‌చెరు ఫారిశ్రామిక వాడ గురించి శ్రీ కృష్ణయ్యగారు జీవో అవరులో చెప్పారు· దానిని గురించి నేను పటిషను యిస్తున్నాను· దయచేసి మీరు దాని గూర్చి విచారణ జరిపించి, వెంటనే ఆ 50 మందికి ఉద్యోగాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను·

మిష్టర స్పీకర్:- మీరు పిటిషను పంపించండి·

శ్రీమతి ఇ· సీతారామమ్మ(కూచినపూడి):- అధ్యక్షా, ఫిషరీస్ హార్బర్సులో పనిచేసే వారికి జీతాలు రావడం లేదు· విశాఖపట్నం, బోరంపాడు, కాకినాడ ప్రాంతాలలో సిబ్బంది జీతాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు· స్థావుకు 4 నెలల నుంచి జీతాలు లేవు, వాచ్‌మెన్‌కు 7 నెలల నుంచీ జీతాలు లేవు, స్వీపర్లకు 20 నెలల నుంచి జీతాలు లేవు· వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు· ఈ 3 ఫిషరీస్ హార్బర్సులోని వారు పడుతున్న ఇబ్బందులను గమనించండి·

మిష్టర్ స్పీకర్:- మీరు పటిషను పంపండి·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, డి·బీ·ఆర్ మిల్లు మూతపడి 4 సంవత్సరాలు అయింది·అక్కడ పనిచేసే ఉద్యోగాలు కోల్పోయిన వారిలో 20 మంది దాకా ఆకలి చావులకు

గురి అయ్యారు· దయచేసి కార్మికులకు పని కల్పించాలంటే కర్మాగారం అంటే డి·బి·ఆర్ మిల్లును వెంటనే తెరిపించాలని చెపుతున్నాను·

మిష్టర్ స్పీకర్:- పిటిషనును పంపండి· పిటిషనును పంపిన వారే మాట్లాడాలి· ఇతరులు మాట్లాడకూడదు· నేను ఎవరినీ అలవ్ చేయను·

(అంతరాయం)

ఎవరినీ నేను అలవ్ చేయను· సీనియర్ నాయకులు అయివుండి, రూల్స్ రెగ్యులేషన్స్ అన్నీ తెలిసి వుండి యిలా చేస్తే నేను ఏమి చేయలేను· నేను ఎలవ్ చేయను టీ బ్రేక్ కొరకు సభను పదినిమిషాలు వాయిదా వేస్తున్నాను·

(సభ తాత్కాలికముగా ఉదయం 10-23 గం· లకు వాయిదా పడినది)

సభ తిరిగి ఉదయం 11-20 గం·లకు సమావేశమైనది·
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

(సభాకార్యక్రమము)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- అధ్యక్షా! నాన్-అఫిషియల్ రిజల్యూషన్:

Mr. Speaker:- I am not goint to give anything also now. I ask the Minister to move the Motion regarding the Committee.

మీరు నాన్ అఫిషియల్ రిజల్యూషన్ మూవ్ చేస్తాను అన్నారు· ఇప్పుడు మాట్లాడారు రిజల్యూషన్ మూవ్ చేసిన తరువాత మీరు చేయవచ్చు· I shall now ask the Minister to move the Motion regarding the Women Committee.

ఉమెన్ కమిటి ఇది· రిజల్యూషన్ మూవ్ చేయాలంటే రూలు సస్పెండు చేయాలి· నేను బిజినెస్ ప్రకారం పోతాను కాని ఎక్కడ నుంచి చేయాలి·

(ఇంటరప్షన్)

ఉమెన్స్ కమిటి అవసరం లేదు?

శ్రీ ఎన్· వి· కృష్ణయ్య:- అధ్యక్షా! పాయింటు ఆఫ్ ఆర్డర్

మిష్టర్ స్పీకర్:- పాయింటు ఆఫ్ ఆర్డరు దేని మీద? Please resume your seat. Now I have to take action. Do not test my patience. It does not matter if you do not make the House run.

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:– అధ్యక్షా! నేను 4 సంవత్సరాలుగా ఎం·ఎల్·ఎగా ఉన్నాను· నేను వేసిన క్వొశ్చను ఒకటి కూడా రాలేదు· ఈ సెషనులో నాలుగు 304లు ఇచ్చాను· ఒకటి కూడా రాలేదు·

మిష్టర్ స్పీకర్:– మీరు నా ఛెంబరుకు వచ్చి మాట్లాడండి· ఏ క్వొశ్చన్ రాలేదు· ఇక్కడ ఎందుకు, కూర్చోండి· You come to the Chamber and speak. Resume your seat. Nothing will go to the record. Now, I shall ask the Minister to move the Motion regarding the Committee.

రూ లు 258 (ఎ) క్రింద స్త్రీ, శిశు సంక్షేమ సమితి నియామకం

శ్రీ కె రోషయ్య:– అధ్యక్షా,

అధ్యక్షా, తమ ద్వారా మన సెక్రటేరియట్ వాళ్లను కోరుతున్నాను· ఇక్కడనుంచి ఏమి ఇచ్చిన తెలుగులోనే ఇచ్చి తెలుగులోనే జరిగేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాను· Sir, with your permission I beg to move "that Rule-247 be suspended for the Meeting for the purpose of adopting a new rule 258(a) for constituting a Committee on Welfare of Women and Children".

Mr. Speaker:– Motion moved.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మహిళల కమిటీయొక్క విధులు ఏమిటి బాధ్యతలు ఏమిటి?

మిష్టర్ స్పీకర్:– మోషన్ ఏమిటంటే సస్పెన్షన్ ఆఫ్ ది రూలు.

(అంతరాయం)

ఈ సెక్షన్ ఎట్లా నడపాలి కూర్చోండి·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా! మీరు అంగీకరించినట్లుగా మేము నోటీసు చేయడానికి అవకాశం ఇవ్వండి·

Mr. Speaker:– The question is:
"that Rule-247 be suspended for the Meeting for the purpose of adopting a new rule 258(a) for constituting a Committee on Welfare of Women and Children".

The Motion was adopted and Rule-247 suspended.

- Sri K. Rosaiah:- Sir, I beg to move that the following be incorporated in the Rules of Procedure and conduct of business in the Legislative Assembly.

"Rule-258(a) - The Committee on the Welfare of Women and Children shall consist 9 Members who shall be nominated by the Speaker from among the Members of the Assembly. Provided that the Minister shall not be nominated a Member of the Committee and if a Member is nominated to the Committee, appointed as a Minister, he shall be ceased to be a Member of the Committee from the date of such appointment.

258-B-There shal be a Committee on the Welfare of Women and Children to examine matters concerning the Welfare of Women and Children which fall within the purview of the State Government. The purpose of the Committee shall be to examine the measures taken by the State Government to secure due representation to Women in services and posts under it's control, to review the progress and implementation and Welfare programmes and other ameliorative measures of Women and Children."

Mr. Speaker:- Motion moved.

Now the question is :

"that Rule-258(a) - The Committee on the Welfare of Women and Children shall consist 9 Members who shall be nominated by the Speaker from among the Members of the Assembly. Provided that the Minister shall not be nominated a Member of the Committee and if a Member is nominated to the Committee, is appointed as a Minister, he shall be ceased to be a Member of the Committee from the date of such appointment.

258-B-There shall be a Committee on the Welfare of Women and Children to examine matters concerning the Welfare of Women and Children, which fall within the purview of the State Government. The purpose of the Committee shall be to examine the measures taken by the State Government to secure due representation to Women in services and posts under it's control to review the progress and implementation of Welfare Programmes and other ameliorative measures of Women and Children."

The Motion was adopted and the Rules-258(a) & 258(b) were incorporated in the Rules.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా! ఈ కమిటీ ఎప్పుటి నుంచో కావాలని కాంగ్రెస్ పార్టీ మరియు అన్ని పార్టీల మహిళలు కూడా బలమైన ఏకమత్యంతో కోరడం జరిగింది. కొంచెం లేటు అయినది. ఈ రోజున మీరు ఈ ప్రకటన చేసినందుకు చాలా సంతోషము. ప్రభుత్వానికి, మీకు కృతజ్ఞతలు. చైర్మనుగా లేడి ఉండాల్సిందే మెంబర్సు మగవారైనా మాకు ఏమీ అభ్యంతరం లేదు.ఎందుకంటే పిల్లలు, స్త్రీలు అన్ని సమస్యలు ఇక్కడ మహిళల ప్రాధాన్యత కోరడం జరిగింది. లోగడ ఎస్.సి, ఎస్.టి. అన్ని రకాలు ఉన్నాయి. స్త్రీలు అడిగిన మీదట ఇటువంటి కమిటీని ఏర్పాటు చేశారు. చాలా సంతోషం. గతంలో ఎవరూ కూడా ఇటువంటి కమిటీని ఎప్పుడూ కూడా చేయలేదు. ఈ యొక్క ప్రభుత్వంలో మరి మీ హయాంలో జరిగిందని గర్విస్తున్నాను అని చెబుతూ మళ్లీ కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల):- అధ్యక్షా! మీకు ధన్యవాదాలు 9 మంది సభ్యులు అన్నారు. చైర్ పర్సన్‌తో సహా అందరూ లేడీ ఎం ఎల్ ఎలు ఉండాలని మా పార్టీ తరపున అభ్యర్థన.

(అధికార తీర్మానము) 10 30 ఉ.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రములో చేతి వృత్తుల వారు చాలా మంది వున్నారు. కమ్మర, కుమ్మర, వడ్రంగి, నేత, గీత పని వారలు వున్నారు.

స్పీకర్ స్పీకరు:- రాఘవరెడ్డి గారు, రెజుల్యూషన్ మూవ్ చేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- చేనేత పని వారు, వడ్రంగులు, కల్లు గీత కార్మికులు, చర్మకారులు, కుంభకార్లు మున్నగునటువంటి చేతి వృత్తి పని వారలకు, వారి వృత్తులే హామీగా పాసు పుస్తకం ద్వారా వడ్డీ లేని రుణాలను, అమృత పరపతి హామీను సమకూర్చడానికి తక్షణమే న్యాయపరమైనటువంటి చర్యలను తీసుకోవలసిందిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.. అనే తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

Mr. Speaker:- Resolution moved. Now, 304.

సభా కార్యక్రమము

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- అధ్యక్షా, నిన్న మీరు యిచ్చిన ప్రామీస్ ప్రకారం....

మిస్టరు స్పీకరు:- నేను యివ్వలేదు ప్రామీస్. I have not given promise you can go to the record.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- నిన్న గౌరవనీయ ముఖ్యమంత్రిగారు, బోడేపూడిగారు మాట్లాడుతూ వుంటే, మధ్యలో యింటరప్ట్ అయి..కొన్ని క్వెశ్చన్స్ ఎలిగేషన్స్ చేశారు. అప్పుడే విద్యాధరరావుగారు లేచి దాని మీద క్లారిఫికేషను కావాలి, ముఖ్యమంత్రి గారు రావాలి, జవాబు చెప్పాలి అని నిన్ననే డమాండు చేశారు యీ సభలో. ముఖ్యమంత్రిగారు లేరు, ఏదో బిజినెసు మీద పోయారని రోశయ్యగారు చెప్పారు.

శ్రీ కె. రోశయ్య:- దయచేసి మిస్‌కోట్ చేయకండి. నేను చెప్పింది- As a Leader of the House, he has got a right to intervene at any stage on any matter. He has made certain clarifications. మీరు, రేపు వచ్చి సమాధానం చెప్పాలని అడగడం న్యాయం కాదు, నేను అలాంటి హామీ యివ్వలేను ఇవ్వము అనే మాట స్పష్టంగా చెప్పాను. అంతేగాని వస్తారని చెప్పలేదు.

శ్రీ డి· ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, నిన్న మా డిప్యూటీ లీడరుగారు లేవి కోరారు·

(ఇంటరప్షన్స్)

నిన్న ముఖ్యమంత్రిగారు ఫ్లైలుడ్ ఎలిగేషన్ను చేశారు· టి·డి·పి· నాయకులు దొంగ·సారా వ్యాపారములో వున్నారంటే – పేర్లు చెప్పండి, ప్రభుత్వం మీ చేతిలో వుంది, యాక్షను తీసుకోండి·

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- This does not go to the record. Also, I do not allow anything.

శ్రీ డి· ముద్దుకృష్ణమ నాయుడు:– ఈ రోజు ముఖ్యమంత్రిగారు యిక్కడికి రావాలి, క్లారిఫికేషను యివ్వాలి·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, వారు ఏ రూలు క్రింద మాట్లాడుతున్నారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ డి· ముద్దుకృష్ణమ నాయుడు:– నిన్న ముఖ్యమంత్రిగారు చప్పింది···

Mr. Speaker:- I request the Government to move anything; I do not mind. మీరు సభను నడవనివ్వరు· The Government may take action.

శ్రీ డి· ముద్దుకృష్ణమ నాయుడు:– నిన్న మా విద్యాధరరావు గారు మాట్లాడారు· ఫ్లైలుడ్ ఎలిగేషన్ను చేశారు ముఖ్యమంత్రిగారు· అధికారం చేతిలో వుంది, ఆ పేర్లు బయట పెట్టవలసిన అవసరం వుందని డిమాండు చేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

మిస్టరు స్పీకరు:– నాగేశ్వరరావు గారు, మీరు చెప్పండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– బి ఎ సి· ప్రకారము బిజినెస్ కంటిన్యూ చేయాలి· బిల్లు, 304 తీసుకోవాలి, యాడ్ యిటీడ్‌గా పోవాలని మా అభిప్రాయం· ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు మేము అడుగుతాము· ఎందుకంటే, We have got every right, to ask మాకు క్లారిఫికేషను అడిగే హక్కు వుంది· వారు వచ్చినప్పుడు అడుగుతాము· మా

అభిప్రాయాన్ని రిజర్వు చేసుకుంటాము· ఇప్పుడు బిజినెసు నడిపించడానికి చర్య తీసుకోవాలని కోరుతున్నాను·

మిస్టరు స్పీకరు:- వారు చెప్పారు-ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు మేము అడుగుతాము, మాకు యిస్తే యిచ్చారు సమాధానం లేకపోతే లేదు అని···

శ్రీ జి· ముద్దుకృష్ణము నాయుడు:- అధ్యక్షా, మాది మెజారిటీ పార్టీ, వారి అభిప్రాయం వారు చెప్పారు· మాకు చెప్పే అధికారం లేదా?

మిస్టరు స్పీకరు:- మీరు హౌస్‌ను నడవనీయరు· వారు చప్పారు, ముఖ్యమంత్రిగారు లేరు, ముఖ్యమంత్రిగా వచ్చినపుడు అడిగే హక్కు మాకు వుంది, అడుగతాం అన్నారు·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- మేము చెప్పేవి రికార్డులోకి పోవా?

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు (కుప్పం):- అధ్యక్షా, దయచేసి ఒకటి వినండి· ఎంతో మంది ముఖయమంత్రులను చూశాము యీ హౌస్‌లో···

Sri K. Rosayya:- Sir, I am making an appeal to the Chair. దయచేసి యీ ప్రభుత్వ బిజినెసు నడువవలసిన అవసరం వుంది· పదే పదే నేను మనవి చేశాను· రూల్సు ప్రకారము నడుపుకుందామని ప్రతి రోజు అనేకసార్లు చెబుతున్నాను· దయచేసి, స్పీకరు గారు, యాజ్ ఎ స్పీకరు, యీ సభను నడిపించడానికి ఏ రకమైనటు వంటి మార్గం చూపాలో మీరు ఆదేశం యివ్వాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, మేము కో ఆపరేట్ చేయడానికి సిద్ధంగా వున్నాము· కాని వచ్చిన సమస్య ఏమంటే-ఎప్పుడైనా సరే, ఒక నిర్దుష్టమైనటువంటి ఆరోపణను మేము చేసినప్పుడు వారు ముఖ్యమంత్రి గారు అయినా మంత్రులు అయినా ఎవరి పైన అయినా చేయడానికి మాకు అధికారం వుంది, దాని మీద వారు క్లారిఫికేషను చెప్పుకుంటారు· కాని దురదృష్టం, మేము ఏ ఆరోపణలు చేసినా ఆ ఆరోపణలు అన్ని రికార్డులోకి పోవు అని మీరు ఎక్స్‌పంజ్ చేస్తూ కూర్చుంటే మేము ఎందుకు రావాలి? సిన్న ఉదాహరణకు, కర్నూలు జిల్లాలో కల్తీ సారా, దొంగ సారా···

మిస్టరు స్పీకరు:- నేను వాటి బోలికి పోవడం లేదు· నాగేశ్వరరావు గారు చెప్పారు, ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు మేము సమాధానం అడుగుతుము అని· మీరు యీ సభను నడవనివ్వరు· ప్రభుత్వాన్ని మీరు యిప్పుడు యాక్షను తీసుకోవాలనే పరిస్థితి తెస్తున్నారు· మీరు ఏది అవసరమో అదే చేస్తున్నారు···

(ఇంటరప్షన్స్)

ప్రభుత్వానికి నేను చెబుతున్నాను...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, మీరు వినండి. నిన్న ముఖ్యమంత్రి గారి పైన మేము ఆరోపణలు చేస్తే మా ఆరోపణలు అన్నింటిని ఎక్స్‌పంజ్ చేశారు.

మిస్టరు స్పీకరు.- ఎవరు చేసినా నేను ఎక్స్‌పంజ్ చేశాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు.- ముఖ్యమంత్రి గారు మాత్రం తెలుగు దేశం నాయకుల మీద ఆరోపణలు చేస్తే అవి అన్ని రికార్డులోకి పోయినవి.

మిస్టరు స్పీకరు:- తరువాత ఆయన వచ్చినప్పుడు అడుగుతామనే సజెషను వచ్చింది. వారిని అడగండి నాకు అభ్యంతరు లేదు. I do not allow anything.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ముఖ్యమంత్రి గారికి అధికారం వుంది. ఆయనను యాక్షను తీసుకోమనండి. యాక్షను తీసుకునే ధైర్యం లేకుండా బ్లాక్‌మేల్ చేస్తున్నారు. ఆయన అధికారము పెట్టుకొని బెదిరింపుతో చేస్తున్నారు-మా మీద...

Mr. Speaker:- The matter is over now.
మీరు దృష్టికి తెచ్చారు. అయిపోయింది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- కాదండి, మీరు రూలింగు యివ్వండి.

మిస్టరు స్పీకరు:- నేను రూలింగు యిప్పుడు ఏదీ యివ్వను. ఛీఫ్ మినిస్టరుగారు ఏదైనా చెప్పదలచుకుంటే నాకు అభ్యంతరం లేదు. చెప్పు అని అడిగే వాడిని కాదు. ఆయన చెబితే వద్దు అనను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఛీఫ్ మినిస్టరు గారు వచ్చినప్పుడు క్లారిఫికేషను అడిగే వాళ్ళు వుందని నిన్న కూడా మేము చెప్పాము. ఆయన వచ్చినప్పుడు మేము అడుగుతాం అందుకని దయచేసి బిజినెస్ నడపండి.

మిస్టరు స్పీకరు:- 304

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, మాకు మైకు యివ్వండి.

Mr. Speaker:- Now, I have to name you. నేను లిబరల్‌గా వున్నాను. దానిని అన్‌డ్యూ అడ్వాంటేజ్‌గా తీసుకోవలసిన అవసరం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- మేము బిజినెస్‌కు కో ఆపరేట్ చేస్తాము.

మిస్టరు స్పీకరు.- ఏమి కో ఆపరేట్ చేస్తారు?

శ్రీ ముద్దుకృష్ణమనాయుడు:- ఇది యింపార్టెంటు మేటర్, ముఖ్యమంత్రి గారు యీ సభలో ఫ్లెల్డ్ ఎలిగేషన్ను చేసారు...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మా మీద ఆరోపణ వచ్చింది.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు లేచి నిలబడ్డారు)

మిస్టరు స్పీకరు:- ఈ పద్ధతి మంచిది కాదు. Again I am saying, resume your seats. మళ్ళీ ఒకసారి చబుతున్నాను. ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు మీరు అడిగితే ఆయనా సమాధానం చెబితే నాకు అభ్యంతరం లేదు. నేను మాత్రము చెప్పమనను. This is my ruling నేను రూలింగు యిచ్చాను. మీరు కూర్చోండి.. మాధవరెడ్డి గారు.

శ్రీ యతిరాజారావుగారూ-మీరు సీనియర్ అయి ఉండి కూడా జూనియర్సు మాట్లాడుతూ ఉంటే మీకు సంబంధం లేదని అంటారా?

శ్రీ ఎన్ యతిరాజారావు (చెన్నూరు):-అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు ఒక విషయం చెప్పారు. తెలుగు దేశం పార్టీ వారు దొంగ సారా వ్యాపారం చేస్తున్నారని చెప్పారు. అందుచేత ముఖ్యమంత్రిగారు వచ్చి క్లారిఫికేషన్ను ఇస్తే సరిపోతుంది అంటున్నాము. అందులో తప్పు ఏమి ఉంది? అందుచే ముఖ్యమంత్రిగారి నుంచి క్లారిఫికేషన్ను ఇప్పించండి.

మిస్టరు స్పీకరు:- ఇప్పుడు వారు ఇక్కడ లేకపోతే వారిని నేను ఎందుకు పిలిపించాలి? ఇప్పుడు శ్రీ నాగేశ్వరరావుగారు ఏమి చెప్పారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, ఇదివరకు ముఖ్యమంత్రిగారిని పిలిపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి; అటువంటి ఉదంతాలు చాలా ఉన్నాయి. నేను చాలా రోజులనుంచి ఈ హౌసులో ఉన్నాను. మమ్ములను సస్పెండు చేయాలని నిర్ణయం చేసుకోని వస్తే మాకేమి అభ్యంతరం లేదు. మేమంతా సస్పెండు కావడానికి సిద్ధంగా ఉన్నాము; దయచేసి ముఖ్యమంత్రిగారిని పిలవండి. మాకున్నటువంటి సందేహాలు,

సంశయాలు మేము అడుగుతాము, వారు ఇస్తే ఇస్తారు, ఇవ్వకపోతే మేము తరువాత వాటి గురించి ఆలోచిస్తాము-ఏమీ చేయాలో·

మిస్టరు స్పీకరు:- నేను ముఖ్యమంత్రిగారిని పిలిపించడం లేదు· ఇంతకు ముందు శ్రీ నాగేశ్వరరావుగారు, అసోడిషను పక్షం అంతా చెప్పినట్లు వారిని మీరు అడిగి వారు సమాధానం చెబితే నేను అడ్డు పడేది లేదు· కాని నేను చెప్పమని కోరేది ఏమీ లేదు ఇది నా రూలింగు· ముఖ్యమంత్రిగారు ఎట్లాగా అసెంబ్లీకి వస్తారు· అప్పుడు మీరు అడగవలసింది అడగండి,, వారు సమాధానం చెప్పడంలో వెనుకంజ వేయరు· వారు వచ్చినప్పుడు అడగండి· నేను 304కు వెళుతున్నాను·

(ఇంటరప్షన్స్)

నేను వారిని పిలిపించడం లేదు· వారు వచ్చినప్పుడు అడిగితే నాకు అభ్యంతరం లేదు, అడగండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి (భోన్గిర్):- మేము కూడా ఆరోపణలు చేస్తాము· ముఖ్యమంత్రి గారికి ఒక రూలు, మాకు ఒక రూలు కాదు·

మిస్టరు స్పీకరు:- మీరు కూర్చోండి·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, మీరు కోపపడితే ఎట్లాగ? మేము ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి వచ్చాము· మేము తమాషాగా రాలేదు· మా డ్యూటీ మేము చేస్తున్నాము· +

మిస్టరు స్పీకరు:- తొందరగా చెప్పండి· You want to stall the House and not to run the House.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:-సిన్న ముఖ్యమంత్రిగారు మా పార్టీ మీద, మా పార్టీ శాసనసభ్యుల మీద, నాయకులమీద ఫైట్ ఎలిగేషను చేసారు· మా దగ్గర పేరు ఉన్నాయని అన్నారు, జాగ్రత్త అని అన్నారు, మా మంత్రుల పేరు చబుతామని అన్నారు· ఇంకొకటి కూడా అన్నారు·

మిస్టరు స్పీకరు:- అది అయిపోయింది·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- సిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ వాట్ నాన్‌సెన్స్ అని అంటే అది రికార్డులోకి పోయింది· అది ధర్మమా? అది పేపర్లలో వచ్చింది· ఇది సభకు గౌరవమేనా? రెండవది-మేము రిట్నర్డు డిస్ట్రిక్టు జడ్జిని వేసాము, మీరు

శాలీస్తే కాకపోతే సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయిస్తామని అన్నారు· ఇదెక్కడైనా ఉందా? ఒక తూరి ఎంక్వయిరీ అయిన తరువాత రిపోర్టు వచ్చిన తరువాత మళ్లీ సుప్రీం కోర్టు జడ్జితో చేస్తారా? వారి సభ్యులు కూడా కోరారు· ఏమనీ? సుప్రీం కోర్టు లేక హైకోర్టు సిటింగు జడ్జితో వేయమని అన్నారు· మేము కూడా అదే చెబుతున్నాము· ఎవర్నైతే మంత్రులు, శాసన సభ్యులు ఉన్నారో అందరినీ ఆ ఉరమ్ను అండ్ కండిషన్సులో పెట్టి ఎంక్వయిరీ వేయడానికి మేము సిద్ధం· ఆ విధంగా వేయమని చెప్పండి· 294 మంది శాసనసభ్యుల మీద ఎంక్వయిరీ చేయమని చెప్పండి· ఎవరెవరికి సంబంధం ఉందో తేల్చమని చెప్పండి· ఏ ఏ శాసనసభ్యులు, ఏ ఏ మంత్రులు దొంగసారా అమ్ముతున్నారో తేలుతుంది· అప్పుడు ఎవరు దొంగ సారా అమ్మేవారో, ఎవరు మంచి సారా అమ్మేవారో, ఎవరు సారా అమ్మినారో మొత్తం తెలుస్తుంది· xxx

(ఇంటర్వ్యూన్)

మిస్పరు స్పీకరు:– ఇప్పుడు నేను ముఖ్యమంత్రిగారిని పిలిపించడం లేదు· వారు వచ్చినప్పుడు అడిగితే నాకెటువంటి అభ్యంతరం లేదు· నేను మాత్రం పిలిపించను· ఇప్పుడు 304కు వెళదాము·

Sri K. Rosaiah:- Before you go to 304, are you allowing it to go to the record?

Mr. Speaker:- That does not go to the record.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– మేము ఏమి తప్పు అన్నాము·

మిస్పరు స్పీకరు:– నేను రూలింగు ఇచ్చాను· అది పోదు· ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు మీరు ఏమి అడిగినా నాకు అభ్యంతరం లేదు· నేను బిఎసి నిర్ణయం ప్రకారం హౌసును నడపాలి· మాకు కొన్ని అపోహలు వచ్చాయి అనే మాటకు నా రూలింగు ఏమిటంటే ముఖ్యమంత్రిగారిని నేను పిలిపించదలచుకోలేదు· బిఎసి ప్రకారం ఇప్పుడు 304 నడవాలి· అందుచే 304కు వెళదాము·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– నేను అన్నది రికార్డులోకి పోతుందా లేదా?

మిస్పరు స్పీకరు:– రికార్డులోకి అది పోదు· కొన్ని అభియోగాలు ముఖ్యమంత్రిగారు చేసారనేదానిమీద వారు వచ్చిన తరువాత అడిగితే నాకు అభ్యంతరం లేదు, నేను మాత్రం పిలిపించడం లేదు·

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:- రికార్డులోకి ఎందుకు పోవు?

మిస్టరు స్పీకరు:- ఆరోపణలు ఉన్నవి రికార్డులోకి పోవు, మిగిలిన సబ్జక్టు అంతా ఉంటుంది· నేను రూలింగు ఇచ్చింది అది·

శ్రీ ఎ· ధర్మారావు:- అధ్యక్షా, తమరు రూలింగు ఇచ్చిన తరువాత వారు మళ్లీ అడగడం ఏమిటి? ఈ ఇస్యూమీద తమరు రూలింగు ఇచ్చిన తరువాత మాట్లాడినవి అన్ని పోవని చెప్పండి· రూలింగు ఇవ్వకముందు ఉన్నవి అట్టిపెట్టవచ్చు· రూలింగును వెలెట్ చేసి మాట్లాడింది మాత్రం It is objectionable and it cannot go into the record.

మిస్టరు స్పీకరు:- మీ ఆరోపణలు తప్ప ఏమీ రికార్డునుంచి పోవు అన్నాను·

శ్రీ ఎ· ధర్మారావు:- ఈ ఆరోపణలు కూడా తమరు రూలింగు ఇచ్చిన తరువాత మాట్లాడారు·

మిస్టరు స్పీకరు:- ఆరోపణలు కొన్ని ఉన్నాయని అంటే వారు సమాధానం చెప్పవలసిన అవసరం లేదు· మీరు చేసిన వేరే ఆరోపణలు రికార్డులోకి పోకూడదు·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:- వారు ఆరోపణలు చేస్తే రికార్డులోకి పోతాయా?

మిస్టరు స్పీకరు:- ఎవరి ఆరోపణలు పోవు అంటున్నాను·

(ఇంటర్‌ప్షన్స్)

శ్రీ ఎ· మాధవరెడ్డి:- నిన్న ముఖ్యమంత్రిగారు చేసిన ఆరోపణలు ఎట్లాగ పోయాయి?

Mr. Speaker:-I am not allowing to go for the record also

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:- వాట్ నాన్‌సెన్స్ అంటే ఎట్లాగ పోయాయి?

శ్రీ ఎ· మాధవరెడ్డి:- ముఖ్యమంత్రిగారికి ఒక న్యాయం, మాకు ఒక న్యాయమా?

Mr. Speaker:- Don't you like to hear me? You are not allowing the House....

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రిగారు చేసిన ఆరోపణలు ఉన్నాయంటే వారు వచ్చినప్పుడు అడిగితే అభ్యంతరం లేదు· వేరే విషయాలు ఏమీ రికార్డులోకి పోవు· ఆరోపణలు ఉన్నాయని చప్పినదానిపైనా మీరు అడిగినదానికి వారు సమాధానం చెబితే నేను వద్దు అనడం లేదు· నేను ముఖ్యమంత్రిగారిని పిలిపించడం లేదు అనేది పోతుంది అన్నాను· You should note it that I have given much time also. Yes, 304.....

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- మేము ఏమి అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు· 'వాట్ నాన్‌సెన్స్' అని ముఖ్యమంత్రిగారు చెప్పారని పేపర్లలో వచ్చింది· అది సభకు గౌరవమా?

Mr. Speaker:- Nobody can go against the rulling. Yes, 304.....

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, మేము అన్‌పార్లమెంటరీగా మాట్లాడం లేదు· నిన్న ముఖ్యమంత్రిగారు వాట నాన్‌సెన్స్ అని అన్నారని పేపర్లలో వచ్చింది యిది శాసనసభకు గౌరవమా? శాసనసభను అగౌరపరిచారు.....

మిస్సరు స్పీకరు:- .....నేను అయిపోయిందని చెప్పాను· ఓపిక పట్టాలి·

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· నాగేశ్వరరావు:- మేము నోటీసు చేయలేదు· వారు అని ఉంటే అడుగుతాము·

మిస్సరు స్పీకరు:- నేను యిప్పుడు రూలు 304 క్రింద ఉన్న మాటకు లేసుకుంటున్నాను· ....వారు ఎవరో అన్నది ఎమో పోయిందట.... వేరు అన్నది పోలేదట· అది ఒక అభియోగం· దానిని పిత్‌డ్రాచేసుకోవాలని అంటున్నారు·

Sri P. Nageswara Rao:- Let them be given an opportunity.

(ఇంటరప్షన్స్)

మేము వినలేదు· వారు వచ్చినప్పుడు రిప్లయి అడుగుతాము, ఎవరెవరి విజ్ఞతను బట్టి-స్టేటుమెంటు యివ్వడానికి అవకాశం యివ్వాలని కోరుతాం· ఎవరికైనా నిరసన తెలపడానికి డెమొక్రటిక్‌ప్రాసెస్‌లో బయటకు పోవడానికి అవకాశం ఉంది· యిక బిజినెస్‌లోకి వెళ్దాము· Then we can proceed with the business. నిరసన తెలియ

వేయవచ్చు· సభ ద్వారా డెమొక్రటికు ప్రొసెస్‌లో బయటకు పోవడానికి వారికి అవకాశం ఉంది· రూలు 304 ను తీసుకందాము·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– ముఖ్యమంత్రిగారు 'వాట్ నాన్‌సెన్స్' అన్నది రికార్డులోకి పోయింది· మేము ఇంపార్టెంటు ఇస్యూస్ రైజ్ చేసినా రికార్డుల్లోకి పోవు·

మిస్టరు స్పీకరు:– పేపర్సులో వచ్చినటువంటి విషయాలు పెట్టుకుని ఆరోపణలు చేస్తున్నారు····

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– రికార్డును చూడండి····

Mr. Speaker:– You don't hear. చెప్పి చెప్పి నోరు నొప్పిపుడుతున్నది· వారు లేరు· వారు వచ్చాక చెబితే నాకు అభ్యంతరు లేదు·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– రోశయ్య గారిని చెప్పమనండి····అనలేదు అని చెప్పమనండి· రికార్డును తెప్పించుకుని చూడండి· వైకోర్టు జడ్జితో గాని సుప్రీం కోర్టు జడ్జితో గాని ఎంక్వైరీ చేయమనండి· ప్రభుత్వం ఉంది·

మిస్టరు స్పీకరు:– ఇట్లాగే పదే పదే మాట్లాడితే నేను ఏమి చేయలేను· మీ యిష్టము వచ్చినట్లు మాట్లాడితే – గవర్నమెంటు బిజినెస్ నడిపేది ఎట్లాగు?

శ్రీ యన్· చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ప్రతిపక్షంగా– బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా–

మిస్టరు స్పీకరు:– ····బాధ్యత····

శ్రీ యన్· చంద్రబాబు నాయుడు:– మీకు అనుమానం వస్తే మేము ఏమీ చేయలేము· ప్రజాస్వామ్యంలో బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా మేము అనేక సమస్యలను తీసుకుని వస్తూ ఉంటే–మాకు మైకులు యివ్వకుండా – రికార్డులోకి పోనివ్వకుండా ఎక్సపంజు చేస్తున్నారు· మేము మిమ్మల్ని కోరేది· ఏమిటంటే ఎవర్నైనా సరే ఈ హౌసులో అందరి మెంబర్సులో సమానంగా ముఖ్యమంత్రిగారిని గాని, మంత్రులను గాని· అందరిని సమానంగా చూడవలసిన బాధ్యత మీపైన ఉంది· ఆ ప్రకారంగా చూడాలని కోరుతున్నాను·····

మిస్టరు స్పీకరు:– చూస్తాను·

శ్రీ యస్· వందేబాబు నాయుడు:– ఎవర్నైతే సభానాయకులుగా ముఖ్యమంత్రిగా ఉన్నారో వారు 'వాట్ నాన్‌సెన్స్' అనే మాట వాడవచ్చునా?

Mr. Speaker:– I will look into it. రికార్డులోంచి తొలగిస్తాము. నేను వినలేదు·····

శ్రీ యస్· వందేబాబు నాయుడు:– ముఖ్యమంత్రిగారు మా మీద ఆరోపణలు చేస్తూ ఉంటే మాకు సమాధానం చెప్పుకునే స్వేచ్ఛ ఉంది· కాని సమాధానం చెప్పనివ్వకుండా– చెప్పినా–రికార్డులోకి పోనివ్వకుండా ఎక్స్‌పంజ్ చేస్తూ ఉంటే మేము అసెంబ్లీకి వచ్చి ఏమి ప్రయోజనం ఉంది· దయచేసి ఆలోచించండి· ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతున్నాను· ఈ రోజున మా పార్టీ సభ్యులము ముఖ్యమంత్రిగారి ప్రవర్తనకు వ్యతిరేకంగా ఈ పూట నుంచి వాకౌట్ చేస్తున్నాము·

(షేమ్ షేమ్ అని కేకలు····)

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· రోశయ్య:– వారి ఉపన్యాసాలు రికార్డులోకి పోవడానికి వీలు లేదు· దయచేసి ఎక్సుపంజ్ చేయండి· వారికి అనుమతి యివ్వలేదు· వారు ఏ రూలు ప్రకారంగా మైకుతీసుకుని అవకాశం తీసుకుని మాట్లాడుతున్నారు· రికార్డులోకి పోవడానికి వీలు లేదు· I want a ruling from the Chair.

(సభ వెలుపలికి వెళ్లబోతున్నటువంటి తెలుగుదేశం సభ్యులు

తిరిగి స్పీకరు గారి పోడియం వెపుకు రాసాగారు)

('రికార్డులోకి పోవాలని', 'సి యం డౌన్ డౌన్' అని నినాదాలు చేశారు)

మిస్టరు స్పీకరు:– రికార్డులోకి పోదు అని నేను చెప్పలేదు····

(ఇంటరప్షన్స్)

మీరు నిరసన తెలియచేశారు· మీరు ఒక మాట అన్నారు· మీరు మాట్లాడినది రికార్డులోకి పోదు అని నేను అనలేదే· నిరసన తెలియచేస్తున్నారు· యిక మీరు వెళ్లవచ్చును·

Sri K. Rosaiah:– I want a ruling from the Chair. తరువాత జరగవలసిన బిజినెస్ తీసుకోండి· ముందు రూలు 304 మీద మాట్లాడుతామని అక్కడ మాట్లాడి వచ్చారు· యిక్కడకు వచ్చి ఎవేవో విషయాలు మాట్లాడినారు· వచ్చి ఒక గంట అయిపోయింది·

మిస్టరు స్పీకరు:– నేను ఒక్కటే చెబుతున్నాను· మొదట మాట్లాడినది పోదు· వారు నిరసన వ్యక్తము చేసి బయటకు వెళ్లి పోతున్నారు, నేను ఏమి చేయలేదు·

(తెలుగుదేశం పార్టీ గౌ· సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ కె· రోశయ్య:– వారు అనేకమైన విషయాలు మాట్లాడినారు· అనేక ప్రసంగాలు చేశారు·
నిరసన వ్యక్తము చేసి పోయే హక్కు వారికి ఉంది· బిజినెస్ నడిపే హక్కు మాకు లేదా?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· నాగేశ్వరరావు:– ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసి వాకౌట్ చెయడానికి వారికి హక్కు ఉంది· ఆ విషయాలు ప్రజలకే వదిలిపెడదాము· నిరసన చేస్తూ వాకౌట్ చేసినది రికార్డులో ఉంటుంది· I can only appeal to the Minister not to insist on anything. (Interruptions)

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– వారు పదే పదే విజ్ఞప్తి చేశారు· వారు ప్రజాస్వామ్య పద్ధతిలో వాకౌట్ చేశారు· దానికి రికార్డ్సులోంచి తీసివేయకండి· దీనిలో తప్పు ఏమి ఉన్నది·

మిస్టరు స్పీకరు:– బిజినెస్ తీసుకుందాము· 304 తీసుకుందాము·

శ్రీ కె· రోశయ్య:– గవర్నమెంటు బిజినెస్ నడుపుకోవాలా వద్దా? వారు ఏ రూలు ప్రకారం 11–00 గంటల దాకా మాట్లాడినారు? వారి అనుమానాలు గాని, నిరసన గాని ఏ రకంగా వ్రాసిడింగ్సు క్రింద ఎలా చేసినారు···· ఎలా చేసినప్పుడు అడిగే హక్కు లేదా····ఏ రూలు క్రింద వారు అభ్యంతరము గాని, నిరసన గానీ ఏ ప్రొసీజరు ప్రకారంగా ఎలా అయింది? అది ఎందుకు రికార్డులోకి వెళ్ళుతుందని అడిగే హక్కు మాకు లేదా అని నాగేశ్వరరావు గారిని అడుగుతున్నాను వారు 50 నిముషాలకు వెచిలుకు ఏవో మాట్లాడితే అది రికార్డులో వుండకూడదని చెప్పే హక్కు మాకు లేదని అంటే ఎట్లానండి? నేను కాటొగారికల్‌గా ఒకటి అడుగుతున్నాను· ప్రభుత్వ బిజినెస్‌ను నడపకూడదని అంటారా చెప్పమనండి· బిజినెస్ కొరకు మమ్ములను వుండమంటారా లేదా? ఈ హౌస్ ఫ్రీ ఫరాల్ – వారు ఇష్టము వచ్చినట్లుగా మాట్లాడితే–మిస్టరు స్పీకరు–నేనిప్పుడు 304 తీసుకోకుండా, బిల్లుకు వెళ్ళుతున్నాను· ప్రతిపక్ష సభ్యులు సహకరిస్తారని హోర్ లీడర్సు అన్నారు· 304 పోస్టుపోన్ చేయదలచుకొన్నాను, ఇప్పుడు టైం లేదుగనుక· వారిని అడిగే ప్రభుత్వ బిల్లును తీసుకొంటున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:–304 ప్రభుత్వానిది కాదా సార్? ఉద్యోగముతో మాట్లాడితే ఎట్లా సార్? 304 రావాలి· దానికి జవాబు రావాలి· ఇది ప్రయివేటు మెంబర్సు బిజినెస్ కాదు·

మిస్టరు స్పీకరు:– 304 తీసుకుంటే టైం లేదు· అశోకగజపతిరావు గారు కూడా బిల్లు చేద్దామని ఒప్పుకున్నారు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– చేయనీయండి· మాకేమి అభ్యంతరం లేదు· జరగనీయండి· చిన్న బిల్లును తీసుకోమనండి· కాని ఇది ప్రిసిడెంట్ కాకూడదు·

సభా సమక్షములో ఉంచిన పత్రాలు

Mr. Speaker:- All papers are deemed to have been laid.

PAPERS LAID ON THE TABLE

1. re: Annual financial statement for 1993-94 and supplementary Financial Statement for 1992-93 of A.P.S.E.B.

Copy of the Annual Financial Statement for 1993-94 and Supplementary Financial Statement for 1992-93 of Andhra Pradesh State Electricity Board, as required under Section 61 of the Electricity (Supply) Act, 1948.

2. re: Annual Accounts of Andhra Pradesh State Electricity Board for the year 1992-93, duly certified by the A.G. A.P. Hyderabad.

Copy of the Annual Accounts of Andhra Pradesh State Electricity Board for the year 1992-93, duly certified by the Accountant-General, Andhra Pradesh, Hyderabad, as required under sub-section (5) of Section 69 of the Electricity (Supply) Act, 1948.

3. re: Annual Administration Report of the A.P.S.E.B. for the year 1992-93 as required under sub-section (1) of Section 75 of the Electricity (Supply) Act, 1948.

Copy of the Annual Administration Report of the Andhra Pradesh State Electricity Board for the year 1992-93 as required under sub-section (1) of Section 75 of the Electricity (Supply) Act, 1948 as amended by the Electricity (Supply) Amendment Act, 1966 read with the Rule 59 of the Andhra Pradesh Electricity (Supply) Rules, 1958.

ప్రభుత్వ బిల్లులు

(1) 1993, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (రెండవ సవరణ) బిల్లు

Minister for Commercial Taxes (Sri Kudipudi Prabhakara Rao):- Sir, I beg to move: "That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1993."

Mr. Speaker:- Motion moved. The question is: "That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(2) 1993, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూముల పన్ను నిర్ధారణ (సవరణ) బిల్లు

Sri K. Rosaiah:- Sir, on behalf of the Revenue Minister I beg to move: "That leave be granted to introduce the Andhra Pradesh Non-Agrilcultural Lands Assessment (Amendment) Bill, 1993."

Mr. Speaker:- Motion moved.

The question is:- "That leave be granted to introduce the Andhra Pradesh Non-Agricultural Lands Assessment (Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(3) 1993, ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) బిల్లు

Sri K. Rosaiah:- Sir, I beg to move: "That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) Bill, 1993 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

Sri P. Nageswara Rao:- Sir, We want to discuss it.

(Interruptions)

Mr. Speaker:- They have reached an agreement and on the basis of the agreement they have done it.

Sri P. Ashoka Gajapathi Raju:- This will be a set back.

Mr. Speaker:- I have asked all the floor leaders. They have agreed to take up the Bill.

Sri P. Nageswara Rao:- We want to discuss it.

శ్రీ సివెూచ్. విద్యాసాగరరావు:- ఈ బిల్లు వేల మందికి సంబంధించిన విషయం లక్ష ఉద్యోగాలు ఇస్తామని - కనుక ఈ బిల్లుపై చర్చ జరగాలి

మిస్టర్ స్పీకర్:- మీరందరూ అభ్యర్థి అయిన తరువాతనే టేకప్ చేసుకొంటున్నాను. అందరూ ఒప్పుకున్నారు. ఫ్లోర్ లీడర్స్ ఒప్పుకున్నారు.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- రోశయ్యగారు 304ను ప్రక్కకు పెట్టి బిల్లును తీసుకోవడంలో వ్యాధాన్యత ఇవ్వవలసిన అవసరం లేదు· వత్తిడిమీద *** షేయకండి సార్· 304 తీసుకోండి·

శ్రీ టి· వెంకటేశ్వరరావు:- ఇది కన్వెన్షన్ కాకూడదు·

మిస్టర్ స్పీకర్.- ఇది కన్వెన్షన్ కాదు· ఫ్లోర్ లీడర్స్ అనుమతితోనే షేయడం జరిగింది· అంతేగానీ, *** అనేది కాదు· ఆ మాట రికార్డులోకి వెళ్లదు· రోశయ్యగారూ, బిల్లు యొక్క శాలియెంట్ ఫీచర్ చెప్పండి·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, ఇటీవల జారీ చేసిన ఆర్డినెన్స్‌ను రీప్లేస్ చేస్తూ ఈ బిల్లును ప్రవేశపెట్టాము· ఈ బిల్లు యొక్క ప్రధానమైన ఉద్దేశము – రాష్ట్రములో కొంత కాలంగా ఎస్·ఎం·ఆర్· పేరుతో లేకపోతే డెయిలీ వేజెస్ పేరుతో, రకరకాల షేర్లతో కొన్ని నియామకాలు శాస్త్రీయంగా కాకుండా అశాస్త్రీయంగా జరిగాయి· వాటిలోకి తరువాత వెళ్లుతాను· భవిష్యత్తులో అలాంటివి నివారించడానికి ఒక కట్టుదిట్టమైన పట్టము చేయాలనే భావనతో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ముందు, ప్రభుత్వము ఈ బిల్లును ప్రవేశపెట్టింది· దీనిలో వున్న విషయాన్ని క్లుప్తంగా మనవిషేస్తున్నాను· మనము, డి·ఎస్·సి·అని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ అని ఇలాంటి రెగ్యులర్‌గా, ఎంప్లాయిమెంట్ ఎక్సేంజిద్వారా సెలెక్షన్ అని, ఏమైనా ప్రభుత్వోద్యోగాలలో ఖాళీలు ఏర్పడితే, ఆ ఉద్యోగాల స్థాయిని బట్టి మనమే కొన్ని అంగీకృతమైన శాస్త్రీయమైన పద్ధతులున్నాయి కానీ ఆ పద్ధతులకు భిన్నంగా అంటే ఎంప్లాయిమెంట్ ఎక్సేంజి నుండి పేరు రాకుండానే కొన్ని నియామకాలు జరిగాయి, అక్కడక్కడ· ఆ నియామకాలు అయిన తరువాత ఏమంటున్నారంటే, మమ్ములను రెగ్యులరైజ్ చేయాలని కోర్టుకు వెళ్లడమో, లేదా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్లడమో, కొంతకాలంగా పని చేసిన తరువాత సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయించుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారు· అంతేకాకుండా, మనకు రాజ్యాంగ రీత్యా, ఎస్ సి , ఎస్ టి , బి సి లకు రిజర్వేషన్స్ ఉన్నాయి కానీ, ఇదివరకు జరిగిన ఉద్యోగాల తీరుతెన్నులను కొన్నిటిని జాగ్రత్తగా చూస్తే, రిజర్వేషన్లు సూత్రానికి తిలోదకాలు ఇచ్చి, వాటిని అటకెక్కించకుండానే, నియామకాలు జరిగాయి· అందువల్ల, ఈ బిల్లు యొక్క ప్రధాన ఉద్దేశము ఏమంటే, భవిష్యత్తులో జరుగబోయే ఉద్యోగాలు ఏమైనాసరే, శాస్త్రీయంగా గౌరవపద్ధతిలో ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీ ద్వారానో, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారానో లేదా సెలెక్షన్ కమిషన్ ద్వారానో, లేదా ఎప్పుడయినా, నియామకము అవసరమని అనుకుంటే స్పెషల్ క్యాలిఫయింగ్ టెస్ట్ ద్వారానో రిజర్వేషన్ జాగ్రత్తగా పాటించి నియామకము

*** Expunged as ordered by the Chair.

జరపాలని ఒకటి. మరొకటి, చాలా కాలంగా ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీలలో రిజిష్టరు చేసుకొని అందరూ ఉపాధి సౌకర్యము కొరకు ఎంతో కాలంగా ప్రయత్నము చేస్తున్నారు. వాళ్లకు సరియైన ఉపాధి సౌకర్యాలు కల్పించాలనేది మరొకటి. మూడవది, కమిటీలు, ఏ.పి.పి.ఎస్.సి. వుంది. దీనికి కొన్ని బాధ్యతలు అప్పజెప్పాము. కొన్ని పోస్టులను భర్తీ చేసేటప్పుడు, ఏ.పి.పి.ఎస్.సి.కి తెలియకుండానే లేకపోతే డి.ఎస్.సి.కి తెలియకుండానే మనం నియామకాలు చేస్తూ వుంటే కమిటీలకు సక్రమంగా నిర్వహించే అవకాశము లేకుండా పోతున్నది. ఏ కమిటీకి ఏ కార్యక్రమాన్ని నిర్దేశించామో, ఆ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా లేఖలూలనే మాట. ఏ పోస్టులయినా భర్తీ చేయాలన్నప్పుడు, ఫయినాన్షియల్ కమిట్‌మెంట్ ఎంత? దీని అవసరం ఏమి? వర్కు లోడు ఎంతుంది? దీని అవసరముందా లేదా? ఇవి జాగ్రత్తగా పరిశీలన చేసిన తరువాత, ప్రభుత్వము మంజూరు ఇచ్చిన తరువాత, ఉద్యోగ నియామకాలు కావాలి. ఇదివరకో అలా కానేదు. భవిష్యత్తులోనైనా ఏ ఉద్యోగినైనా నియమించేటప్పుడు, శాస్త్రీయమైన పద్ధతిలో, ఆ పోస్టుకు కావలసిన పని వుంటే, దానికి కావలసిన ఫయినాన్షియల్ కమిట్‌మెంట్ వర్కవుట్ చేయాలనే వుద్దేశం వుంది. అంతేకాకుండా, వాళ్ల రెగ్యులరైజేషన్ టైంలో శాంక్షన్డ్ పోస్టులు కాకుండా, ఎక్కడో నియామకాలు జరిగి, అవన్నీ శాంక్షన్ చేయాలంటే, శాంక్షన్ పోస్టులకు దెబ్బతగులు తున్నది. ఇదివరలో అపాయింట్‌మెంట్స్ అన్నీ చాలా సందర్భాలలో, ఎవరినో ఎలాగో మానేజ్ చేసుకొని, అక్రమంగా, న్యాయానికి విరుద్ధంగా, అర్హులైనవారికి రావలసిన అవకాశాన్ని గద్దలాగా తన్నుకొని పోయిన సందర్భాలున్నాయి. అవి పునరావృతం కాకూడదనే వుద్దేశ్యమే ఈ బిల్లు యొక్క ఉద్దేశము. అది భవిష్యత్తులో పునరావృతం కాకుండా చేయాలనే ఉద్దేశముతో, అంతేకాకుండా ఏ అధికారి అయితే, అధికారి కాని అనధికారి కాని నియమ నిబంధనలకు విరుద్ధంగా అపాయింట్‌మెంట్స్ చేస్తారో వారి పైన తగు చర్య తీసుకోవాలి. ఆ చర్య తీసుకుంటే భవిష్యత్తులో ఈ తప్పులు పునరావృతం కావు. ఏవరైనా పొరపాటు చేస్తే, inspite of stringent rules..... ఎక్కడయినా పొరపాటు జరిగితే వారి మీద తగు చర్య తీసుకొనే అధికారం ప్రభుత్వానికి ఉండాలి. ఇదివరలో ఉన్నటువంటి అధికారాన్ని మళ్లీ పకడ్బందీగా తీసుకోవాలనే ఉద్దేశముతో కొన్ని నియమాలు ఎలా జరిగాయి ఏమిటి అనే మాట ఉదాహరణకు నేను మనవిచేస్తాను. మనము టాంక్‌బండ్‌ని బ్యూటిఫై చేసి కొన్ని విగ్రహాలు ప్రతిష్ఠించ చేసుకొని ఆ టాంక్‌బండ్‌ను ఒక టూరిస్ట్ స్పాట్‌గా డెవలప్ చేయాలనే ఉద్దేశముతో ప్రభుత్వం అలోచన చేసి దానికి ఒక మంచి గార్డెన్ చేయాలనే భావనతో కొంత డబ్బు మంజూరు చేయడం జరిగింది. కాని ఆశ్చర్యం ఏమిటంటే ఆనాడు ఉన్నటువంటి డైరక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అక్కడ 30 మంది ఎస్.ఎమ్.ఆర్.ను అప్పాయింట్ చేశాడు. గార్డెన్‌కు కావలసినటువంటి లే అవుట్ అప్రూవల్ లేదు. గార్డెన్ చేస్తే దానికి 30 మంది ఎస్.ఎమ్.ఆర్. అక్కరలేదు. ప్రభుత్వం గార్డెన్ డెవెలప్ చేస్తే దానికి ఇచ్చిన ఎమౌంట్‌ను ఖర్చు పెట్టారు. ఆ 30 మంది కూడా ఒకనేళ కొద్ది గార్డెన్ చేస్తారు అనుకుంటే

అధ్యక్షా, తమందరికి తెలుసు లెంగ్త్ కాని విడ్త్ కాని మాస్తే 30 మంది ఎన్·ఎమ్·ఆర్స్. ఒక మూడు మాసాలు, 6 మాసాలలో హూర్తి చేయాలి, కాని అట్లా కాదు· ఐదారు సంవత్సరాల తరువాత ఒకానొక సందర్భములో ప్రభుత్వ దృష్టికి వచ్చింది· అంతకుమునుపు ఎప్పుడూ కూడా రాలేదు· ఇప్పుడు వారు మమ్మల్ని రెగ్యులరైజ్ చేయండి అంటున్నారు· ఆ టాంక్ బండ్ మీద ఒక 10 గజాలు వెడల్పు ఉంటే ఏ లెంగ్తో నాకు సరిగా తెలియదు· 30 మంది ఎన్·ఎమ్·ఆర్స్‌ని ఈవేళ గార్డెనర్స్‌గా మార్చి పేస్కేల్స్‌తో పని చేయవలసినటువంటి అవసరం లేదు· ఇలాంటివి అనేకమైనవి ఉన్నాయి· ఉదాహరణకు మనవిచేస్తాను· మున్సిపాలిటీలలో ఎన్·ఎమ్·ఆర్స్‌ని 3,502 మందిని అప్పాయింట్ చేయడం జరిగింది· రాష్ట్రములో ఉన్నటువంటి ఎ·బి సి అన్న పురపాలక సంఘాల పరిధిలోకి వెళ్లను· ఎక్కడైనా కాని ఉన్న వర్క్‌లోడ్‌తో సమీక్షం లేకుండా, శాంక్షన్ లేకుండా 3502 మందిని వేసుకున్నారు· అలాగే ఎ·పి· అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్· 350 మందిని నేరారు· దానిలో 189 మంది రెగ్యులరైజ్ అయ్యారు· ఇంకా మమ్మల్ని కూడా రెగ్యులరైజ్ చేయమని అడుగుతున్న వారి సంఖ్య 165, అలాగే ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్· 667 మందిని నేరారు· 311 మంది రెగ్యులరైజ్ అయ్యారు· మీగతా 356 మంది మమ్మల్ని రెగ్యులరైజ్ చేయమని అంటున్నారు· ఇలాగే చాలా ఉన్నాయి· నేను అవి ఇవ్వేవనన్నే మాట మనవి చేస్తున్నాను·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– స్మెక్లోస్యయిట్ చేసి కాపీలు మాకు ఇవ్వండి·

శ్రీ కె· రోశయ్య:– ఇస్తాను· మరొక గ్లేరింగ్ ఎగ్జాంపుల్ కూడా మనవిచేస్తున్నాను. ఇది ఎవరు చేశారు అని యెల్లయ్య, పుల్లయ్య బోలికి నేను వోవడం లేదు· ఎవరు చేసినా మనమందరం కూడా ఇలాంటి వాటిని భవిష్యత్తులో పునరావృతం కాకుండా చేయాలనే ఉద్దేశం తప్ప నేను ఎవరినీ అనడం లేదు· వీకర్ సెక్షన్స్ హావుసింగ్ కార్పొరేషన్ ఉంటే 1765 మంది వర్క్ ఇనస్పెక్టర్స్‌ని 370 మంది హయ్యర్ లెవెల్ ఆఫీసర్స్‌ని అప్పాయింట్ చేయడం జరిగింది· దీనికి ఒక నార్మ్ లేదు· వర్క్ ఇనస్పెక్టర్స్ ఎంత పని చేయాలి, వారి వర్క్‌లోడ్ ఏమిటి, వర్క్‌లోడ్‌ను బేస్ చేసి కలక్ట్ చేసినది ఏది ఆనాడు ఉన్నటువంటి వారు చేయలేదు· దరఖాస్తు తీసుకోవడం ఉద్యోగములో అప్పాయింటెడ్ అనడం అతను చేరడం, కొన్నాళ్లు అయిన తరువాత నాకు రెగ్యులర్ పేస్కేల్ ఇవ్వమని అడగడం కూడా ఉన్నాయి· అందువల్ల ముద్దుకృష్ణమనాయుడుగారు అడిగినట్లుగా మొత్తం 16099 మంది అప్పాయింట్ అయ్యారు· ఇందులో 3184 మంది రెగ్యులరైజ్ అయ్యారు, ఇంకా 12917 మంది రెగ్యులరైజేషన్ కోసం ఉన్నారు· వీరు వివిధ స్థాయిలలో కూడా ఒత్తిడి తెస్తున్నారు కొందరు కోర్టులకు వెళ్లారు·····

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– యూనివర్శిటీలు, దేవస్థానములలో·····

శ్రీ కె. రోశయ్య:- నేను టోటల్ అంతా కలక్ట్ షేయడం లేదు. ఫర్ ఇలస్ట్రేషన్స్ కొన్ని తీసుకువచ్చాను. నాకు దొరికిన సమాచారం ప్రకారం పెద్ద అలార్మింగ్ ఫిగర్ ఉంది. నేను ఇవన్నీ ఇక్కడ మీకు ఇస్తాను, ఇంకా కూడా నేను ఎగ్జామిన్ షేయిస్తాను. ఇంకా ఎక్కడెక్కడ ఉన్నాయి అనేది. నా అపీలు ఏమిటంటే భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నియామకాలకు తావు లేకుండా ఎవరైనా అక్రమమైన నియామకాలు షేస్తే అతని పైన చర్య తీసుకోవాలి. క్రమబద్ధమైన పద్ధతిలో ఎవరైతే యువకులు క్వాలిఫై అయి చాలా ఏళ్లుగా అర్హులై ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లలో ఉన్నారో వారికి అన్యాయం జరగకుండా షేయాలనే ఉద్దేశంతో....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఉన్న వారు అట్లానే ఉంటారు, ఫ్యూచర్లో వారి కోసం.....

శ్రీ కె. రోశయ్య:- ప్రాస్పెక్టివ్‌గా క్రమబద్ధీకరణ, ఫిలప్ చేసుకొందాము. ఇలాగ ఇర్రెగ్యులర్‌గా షేసుకోకూడదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఉన్న వారిని రెగ్యులరైజ్ షేస్తారా?

Sri K. Rosaiah:- That has to be examined. ఇప్పుడు ఉన్నటువంటి అప్పాయింట్‌మెంట్స్ ఒక్కొక్కటి ఎగ్జామిన్ షేయవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు ఫిజికల్లీ హేండికేప్డ్ కార్పొరేషన్ ఉంది, సుమారుగా రెండు వందల పైచిలుకు మంది అప్పాయింట్ అయ్యారు, కొన్ని పోస్టులకు అయితే బి.ఏ. కావాలి కాని 10వ క్లాసు వారిని వేశారు. No employment exchange.... ఫిజికల్లీ హేండికేప్డ్, కార్పొరేషన్‌లో సుమారుగా 100 మంది ఫిజికల్లీ హేండికేప్డ్ ఉన్నారు. వారిని మానవతా దృక్పథముతో రెగ్యులరైజేషన్‌కి పొసిబుల్ లేకపోయినా చూడాలి. అందువల్ల వీటిలోనే కూడా సెలెక్టివ్ అనే వీరందరిని క్రమబద్ధీకరణ షేయడం కాదు. Each case has to be examined They are being examined at different stages కొన్ని కోర్టులలో ఉన్నాయి కాని ఇవన్నీ చూసిన తరువాత ప్రభుత్వానికి కలిగిన భావన ఏమిటంటే ఇది ప్రమాదకరమైన పరిణామం, భవిష్యత్తులో అయినా ఒక అడ్డుకట్ట షేసి, ఈనాటి వరకు జరిగినవి ఏవో తరువాత ఆలోచిద్దాము. రేపటి నుంచి ఈ మాదిరిగా అడ్డుకోలుగా అక్రమ నియామకాలు ఏవో బేక్‌డోర్‌లో రెగ్యులర్ పొసిజర్ కాకుండా జరపకుండా తగు చర్యలు తీసుకొనే దానికి కావలసినటువంటి ఏర్పాటుతో ఈ బిల్లు తీసుకువచ్చాము. ఈ బిల్లు అందరికి బహుశా ఆమోదయోగ్యమైన బిల్లు. దయచేసి బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- క్వాలిఫై కాకుండా పోతే లోయర్ క్వాలిఫికేషన్స్ 10వ క్లాసు అన్నారు. వారికి క్లర్క్స్ కాకపోతే అటెండర్ ఇవ్వండి.

శ్రీ కె· రోశయ్య:– ఇక్కడ స్పెషియలైజేషన్ ఈజ్ కేసు గురించి చెప్పడం సాధ్యం కాదు· ఇంకొకటి ఏమిటంటే 10వ క్లాసు అతను He is not prepared to go as an Attendant. అయన నాకు ఏదయితే పోస్టుకి అప్పాయింట్ షేశారో, ఏ షేస్కేల్ ఇచ్చారో దానిని ఇమ్మని కోర్టుకి వెడుతున్నాడు· ఆ కోర్టులో ఏమవుతుందో తెలియదు· ఆ కేసు అలా అయితే మిగతా వారు మాకు కూడా కావాలంటారు· అందువల్ల దయచేసి అర్థం షేసుకోండి· Let us not go into the details నిన్నటివరకు జరిగినటువంటి వాటిని ఏ కేసుకు ఆ కేసు, ఏ కేటగిరీకి ఆ కేటగిరీ ఎగ్జామిన్ షేసి, కోర్టులలో ఉన్నటువంటి వాటికి కోర్టు తీర్పు వచ్చిన తరువాత ·····

శ్రీ డి· ముద్దుకృష్ణమనాయుడు:– వ్హాకోర్టు, జుడీషియరీకి వర్తిస్తుందా ఇది? ఎటువంటి ఎంప్లాయిమెంట్ ఎక్స్షేంజ్ల నుంచి రాకుండా ఉన్న వారికి వర్తిస్తుందా? అలాగే బ్యాక్లాగ్ పోస్టులు·····

శ్రీ కె· రోశయ్య:– ఏక్చువల్గా మన గవర్నమెంటు, క్వాజీ–గవర్నమెంట్ ఇనిస్టిట్యూషన్స్ కోసం వర్తిస్తాయి· కాని జుడీషియరీకి దీనిలో ప్రొవిజన్ షేదు· But still it is also under examination and similarly with regard to Universities also. మనము స్పెషియల్ అనే ఒక నిర్ణయానికి రావడానికి వీలుషేదు· కోర్టులతో మాట్లాడి దానికి కూడా ఏదైనా ఒక ప్రొసీజర్ పెట్టడానికి ప్రయత్నం షేస్తాము· same is the case with universities also. బ్యాక్లాగ్ పోస్టులు ఉన్నాయి· వాటికి ఇది వర్తించే దానికి ప్రయత్నం షేస్తాము·

Mr. Speaker:- We have to complete by 1 p.m.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· రోశయ్య:– నాయుడుగారు అడిగిన దానికి మరొక మాట చెప్పాలి· యూనివర్శిటీస్కి, ఎండోమెంట్స్కి కూడా వర్తిస్తుంది· జుడీషియరీకి షేదు· దాని గురించి మనము ఆలోచిద్దాము·

Sri P. Ashoka Gajapathi Raju:- My request to you is kindly give sufficient time to discuss this important Bill.

Mr. Speaker:- How long you want to discuss?

Sri P. Ashoka Gajapathi Raju:- Give us reasonable time.

Mr. Speaker:- Which is reasonable and which is not reasonable?

Sri P. Ashoka Gajapathi Raju:- Whatever you decide has to be implemented.

శ్రీ కె. అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, గతంలో కూడా మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఎస్.ఎం.ఆర్. లను సియమించకూడదని ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఈ బిల్లు చూస్తే ఎస్.ఎం.ఆర్.లను గాని, డెయిలీ వెజెస్‌పై పని చేస్తున్న వారిని ఎవరిని కూడా రెగ్యులరైజ్ చేయకూడదని 'బార్ ఫర్ రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీసెస్' అని సెక్షన్ 7లో పెట్టారు. No person who is a daily wage employee and no person who is appointed on a temporary basis under Section 3 and is continuing as such at the commencement of this Act shall have or shall be deemed ever to have a right to claim for regularisation of services on any ground whatsoever and the services of such person shall be liable to be terminated at any time without any notice and without assigning any reasons అని ఇందులో క్లియర్‌గా పేర్కొన్నారు. కాని రెగ్యులరైజ్ చేయకుండా ఉండడం చాలాకష్టసాధ్యమైన విషయం. ఎందుకంటే గతంలో ఎస్.ఎమ్.ఆర్ లను గాని, ఇంకెవరికిన్నైనా సరే ఎంప్లాయీమెంట్ ఎక్స్చేంజీల ద్వారా కాక ఇతరత్రా నియమించినప్పుడు 245 రోజుల సర్వీస్ పూర్తిచేస్తే వారిని రెగ్యులరైజ్ చేయాలని గత ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయమని మనవిచేస్తున్నాను. అందువల్ల నేను రోశయ్యగారికి మనవిచేసేది ఏమిటంటే బార్ ఫర్ రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీసెస్ అనేకాకుండా కోర్సులలో ఏమైనా డిస్‌ప్యూట్స్ వుంటే అది కూడా చెల్లదని పెట్టారు. దీనివల్ల ఈ రోజు పనిచేస్తున్న వారందరికీ ఈ బిల్లువల్ల అపకారం జరుగుతుంది అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు కావాలంటే ఒక టైం లిమిట్ పెట్టండి. అంటే కనీసం 245 రోజుల సర్వీసు పూర్తి

(డాక్టర్ టి. వెంకయ్య అధ్యక్ష స్థానంలో వున్నారు)

చేసిన వారిన్నైనా రెగ్యులరైజ్ చేయాలన్న నిబంధన పెట్టాలని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు ప్రవేశపెట్టిన బిల్లులో పేర్కొన్న అబ్జక్ట్స్ అండ్ రీజన్స్ చూస్తే రాష్ట్రం యొక్క ఫైనాన్షియల్ పొజిషన్ పూర్తిగా దెబ్బతిన్నదని అవగతమవుతున్నది. స్టేట్ రిసోర్సెస్‌లోంచి 105 శాతం అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్‌కే సరిపోతున్నదని తెలియజేయడం జరిగింది.

అదే విధంగా రోశయ్యగారు వెట్ పేపర్ ప్రకటించినప్పుడు 1989 లో రాష్ట్రం యొక్క ఋణం 5,200 కోట్లు ఉంటే ఈనాడు అది సుమారు 10,970 కోట్లకు చేరుకొంది· ఋణం 10,970 కోట్లకు చేరుకొన్నదని చెపుతూ దానిపై ఏటా చెల్లించవలసిన వడ్డీ వెయ్యి కోట్ల పైచిలుకు ఉందని, అలాగే అసలు ఇన్‌స్టాల్‌మెంట్లు క్రింద 330 కోట్లు చెల్లించడం జరుగుతోందని కూడా ఇందులో తెలియజేయడం జరిగింది· ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రంలో సుమారు 18 వేల టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి· అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతలు కూడా క్షీణించిపోయాయి కాబట్టి శాంతిభద్రతల పరిస్థితిని మెరుగుపరచవలసిన అవసరం ఉంది· అందుకు అనేక పోస్టులను భర్తీచేయవలసిన అవసరం ఉంది· పరిస్థితి ఇలా వుంటే ఖాళీ పోస్టులను భర్తీచేయడానికి ఏమి చర్యలు తీసుకొంటారని ప్రశ్నిస్తున్నాను· పోస్టుల్ని భర్తీచేసే విషయంలో కాంపిటెంట్ అథారిటీ నిర్ణయం తీసుకొంటుందని చెప్పారు· సంతోషమే· కాని నాకు తెలిసినంతవరకు ఫైనాన్షియల్ పొజిషన్ బాగాలేనట్టు అనిపిస్తోంది· స్టేట్ ఫైనాన్షియల్ పొజిషన్ ఎట్లా ఉందో ప్రతి గౌరవ సభ్యుడూ తెలుసుకోవలసిన అవసరం ఉంది· అందువల్ల ఈనాడు రోశయ్యగారు మరొక సారి వెట్ పేపర్ ప్రకటించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉందో తెలియజేయాలి· ఇలా ఎందుకు అడుగుతున్నానంటే మీరు చివరిలో ఒక సెంటెన్స్ పెట్టారు····· 'State will not be getting salaries on time and eventually they will not be getting their full salary also.'.... అని అన్నారు· అదెవిధంగా ఈనాడు మనం అప్పు తీసుకొన్నా ఏమైనా కార్యక్రమాల్లు పెట్టాలంటే వన్ పర్సెంట్ మిగులుతుంది· ఇలా ఎందుకు చెపుతున్నానంటే ఎంత డబ్బు వున్నా ఇదివరకు తీసుకొన్న లోన్స్ రీపేమెంట్ కోసం, తదితర ఖర్చులకు, సిబ్బంది ఖర్చులకే చాలా అవుతుందని ఆర్థిక మంత్రిగారే తెలియజేశారు· ఇలాంటి పరిస్థితి ఉంది· ఇక ఈ బిల్లుకు సంబంధించి మాత్రం మా పార్టీ తరఫున మేము కోరేది ఏమిటంటే 245 రోజులు సర్వీసు పూర్తి చేసిన ఎన్·ఎం·ఆర్·లను రెగ్యులరైజ్ చేయాలి· ఇకముందు ఎన్·ఎం·ఆర్·లను నియమించకుండా వుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు· ఇదివరకే మేము చెప్పాము, ఎంప్లాయీమెంట్ ఎక్స్ఛేంజిలద్వారా కాకుండా ఇతరత్రా ఎన్·ఎం·ఆర్·ల నియామకాలు చేయకూడదని, అలాగే రిజర్వేషన్ రూల్‌ను పాటించకుండా నియామకాలు చేయకూడదని – ఇలా చేయడం చాలా ప్రమాదకరమైన విషయమని మేము అనాడే చెప్పాం· ఇలాంటి వనులవల్ల స్టేట్ రిసోర్సెస్ బాగా దెబ్బతినే ప్రమాదం ఉంది· అందువల్ల ఒక సెలక్ట్ కమిటీని నియమించి దీనిని పరిశీలిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను· అలాగే స్టేట్ ఫైనాన్షియల్ పొజిషన్‌ను గురించి చర్చించడానికి అవసరమైతే ఒక సెషన్‌ను కూడా కాల్‌ఫర్ చేయాలని మనవిచేస్తున్నాను. ఎందుకంటే దీనిలో షేర్మాన్ అంశాలను బట్టి మాస్తే బేంక్‌రప్ట్ అయిపోయే పరిస్థితి కనపడుతోంది· 105 పర్సెంట్ సేలరీస్‌కే మెజిస్టు వాడుతున్నారు· పరిస్థితులు ఇలావుండగా

వచ్చే సంవత్సరంనుంచి లోక్సభ డిపార్టమెంట్కూడా చేయవలసిన అవసరం ఉంది. ఈ పరిస్థితులను గురించి చర్చించడానికి, ఫైనాన్షియల్ను ఎట్లా క్రమబద్ధీకరించాలన్న విషయానుగురించి చర్చించేందుకు అవసరమైతే ఒక సెషన్ను ఏర్పాటుచేసి ప్రతిపక్షాల తాలుకు అభిప్రాయాలను కూడా తెలుసుకొని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకొనేందుకు, తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. వివరీగా ఈ బిల్లుకు సంబంధించి నేను చెప్పినవాటినే గురించి మరోసారి సంక్షిప్తంగా మనవిచేస్తున్నాను. అవసరమైతే కోర్టుకుపోయే అవకాశంలేదన్నారు. అధేవిధంగా ఎస్.ఎం.ఆర్.లను తీసివేసే విధానం ఇందులో కనపడుతున్నది. దీనిపై ఫైనాన్స్ మినిస్టరుగారు ఒక స్టేట్మెంట్ ఇవ్వాలని కోరుతూ, అవసరమైతే ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, చాలా కాలం తరువాత ప్రభుత్వం ఒక ప్రయత్నం చేసింది. దీనిని ప్రశేశపెడుతూ రోశయ్యగారు దీనియొక్క ఉద్దేశాలు చెప్పారు. ఆ ఎయిమ్స్ను మాత్రం నేను బలపరుస్తున్నాను. ఈ బిల్లుకు వివరణ ఇస్తూ క్రమరాహిత్య నియామకాల మూలంగా, ఉపాధి కేంద్రములో తమ పేర్లు నమోదుచేసుకొని తమ వంతుకోసం ఎదురు చూస్తున్న అనేక వేలమంది నిరుద్యోగుల హితమునకు తీవ్రమైన విఘాతం కలుగుతున్నది" అని అన్నారు. ఐ ఎగ్రీ విత్ దట్ "అంతేకాకుండా అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన తరగతులకు చెందినవారి విషయంలో సాధించవలసి వున్న రిజర్వేషనుకు సంబంధించి ఎస్.ఎం.ఆర్. నియమకాలు జరిగేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం మూలంగా ఆ వర్గాల వారి హితములకు కూడా భంగము వాటిల్లుతున్నది "అని షేర్కొన్నారు. ఇదీ ప్యాక్టే. అట్టడుగు వర్గాలవారు ప్రయోజనం పొందవలసివుండగా మాల్ ప్రాక్టీసెస్వల్ల వారు ప్రయోజనం పొందలేకపోతున్నారు. పురపాలక సంఘాలు అన్నారు, ఇంకా యూనివర్సిటీస్ లలోనూ ఇట్లా జరుగుతోందని మిత్రులు అన్నారు. ఎది ఎమ్మైనా వారికి నష్టం జరుగుతోంది. బలహీనవర్గాలవారికి నష్టం జరగకుండా ఇది అరికడుతోంది కాబట్టి దీనిని నేను బలపరుస్తున్నాను. ఇక ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజీలద్వారా కాకుండా – Whims and fancies of the Government or Government servants or political leaders వారి ఇష్టాఇష్టాలమీద ఎస్.ఎం.ఆర్. లను పెట్టుకొని తరువాత పర్మినెంట్ చేస్తున్నారు. ఇలా దొడ్డిదారిన అధికారులు వారి ఇష్టం వచ్చినవారిని నియమించకుండా ఇది నిరోధిస్తుంది కాబట్టి ఈ ఎమెండ్మెంట్ బిల్లును నేను సపోర్ట్ చేస్తున్నాను. అయితే దీనిని చూస్తే ఒక ప్రిబడ్జెట్ సర్వే మాదిరిగా కనపడుతున్నది. రోశయ్యగారు ఆర్థిక మంత్రిగా ఉన్నారు. మళ్లీ ఫిబ్రవరి వస్తే అది కూడా వినాలి. ప్రీబడ్జెట్ సర్వే మాదిరిగా ఇందులో పొందుపరచిన అంశాలు మీ దృష్టికి తీసుకురావాలి. ఎందుకంటే మన పరిస్థితి ఎంత భయంకరంగా వుందోతెలుసుకోవాలి. ఒక్కసారే ఉలిక్కిపడి రయ్యమని నిదురలేచి

భయపడుతున్నట్లుగా కనపడుతోంది ప్రభుత్వం· మీరు చూడండి అధ్యక్షా 1993-94 లో ప్రభుత్వోద్యోగుల, పంచాయతీరాజ్ఉద్యోగుల, సహాయక గ్రాంటు పొందుతున్న ఉద్యోగుల, వేతన, భత్యాలు మరియు పింఛనుపై 4,277 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని· పేర్కొనడం జరిగింది, చాలా భయంకరమైన పరిస్థితి వచ్చిందని చెప్పారు· అట్లాగే ఇప్పుడు వున్న ఆర్థిక పరిస్థితిని గురించి కూడా సర్వేలో చెప్పారు· సర్వే అంటే హార్డ్ బడ్జెట్ సర్వే అని నేను భావిస్తున్నాను ఎందుకంటే ఈ అంకెలే అప్పుడు కూడ వస్తాయి· 1983లో మనం తీర్చవలసిన ఋణం 2,543 కోట్లు, అంటే మీరు అధికారాన్ని మరొకరికి అప్పగించి నప్పటి పరిస్థితి అది· తరువాత మీరు వచ్చి నాలుగేళ్లు అయింది· మీరు వచ్చి నాలుగేళ్లు అయిన తరువాత 10,970 కోట్ల రూపాయలక మన ఋణభారం పెరిగింది· దీనికి ప్రతి సంవత్సరం వడ్డీ సుమారు రెండుకోట్లు, అసలు క్రింద 330 కోట్లు చెల్లించవలసిన పరిస్థితి వచ్చిందని ఇందులో చెప్పారు· ఇవన్నీపోను మన డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కు ఏమైనా డబ్బు వుంటుందా అంటే 19 శాతం మాత్రమే మనకున్న వనరులకు జమ అవుతోందని అన్నారు· ఈ పరిస్థితికి కారణం ఎవరు? ఈ పరిస్థితికి ఎవరు కారకులైనా, వారు కారకులైనా, వీరు కారకులైనా, చాలాకాలం తరువాత రోశయ్యగారు కొంత వివరణ ఇచ్చారు కాబట్టి కొంత ఉపశమనం కలిగినట్లు కనపడుతోంది· పాజిటివ్ అయినా సార్, 2·30 స్వీపింగ్ పవర్స్ ఇచ్చే వీలున్నది ఇవాల మీరు ఉండవచ్చు· రేపు మరొకరు రావచ్చు, ఎవరు వచ్చినా చూడండి? ఇందులో ఒక క్లాజు ఉన్నది· ఉద్దేశాలు – కారణాలులో(సి) ట్రిబ్యునలు లేక ఉన్నత న్యాయస్థానం యొక్క ఉత్తర్వులను పాటించనందుకు ప్రభుత్వ సేవకులు ధిక్కారనేరానికి గురికాకుండా రక్షణ కల్పించుట· సర్వీసులను రెగ్యులరుచేయమని క్లెయిము చేయుచు న్యాయస్థానాల్లో ఇదివరకే పెలు షేయబడి పెండింగులో ఉన్నకేసులు – అందుకు తగిన నిబంధన చెయ్యుట ద్వారా సమసిషోవున్నట్లు చేయుట ఉన్నది, బహుశ: రోశయ్యగారు కనికరించి బాగా వుంటే, బాగుండవచ్చు· పాస్సివ్‌కిష్ అని మా వెనక అంటున్నారు· రెట్రోస్పెక్టివ్ ఎట్లా అవుతుంది? ఆల్‌రెడి ట్రిబునల్‌లో పెండింగులో వున్నాయి· వారికి అన్యాయం జరుగుతుంది· 10-15 ఏళ్లుగా ఎస్· ఎం· ఆర్· గా వుండి, రెగ్యులర్‌నైజ్ చేయాలని కోర్టులో తీర్పు పొందిన తరువాత మీరు దాటవేసి, సిన్న కూడా చెప్పారు· కొత్తగూడెం థర్మల్‌పవర్ స్టేషన్‌లో 15 ఏళ్ల నుంచి వున్నారు·, పని చేయించు కొంటున్నారు· మీరు రెగ్యులరైజ్ చేయాలి· వారు వచ్చారు; మళ్ళి మీరు వచ్చారు, మీరు చేయాలి· వారు కోర్టుకు వెళ్ళి రెగ్యులరైజ్‌కారకు తీర్పు తెచ్చారు· యీ చట్టం ద్వారా ఎట్లా? యీట్ యీజ్ పెండింగు యిన్‌ది కోర్టు మొదలుకే మోక్షం చేసే ప్రయత్నం అయితే మేము బలపరచలేము· కాదు అంటున్నారు రోశయ్యగారు·

శ్రీ కె రోశయ్య:– నాగేశ్వరరావుగారు చాలా ఆలోచనతో చెప్పిన మాట· Government's mind is also very clear but it will not stop at that. మేము వారికి అన్యాయం చేయాలని కాదు· ఇండివిడ్యుయల్‌గా చూడకపోతే ·

ఉదా:- ఒక పర్మిక్యులర్ డిపార్టుమెంటులో హ్యుమానిటేరియన్ గ్రౌండ్స్‌లో అప్పాయింటు మెంటు జరిగినా, రిజర్వేషన్ లేకుండా జరిగిన అప్పాయింటుమెంటు, వర్కు లేకుండా ఇర్రెగ్యులర్‌గా అప్పాయింటు చేసినా ఒక స్టేజీలో ఆపవలసి వుంటుది కదా? దాన్ని తీసుకొని వచ్చి పర్మిక్యులర్ కేసులోకి ఎలా చేశారు? వెనాట్ టు యిట్ ఫర్ అజ్ అని అడుగుతారు. అందుకని కొంచెం జాగ్రత్తగా మిగిలిన కేసులను చూడాలి. మీరన్నట్లుగా అధికారి గాని, అధికారంలో వున్నవారు గాని చేస్తే, అధికారం లేకుండ చేస్తే చిక్కు వస్తుంది. కొన్ని కోర్టులోకి పెండింగులో ఉన్నాయి. ఈ వివరణలోకి వెళితే సమకం కూడా కాదు. కొన్ని విపిత్రమైన కేసులున్నాయి.

శ్రీ పి. నాగేశ్వరరావు:-ఇందాక రోశయ్యగారు ఒకమాట చెప్పారు. అధికారంలేకుండా, అవసరం లేకుండా 30 మందిని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వారు వేసుకున్నారని. You have got every right to take action against him. అసలు ఎందుకు మాట్లాడకుండా వున్నారు ఇప్పటిదాకా? ఆశ్చర్యంగా వున్నది.

శ్రీ కె. రోశయ్యగారు:- నాగేశ్వరరావుగారూ, ఏమి చెప్పానంటే, చాలా కాలం తరువాత గవర్నమెంటు నోటీసుకు వచ్చింది. అప్పామయింటుమెంట్సు వున్నాయి అంటే, యిపి ఎట్లా జరిగింది, స్క్రూట్‌అవేరావడం లేదు; వీస్పార్టెడ్ లుకింగ్ టుయిట్. వారి మీద చర్య తీసుకొవడానికి ప్రయత్నంచేస్తున్నాం. ఇప్పటివరకు వున్న అధికారాలను ఉపయోగించి స్క్రీన్ చేసి తప్పుచేసిన వారిమీద చర్య తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాము. We have start to look into it...in the meantime ... we are coming before you...

శ్రీ పి. నాగేశ్వరరావు:-థాంక్స్...మినిష్టరుగారిని నేను అడిగేది ఏమిటంటే,

CHAIRMAN:-Some persons after appointment by some officers after 10 years - or after 25 years - are you going to remove or are you going to consider their cases?

శ్రీ కె. రోశయ్య:-ఇండివిడ్యుయల్ కేసెస్, మెరిట్‌ప్రకారం చూడాలి. స్క్రూట్ అవెతేసి ఇంటికి పంపించమని అర్థంకాదు. ఇప్పటివరకు వున్నవారు, లోగడ ఎవరు చేశారు, మొత్తం బ్లాంకెట్‌గా యస్ వివిల్ రెగ్యులర్మైజ్‌అని చెప్పేది కాదు ప్రతి కేసును జాగ్రత్తగా చూసి చేయాలి. ప్రధానంగా భవిష్యత్తులో తిరిగి పునరావృత్తం కాకుండా జాగ్రత్త పడాలి.

శ్రీ పి· నాగేశ్వరరావు:– భవిష్యత్తు కోసం అన్నారు· క్లీన్‌చిట్ యిస్తాము సార్·· మీకు కలిగిన అనుమానం మాకు కూడా కలిగింది· ఇందులో ఎవరు అయితే తప్పు చేశారో ఆఫీసర్స్‌కు ఎకౌంటెబిలిటి లేకుండా రక్షించేక్లాజు కలుగచేస్తుంది· ఆ వర్డింగు అట్లా వుంది· They should go to the Court. They should be answerable. Whichever Officer has done the wrong, he should be answerable to the Court. అది వుండకుండా వారికి స్వీపింగు పవర్స్ యిది ఎగ్జిక్యూటివ్‌కు చేసి తప్పు చేసినవారికి అవకాశం యివ్వకూడదు· ఎవరు అయినా అనవసరంగా తప్పుచేస్తే వేద ఉద్యోగస్తులు చిన్న చిన్నవారిని శిక్షించే ఉద్దేశ్యం లేదన్నారు· మంచిదే, అయినా ఇండివిడ్యుయల్ కేసెస్ అబ్‌సర్వ్ చేస్తామంటున్నారు మంచిదే· నేను అడుగుతున్నాను, చాలా కాలం నుంచి బ్యాన్ పెట్టారు రిక్రూట్‌మెంటుమీద· పాపులేషన్ ఇంక్రీజ్ అయింది – మునిసిపల్ శాఖామాత్యులుగారు ఉన్నారు· మేము వారి దగ్గరికి అప్పుడప్పుడు వెళ్లినప్పుడు, పోయిన ప్రతి సందర్భంలో మునిసిపల్ వర్కర్స్‌లేరు అని చెప్పారు· మీ తెనాలిలో కూడా లేరు· ఖమ్మంలో లేరు, వరంగల్లులో లేరు సార్ అందుకని, ఎక్కడ అవసరమో, ఎక్కడ అవసరంలేదో జుడిషియల్‌గా వుండాలి మీరు· బ్లాంకుగా బ్యాన్ పెట్టకూడదు· పూర్తిగా శిక్షించడం వద్దు అండి· అవసరమైన చోట చేసుకోవడానికి అవకాశం వుండాలి·

శ్రీ కె· రోశయ్య:– సారీ, తరచుగా ఇంటరప్టు అవుతున్నందులకు, దట్ యీజ్ నాట్ మై ఇన్‌టెన్షన్· వర్కు లోడ్ వున్నా లేకున్నా, పద్ధతికి విరుద్ధంగా ఏదో ప్రయోజనం కోసం చేసే అప్పాయింటుమెంట్సును టోటల్‌గా నిషేధిస్తున్నాము కాని, వర్కులోడుకు సంబంధించిన శాంక్షన్డ్ పోస్టులు ఏవైతే ఉన్నాయో, ఇతర రెగ్యులర్ పోస్టులు వాటి మీద బ్యాన్ లేదు· వాటిని మామూలుగా చేసుకున్నాము·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఇంకా మంచిది ఎందుకంటే 27 వేల టీచరు పోస్టులు కావాలండి, మీ గవర్నమెంటు పరిస్థితి ఏమిటి మాడండి? మునిసిపల్ వర్కులోడు వున్నది; చెత్తాచెదారం తీసేవారు లేరు, పాపులేషన్ పెరిగింది; టౌన్స్ పెరిగాయి; మున్సిపాలిటీలు !!! అయ్యాయి; చాలా యిబ్బందులు పడే పరిస్థితులు వున్నాయి· చట్టం తీసుకువస్తున్నారు బ్లాంకుగా యిది వారికి స్వీపింగు పవర్స్ యివ్వకుండా వుండాలి· సమ్ డిపార్టుమెంట్సు అవసరంలేనివి వున్నాయి· కొన్ని మీరు వాలిటికల్ ఉద్యోగాలు కార్పొరేషన్స్ సృష్టిస్తున్నారు కార్పొరేషన్ ఛెర్మన్‌కు కారు, పాస్, ఫోన్, హ్యూన్ కావాలి యింక్షేదో కావాలి· వారు కూడా వెనకటికి కౌన్సిల్‌తో వున్నప్పుడు చేశారు· మీరు అధికార పదవుల కోసం వేరే అధికారాలు ఎన్ని అయినాసరే భవిష్యత్తులో సృష్టించి ఆ కార్పొరేషన్ ఛెర్మన్లకు చేస్తారు· అది అంతా పార్టీకి పెంచుకుని మీరు నా యు ఆర్ థింకింగు – రాజీవ్ గాంధి బ్రతికున్నప్పుడు ఒక కోటి ఉద్యోగాలు ఎలక్షన్స్‌కు వెళుతూ యిస్తామన్నారు· యిప్పుడు

దీని ద్వారా క్రొత్తగా యివ్వరు – నో డౌట్ – ప్రభుత్వ రంగ సంస్థలన్నిటి మీద పడుతున్నాయి. ఎ.పి. స్టీల్స్, ఎ.పి. స్కూటర్స్, రిపబ్లిక్ వోర్క్స్ కంపెనీ, సహకార షూస్ మిల్లు, మీరు యింటరెస్టింగ్‌గా వున్న గుంతకల్లు మిల్లు తెలంగాణాకు చాలా పెక్లిస్టీడ్ అయిన మిల్లు అజాంజాహీమిల్లు, ఆల్ డోజ్ మిల్స్ వర్ క్లోజ్డ్. సంవత్సరాల తరబడి జీతాలు యివ్వని పరిస్థితి వున్నది. ప్రభుత్వరంగ సంస్థల పని తీరు ఇట్లా వున్నది. బ్యాన్ పెడుతున్నారు. అవసరం లేని చోట పెంచుకొని, పెంచుకొని ఒక్కసారి ఆలోచన చేస్తున్నారు. యిది జుడిషియస్‌గా కాకుండా మీరు యిచ్చే పవర్స్ స్వీపింగుగా వుండడానికి వీలులేదు. అవసరమైన పవర్స్ యివ్వండి. వద్దు అనడం లేదు. అవసరం ఉన్నా అవసరం లేకున్నా అవకాశం కల్పించాం. నిరుద్యోగ సమస్య, జనాభా పెరుగుతున్నది. పౌర నౌకర్యాలు ఏర్పాటుచేయాలి వాటిని ఏర్పాటుచేయడానికి ఉద్యోగుల అవసరం ఎన్ఎంఆర్‌లు అవసరమేగా వద్దేవద్దు అంటున్నారు. ఎన్ఎంఆర్‌లు అవసరం ఉద్యోగాలు యివ్వాలి. ముర్ముగు మస్తే ఎవరు వెళ్లాలండి? మీరు వోలేరు, మేము పోము – మంత్రిగారు వెళ్లరు? ..... అందువల్ల ఎవరినో ఒకరిని పెట్టి ట్రాక్టరులో చెత్తా చెదారం వేయించాలి. అందుకు 12.
యన్‌యంఆర్స్ ఎంతో అవసరం. అందువల్ల అవసరమైన శాఖలలో యన్‌యంఆర్స్‌ను మ.
వుంచడానికి ఆలోచన చేయాలి. మనం దివాళా తీస్తున్నాము. రాష్ట్ర ఆర్థికపరిస్థితి అధ్వాన్నంగా వుంది. కేటాయించిన డబ్బు చాలా రంగాల్లో రిలీజ్ చేయలేదు. ఇరిగేషన్ శాఖలో రిలీజ్ చేయలేదు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌లో రిలీజ్ చేయలేదు. ఇంకా చాలా రంగాల్లో పరిస్థితి యిదేమాదిరిగా వుంది. అక్టోబరు మొదటి వారంలో రిలీజ్ చేయవలసింది యింతవరకు రిలీజ్ చేయలేదు. For various reasons in various departments, the L.O.Cs are not released. - I know the alarming economic situation of the State. హారార్కిని పెంచాలనే ఆలోచన వద్దు ఉన్న వారికి రక్షణ కల్పించాలి. కారణం ఏమయినప్పటికి వారిని రిక్రూట్ చేయడం జరిగింది. పై అధికారులు. వారికి అధికారం వుంది కాబట్టి రిక్రూట్ చేశారు. అటువంటి అధికారులను పనిష్ చేయండి. ఆ పేరు మీద యిండివిడ్యువల్ క్లేసెస్‌కు వేస్తామని అనడం అన్యాయం. అలా చేయవద్దు. పెద్ద పెద్ద ఉద్యోగులు బాగానే బయటపడతారు. చిన్న చిన్న ఉద్యోగులు, యన్‌యంఆర్స్, కార్మికుల మీద కత్తివేటు పడకుండా చూడండి. ఈ బిల్లు చాలా హడావిడిగా వేస్తున్నారేమో అనిపిస్తుంది. అందువల్ల లోతుగా పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను. రోశయ్యగారు బాగానే వివరణ చెబుతున్నారు కానీ మాకు చాలా భయంగా వుంది. రోశయ్యగారు బిల్లు తెచ్చి చిన్న ఉద్యోగస్థుల మీద, యన్‌యంఆర్స్ మీద దాడి చేస్తున్నారని ఫోన్లు వస్తున్నాయి నాకు. బయట వున్న వాడిని పరిగెత్తుకుంటూ లోపలకు వచ్చాను. వారు, తమ వివరణ ద్వారా రక్షణ కల్పించినా నేను చాలా సంతోషిస్తాను. రెండు నెలల్లో ముంచుకువోయే హడావిడి ఏమీ లేదు. క్రొత్త రిక్రూట్‌మెంట్స్ చేయవద్దు మార్చి వరకు అవకాశం యిచ్చి సెలెక్ట్ కమిటీకి పంపించండి. ఇంకా మంచి సలహాలు యిస్తాము. ఆ లోపు రిక్రూట్‌మెంట్ చేయవద్దు. సెలెక్ట్ కమిటీకి పంపి మా సలహాలు

కూడా వినండి· వారు 15 నిముషాల్లో వేరియస్ డిపార్ట్‌మెంట్స్ పేర్లు చదివారు· అసలు పని లేకుండా సిద్ధపోయే వారు కూడా ఉన్నారు· బాగా పని వుండే డిపార్ట్‌మెంట్స్ కూడా కొన్ని వున్నాయి· I know the difficulties of the State. Even then, my request should be considered by the Hon'ble Minister. Sir, through you I am appealing to the Hon'ble Minister not to take this bill now and also to refer this to the Select Committee. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ యస్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన 46 సంవత్సరాల తరువాత ఈ బిల్లు చర్చకు వచ్చినందుకు, నాకు చర్చించడానికి సిగ్గుగా వుంది· ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చేయడానికి పని, తినడానికి తిండి, వసతి, కల్పిస్తామని చెప్పారు· మొత్తం 46 సంవత్సరాల కాలంలో 7 సంవత్సరాలు మినహాయిస్తే మిగతా 39 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ వాళ్ళే పరిపాలించారు· ఇక్కడ చెబుతున్నది ఎలా వున్నదంటే తాడు అందడంలేదు కాబట్టి బావిని కూలదోస్తాము అన్నట్లు వుంది· ఇదంతా నాకు విచిత్రంగా కనబడుతోంది· వారు ముందుగానే కొన్ని నియమాలు పెట్టవలసి వున్నది· ఉదాహరణకు ఒక పంచాయితీ బోర్డును తీసుకుంటే దాని బడ్జెటులో 30 శాతం కంటే మించి ఖర్చు పెట్టవద్దని నిబంధన పెట్టవచ్చు· కార్పొరేషన్స్ విషయంలో వాటి ఆదాయంలో ఇంత శాతం కంటే ఎక్కువ పెట్టవద్దని, ప్రభుత్వం తన ఆదాయంలో యింత కంటే ఎక్కువ పెట్టవద్దని నిబంధనలు పెట్టవచ్చు· ఎవరూ ఏ నిబంధనలు పెట్టకుండా యిది ఎక్కడ నుంచి వచ్చింది అనేది సమస్య· అందరూ బ్యాహ్మణే, రొయ్యల బుట్ట ఎక్కడ మాయం అయింది అన్నట్లు ఉంది ఈ కథ కూడా· కార్పొరేషన్స్‌కు చెర్‌మెన్, ఉన్నత ఉద్యోగులు వుంటారు· కార్పొరేషన్లకు లాభాలు రాకపోగా ఉన్న కాడికి మునిగిపోయే పరిస్థితి వచ్చింది· మన మంత్రివర్గాన్ని 10 శాతానికి మించి 42 మందినీ పెట్టుకోవడానికి ఏ అడ్డము లేదు· కానీ యిక్కడ మాత్రం అడ్డు వస్తోంది· ఒక్కొక్క శాఖను పరిశీలిస్తే కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, డెప్యూటీ కార్యదర్శి, సహాయ కార్యదర్శి, ఈ విధంగా పై లెవెల్‌లో ఎడ్మినిస్ట్రేషన్ పెరగడానికి అభ్యంతరం ఏమీ వుండదు· ఆరుగురు డిజీపిలు, 12 మంది ఐజీపి లు వుండవచ్చు· వీరందరూ వుండవచ్చు కానీ యస్‌యంఆర్స్ వుండడానికి వీలులేదు అనే వాదన చూస్తే చాలా బాధాకరంగా వుంది· పై వారు తప్ప క్రింది వారు వద్దంటే మరి మోసే వారు ఎవరు? అందరూ చెప్పేవారు, పురమాయించే వాళ్ళే అయితే, పనిచేసేవారు ఎవరు? ఈ వాదన చాలా విచిత్రంగా కనబడుతోంది· క్రింది వారు అంత దుర్మార్గులుగా కనబడుతున్నారా? 15 సంవత్సరాలుగా దిన కూలీలుగా పని చేస్తూ, పర్మినెంట్ చేయండని వేడుకుంటే చేయకపోగా కోర్టుకు పోయే హక్కు కూడా లేకుండా చేసే చట్టం ఎందుకు? ఈ విధంగా చట్టం తేవడానికి కారణం ఏమిటి? ఎంతమందిని

సస్పెండ్ చేశారండీ? ఎంతమంది ఎం.డి.లను సెక్రటరీలను సస్పెండ్ చేశారు? ఈనాడు పంచాయతీ బోర్డులో ఉద్యోగానికి మనిషిని పెట్టుకోవాలంటే, ఈ బిల్లు ప్రకారం రోశయ్యగారి దగ్గరకు రావలసిందే. సర్పంచ్ యిక్కడి దాకా రావలసిన పరిస్థితి కల్పించడం ఎందుకు? సర్పంచ్, ఆ తరువాత డివిజనల్ పంచాయత్ ఆఫీసర్స్, తదుపరి పంచాయత్ ఆఫీసర్, కమీషనర్, సెక్రటరీ, ఈ లెవెల్ దాకా వచ్చి మంజూరు చేయించుకోవలసి వుంటుంది. చిట్టచివరకు రోశయ్యగారు జీవో జారీ చేస్తే గాని పంచాయతీ బోర్డులో ఉద్యోగి పని వాడిని పెట్టుకోవడానికి వీలులేదు.

ఎలక్ట్రిసిటీ బోర్డును రోజు రోజుకు విస్తరించుకుంటూ పోతున్నారు. సబ్ స్టేషన్‌ను పెంచుతున్నారు. చాలినంతమంది హెల్పర్స్, లైన్‌మెన్ మాత్రం లేరు. వారిని పెట్టకుండానే పని నడిపించుకుంటారా? రోశయ్యగారు ఏమి చేస్తున్నారు? తాడు అందక బావిని కూలబోస్తున్నారని చెబుతున్నాను. చీరపోతులున్నాయని గొంగళిని, ఎలుకలు వున్నాయని కొంపలను తగులబెట్టడం ఎందుకు? కోటి ఉద్యోగాల సంగతి దేవుడెరుగు, 46 సంవత్సరాల కాలంలో ఎంతమందికి మీరు ఉద్యోగావకాశాలు కల్పించగలిగారు? ప్రభుత్వం ఎందుకు పని కల్పించలేకపోతున్నది? నక్సలైట్లుగా, ఉగ్రవాదం వైపు జనాలు ఎందుకు మొగ్గుచూపుతున్నారో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను: ఆలోచించవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి వుందా, లేదా? వేలాది నిరుద్యోగులు భార్య మెడలోని పుస్తే, పుడక అమ్ముకొని ఉద్యోగాల కోసం తీరుగుతున్నారు. ఎందుకు? మీరు ఉపాధిమాపించగలరా? పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించగలిగితే కల్పించండి. ప్రైవేటుగా ఏమి చేయిస్తారో చేయించండి. మా వల్ల కాదు మహాప్రభో, నేట్ల పరం చేస్తాము అని అంటున్నారు. విదేశాలనుండి విదేశస్థులను పిలిపించుకొని అప్పచెబుతున్నారే, ఇది సమస్యలకు పరిష్కారమా ఎక్కడివరకు కత్తిరించడానికి వీలవుతే అక్కడివరకు కత్తిరిస్తాము అన్నట్లుగా వుంది పరిస్థితి. నాకు తెలిసో, తెలీయకో అడుగుతున్నాను. కార్పొరేషన్లను ఎవరో పెట్టారు. 1976 నుంది 6 లక్షల 76 వేల మంది ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులు వున్నారు. 1993 నాటికి 15 లక్షల 34 వేలకు ఆ సంఖ్య పెరిగింది. షేరంతా యన్‌యంఆర్స్‌గా వచ్చారా? రెగ్యులర్ కాదా? సిన్న మంత్రిగారు జవాబు చెబుతూ 18 వేల మంది టీచర్స్‌ను ఎపాయింట్ చేద్దామనుకుంటే కోర్టు స్టే వుందని, అందువల్ల 500 స్కూల్సు మూసివేసినట్లుగా చెప్పారు. 200 స్కూళ్లలో టీచర్సును సర్ది వేసినట్లు చెప్పారు. మన రాజ్యాంగం ఏమి చెబుతోంది? 14 సంవత్సరముల లోపు పిల్లలకు తప్పనిసరిగా విద్యను కల్పిస్తామని మన రాజ్యాంగం చెబుతోంది. రాజ్యాంగంలోని వాక్యాలకే దిక్కులేకపోతే చట్టానికి ఏమి దిక్కు వుంటుంది? ఇవన్నీ మనం ఆలోచించవలసిన అవసరం లేదా? ఆలోచించకుండా చేసేది ఏమిటి అనేది ప్రశ్న. ప్రభుత్వం పెట్టే కాడ యిమీడియట్‌గా ఖర్చు చేస్తాము. వచ్చే కాడ జనం మీద పన్ను వేసుకుంటూ, పై ఉద్యోగులకు పెట్టుకుంటూ, క్రింది స్థాయి ఉద్యోగుల విషయంలో కత్తెర వేసుకుంటూ పోదామంటారా? ఇది ఏమి పద్ధతో అర్థం కావడం లేదు.

ఈ బిల్లును బలపరచాలంటే భయంతోపాటు సిగ్గు కూడా షేస్తోంది· ఇన్ని సంవత్సరాల తరువాత ఈ రకంగా బిల్లు ప్రవేశపెట్టినందుకు, దాన్ని చర్చించవలసిన అవసరం వచ్చినందుకు శాసనసభ కూడా బాధపడవలసిన పరిస్థితి వచ్చింది· ఈనాడు రాష్ట్రంలో 4 లక్షల మంది చదువుకొని ఊరికే తిరుగుతున్నారు· ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? వచ్చి మీ మీద తిరగబడమంటారా షేక ప్రభుత్వాన్ని స్వాధీనం షేసుకోమంటారా? యస్ యంఆర్ పి గతి ఏమి షేయమంటారు? 396 రూపాయల జీతానికి బిఎ, ఎంఏ, ఎంయిడి చదివిన వారు పని షేసి వెళ్లారు· అది కూడా లేదంటే వారిని ఏమి షేయమంటారు? మీ మీద తిరగబడమంటారా 'మీ' మీద అంటే అర్థం రోశయ్యగారి మీద అని కాదు· రోశయ్యగారు కాకపోతే మరొకరు· వ్యక్తిగతంగా వారి మీద నాకు కోపం ఏమి లేదు· వ్యవస్థ విషయంలో అడుగుతున్నాను· వ్యవస్థ సంగతి ఏమిటి? వారికి ఏమి ఏర్పాటు షేస్తున్నారు? కరువు కాటకాల మూలంగా కూలీలలో 50 శాతం మందికి కూలి పనులు కూడా దొరకడంలేదు· మహబూబ్ నగర్ జిల్లాలో 50 శాతం మంది జనాభా కూలీ నాలీ షేక వలస పోయారు·

ఛైర్మన్:– దయచేసి మీ సజెషన్స్ వుంటే యివ్వండి·

శ్రీ యన్· రాఘవరెడ్డి:– నా సజెషన్ ఒకటే· వారి స్వాతంత్ర్యం హరించకండి· కార్పొరేషన్లు, సంస్థల విషయంలో లిమిట్స్‌కు లోబడి ఏమయినా షేసుకోమనండి· అంతకు మించితే జీతాలు యివ్వవద్దు· అందుకు బాధ్యులైన వ్యక్తుల మీద చర్యలు తీసుకునే పద్ధతి పెట్టండి· మనం చర్యలు తీసుకున్నే విధానాలలో కూడా ఛైర్మన్‌ను గనుక సస్పెండ్ షేస్తే వెంటనే 'షేస్' వస్తుంది· వాళ్ల యిష్టం వచ్చినట్లు ఉద్యోగాలు యిచ్చి కూర్చున్నారు· ఛైర్మన్‌లను, యండిలను ఏమి షేయలేకపోతున్నాము· ఏమన్నా షేయాలన్నా వారు దొరకరు· ఇటువంటి పద్ధతులను ఖచ్చితంగా నివారించడం కోసం ఆర్థిక పరిమితులను పెట్టండి· పరిమితి దాటి ఖర్చు షేసిన వారిని శిక్షించండి· అటువంటి చట్టం ఏదయినా వస్తే తప్పక బలపరుస్తాము తప్ప యిప్పుడు తెచ్చిన దాన్ని మాత్రం బలపరచము. వారి ఉపాధికోసం ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పి చట్టం షేస్తే బాగుంటుంది ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకులు వీధుల్లో తిరుగుతూ వుండగా, కళ్లు మూసుకొని బలపరచాలంటే అది సాధ్యం కాదు· పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకాలు జరగాలంటే సంవత్సరాలకు, సంవత్సరాలు దొర్లిపోతున్నాయే తప్ప నియామకాలు జరగడం లేదు· కాలేజ్ సర్వీస్ కమిషన్‌కు బదులు మరొకటిని, సర్వీస్ కమిషన్‌కు బదులు మరొకటిని చెప్పి కాళ్లయాపన షేస్తున్నారు· 5 సంవత్సరాల కాలం యంబిబియస్ చదివి, దాదాపు రెండు మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి 50 రూపాయల కూలీగా బ్రతికే పరిస్థితి మన దేశానికే పట్టింది· ఇంజనీరింగ్ కోర్స్ పాసయిన యువకులు హౌసింగ్ కార్పొరేషన్‌లో వర్క్స్ యిన్‌స్పెక్టర్స్‌గా పనిచేస్తున్నారు· వారంతా దిన కూలితో పని షేస్తున్నారు· ఎంత

దురదృష్టకరం? ఇటువంటి పరిస్థితి మన దేశంలో వుంది కనుక, ఆ పరిస్థితికి కారకులు ఈ ప్రభుత్వానికి బాధ్యత వహించే వారే కనుక దాని నుండి వారికి విముక్తిని కలిగించ కుండా ఈ బిల్లును కనుక తెస్తే ఈ బిల్లుకు చిత్తు కాగితం విలువ మాత్రమే వుంటుందని చెప్పదలచుకున్నాను. కొన్ని ఒత్తిడులవల్ల బిల్లును యిష్టం వచ్చినట్లుగా తయారు చేసి వుంటారు. కొంచెం ఆలోచించి, రాజ్యాంగం లోని వాతలకు భిన్నంగా వుండే విధంగా కాకుండా వట్టం తెస్తే మంచిది. మా కనీస కోరిక ఏమంటే, ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపండి. అందరూ కలిసి ముఖాముఖీ చర్చించుకుందాము. దానిక్కూడా ఒప్పుకుంటే మంచిదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతీ :— జనాబ్ చేయర్మన్ సాహెబ్ దేర్ ఆయే దురస్త్ ఆయే. యే జో బిల్ పేష్ కియా గయా హై జితనే భీ తకరీర్ మేం బద్ ఉన్వానియాం హోయీ హైం ఇస్ తాల్లుక్ సే యే కహనా చాహతా హూం కి జితనే భీ బద్ ఉన్వానియాం హోయీ హైం వో సబ్ కార్పొరేషన్ కే అందర్ హోయీ హైం ఇస్ తాల్లుక్ సే మైం యే కహనా చాహతా హూం కి జితనే భీ ఇన్ కార్పొరేషన్ కే చేయర్మన్ థే వో సబ్ హుకూమత్ కే లోగ్ థే వో లోగ్ హీ అపనే అపనే లోగోం కో తకరీర్ కరాయే హైం. ఇన్ లోగోం కో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజ్ సే నహీం బులాయే హైం. యే చేయర్మన్ అపనే అపనే లోగోం కో బగైర్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజ్ కే తకరీర్ కర్ దియే హైం. యే లోగ్ భీ బహుత్ హీ గరీబ్ హైం. ఉన్హోం నే నౌకరీ కీజియే హజారోం రూపియే రిశ్వత్ దేకర్ ఆయే హైం. కార్పొరేషన్ కే కుఛ్ చేయర్మన్ హజారోం రూపియే లేకర్ ఉన్హేం మినిస్టర్ బనాయా హై. బిలాస్‌పూర్ కే అందర్ జితనే భీ కామాయీ హైం ఖుద్ మేరే హల్‌ఖా మేం 19 కామాయీ హైం ఉస్ మేం సే సిర్ఫ్ 8 కామాయీ కామ్ కర్‌తే హైం బాఖీ కే లోగ్ బగైర్ కిసీ కామ్ కే తన్‌ఖాహ్ ఉఠా రహే హైం. మేరే హల్‌ఖా మేం కోయీ కామాయీ నహీం హై కిసీ నే కుఛ్ దిన్ కామ్ కియా థా ఫిర్ ఉస్ నే కామ్ కరనా బంద్ కర్ దియా లేకిన్ తన్‌ఖాహ్ ఉఠా రహే హైం. వో లోగ్ సిర్ఫ్ తన్‌ఖాహ్ ఉఠా రహే హైం లేకిన్ కోయీ కామ్ నహీం కర్ రహే హైం. యే లోగ్ నాజాయజ్ తన్‌ఖాహ్ ఉఠా రహే హైం. ఇన్ కే ఖిలాఫ్ కార్‌రవాయీ కరనా ఫరూరీ హై. జో లోగ్ సహీ తౌర్ పర్ కామ్ కర్ రహే హైం అగర్ ఆప్ ఇన్ లోగోం కో నికాల్ దేంగే తో వో లోగ్ బేరోజ్‌గార్ హో జాయేంగే ఇన్ లోగోం కే జో తకరీర్ హుయే హైం. వో అంగ్రేజీ రాజ్ కే జమానే కే నహీం హైం బల్కి ఖుద్ ఆప్ కే దౌర్ కే హైం. ఆప్ హీ కే చేయర్మన్ ఇన్ లోగోం కే తకరీర్ కియే హైం. ఇన్ లోగోం కో నికాలతే వక్త్ పూరే హకాయిఖ్ ఔర్ తహ్‌ఖీఖాత్ కే బాద్ నికాలా జానా చాహియే. ఇన్ లోగోం కే సాథ్ ఇన్‌సాఫ్ హోనా చాహియే. జో భీ లోగ్ ఖిలాఫ్ వర్జీ కామోం సే అగర్ హటే హైం ఇన్ లోగోం కో నికాలా ఫరూరీ హై. హమ్ భీ ఉస్ కీ తాయీద్ కర్‌తే హైం. రోషియా సాహెబ్ ఆప్ కే తమామ్ చేయర్మన్ ఇన్ లోగోం సే రిశ్వత్ లేకర్ తకరీర్ కియే హైం. ఆప్ ఇన్ లోగోం కే ఖిలాఫ్ కార్‌రవాయీ కరేం జో ఇన్‌హేం తకరీర్ కియే హైం. చాహే వో కాంగ్రెస్ మేం యా కాంగ్రెస్ ఆయ్ మేం హో చాహే కోయీ ఆహ్‌దేదార్ మేం యా ఎమ్ ఎల్ ఏ మేం హోం యా చేయర్మన్ హోం. ఇన్ లోగోం కే ఖిలాఫ్ కార్‌రవాయీ కరేం. గరీబ్ లోగ్ అపనే ఘరోం కే సామాన్ ఫరోఖ్త్ కర్ కే రిశ్వత్ కే తౌర్ పర్ కుఛ్ హజారోం రూపియా దేకర్ నౌకరీ హాసిల్ కియే హైం. అగర్ ఇన్ లోగోం కో నికాల్ దేంగే తో ఇన్ కే ఘర్ బర్‌బాద్ హో జాయేంగే. యే కామ్ బడీ హుషియారీ సే కరనా చాహియే యహ్ సోచ్ కర్ యే కామ్ కరనా చాహియే. సర్‌కారీ మిల్‌కియత్ మేం ముస్లిమోం కా తనాసుబ్ ఏక్ ఫీసద్ భీ నహీం రహా క్యోంకి ఇన్ లోగోం కో చోర్ దర్‌వాజోం సే ఆప్ నే తకరీర్ కియే హైం. ఇన్ లోగోం కే పాస్ ఎంప్లాయ్‌మెంట్ కార్డ్ భీ నహీం హై. అగర్ ఆప్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజ్ సే తకరీర్ కర్‌తే తో ఫర్ భీ మౌకా మిల్ సక్‌తా థా. ఆప్ డైరీ డైరెక్టరీ మేం దేఖేం తో మాలూమ్ హోగా వహాం పర్ కార్పొరేషన్ కో లాఖోం రూపియోం కా నుఖ్‌సాన్ హో రహా హై. కార్పొరేషన్ హమేషా ఘాటే మేం చల్ రహే హైం మేరీ రోషియా సాహెబ్ సే గుజారిష్ హై కి ఉస్ పర్ అమల్ కర్‌తే వక్త్ సోచ్ కర్ అమల్ కరేం నహీం తో ఉస్ సే లోగోం కా గలా కట్ జాయేగా. హమ్ ఫర్ ఔర్ ఆల్ ఇస్ బిల్ కీ తాయీద్ కర్‌తే హైం.

డాక్టర్ టి· రాజేశ్వరరావు:– అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ఉద్దేశములు, కారణములను గురించి చెబుతూ 'రాజ్యము సంక్షేమ రాజ్యముగా ఉండాలని సంవిధానము ఉద్దేశిస్తున్నది: పౌరులలో అత్యధిక సంఖ్యాకులకు అత్యధికంగా మేలు కలుగచేయడానికై రాజ్యము కృషి చేయాలి' అని అన్నారు· అధ్యక్షా తమ ద్వారా ఒక విషయం మనవి చేయదలచుకున్నాను· ఈ పీఠ ప్రవచనాన్ని 1947 నుండి మరణిస్తోయారా సర్? 47 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ వారికి – కేవలం 7 సంవత్సరాలు మాత్రం ఈ రాష్ట్రాన్ని పాలించలేదు – ఈ పీఠ ప్రవచనం యింతవరకు ఎందుకు గుర్తు రాలేదు? *** అని ఒక సామెత ఉంది· ఈ బిల్లు తెచ్చే ముందర తమ దగ్గర ఎంతమంది మంత్రులు వున్నారు, వారికి ఎంత ఖర్చు అవుతుంది అనేది ఆలోచించలేదా? ఎంతమంది ఉన్నతాధికారులు ఉన్నారు? వారి క్రింద ఎంత ఖర్చవుతుంది? ఎంతమంది చెర్మన్‌లు వున్నారు వారు చేసే పనులు ఏమిటి? వారి క్రింద ఎంత ఖర్చు అవుతుంది?

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– అధ్యక్షా, వినరా? ఎందుకు వినరు? *** అనే మాట రికార్డుల నుంచి తీసి వేయండి·

(అంతరాయం)

అందరిమాటలు వినగా లేనిది మా మాటలు ఎందుకు వినరు? ఆ మాట ఆడవాళ్లను కించపరచే విధంగా ఉన్నాయి· తీసి వేయండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– తెడ్డు అన్నది అన్నంలో పెట్టి తీస్తే గంటె లాటిది· అది తెలంగాణాలో ఒక సామెత· కోడలికి అన్నం పెట్టమంటే పెట్టకుండా *** దానిని సీతారామమ్మగారు తప్పుగా తీసుకోవలసిన అవసరం లేదు·

ఛైర్మన్:– అది ఒక సామెత·

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– అది ఆడవాళ్లను కించపరచే విధంగా ఉంది·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, రాజేశ్వరరావుగారు లోకల్‌గా ఉండే తెలంగాణా సామెత చెప్పారు· ప్రతి స్త్రీ కోడలిగా ఉన్నా ఒకనాటికి అత్త కాక మానదు· అందరికీ

*** Expunged as ordered by the Chair.

తగులుతుంది. మంచిది కాదు. మనం ఇవ్వాళే వుమన్ వెల్ఫేర్ కమిటీకి కాన్సిస్టెన్సీ కోసం కావలసిన ఎమెండుమెంటు చేసుకున్నాము. ఆ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని ఆడ వాళ్ళందరినీ కలిపి ఉంది కాబట్టి మామూలుగా లోకల్‌గా అనుకునే మాట అయినా వాళ్ళకు అభ్యంతరకరంగా ఉంది కాబట్టి ఆ మాట ఉంచడం మంచిది కాదేమో ఒకసారి ఆలోచించండి

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– మహిళలను కించపరచాలని నా ఉద్దేశ్యం కాదు.

ఛైర్మన్:– ఇటీజ్ ఎక్స్‌పంజ్డ్ ఫ్రం ది రికార్డ్స్.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– థాంక్యూ సర్.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– సర్ నా ఉద్దేశ్యం చెప్పాను. పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు తెలంగాణాలో ఉండే ఒక సామెత. ఆ స్పిరిట్‌తో మాట్లాడాను కానీ వేరే ఉద్దేశ్యంతో కాదు.

నేను తమరి ద్వారా ఆర్థిక శాఖామంత్రిగారికి గాని ప్రభుత్వానికి కాని మనవి చేస్తున్నాను. ఈ బిల్లు తెచ్చేముందు ఇప్పుడున్న ప్రభుత్వంలో అత్యున్నత స్థానంలో ఉన్న వాళ్ళను అదే విధంగా ప్రభుత్వ ఖర్చు ఏ రకంగా దుబారా అవుతోందన్నది వాళ్ళకు వర్తింప చేసుకుంటే బాగుంటుంది. మన రాష్ట్రానికి సంబంధించిన ఒక ఎన్.జి.ఓ. నాయకుడు ఒక మాట అన్నారు. ఏమన్నారంటే మంత్రులు కాని, కార్పొరేషన్ ఛైర్మన్‌లు కానీ ఎం.ఎల్.ఏ లు కానీ ఉన్నత ఉద్యోగస్తులు కానీ ప్రభుత్వం యొక్క డబ్బును దుబారా చేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాలకు గండి కొడుతున్నారని ఆరోపణ చేస్తే ఈ ప్రభుత్వానికి సరిగా అర్థం చేప్పగలిగే స్థితి లేకుండా పోయింది. దాని గురించి ఈ ప్రభుత్వం వివరణను చెప్పలేక దాని గురించి ఈ ప్రభుత్వం వివరణను చెప్పలేకపోయింది. అంటే ప్రభుత్వంలో ఎక్కడ దుబారా అవుతోంది. అనేది గమనించ లేని పరిస్థితిలో సమాధానం చెప్పలేని దుస్థితిలో ఉంది. నేను తమరి ద్వారా మనవిచేసేది పై స్థాయిలో ఉన్న దుబారాను తగ్గించకుండా క్రింది స్థాయిలో ఉన్న ఎన్.ఎమ్.ఆర్.లు అదే విధంగా క్రింది స్థాయిలో పెంపరరీగా ఉన్న వారి మీద చర్య తీసుకోవాలని ఆలోచన చేస్తున్నారు తప్ప ఎన్.ఎం.ఆర్.లను కానీ పెంపరరీ ఉద్యోగస్థులను కానీ తీసుకున్న అనధికార, అధికారులపైన ఏవయినా చర్యలు తలపెట్టారా? ఆ విధంగా తలపెట్టాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఎప్పుడయినా ఆలోచించారా? కార్పొరేషన్స్‌లో కానీ ఇతర ప్రభుత్వ రంగ సంస్థలలో కానీ క్వాజీ గవర్నమెంటు బాడీలలో గానీ అవసరానికి మించి రిక్రూట్‌మెంట్ జరుగుతోందన్న ఆలోచన ఎందుకు రాలేదు. అంటే

కాకుండా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలయింది· ఎంతమందికి ఎన్ని శాఖలు మారినా రోశయ్యగారికి ఆర్థిక శాఖ మారలేదు· మధ్యలో కొంతకాలం వైద్య, ఆరోగ్య శాఖ నిర్వహించినా ఆర్థిక శాఖ మారలేదు· అంతేకాకుండా క్యాబినేట్‌లో రెండవ స్థానంలో ఉన్నారు· 4 సంవత్సరాల నుంచీ ఈ ఆలోచన ఎందుకు రాలేదు? ఇంకా కొన్ని విషయాలు ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను· ముఖ్యమయిన విషయం టి·డి·పి· అధికారంలో ఉన్నప్పుడు రుస్తుంజీ కమిటీని అపాయింట్ చేశారు· ఆ కమిటీ ముఖ్యంగా పరిపాలనా వికేంద్రీకరణ, పరిపాలనా సంస్కరణలు అదేవిధంగా ఎంతమంది ఉద్యోగులు ఎంత పనికి అని కూలంకషంగా ఆయనను ఒక నివేదిక ఇవ్వమన్నారు· ఆయనకు ప్రభుత్వం ఎంతో డబ్బు చెల్లించింది· కాని ఆ నివేదిక అమలుచేయడంలో గత ప్రభుత్వం కానీ ఈ ప్రభుత్వం కానీ ఆలోచన చేయలేదు· ఆ నివేదికలో స్పష్టంగా ఉంది· ఏ స్థాయిలో ఎంతమంది ఉద్యోగులు అవసరం అన్న విషయం కూడా ఆయన డిటెయిల్డ్‌గా వ్రాశారు· ఒకసారి దానిమీద చర్చించి ఆ రకమయిన నిర్ణయాలు ఎందుకు తీసుకోలేదు? అంతే కాకుండా ఈ ప్రభుత్వం ఈ బిల్లు ద్వారా గతంలో జరిగిన నియామకాలను రద్దు చేస్తామని కానీ ఉంచుతామన్న విషయం కానీ స్పష్టంగా చెప్పలేదు· ఎందుకంటే అధికారం వాళ్లచేతిలో పెట్టుకుని వాళ్లకిష్టమయిన వాళ్లను ఉంచడం కానీ ఇష్టంలేని వాళ్లను తీసి వేయడం కానీ లేక టి·డి·పి· ఉన్నప్పుడు తీసుకున్న వాళ్లను తీసివేయాలనే దురాలోచన ఉన్నట్లుగా కనపడుతోంది· ఇండివిడ్యుయల్ కేసుయొక్క మెరిట్స్‌ను బట్టి నిర్ణయిస్తామని ఆర్థిక శాఖామంత్రిగారు చెప్పారు· గతంలో అధికార దుర్వినియోగం జరిగినట్లుగా స్పష్టంగా తెలుస్తున్నది· అదే రకమయిన అధికార దుర్వినియోగం ఇప్పుడు జరగదని నమ్మకం ఏమిటి? ఇండివిడ్యుయల్ కేసునుబట్టి నిర్ణయిస్తామంటే మెరిట్ కాని, ఇండివిడ్యుయల్ కేసు కానీ దానికి ఏది ప్రాతిపదిక ఏ ప్రభుత్వంలో నియామకం జరిగిందన్నది ప్రాతిపదికా? లేకపోతే అదర్ మెరిట్స్‌ను కూడా ఈ ప్రభుత్వం కన్సిడర్ చేస్తుందన్న విషయం స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది· గతంలో ఎప్పుడోఒకసారి చెప్పారు· కోటి ఉద్యోగాలు ఇస్తామని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వాగ్దానం చేశారు· ఇవ్వాళ క్రొత్తగా ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలకు కూడా భద్రత లేని పరిస్థితి తీసుకువచ్చి ఉద్యోగస్థులను చీకటి రోజుల్లోకి తీసుకువచ్చే పరిస్థితి ప్రభుత్వం తెచ్చిందని తమరిద్వారా ఈ సభకు మనవిచేస్తున్నాను· మా మెరిట్ డిమాండ్ ఏమంటే పై స్థాయిలో దుబారా జరిగితే దానిని నివారించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను, ఆర్థికపరమైన విషయాలను స్పష్టంగా చెప్పడం కానీ, ప్రభుత్వం ఏదయినా శ్వేతపత్రం ప్రకటించి తీరాలి· దానిలో ఇవ్వాళ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితి అదేవిధంగా ఎంతమంది ఉద్యోగస్థులను ఉంచాలి· ఎంతమంది ఉద్యోగస్థులను తీసివేయాలన్న విషయాలను పై స్థాయిలో మంత్రుల కార్నొరేషన్స్‌లో పదవులు తగ్గించడానికి, ఆర్థిక దుబారా తగ్గించడానికి ప్రభుత్వం ఏవిధమయిన చర్యలు చేపడుతుందో స్పష్టంగా చెప్పాలి· అదేవిధంగా ఇప్పుడు ఉద్యోగంలో కంటిన్యూ అవుతున్న వాళ్లను తీసివేయకండా మెరిట్‌ని బట్టి నిష్పక్ష పాతంగా చేయాలని ఈ

ప్రభుత్వం చేస్తుందని ఈ బిల్లులో తెలుపలేదు. కాబట్టి ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించవలసిన అవసరం ఉంది. ఈ బిల్లును మళ్లీ ఒకసారి డీటెయిల్డ్‌గా ఎగ్జామిన్ చేసి సెలక్ట్ కమిటీకి పంపించిన తరువాతనే ఈ బిల్లు ప్రవేశపెడితే బాగుంటుందని ఈ ప్రభుత్వం ఆదరాబాదరాగా అందరినీ అయోమయంలోకి తీసుకువచ్చే పరిస్థితి తేవద్దని మనవి చేస్తున్నాను. ప్రభుత్వాన్ని ఈ బిల్లు ఉపసంహరించుకోవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):- అధ్యక్షా, గవర్నమెంటు వారు ఈ బిల్లును తీసుకువరావడం స్టేట్‌కున్న ఫైనాన్షియల్ రీసోర్సెస్‌లో ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ పెరిగిపోతున్నాయని డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ చేపట్టడానికి అవకాశం లేకుండా పోతున్నదని తమ ఉద్దేశ్యాన్ని చూపించారు. నేను స్ట్రాయిట్‌గా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రీసోర్సెస్ తక్కువ అవుతున్నాయన్న మాట హాస్యం కాదు. మంత్రిగారిని చెప్పమనండి. కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్‌మెంట్‌లో ఇంతవరకూ ఎంత ఎరియర్స్ పెండింగ్ ఉన్నాయి? ఎందుకు కలెక్ట్ చేయలేకపోతున్నారు? అలాగే ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్‌లో కోట్లాది రూపాయలు ఎరియర్స్ ఉన్నాయి. ఎందుకు కలెక్ట్ చేయలేకపోతున్నారు? పవర్ అండ్ రెవిన్యూ డిపార్ట్‌మెంటులో కోట్లాది రూపాయలు ప్రభుత్వం వసూలు చేయవలసి ఉంది. డబ్బులు లేవని చెప్పడం కారణం కాదు. డబ్బులు చాలా ఉన్నాయి. కలెక్ట్ చేయడం చేతకాలేదు. కలెక్ట్‌చేయలేని పరిస్థితిలో ఉంది. ఆ విధంగా చెప్పడానికి నేను సందేహించడం లేదు. స్టేట్ గవర్నమెంట్‌కు రావలసిన సొమ్ము అన్ని డిపార్ట్‌మెంటుల నుంచీ ఎంత రావాలి ఎందుకు కలెక్ట్ చేయలేదన్న వివరాలు మంత్రిగారు చెప్పాలి.

ముఖ్యంగా ఈ బిల్లుద్వారా డెయిలీ వేజెస్‌లో ఉద్యోగంచేస్తున్న వాళ్లను టెంపరరీగా ఉద్యోగం చేస్తున్నవాళ్లను బజారుపాలు చేయడం కోసం వారి కుత్తుకలు కత్తిరించడానికి ఈ వజ్రాయుధాన్ని ఈ గండ్రగొడ్డలిని మీచేతికి తీసుకోవాలని, మాస్తున్నార్రా కాదా అని ఈ ప్రభుత్వాన్ని ఈ సభలో అడుగుతున్నాను. ఈ బిల్లుద్వారా డెయిలీ వేజెస్‌లో వేలాదిమంది పనిచేస్తున్నారో, టెంపరరీగా వేలాదిమంది ఉద్యోగులు పనిచేస్తున్నారో వారిని బజారుపాలు చేసిన వారవుతారు. ఈ బిల్లు పాస్ చేస్తే. వారేచెప్పారు. వేలాదిమంది ఉన్నారని. 11వ క్లాజుద్వారా ఉద్యోగం చేస్తున్నవారికి ఉద్యోగ వర్గాలలో ఇన్‌సెక్యూరిటీ కలుగచేసి వారి జీవితాలలో భయాందోళనలను కలుగజేసే అవకాశం కలుగుతోంది. ఈ బిల్లు ద్వారా కోర్టులో డిక్రీలు పొంది డెయిలీ వేజెస్ ద్వారా కాని టెంపరరీగా ఉద్యోగస్థులు కానీ వారిని పర్మనెంట్‌చేయమని ఉత్తర్వులు పొందిన వారిని ఆ డిక్రీలను, జడ్జిమెంటును కూడా రద్దుచేసే అవకాశం ఉంది. ఇది న్యాయ సమ్మతమా? కోర్టు జ్యూరిస్‌డిక్షన్‌లో లేజిస్లేచర్ ఈ విధంగా మధ్యంతరంగా ఇంటర్‌ఫియరయ్యి లీగల్‌గా పాస్‌చేసిన డిక్రీలను జడ్జిమెంటులను వాళ్లకున్న అధికారం ప్రకారం రద్దుచేయడం న్యాయమా? ఈ బిల్లు రేపు కోర్టులో ఛాలెంజ్ చేసినప్పుడు నిలబడుతుందా? ఆలోచన చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. కానిస్టిట్యూషనల్‌గా మనకు ఇంటర్‌ఫియర్ కావలసిన హక్కులేదు. లీగల్ ఒపీనియన్ తీసుకుని స్టడీ

చేసి ఇంప్లిమ్యూస్ చేయవలసిందిగా కోరుతున్నాను· ఎన్·ఎమ్·ఆర్· ఉద్యోగులను వేసుకోవడానికి లేకుండా టెంపరరీ ఉద్యోగాలను వేసుకోవడానికి వీలుకుండా చేస్తుంది· ఇంతకు ముందు టెంపరరీగా పనిచేసే, డెయిలీ వేజెస్‌లో పనిచేస్తూ పెర్మనెంట్ అయిన వాళ్లగతి ఏమిటి? దానిని గురించి ఏమి ఆలోచన చేస్తున్నారు? సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది· 11వ క్లాజు క్రింద 'Within a period of one month from the date of commencement of this Act, the Government shall constitute a Committee with an officer not less in rank than a Secretary to Government as the Chairman and such number of members of such rank as they may deem fit, to review. అంటే ఇప్పుడున్నటువంటి ఒక ఆఫీసులో ఉన్నటువంటి ఉద్యోగాలు ఎక్కువ ఉన్నాయా, తక్కువ ఉన్నాయా, తక్కువ ఉంటే తగ్గించాలా లేక ఎక్కువచేయాలనా? వీళ్లకు ఇస్తున్న శాలరీస్ ఫెసిలిటీస్ కూడా రెవ్యూకమిటీకి వస్తుంది· ఈ కమిటీవారు మన ఉద్యోగాలు ఎప్పుడు తగ్గించబడతాయో ఉన్నఫెసిలిటీస్ ఎప్పుడు తగ్గిస్తారో మా శాలరీస్ ఎప్పుడు తగ్గిస్తారోనని ఈ కమిటీ ద్వారా భయాందోళనలు కలుగజేసి ఇన్‌సెక్యూరిటీ కలుగజేయడానికి అవకాశం ఉంది· ఈ క్లాజు ఉపయోగించుకుని ఎంప్లాయీస్ మీద సవారీ చేయడానికి ఈ ప్రభుత్వాలు ప్రయత్నం చేయడానికి అవకాశం ఉంది· వాళ్లు డిక్టేట్ చేయడానికి అవకాశం ఉంది· కనుక ఇది చాలా రిపర్‌కషన్స్ కలుగజేసే బీభత్స కాబట్టి డీప్‌గా ఆలోచన చేయవలసి ఉంది· ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరం ఎంతయినా ఉంది· తమకున్నటువంటి బ్యూటల్ మెజారిటీతో పాస్ చేసుకుంటామంటే దీనికి ఒక సవరణ చేయాల్సిన అవసరం ఉంది· ఈవిటీ రెవ్యూచేసిన తరువాత ఆ రెవ్యూ కమిటీ రిపోర్టును ఇష్టం ఉంటే గవర్నమెంటుకు పంపించవచ్చు· క్లాజు 11లో 'దే మే సెండ్ ' అని ఉంది· సబ్ క్లాజు 2లో కమిటీ ఎగ్జామిన్ చేసిన తరువాత 'దే మే కమ్యూనికేట్ ది సేమ్ టు ది గవర్నమెంట్' ఒకసారి విచారించిన తరువాత ఈ శాలరీస్ ఎక్కువ ఉన్నాయా, తక్కువ ఉన్నాయా విచారించిన తరువాత గవర్నమెంటుకి పంపించాలి· మీరు డిస్క్రిషనరీ పవర్ ఇస్తున్నారు· 'దే షల్ సెండ్' అని పేర్కొనండి· విత్ రిగార్డ్ టు శాలరీస్, అలవెన్సెస్ విషయంలో సెకండ్‌క్లాజులో ఇలాంటి విషయాలు లేవు· రిపోర్టు పంపించాలని లేదు· ఆ విషయంలో కూడా గవర్నమెంటుకి రిపోర్టు పంపించాలని క్లాజులో చేర్చండి· దయచేసి సెలక్టు కమిటీకి పంపించండి· దానిని బాగా స్టడీచేసి ఆమోదం పొందవలసిన అవసరం ఉంది· గుడ్డిగా ఆమోదం తెలిపితే రిపర్‌కస్సన్స్ వస్తాయి కనుక ఆమోదం తెలుపడం లేదు· అభ్యంతరం చేస్తున్నాను·

శ్రీ కె· సాయిరెడ్డి:– అధ్యక్ష, గవర్నమెంటు ఎన్నో సంవత్సరాలుగా అశ్రిత పక్షపాతం బంధుప్రీతి లంచగొండితనాల ద్వారా వేలాదిమందిని ఈ కార్పొరేషన్ చైర్మన్‌లు కాని అందులో ఉన్న ఎం·డి·లు కాని అపాయింట్ చేసి 5 సంవత్సరాల పైన పని చేస్తున్న వాళ్లందరినీ కూడా రెగ్యులరైజ్ చేయక ప్రభుత్వం ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకుని మరొక బిల్ మనముందుకు తెచ్చింది· 10, 12 వేల కుటుంబాల భవిష్యత్తు ఈ

బిల్లులో మనం రూపొందించవలసిన అవసరం ఉంది. గతంలో జరిగిన అపాయింట్‌మెంట్స్ ఎంప్లాయిమెంట్ కాల్స్ లేకుండా లక్షలాది మంది నిరుద్యోగులు ఎంప్లాయ్‌మెంట్‌లో రిజిస్టర్ చేసుకుని అంతా ఎదురు చూస్తున్న సమయంలో ఎంప్లాయ్‌మెంట్ కార్డ్స్ లేకుండా రోస్టర్స్, రిజర్వేషన్స్ పాటించకుండా క్వాలిఫికేషన్స్ కూడా చూడకుండా ఇచ్చిన అపాయింట్‌మెంట్స్‌ను ఏమి చేస్తారు? ఈ విషయం రోశయ్యగారు కొంత సూచనప్రాయంగా చెప్పాలి. ఇంతకుమునుపు ముద్దుకృష్ణమ నాయుడుగారు మాట్లాడుతూ బి.ఏ. క్వాలిఫికేషన్ లేకుండా ఉన్నవారిని తీసుకుంటే కనీసం చిన్న పోస్టులో అయినా కంటాన్యూ చేయమని కోరారు. ఎక్కువ సమయం తీసుకోకుండా రెండు విషయాలు చెబుతాను. ముఖ్యంగా ఈ అపాయింట్‌మెంట్స్ యూనివర్శిటీలలో, కార్పొరేషన్స్‌లలో వందలాది మందిని తీసుకున్నారు. యూనివర్శిటీలలో అయితే పి.సి.కి సంబంధించిన బంధువులు, రిజిస్ట్రార్‌గారికి సంబంధించిన బంధువులు సి.ఒ.ఇ కి సంబంధించిన బంధువులు, హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన వారి బంధువులు బంధుప్రీతిలో కాని, లంచాలద్వారా గాని అపాయింట్ చేశారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా లెక్చరర్ ఉద్యోగాలు నియామకం చేస్తుంటే లేటు అవుతున్నాయని ప్రభుత్వం కాలేజీ సర్వీస్ కమీషన్ పెట్టడం జరిగింది. 1983లో దానిని పెడితే 1987 సంవత్సరానికి కూడా మొదటి పరీక్ష నిర్వహించలేక పోయింది. కనీసం ఒక స్పెషల్ టీచర్ పోస్టు ఇచ్చినా కానిచేస్తామని లక్షలాది మంది పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన వాళ్ళు తిరుగుతున్నారు. సిన్న డాక్టర్ పి.వి. రంగారావుగారు మాట్లాడుతూ 400పైన గ్రామాలలో పాఠశాలలు మూతపడి ఉన్నాయని డి ఎస్ పి లు పెట్టకుండా ఉన్నారని అన్నారు. పార్ట్‌టైం లెక్చరర్స్‌ను వొకేషనల్ కోర్సులలో వేసుకుంటున్నారు. వారి గతి పట్టించుకోకుండా టోటల్‌గా కేంద్రప్రభుత్వం ఇస్తున్న డబ్బు వినియోగించుకోకుండా వందలాది పోస్టులు ఖాళీగా పెడుతున్నారు. ఇక్కడ కార్పొరేషన్స్‌లో రకరకాల ఉద్యోగాలను సృష్టించి ఇచ్చినవాటిని ఏం చేశారు? ఈ విధంగా అపాయింట్ చేసిన అధికారులపైన కానీ ఎం.ఎల్.ఏ.ల పైన కాని రెస్పాన్సిబిలిటీ ఏవిధంగా ఫిక్స్ చేస్తారు? వీటిని తీసివేసే పరిస్థితి లేదు. గ్రామాలలో పార్ట్ టైం స్వీపర్‌కు రు. 150, 200 లు జీతం పెంచడానికి వెనుకంజ వేస్తున్నాము. రు. 1500, 2000లు పెట్టి ఒక స్కేల్ లేకుండా ఇష్టం వచ్చినట్లు ఇచ్చే పరిస్థితి ఉంది. ఈ మధ్యన ఎన్.ఎమ్.ఆర్. అపాయింట్‌మెంట్ పద్ధతి పోయి పోవర్ సిస్టం పెట్టారు. ఒక దినసరి కూలీకి వ్యవసాయానికి పనికి వచ్చేవారికి ఈ విధంగా ఇవ్వడం గ్రామీణ ప్రాంతాలలో ఉంది. ఒకరిని పాలేరు పనికి పెట్టుకుంటే కూడా సంవత్సరం వరకూ తీసివేసే పరిస్థితి గ్రామీణ ప్రాంతాలలో లేదు. ఉద్యోగాలలో పెట్టిన తరువాత మంచి చెడు తెలుసుకోవడానికి ట్రిబ్యునల్‌కు ఆర్డర్ చేసారని వారు చెప్పారు మనం పెట్టిన గవర్నమెంటు పీడరు ఎలా చేస్తారో మనకు తెలుసు. ట్రిబ్యునల్‌కు ఈ నిరుద్యోగులు పోయి ఎదుటి వకీలుని కలసి కొల్యూడ్ అయి ఇష్టం వచ్చిన ఆర్డరు తీసుకు వస్తుంటే. మన న్యాయవ్యవస్థ కాని, మన గవర్నమెంటు పీడర్లు కాని ఏమి చేస్తారని మనం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఒక ఉదాహరణ, జడ్.పి. ఛైర్మన్లు కాని,

మండలాధ్యక్షులకాని ఒక స్వీపర్‌ను అపాయింట్ చేసే అధికారం లేదు· వీళ్లకు అధికారం ఎవరిచ్చారు? వాళ్లు చేసిన దానికి బాధ్యత ఎవరు తీసుకోవాలి? ఇప్పుడు ప్రభుత్వం తీసుకుంటే ఇది ఎన్నికల సంవత్సరం· 10,12 వేల మందిని తీసి వేయాలని చూస్తే అది మనకు నష్టం కాదా? ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది· 4 సంవత్సరాల నుండి స్టెలెంటుగా ఉండి ఇప్పుడు యాక్షన్ తీసుకోవడం అంటే ఆలోచించండి· ఇన్ని సంవత్సరాల నుంచీ ఉద్యోగం చేస్తున్న వారిని కంటిన్యూ చేస్తారా? లేదా? నేను జిల్లాపరిషత్ అధ్యక్షునిగా పనిచేశాను· ఒకసారి వేసవి కాలంలోని మంచినీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని బోర్‌వెల్స్ రిపేర్లు చేయించేందుకు ఒక క్యాష్ ప్రోగ్రామ్ తీసుకొని, ఐ·టి·ఐ· పాస్టెన ఫిట్టర్లను రెండు మాసాల కొరకు తీసుకొన్నాం· మా టర్మ్ అయిపోయిన తరువాత, వారందరూ ట్రిబ్యునల్‌కు వెళ్లి ఆర్డరు తెచ్చుకొన్నారు· ఈ రోజు టి·ఇ· (సివిల్), ఎల్·సి·ఇ· చదివిన వారు వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేసేందుకు తిరుగుతుంటే, ట్రిబ్యునల్ ఆర్డర్లను దృష్టిలో పెట్టుకొని, ఐ·టి·ఐ· పాస్ అయిన వాళ్లను వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా తీసుకోవడం జరిగింది· ట్రిబ్యునల్స్‌లో మనం సరిగా కంటెండ్ చేయము, సరిగా అపీల్ చేయం· ఈ రోజు వారందరినీ ఉన్నపళంగా తీసివేయడానికి బహుశా ప్రభుత్వానికి ఆలోచన ఉందేమో నాకు తెలియదు కాని, మీరు వారిని రెగ్యులరైజ్ చేసినా, చేయకపోయినా, ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్నవారిని తీసివేయకుండా, ఒక క్రమపద్ధతిలో అయా అభ్యర్థుల క్వాలిఫికేషను బట్టి, కార్పొరేషన్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉద్యోగాల నుండి తీసివేయకుండా రెగ్యులరైజ్ చేస్తామని మంత్రిగారు హామీ ఇవ్వాలి· మరొక అంశం– కార్పొరేషన్లలో సీనియార్టీ పట్టించుకోకపోవడం· నా నియోజకవర్గానికి చెందిన ఒక వ్యక్తి ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో 5 సంవత్సరాలుగా పనిచేస్తూ ఉండగా సెక్రటేరియట్‌లో ఒక కార్యదర్శియొక్క డ్రైవరుకొడుకును, జూనియర్ అయినప్పటికీ, రెగ్యులరైజ్ చేశారు· He is an ordinary workman but he is made permanent. నేను నిన్న ఐ·డి·సి· ఎం·డి·తో కూడ మాట్లాడాను· ఇన్ని రోజులు

మనం స్టెలెంట్‌గా స్టెక్టర్స్‌గా మూస్తూ , ఒకేసారి బిల్లును తీసుకొనివచ్చి, ఏమి చేస్తారో క్లియరీకట్‌గా దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను· ఉన్నవాళ్లను తీసివేయమని, క్రమంగా రెగ్యులరైజ్ చేస్తామని, అవకతవకలకు బాధ్యులైన ఉన్నతాధికారులపై, ప్రజా ప్రతినిధులపై, రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ అప్ చేయాలని కోరుతూ, సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ మాతంగి నర్సయ్య(మెదారం):– అధ్యక్షా, గౌరవనీయులు, మిత్రులు, భారత రత్న శ్రీ బి ఆర్· అంబేద్కర్ ఒక మాట చెప్పారు· ఏమిటంటే "దేవతలకు బలి ఇచ్చేటప్పుడు, మేకలను, కోళ్లనుమాత్రమే బలి ఇస్తారు· పులుల్ని సింహాలను బలిఇవ్వరు" అని· అట్లాగే ఇక్కడ కూడ, ఎస్·ఎం·ఆర్·లుగా తోటమాలీలుగా పనిచేసే హరిజనులను, గిరిజనులను బలి ఏస్తున్నారు· నేను ఎస్·సి· వెల్ఫేర్ కమిటిలోకి సభ్యుడిగా అనేక డిపార్ట్‌మెంట్‌లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ మానినపుడు, అనేక ఇంజనీరింగ్ పోస్టులను, ప్రమోషన్ పోస్టులను, యు·డి·సి· తదితర, నాలుగవ తరగతి మరియు ఎన్·ఎం·ఆర్·ల పోస్టులకంటే, పెద్ద

పోస్టులను ఎస్.సి.లకు ఇవ్వకుండా భర్తీ చేస్తున్నారు. ఎస్.సి.ల్లో తగిన అర్హతులు గల అభ్యర్థులు గల అభ్యర్థులు దొరకలేదని, సమర్థులు లేరని చెప్పుతూ, ఖాళీలను ఇతర అభ్యర్థులతో భర్తీచేస్తున్నారు. ఎందుకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించరు అని అధికారులను ప్రశ్నిస్తే, బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయండి. ఇక నుండి తీసుకోంటామని చెప్పుతున్నారు. ఎస్.ఎం.ఆర్.లను తోటిమాలీలను రెగ్యులర్నైజ్ చేయకుండా, ఎక్కువ జీతాలు తీసుకొంటున్న వారిని రెగ్యులర్నైజ్ చేసుకొంటున్నారు. ఎస్.సి. ఎస్.టి. బి.సి.ల చేత చెట్టి చాకిరీ చేయించుకొంటూ, ఈ రోజు వారు దేశానికి, ఈ రాష్ట్రానికి బరువైపోయారని చెప్పి, వారందర్నీ తీసివేయడానికి ఒక క్రొత్త ఆయుధాన్ని సమకూర్చడం ఏమాత్రం సమంజసంగా లేదు. మీరు బాగా ఆలోచించండి. నేను మున్సిపల్ డిపార్ట్‌మెంటు చూశాను. అక్కడ పని చేసే బిల్‌కలెక్టర్లు ఆఫీసులకు ఉదయం పదిన్నరకు రారు, ఎప్పుడు సాయంత్రం నాలుగున్నరకు వచ్చి, అంతా తిరిగాం, ఏమి కలెక్షన్ కాలేదని చెప్పి వెళ్లిపోతారు. అదే విధంగా సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆఫీసులకు రాకుండా, ఇంట్లోనో, మీరెక్కడో గడుపుతూ, ఎన్.ఎం.ఆర్.లు ఎక్కడెక్కడ దొడ్లు కడగాలో, ఏ యే రోడ్లు ఊడవాలో ఎప్పుడో చెప్పేసి, కనీసం అటెండెన్సు అయినా తీసుకోవడానికి రారు. ఎస్.ఎం.ఆర్.లు మాత్రం ఏ కమీషనర్ ఇంట్లోనో, ఏ ఛైర్మన్ ఇంట్లోనో దొడ్లు కడుగుతూ, రోడ్లు ఊడుస్తూ, ఉదయం నాలుగున్నరకే వచ్చి పనిచేస్తూ ఉంటారు. అటువంటి వారిని తీసివేయాలని ప్రభుత్వం ఒకవేళ ఆలోచిస్తే గనుక అది ప్రభుత్వానికి చాల చెడ్డపేరు తీసుకొని వస్తుంది. గౌరవనీయులు రోశయ్యగారు చెప్పారు – రూల్ ఆఫ్ రిజర్వేషన్ సరిగా పాటించడం కోసమే ఈ బిల్లును తెస్తున్నామని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకుండా ఎన్.ఎం.ఆర్ లను తీసుకొంటున్నారని ఆయన చెప్పారు అట్లా అయితే, ఎస్.సి. ఎస్.టి., బి.సి.లను ఈ బిల్లు నుండి మినహాయించి, వారిని ఉద్యోగాల్లో నుండి తీసివేయకుండా, వారు ఏమి చేస్తారో చేయండి. మాకు దానితో సంబంధం లేదు. ఎన్.ఎం.ఆర్.లుగా వారు ఒక రోజు పనిచేసినా, రెండవ రోజు వారి పొట్ట కొట్టడానికి ఆలోచించకండి. వీరు అన్నట్లుగా దేశానికి, రాష్ట్రానికి భారమవుతున్నారనుకొంటే, రాష్ట్రంలో పోలీసు డిపార్ట్‌మెంట్, మొదల్నైన అనేక డిపార్ట్‌మెంట్‌లలో పనిచేయకుండా, ఆఫీసుల్లో మాట్లాడుకొనే ఎంతోమంది ఉన్నత అధికారులు ఉన్నారు. వారిని ఎన్.ఎం.ఆర్.లుగా రిక్రూట్ చేయలేదు. ఒక పద్ధతి ప్రకారం చేశాం, అని అనుకొంటే, పద్ధతి ప్రకారం అపాయింట్ చేసినా, దేశానికి, రాష్ట్రానికి బరువు అయినప్పుడు పద్ధతి ప్రకారం తొలగించండి. దానికి ఆలోచన చేయండి తప్ప, ఎస్.సి. ఎస్.టి. బి.సి.ల మీద మాత్రం ఈ ఆయుధాన్ని ఉపయోగించకుండా చేయాలి. లేకపోతే చాల అనర్థదాయకం కల్గుతుంది. అట్లాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం కోసమే ఈ బిల్లు అంటున్నారు. ఇది ఎలా ఉందంటే, "మన ఇంటికి మట్టాలు వస్తే, కోడి పిల్లలకు పిత్తనాలు చల్లి ఇంట్లోకి తీసుకొనిపోయిన తరువాత, వాటిని కోసిపారేయడం" లాగా ఉంది. పెద్దలు చాలమంది ప్రతిపక్ష నాయకులు చాల చక్కగా మాట్లాడారు. అది వాస్తవం. ఎవరు మాట్లాడినా. అందులో వాస్తవం ఎంత ఉందో ఆలోచించి బిల్ పాస్ చేయాలి కాని, ఏదో

ప్రభుత్వంలో ఉన్నాం కదా అని వారి సలహాలను విస్మరించకుండా, ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపి, పున: పరిశీలించవలసిందిగా కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను·

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker, Sir, the aims and objectives of this legislation potrays a very difficult financial position. My request to the Minister is that can he come out with White Paper keeping in view the parameters of the earlier White Paper of 1989 and give us the details of the firancial position. If he does it, we will be very, very grateful.

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, చాల మంది మిత్రులు మాట్లాడారు· చాల మంచి సలహాలు చెప్పారు· నేను మొట్టమొదటగా ఈ సభద్వారా బయట ఉన్న మిత్రులందరికీ· ప్రజానీకానికి ఒకమాట చెప్పదలచుకొన్నాను· ఎవరికో అన్యాయం చేసే ఉద్దేశ్యంతోగాని, ఎవరి నోళ్ళు కత్తిరించేదానికి గాని, ఎవరినో ఏదో చేసేదానికి గాని ఉద్దేశించిన బిల్లు కానే కాదు· అటువంటి అపోహలు అక్కరలేదు· మిత్రులు నర్సయ్యగారు చెప్పారు· ఎస్·సి·, ఎస్·టి·లకు మినహాయించండి అంటూ ఏదో సామెత కూడ చెప్పారు· ఆ సామెత సంగతేమో నాకు తెలియదు కాని, ఆ ఉద్దేశ్యంతో మాత్రమే కానే కాదు· పెద్ద పెద్ద, ఒకమాట మనవి చేయాలి· రెగ్యులర్‌గా కాంక్షన్ అయిన పోస్టులలో ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·లకు చెందిన బ్యాక్‌లాగ్ పోస్టులేమైనా ఉంటే, వాటన్నింటిని భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ద్వంద్వంగా ఉత్తర్వులు ఇచ్చి ఉంది· దీంట్లో ఎవరికి అపోహలు ఉండవలసిన పనిలేదు· మరొక్క మాట కూడ మనవి చేస్తున్నాను· ఇదివరకు ఎవరి కాలంలో రిక్రూట్‌మెంట్లు జరిగినా···ఆ వివరాల్లోకి పోయి ఎవరికి మనస్తాపం కల్గించే పనికి ప్రయత్నించడం లేదు· ఏ ఒక్క సంఘటన గురించి ప్రస్తావన చేసినా చూచావా నా గురించి చెప్పారనే భావం కల్గుతుంది· తెలుగుదేశం పార్టీకాని, కాంగ్రెస్ పార్టీ కాని, ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వ వ్యవస్థ అన్నది పర్మనెంట్‌గా ఉండేది· ఈ వ్యవస్థలో ఉండే సంగతులను దృష్టిలో పెట్టుకొని···అధ్యక్షా మన జేబు నిండా డబ్బు ఉండే రోజుల్లో ఎంత ఖర్చు పెట్టామో ఆలోచించం· కొంచెం మోతాదు తగ్గింది అనేభావన కల్గినప్పుడే మనం ఖర్చు జాగ్రత్తగా పెట్టుకొంటాం· అది ఒక మాట·

అన్నిటికన్నా దీనిలో ఉద్దేశం ఏమిటంటే, యిదివరలో జరిగిన నియామకాల్లు ఒక స్థాయిలో మూడవలసిన పరిస్థితి వచ్చింది· ఒక పరిస్థితి వచ్చేక వెనుకకు తిరిగి చూసి భవిష్యత్తులో పునరావృతం కాకూడదని ఆ భావనతో చెప్పిన మాట· మిత్రులు చెప్పారు టెంపరరీ పోస్టులకు అవకాశంలేదని· అది కరెక్టుకాదు· దయచేసి సెక్షన్ 3, సబ్‌సెక్షన్ 2

మూడండి టెంపరరీ ఎపాయింటుమెంట్సు గవర్నమెంటు పరిశీలను తీసుకుని చేయాలని అన్నాము; రాఘవరెడ్డిగారొక మాటన్నారు; గవర్నమెంటు దగ్గరకో రోశయ్యగారి దగ్గరకో రావాలా అని; నాగేశ్వరరావుగారో, మాధవరెడ్డిగారో అయితే నేను సిక్కచ్చిగా యివ్వలేం అనడానికి వీలులేదు; వాళ్ళు ఎక్కడా గవర్నమెంటు నడుపుతున్నవాళ్ళు కారు; కాని రాఘవరెడ్డిగారికంటే వారికొక గవర్నమెంటు పశ్చిమ బెంగాల్‌లో వున్నది; అక్కడ ఏమి జరుగుతోందో దయచేసి ఒకసారి తెలుసుకుని ఏ పరిస్థితి వుందో, మీ ఫ్రంక్‌నగీతో మాట్లాడి, సలహా చెబితే మీ సలహాను తెలుసుకోడానికి నేను తయారుగా వున్నాను; ఆ మాటంటే ఈవేళ పశ్చిమ బెంగాల్ ఒక పొరుగు రాష్ట్రం, స్నేహితమ్మైన రాష్ట్రం గురించి, అపారమ్మైన అనుభవం కరిగిన ముఖ్యమంత్రి గురించి మాట్లాడడం అనుచితంగా వుండింది; మాట్లాడను; పరిస్థితి మూడండి; నేను పోల్చి బూని చెప్పడం లేదు; ఈవేళ దేశం మొత్తం మీద అన్ని రాష్ట్రాలలో ఒక పరిస్థితి వచ్చింది; ఖర్చును అదుపులో వుంచాలన్న ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు; బహిరంగంగా ఏ కాంగ్రెసు పార్టీయో, తెలుగుదేశం పార్టీయో కూర్చొని ఆలోచించే రోజులు కావు; నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ విపరీతంగా పెరిగిపోతుంది; ఉన్నిని అదుపులో వుంచుకోవాలన్నది దేశవ్యాప్తంగా రావాలి; దీని మీద ఒక కాన్‌సెన్సియస్ బిల్డప్ కావాలి; ఎవరూ ఒక్కరుగా నిర్ణయం చేయలేము; కాదు కూడా; మన రాష్ట్రంలో కొన్ని సియామకాలు జరిగాయి; మిత్రుల సౌకర్యం కొరకు మనవిచేస్తాను; కొన్ని సియామకాలు విద్యా యోగ్యతలు కాదు కదా, వర్కులోడు కాదు కదా, రిజర్వేషను కాదుకదా ఏమీ లేకుండా చేసినవి వున్నాయి; ఉదాహరణకు చెబుతాను – ఒక కార్పొరేషనుకు రూ. 10 లక్షలు గ్రాంటు యిస్తున్నాము; వారు కేవలం జీతాల కొరకు ఒక కోటి 35 లక్షలు ఖర్చు చేస్తున్నారు; గవర్నమెంటు గ్రాంటు 60 లక్షల రూపాయల్నైతే వారి జీతాల బిల్లు ఒక కోటి 35 లక్షలు అయినప్పుడు ఆ కార్పొరేషను ఏ విధంగా పని చేస్తుంది? దాని నుంచి ఏమి ప్రయోజనం జరుగుతుంది? ఇవన్నీ దృష్టిలో వుంచుకుని చేసింది ఇందాక మిత్రులు చెప్పారు, కార్పొరేషన్ల సంఖ్య తగ్గించమని;

శ్రీ పి; నాగేశ్వరరావు:– అధ్యక్షా, వారు చెప్పిన కార్పొరేషనును క్లోజ్ చేయమని మోషన్ తీసుకువస్తే వోటు చేస్తాం; వెంటనే చెయ్యండి, వోటు చేస్తాం;

శ్రీ ఎన్; రాఘవరెడ్డి:– రోశయ్యగారిని ఆ ఎం;డి; మీద ఏమి వర్య తీసుకున్నారో చెప్పమనండి; మన జేబులో పైసలు లేవంటున్నారు; వంద రూపాయలకు రెండు వందల రూపాయలు, వంద శాతానికి 200 శాతం కాంట్రాక్టులు యిచ్చినప్పుడు మన జేబులో పైసలు గుర్తుకు రాలేదా? దయచేసి వినండి, ఎస్;సి;, ఎస్;టి;లకు 234 నెం;జి;ఓ; ఒకటుంది; ఆ 234 నెం;జి;ఓ;ను ప్రకారం ఎక్కడైనా ఖాళీలు వుంటే డైరెక్టు సియామకం చేసుకోమని ఉత్తర్వు వుంది; ఇది వుంటుందా పోతుందా ఈ చట్టం వస్తే దాని పరిస్థితి

ఏమిటి? ఈ రాష్ట్రంలో 80 వేల ఉద్యోగాల ఖాళీలుంటే వాటిని 4 ఏళ్లకు పైగా భర్తీ చేయకుండా పెట్టుకున్నారు; ఇటువంటివి చేస్తే ఎలా? ఇలా ఎక్కడైతే వృధాగా పోతున్నదో చూసి సవరించుకుందాము; అవి సవరించుకుని డబ్బులు మిగుల్చుకోండి. చిల్లర దగ్గర పంచాయితీ ఎందుకు?

శ్రీ కె; రోశయ్య:– వారంతా మాట్లాడితే ఓపిగ్గా విన్నాను; నన్ను సమాధానం చెప్పనివ్వండి; సలహాలన్నీ విన్నాను ఎక్కడా దుబారా చేయకుండా చూడమంటున్నారు; నేను స్పష్టంగా మనవిచేసేదేమంటే, రెండు మూడు సార్లు చెబుతున్నాను; ఇది యిదివరలో చేసిన నియామకాలకు, ఉద్యోగాలకు అని; అంతేకాని, ఎవరీ గొంతూ ఉత్పరించడానికి కాదని; భవిష్యత్తులో నియామకాలు ఒక క్రమమైన పద్ధతిలో జరగాలని; హేతుబద్ధీకరణ జరగాలని; ఇదివరలో జరిగిన నియామకాలను ఇండివిడ్యువల్‌గా చూడవలసిన అవసరం ఏంటుంది; కొన్ని సందర్భాలలో అయితే బ్యాచ్‌లు బ్యాచ్‌లుగా; ఒక విషయం చెప్పాలి; ఈ ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులను ఒక కుటుంబ సభ్యులుగా చూసేదే గాని వారి మీద ఆగ్రహం గాని, వ్యతిరేక భావం గాని, చులకన భావం గాని కలిగివున్న ప్రభుత్వం కాదు; నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను; వారి సమస్యల గురించి కూర్చుని మాట్లాడుకుని సర్దుబాటు చేసుకుంటున్నాం; మా యిబ్బందులు వారికి చెబుతున్నాం; వారి సలహాలు కూడ వింటున్నాం; కలసి కూర్చుని, ఒకే కుటుంబంలో వుండే రకరకాలైన ఆలోచనలను పంచుకుని పరిష్కరించుకోవాలనుకునె ప్రభుత్వమే తప్ప మరొకటి కాదు;

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

అన్నిటికే మించి, సుబ్బారెడ్డిగారికి మనవిచేస్తున్నాను, న్యాయ శాఖలో పరిశీలించి, న్యాయ సూత్రాలకు ఏ మాత్రం విరుద్ధం కాదనే భావనతో ఈ బిల్లు తీసుకువస్తున్నాము; వారొక మాట చెప్పారు – "మే" బదులు "షల్" పెట్టాలని; వారు అనుభవం గల న్యాయవాదిగా చెప్పినట్లు "షల్" పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు; తరువాత, యిదివరలో తప్పు చేసిన, అక్రమంగా నియామకం పొందిన వారిని ఏ విధంగా శిక్షించాలని అడిగారు; ఆ ఎం;డి;గారిని సస్పెండు చేశాం; మిగతా చర్యలు కూడా తీసుకున్నాం; అంతేకాకుండా భవిష్యత్తులో జరిగే నియామకాలలో సెక్షన్ 6లో సెక్షన్ 13, 14 లు పనిష్‌మెంటుకు సంబంధించి చాలా స్పష్టంగా చెప్పారు; అధ్యక్షా, తీసుకువస్తున్న ఈ బిల్లు ప్రధానోద్దేశం మరొకసారి చెబుతున్నాను; రేపటి నుంచి చేసే నియామకాలు వర్కుల్లోడు, రిజర్వేషన్లు పాటిస్తూ, ఏ సోర్సు ద్వారా అయితే ఆ సోర్సు ద్వారా – పబ్లిక్ సర్వీసు కమీషను ద్వారా గాని, డీల్డ్ సెలక్షను కమిటీల ద్వారా గాని, ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీల ద్వారా గాని, స్పెషల్ క్వాలిఫ్‌యింగ్ టెస్టు పెట్టవలసి వస్తే ఆ విధంగా గాని చేసుకోవడానికి ఏర్పాటు

చేసుకుంటున్నాము. మరొకసారి ఎస్.సి.లకు గాని, బి.సి.లకు గాని, ఎస్.టి.లకు గాని బ్యాక్‌లాగ్స్ వుంటే శాంక్షన్డ్ పోస్టులను కంప్లీట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. ఉద్యోగాలివ్వాలనే అకాంక్ష ప్రభుత్వానికి వుంది. గౌరవనీయ సభ్యులు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు వేరు, ఉపాధి సౌకర్యాలు కల్పించడం వేరు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వోద్యోగాలు యివ్వాలనే భావన వారిలో వుందని నేననుకోను. అది ఎక్కడా ఏ ప్రభుత్వంలోనూ సాధ్యమయ్యే విషయం కాదు. కాని ప్రభుత్వ కార్యక్రమాలను సక్రమంగా అమలు పరిచేందుకు, అభివృద్ధి కార్యక్రమాలకు అటంకం కలగకుండా, అవసరమైన ఉద్యోగాలను రిజర్వేషన్లతో జాగ్రత్తగా చేసుకుంటూ, ఒక క్రమమైన పద్ధతిలో ఎపాయింటు చేసుకుంటూ ముందుకు పోవలసిన అవసరం వుంది. మిత్రులు చెప్పారు – శాసనసభ్యుల మీద, మంత్రుల మీద, చాలా హెవ్వీగా ఖర్చవుతోందని, కోటాను కోట్లు ఖర్చవుతోందని అన్నారు. వారికి మనవిచేస్తున్నాను – 1992-93 ఆర్థిక సంవత్సరంలో మినిస్టర్ల జీతాలకు గాని, ట్రూరు ఖర్చులకు గాని, వాళ్ళ సెక్రటేరియట్ ఖర్చులకు గాని, టెలిఫోన్ ఖర్చులకు గాని, కార్ అడ్వాన్సులు ఇచ్చినా రాకపోయినా వాటితో కూడా కలుపుకుని, కార్ నిర్వహణకు గాని అన్నీ కలిపి రూ. 4 కోట్ల 70 లక్షలయింది. అలాగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులకు యిస్తున్న జీతభత్యాలకు గాని, ట్రావెలింగ్ అలవెన్సులకు గాని టెలిఫోను ఎలవెన్సులకు గాని, పోస్టులు అలవెన్సులకు గాని అన్నీకలిపి రూ. 5 కోట్ల 22 లక్షలు అయింది. అంటే రాష్ట్రంలో మంత్రివర్గంమై గాని, శాసనసభమై గాని ఈనాడు ఖర్చు పెడుతున్నది రూ. 10 కోట్ల 93 లక్షలు. దీనిని కూడ తగ్గించుకోమని అంటే ప్రయత్నం చేద్దాం. కాని రాష్ట్రం మొత్తం మీద పెడుతున్న ఖర్చులో దీనిని చూసి చాలా అయిపోతోందనే భావనలో వున్నవారికి ఈ వివరాలు యిచ్చే ప్రయత్నం చేశాను. అప్రెహెన్షన్ వుండనక్కర లేదు. భవిష్యత్తులో తిరిగి ఇటువంటివి పునరావృతం కాకుండా చూద్దాము. అన్నింటికంటే మించి భావితరాల వారికి ఉద్యోగాలు కల్పించాలంటే మనం అంతా ము కలిసి ఆలోచన చేయవలసి ఉంటుంది. ఇంకా ఖీదన్నా కావలసిన సౌకర్యాలు ఉన్నప్పటికీ ఈ ఆలోచనకు అడ్డు రావద్దని కోరుతూ, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

1.4

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఒక వివరణ సార్. సెలక్ట్ కమిటీకి పంపుతున్నారా, లేదా అనేది ఒక విషయం. రెండవది ఉదాహరణకు చిన్న సహకార సంఘం ఉంటుంది. వసూళ్లు చేయాలి. దీనిప్రకారం జవానును పెట్టుకోడానికి అవకాశం లేదు. ఇందులో తాత్కాలిక జవానును పెట్టుకోసే అవకాశం లేదు.

శ్రీ కె. రోశయ్య:– ఇదివరకు ఉన్న హ్యాసీజర్‌లో మించి పోవడంలేదు. ఇప్పుడు వున్న ఎస్టాబ్లిష్‌మెంట్ హ్యాసీజర్ మోడిఫై చేయలేదు. అవసరం లేకుండా ఎక్కువగా జరిగిన వాటికి జాగ్రత్త పడి, ఇటువంటివి జరగకుండా చేయాలనే ఈ ఆలోచన. సహకార సంఘానికి

వర్క్‌లోడ్ ఉంటే దానికి పోస్టు కావాలంటే పోస్టేజర్ ఉంది; దానికి అదు రాదు; దానిని సవరించడం లేదు;

శ్రీ టి; జీవన్‌రెడ్డి:- అధ్యక్ష, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమర్థిస్తున్నాను; ఎక్కడయితే రూల్ ఆఫ్ రిజర్వేషన్ డీవియేట్ అవుతుందో రూల్ ఆఫ్ రిజర్వేషన్ డీవియేట్ కాకుండా టేస్ట్ ప్రవేశపెట్టడం జరిగిందని మనవిచేశారు; చాలా సంతోషం; కానీ ఉదాహరణ చెబుతున్నాను; 1981లో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో పార్ట్‌టైం స్వీపర్స్‌ను తీసుకుంటే ఈనాడు కూడా వారు పార్ట్ టైం స్వీపర్స్‌గా రు; 350 కు మాత్రమే ఉద్యోగం చేస్తున్నారు; ఇంతవరకు ఇటువంటి వాళ్ళను రెగ్యులరైజ్ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు; మినిమమ్ వేజెస్ యాక్ట్ క్రింద రోజుకు కనీసం రు; 20 చెల్లించాలని యాక్ట్ ఉన్నప్పటికీ మానానికి రు; 350 చెల్లించడం జరుగుతోంది. గోదావరిఖని గానీ, ఇంకా చాలా మునిసిపాలిటీలలో స్కావెంజర్స్, స్వీపర్స్ తప్పనిసరి పరిస్థితులలో వారితోపని చేయించుకోడానికి తీసుకోవడం జరిగింది; రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనేది ఎవరికి నిర్దేశించబడిందో వారికి మాత్రమే ఇవ్వాలిగానీ ఇతరులకు ఇవ్వకూడదు; జనరల్ క్యాటగిరీలో హరిజనులు వస్తే వారిని రూల్ ఆఫ్ రిజర్వేషన్‌గా తీసుకోడానికి వీలు లేదు; గోదావరిఖనిలో జనరల్‌లో హరిజనులను తీసుకున్నారు; అక్కడ వున్న ఉన్నత కులాలకు చెందినవారు ఆ పనికి సిద్ధం కాలేదు కనుక హరిజనులను నియామకం చేశారు;

Mr. Speaker:- Is it a selective post or are they appointed as per the desire of the Chairman or somebody? సెలక్షన్ చేస్తే వారు జనరల్‌లో లేక వచ్చారు;

శ్రీ టి; జీవన్ రెడ్డి:- రూల్ ఆఫ్ రిజర్వేషన్ పేరు మీద రిజర్వేషన్లు అమలు చేయడానికి చర్య తీసుకుంటున్నట్లే; పెన్షన్ కాంపిటీషన్‌లో జనరల్‌గా ఎస్;సి;ఎస్;టీల వస్తే వారిని పక్కకు పెట్టడం సమంజసం కాదు; పరస్పెక్టివ్ అని ఈ బిల్‌లో ఇంట్రడ్యూస్ చెయ్యండి; గతంలో జరిగినదానికి, ఆ అపాయింట్‌మెంట్ చేసిన వారి మీద చర్య తీసుకోండి నియామకం చేసిన తరువాత రెగ్యులరైజ్ చేయడానికి అవరోధం కలిగిస్తే వారికి బాధ కలిగించినవాళ్ళం అవుతాము; ఇక ముందు పోస్టుల శాంక్షన్ లేకుండా, నిబంధనలను అతిక్రమించి వేస్తే చెల్లదు అని నిర్ణయం తీసుకుంటే, నియామకం చేసినవాళ్ళమీద చర్య తీసుకుంటే బాగుంటుందని సూచిస్తున్నాను; ఉదాహరణకు ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ తీసుకుంటే అసలు ఒక పద్ధతి లేదు; చేసిన అధికారుల మీద శాసనసభలో సభ్యులు చర్చ లేవనెత్తినా గూడా ఎటువంటి చర్య తీసుకోలేదు;

మిస్టర్ స్పీకర్:- చెప్పినదాన్నే చెబుతున్నారు; ఇది క్లారిఫికేషన్ అంటారా? Is it a clarification?

శ్రీ టి; జీవన్‌రెడ్డి:- గౌరవ ఆర్థిక శాఖామాత్యులు, గతంలో హౌరదాటు జరిగిపోయినట్టే చేయండి; పరస్పెక్టివ్ ఎఫెక్ట్ అని పెట్టాలని కోరుతున్నాను;

Mr. Speaker:- Now I am going for the consideration of the Bill.... You have to attend to 304 also.

శ్రీ ఎం; రఘుమారెడ్డి (నల్గొండ):- ఫైది ఫైమయినప్పటికి, ఇందులో కొన్ని ఇరెగ్యులారిటీస్ జరిగిన మాట వాస్తవం; రూల్ ఆఫ్ డిజర్వేషన్ పాటించడంలో తప్పు జరిగిపోయినట్టే సరి చేయవచ్చు; అన్ని విషయాలు ఈ వేదిక మీద చర్చించలేము; అంత సమయం కూడా లేదు కాబట్టి సెలక్ట్ కమిటీకి పంపమని మంత్రిగారిని పదే పదే రిక్వెస్ట్ చేస్తున్నాను;

శ్రీ కె; రోశయ్య:- సెలక్ట్ కమిటీ అక్కరలేదు; This has been examined very carefully..... నేను మరొకసారి సభకు హామీ ఇస్తున్నాను; ఇదివరకు జరిగిన నియామకాలు నియమించిన అధికారి తప్పుచేశారని ఆయనమీద చర్య తీసుకోవడం లేదు; దీనిని రెగ్యులరైజ్ చేసి కేస్ టు కేస్, క్యాటగిరి టు క్యాటగిరి జాగ్రత్తగా చేయాలి; వాళ్లకు అన్యాయం చేయాలనే తలంపు లేదు; భవిష్యత్తులో జరిగేవాటికి రూల్ ఆఫ్ డిజర్వేషన్ గానీ ఇతర నియామకాలలో గానీ ఈ బిల్లు ఎటువంటి ఆటంకం కలుగదు; తప్పకుండా ఇంతకుపూర్వం ఉన్న వాటినే వర్తింపజేస్తాము;

మిత్రులు జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, 81లో నియామకాలు జరిగాయి అన్నారు; అయితే వారి ఆదాయం ఎంత? వర్క్‌లోడ్ ఎంత ఇవన్నీ కాక, వాళ్లను అపాయింట్ చేసినప్పుడు ఉన్నదానికి ఇప్పటికీ ఆదాయం పెరిగి వుంటే వాటిని పరిశీలించి తప్పకుండా చర్య తీసుకుంటాము;

శ్రీ ఎం; రఘుమారెడ్డి:- దీనిని తప్పకుండా సెలక్ట్ కమిటీకి పంపాలని ప్రభుత్వాన్ని కోరుతూ, అందువలన వాస్తవాలను చర్చించడానికి వీలుంటుందని పదే పదే అడిగినా, పంపకుండా ప్రభుత్వం అనుసరిస్తున్న మొండివైఖరికి నిరసనగా మా పార్టీ తరఫున నుండి మేము వాకౌట్ చేస్తున్నాము;

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ పి; నాగేశ్వరరావు:– ఈ బిల్లును పరిశీలించిన తరువాత కొన్ని సందేహములు కలిగన మాట వాస్తవం; అయితే రోశయ్యగారు చెప్పిన వివరణ చూస్తే వారిని నమ్మాలనే వుంది; కానీ బిల్లు చూస్తే భయం వేస్తోంది; సెలక్ట్ కమిటీకి అడిగాము; ఈ పద్ధతిలో పర్చించి ఆమోదించడం మాకు ఇష్టం లేదు; We do'not want to become part and parcel of passing of this Bill. Our party is walking out.

(సి;పి;ఐ; పార్టీ గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ బి; వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, రోశయ్యగారు చెప్పారు; దీనివలన రాష్ట్రానికి ఆర్థిక భారం ఎట్లా పడుతుంది? రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉంటే ఆలోచించవచ్చు; పరిశీలన వచ్చు; మూకుమ్మడిగా ఇటువంటి డిస్కషన్స్ తీసుకొనే అవకాశం లేదు కనుక సెలక్ట్ కమిటీకి పంపడానికి అవకాశం ఇవ్వడంలేదు; కాబట్టి మా పార్టీ దీనికి నిరసనగా వాకౌట్ చేస్తున్నది;

(సిపిఐ (ఎం) పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ సిహెచ్; విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇది ప్రభుత్వం తరపు నుండి స్వయం కృతాపరాధం; దీని గురించి వారు వ్యతిరేకత ఎందుకు తెచ్చుకుంటున్నారో, కాంగ్రెస్ పార్టీ వారు అధికారం కోల్పోవాలని ఎందుకు ఉత్సాహపడుతున్నారో అర్థం కాపడం లేదు; ఇన్ని సమస్యలు ఉండగా, ఈ సమస్య తెచ్చి తొందరగా బిల్ పాస్ చేసుకుంటే క్రెడిట్ వస్తుందను కుంటున్నారు; భారతదేశంలో మీరొక్కరు తప్పించి ఎవరూ ఇటువంటి బిల్లును పాస్ చేసు కోలేదు; మీరు నవ్వుతున్నారు గానీ (రోశయ్యగారిని చూచి) మీకు చాలా వ్యతిరేకత వస్తుంది; వీరిని ఎవరూ రక్షించలేరు; వారిని వారే శిక్షించుకుంటున్నారు; అంతే కాక మీరు అబ్జెక్షనబుల్ లో హరిజన, గిరిజనులకు సంబంధించిన రిజర్వేషన్స్ అన్నది కేవలం కొన్ని సెక్షన్లు వారికి అప్లీల్ చేయడానికి; రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అమలు కాకపోతే మీరు పీనల్ ప్రొవిజన్స్‌తో ఒక చట్టాన్ని తీసుకువచ్చి, అమలు చేయని వాళ్లను జైయిల్‌లోకి పంపండి కాని, అదీ, ఇదీ జోడించి, దానికి, దీనికి సంబంధం కలిపి మీరు సత్య దూరమైన సమాచారాన్ని ఇవ్వడం మంచిది కాదు, ఇది ఎవరూ అర్థం చేసుకోలేనిది కాదు; ఈనాడు రాష్ట్రంలోని చాలా మంది దీనిని వ్యతిరేకిస్తున్నారు; మీరు ఎస్;టి;ఒ;లు ఇచ్చే ఛాలెంజీని కూడా తివర్చి చేయలేని పరిస్థితిలో ఉన్నారు; మీరు ఆర్థిక సంక్షోభంలో ఉన్న మాట వాస్తవమే; మీరు వనరులు సమీకరించుకోండి; దాని మీద నేటు వేయాల్సి వస్తే మీ మీద కూడా నేటు పడక తప్పదు; కాబట్టి ఇప్పటికైనా దీనిని సెలక్టు కమిటీకి పంపించండి. దీనిని పర్చించుకునే అవకాశం ఉంటుంది; దానికి మీరు ఒప్పుకోవడం లేదు కాబట్టి మేము కూడా వాకౌట్ చేస్తున్నాము;

(జి.జె.పి.కి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, సదుద్దేశంతో కొంతమంది ఎస్.ఎం.ఆర్.లను సర్వీసులోకి తేసుకున్నప్పటికీ, కొందరు మీత్రులు ప్రభుత్వోద్యోగులను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలనుకుంటున్నారు. ఈ రకమైన ప్రయోజనం వారు పొందబోరు. ఉట్టి క్రింద కూర్చుని శాపనార్థాలు పెడితే ఉట్టి తాడు పెరిగి తలకాయ పగులుతుంది. కనుక ఈ శాపనార్థాలు ఏమీ పని చేయవు. ప్రభుత్వోద్యోగులకు తెలుసు, ఈ గవర్నమెంటు వారి సంక్షేమం పట్ల ఎంత శ్రద్ధ వహిస్తోందో.

శ్రీ ఎస్.పి. కృష్ణయ్య:- ఈ బిల్లు మాత్రం చాలా ప్రమాదకరమైంది. మొత్తం అందరినీ గొంతులు కోసేదిగా ఉంది. క్రొత్తగూడెంలో ఉన్న కొన్ని వేల మంది వర్కర్లు 15 సంవత్సరాల నుంచి ఎస్.ఎం.ఆర్.లుగా ఉన్నప్పటికీ, వారిని పర్మనెంటు చేయమని చెప్పినప్పటికీ కూడా చేయలేదు. వారి గొంతులు కోసారు. కాంగ్రెసు పార్టీలో కూడా చాలా మంది ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. అయినా ఇది ఇంత ప్రమాదకర మైనప్పటికీ కూడా దీనిని సెలక్టు కమిటీకి పంపకుండా ఇంత అన్యాయం చేస్తున్నారు. దీనికి నిరసనగా మా సి.పి.ఐ.ఎం.ఎల్. పార్టీ వారం వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.ఎం.ఎల్.పార్టీకి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)

Mr. Speaker:- The question is:

"that the Andhra Pradesh (Regulation of Appointments to PUblic Services and Rationalisation of Staff Pattern and Pay Structure) Bill 1993 be taken into consideration".

(Pause)

The Motion was adopted and Bill was considered.

CLAUSES - 2 to 10

Mr. Speaker:- I shall now put the Clauses to 2 to 10 to vote.

There are no amendments to Clauses 2 to 10 and are before us.

Now the question is:

"That Clauses 2 to 10 do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clauses 2 to 10 were added to the Bill.

CLAUSE-II

Mr. Speaker:- There is an Official Amendment given by the Minister for Finance and is before us.

Sri K. Rosaiah:- Sir, I beg to move:

"for sub-section 2 of clause-11, substitute the following.

2. After undertaking review under sub-section-1, the Committee shall submit a report with it's recommendations to Government for such action as may be prescribed by rules made in this behalf."

(Pause)

Mr. Speaker:- Now the question is:

"For sub-section 2 of Cluase-11, substitute the following.

"After undertaking review under sub-section-I, the Committee shall submit a report with it's recommendations to Government for such action as may be prescribed by Rules made in this behalf".

(Pause)

The Motion was adopted and the Amendment was carried.

Mr. Speaker:- Now the question is:

"Clause-II, as amended do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and the Amendment was carried.

Clause-II as amended was added to the Bill.

CLAUSES 12-20

Mr. Speaker:- There are no amendments to Clauses, 12-20, Clause-I, Enacting Formula and Long Title.

Now the question is:

"Clauses 12-20, Clause-I, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and Clauses 12-20, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

Mr. Speaker:- I shall now request the Minister for Finance to move the Motion for passing of the Bill.

Sri K. Rosaiah:- Sir I be to move:

"That the Andhra Pradesh (Regulation of Appointments to public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) Bill 1993 be taken into consideration."

Mr. Speaker:-The question is:

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) Bill 1993 be passed".

(Pause)

The Motion was adopted and the Bill was passed.

(4) 1993, ఆంధ్రప్రదేశ్ భూమిహక్కుల రికారు మరియు పట్టాదారు పాసు పుస్తకముల (సవరణ) బిలు·

Mr. Speaker:- Now I request the Minister for Revenue to move the Bill for taking into consideration of the Andhra Pradesh Record of Rights in land and Pattadar Passbooks(Amendment) Bill 1993.

Minister for Revenue (Sri K. RamiReddy):-Sir, I beg to move:

"That the Andhra Pradesh Record of Rights in land and Pattadar Passbooks (Amendment) Bill, 1993", be taken into consideratior"

Mr. Speaker:-Motion moved.

(Pause)

Sri P. Nageswara Rao:-We want a discussion, Sir.

Mr. Speaker:- you want to go for discussion without knowing the salient features of the Bill?

శ్రీ కె·రామిరెడ్డి:– అధ్యక్షా, ఎన్నో రోజుల నుంచి వేచి ఉన్న ఈ బిల్లు పూర్తి స్వరూపం తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ అమెండ్‌మెంట్ మూవుచేయడం జరిగింది· రైతులకు అప్పులు ఇచ్చేటపుడు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు ఎన్నో ఎమెండ్‌మెంట్స్ తీసుకురావడం జరిగింది· తరువాత ఫైనల్‌గా బ్యాంకర్లతో సంప్రదించిన తరువాత వారు ఇచ్చిన కొన్ని సూచనల మేరకు వారి ప్రయోజనాలు కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ ఎమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది·

(అంతరాయం)

ఎమెండ్‌మెంటులో ముఖ్యమైన అంశం "రికార్డు" అనే దానిని తీసివేసి దానికి సబ్‌స్టిట్యూట్‌గా బైటిల్ డీడ్.....

శ్రీ పి·నాగేశ్వర రావు:– అధ్యక్షా, మేము అంతా వచ్చి కూర్చున్నాము· ఒకేసారి వారు వందమంది లేచి పోతున్నారు· ఇది కూడా వాకౌటా?

మిస్టర్ స్పీకర్:– మీరు ఎంతమంది ఉన్నారో, అంతమంది చూసుకునే పోతున్నారు·

శ్రీ·పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, మేము ఇక్కడ రిజర్వేషన్‌లో ఉన్నాము.అవసరమైతే బిల్లును ఓడించేస్తాము·

శ్రీ కె·రామిరెడ్డి:– రికార్డ్స్ ఆఫ్ రైట్స్‌కు "ఇన్ ల్యాండ్" అనే పదాన్ని చేర్చడం జరుగుతున్నది· అదే విధంగా ఈ పట్టాదార్ – ఓనర్ ఏదైతే ఉందో, దాని బైటిల్ డీడ్ ఇస్యూ చేసే పద్ధతిని కూడా దీంట్లో ఇన్‌కార్పొరేట్ చేయడం జరిగింది· ఇంకా పేరే కొన్ని ప్రొవిజన్స్ రికార్డింగ్ అథారిటీ బదులు ఎం·ఆర్·ఓ· అని చెప్పడం జరిగింది· వారిపైన అప్పీల్ ఆర్ డి· ఓ· ఉంటుందని ఈ సెక్షన్స్ అన్ని మార్చి క్రెడిట్ ఇచ్చే ఏజన్సీలు ఏవైతే ఉన్నాయో, వారి ఇంటరెస్ట్‌ను ప్రకారం వారి ప్రయోజనాలు కాపాడడానికి ఈ అమెండ్‌మెంట్ తీసుకు రావడం జరిగింది· ఈ అమెండుమెంటుకు బ్యాంకర్స్ అందరూ కూడా ఒప్పుకున్నారు· ఈ బైటిల్ డీడ్ సబ్మిట్ చేస్తేనే వారికి అప్పు ఇచ్చే అవకాశం కల్పిస్తామని వారు ఒప్పుకోవడంతో ఈ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది· గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి అనుమతి లభించింది, ఆర్డినెన్సు ఇస్యూ చేయడం జరిగింది· ఆర్డినెన్సును రీ–పేస్ చేసేందుకే ఈ యాక్టును సభ ముందుంచడం జరిగింది· ఇది ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నదనే విషయం అందరికీ తెలిసిందే· కాబట్టి దీనిని ఆమోదించి ఈ బైటిల డీడ్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చే అవకాశాన్ని కల్పించాలని కోరుతున్నాను·

శ్రీ పి·నాగేశ్వర రావు:- మేమంతా హాజరై ఉన్నాము· (రెవిన్యూ శాఖామాత్యులు వైపు చూస్తూ) వారి నుంచి వినాలని, అట్లాగే మంచి ఉద్దేశ్యమేమైనా బిల్లులో ఉంటే, అటువంటివి తెచ్చినందుకు అభినందిస్తాము, లేనట్లయితే, అందులో కావలసిన మార్పులు, చేర్పులు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము· మూస్తూ ఉంటే, it seems that they are not interested to pass the Bill.

Sri P. Ashoka Gajapathi Raju:- Legislations should not be passed in undue haste, Sir. We are willing to stay for a few more minutes.

Mr. Speaker:- Not only minutes. I am going to take 304 also.

Sri P. Ashoka Gajapathi Raju:- You may kindly bring it up on Monday Sir.

శ్రీ ఎన్· యతిరాజారావు:- అధ్యక్ష, అలస్యంగా అయినా, చాలా రోజుల తరువాత ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది· ఇది ఎప్పుడో చేయాల్సిన పని· దానికి అక్టోబరు 31న ఒక ఆర్డినెన్సు ఇచ్చారు· అసలు వాస్తవంగా ఆ ఆర్డినెన్సు అవసరం లేదు 31 డిసెంబరు ఇంకా రానేలేదు· ఈ రెండు నెలల లోపల మీరు సాధించింది కూడా ఏదీ లేదు· ఈ ఆర్డినెన్సు లేకుండా కూడా మీరు నేరుగా ఈ చట్టాన్ని చేసి ఎపుడో అమలు చేసి ఉండవలసింది ఈఅక్కున్ను. మా ప్రభుత్వం తయారుచేయడం జరిగింది· ఈ సభలో ఏకగ్రీవంగా ఏదయినా పాస్ అయ్యింది అంటే, అందరితో సంప్రదించి రైతులకు అవసరం ఉన్న విషయాలను చేర్చి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కలగాలనే ఉద్దేశ్యంలో చేశాము·

శ్రీ డి·కె·సమరసింహారెడ్డి:- గౌరవనీయులైన యతిరాజారావుగారు కొన్ని వాస్తవాలను వారు సక్రమంగా చెప్పలేరు· వారు ఉన్నప్పుడు ప్రవేశపెట్టినప్పుడు మేము అప్పుడు ప్రతిపక్షాలుగా ఉన్నాము· చూస్తున్నాము· ఆ కమిటీలో నేనూ ఉన్నాను· అప్పుడు రెవిన్యూ మంత్రి ఇంట్లో భోజనము చేసి దాని గురించి చర్చించడం జరిగింది, అప్పుడు వారు కూడా వచ్చారని మాకు గుర్తు·

శ్రీ ఎన్· యతిరాజారావు:- ఇప్పుడూ ఆ ప్రకారం చేయండి· మాకు అభ్యంతరం లేదు·

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఆది డిఫెక్టివ్‌గా ఉంది, అది పద్ధతి కాదని చెప్పాము. చేసిన పర్యవసానం ఏమి అంటే మొత్తం డిఫెక్టివ్‌గా తయారు చేసుకొని ఏదో తమ వరాలు, ఆ వరాలు అవన్నీ తీసేసి మార్పులు చేసి సక్రమంగా ఇది ఎవరి జాగీరు కాదనే పద్ధతిలో ప్రజలకు సంబంధించిన పద్ధతిలో లాభకరమయిన నిర్ణయాలు తీసుకోవడం తప్ప లోపభూయిష్టంగా ఉన్న దీనిని సరిచేశాము తప్ప మరేదీ కాదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు:- ఇప్పటికయినా చేశారు. ఇన్ని రోజుల నుంచి చిత్తశుద్ధి లేదని అనవలసివస్తుంది. యాక్ట్ 1, 1989 ఏదయితే ఉందో దాని వివరాలు చెబుతున్నాను. వారు అన్నట్లు భోజనాలు పెట్టి రెవెన్యూ మినిస్టర్ చేస్తే బాగుంటుంది, ఆ విధంగా చేయకుండా ఎండబెట్టడం జరిగింది. మేం ఇంత వరకూ, ఉత్త బీలు, మెంచినీళ్లతోనే ఉన్నాము.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- ఈ ఇబ్బందులకు రెవెన్యూ మినిస్టర్‌గారు, తప్పురు కారణం కాదు. సరయిన సమయంలో భోజనం లేకుండా ఇబ్బంది కలుగుతున్నందుకు ఎవరూ కారకులు కాదు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- 5 సంవత్సరాల నాటిది ఏదయితే ఉందో దానిని చేయడం జరిగింది. ఇప్పుడే సమరసింహారెడ్డిగారు అన్నారు. లోపభూయిష్టంగా చేశాము అన్నారు. 1989లో ప్రెసిడెంట్‌గారి అసెంట్ వచ్చిన తరువాత బ్యాంకర్స్ దీనికి తగాదా పెట్టడం జరిగింది ఈ పాస్ బుక్స్ యాజమాని క్రింద టైటిల్‌డీడ్స్ వర్తించదని చెప్పడం జరిగింది. దాని కోసం మళ్లా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ 16-4-91న ప్రత్యేకమయిన రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. 89లో ప్రత్యేకంగా దీనిని పరిశీలించి ఎక్కడ ఏ లొసుగులు ఉన్నాయి, వీరు కోరినది ఏమిటి? రిజర్వ్ బ్యాంక్ కోరినది ఏమిటి అన్నది ఆలోచించి అందులో పెట్టడం జరిగింది. దీని పర్యవసానంగా ఈ బిల్లు వచ్చింది. మేము దీనికి ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. దాన్ని ఆధారంచేసుకున్నందు వల్ల మేము అభినందిండం లేదు, కనీసం హర్షిస్తున్నాము. ఈ రెండు సంవత్సరాల తర్వాత అంటే 16-4-91 అంటే రెండు సంవత్సరాల తర్వాత ప్రవేశ పెట్టారు. ఇది కొత్తది కాదు. 82లో తెలుగుదేశం ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇది ప్రవేశపెట్టింది.

శ్రీ కె. రామిరెడ్డి:- మర్చిపోయారు. 1971లో ప్రవేశపెట్టవలసిన బిల్లు మళ్లీ మళ్లీ ఆయన మా ప్రభుత్వం, మా ప్రభుత్వం అంటున్నారు. 1968లో మొదలయ్యింది. 1971లో బిల్లు తీసుకురావడం అయ్యింది. అప్పటి నుండి బిల్లు మీద మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. ఫైనల్‌గా ఈ రోజు బ్యాంకర్స్‌కి అనుకూలంగా ఈ రోజు బిల్లు తీసుకురావడం,

దాని తుదిరూపం ఇదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు :- నేను చెప్పిన పాయింట్స్ వ్రాసుకోండి. నాకు అభ్యంతరం లేదు. దీనిని ఎమెండ్ చేయడం జరిగింది. ఆ రోజు మేము చప్పాము, తెలుగుదేశం ప్రభుత్వం ఏన్నికల ప్రణాళికలో రైతులకు తమ పాస్ బుక్స్ తీసుకొని బ్యాంక్‌లో మూపిస్తే డిపాజిట్ చేయవలసిన అవసరం లేదు. ఏదీ తాకట్టు పెట్టవలసిన అవసరం లేదు. తెలుగుదేశ ప్రభుత్వ ఉద్దేశం కూడా అదే. ఆ కాగితాన్ని తాకట్టుపెట్టవలసిన అవసరం లేకుండా ఆ పాస్‌బుక్ చూపించి, డబ్బు తీసుకోవాలనేదే మా ఉద్దేశం. బిల్లు చేసి పంపించిన తరువాత ఢిల్లీలో ఉండే కాంగ్రేస్ ప్రభుత్వం 3 సంవత్సరాలు తొక్కిపెట్టారని చెప్పున్నాను. ఎందుకంటే ఫ్రెనాన్స్ మినిస్ట్రీ అన్నది, ఇంకో మినిస్ట్రీ అన్నది, లా వారు అన్నారు అని ఈ విధంగా 3 సంవత్సరాలు అందరూ ఏంతో ప్రయత్నించిన పిదప భారత ప్రభుత్వ ఆమోదం పొందిన తరువాత ఈ హౌజ్‌లో పెట్టడం జరిగిందని చెబుతున్నాను. రిజిస్ట్రేషన్‌కి సంబంధించి ఇతర వివరాలగురించి అన్నీకూడా తరువాతనే ఇందులో ప్రవేశపెట్టడం జరిగింది. అప్పటి ప్రభుత్వ వాగ్దానం ప్రకారం బిల్లు ప్రవేశపట్టాము. 1989 నవంబర్ 1వ నాటికి పాస్ బుక్స్ ఇవ్వాలని నిర్ణయం చేశాము, అంతేకాకుండా దానికి రెండు కొట్లా 30 లక్షల పాస్ బుక్స్ కావాలని దీనికి అవసరమయిన పేపర్ కూడా కొన్నాము. ఇవన్నీ చేసిన తరువాత, ప్రెసిడెంట్ అసెంట్ వచ్చిన తరువాత ఆ రొజు ఢిల్లీలో వేరి ప్రభుత్వం ఉంది కాబట్టి దీనిని నీరుకార్చాలనే ఉద్దేశంతో, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరగవద్దనే ఉద్దేశంతో ఇవాళ చేయడం జరిగింది. అప్పుడు ప్రెసిడెంట్ అసెంట్ వచ్చిన తర్వాత లెటర్ కూడా వ్రాశారు. మేము పి.ఏ.సి. రిపోర్ట్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంకూడా జరిగింది.

(అంతరాయం)

శ్రీ కె. రామిరెడ్డి :- ప్రెసిడెంట్ అసెంట్ ఏప్పుడు వచ్చింది, తేదీలు ఇవ్వండి.

(అంతరాయం)

Sri N. Yethiraja Rao:- The Principal Secretary to Government, Revenue Department, brought to the notice of Committee letter. Govt. of India, Mainistry of Finance, Economic Affairs Banking Division, dt. 24.4.1989. అంటే జనవరిలో ఈ బిల్లు పాస్ అయి ఫిబ్రవరిలో అస్సెంట్ వచ్చిన తర్వాత అబ్జెక్షన్ రెయిజ్‌చేయడం జరిగింది. అపుడు బ్యాంకర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి, బ్యాంకర్స్ అంగీకారంతో ఒక లీగల్ షేప్‌లో పెట్టి పంపించడం జరిగింది. కాంగ్రేస్ ప్రభుత్వం అక్కడ ఉండడం వల్ల మాకు రాలేదు. ఈలోపు ఎన్నికలు జరిగి ఇక్కడకు వచ్చాము, మరల తిరిగి ఈబిల్లు ఏదయితే ఉందో అది సక్రమంగా లేదని మనవి చేస్తున్నాను. ఇంకా లొసుగులు ఉన్నాయని మనవిచేస్తున్నాను.

అయితే రైతులు తమ పట్టాధార్ పుస్తకాలు తాకట్టు పెట్టుకొంటే లోన్ ఇవ్వాలని మా అభిప్రాయం. మీరు ఏమంటున్నారంటే మాయొక్క టైటిల్ డీడ్ తాకట్టు పెట్టి ఇవ్వమన్నారు. నాకు పది సర్వే నెంబర్లతో పది లక్షల రూపాయల విలువకల భూమి ఉంది ఇది రైతులకు సంబంధించిన విషయం దీంట్లో యిబ్బందులు. ఏమి జరుగుతున్నాయంటే ఈవేళ అధికారులు చెప్పినట్లు బిల్లు ఆమోదించినట్లైతే చాలా ప్రమాదము ఉంది. టైటిల్ డీడ్ అనేది వాస్తవంగా మొత్తం సర్వే నెంబర్లకు కలిసి చేస్తాము, ఒకటి ఇవ్వండి, అంటే సర్వే నెంబరుకి ఒకటే ఇవ్వండి. 2.10

మిస్టర్ స్పీకర్:- నేను, రాఘవరెడ్డి గారు అట్లాగే తీసుకొన్నాము. టైటిల్ డీడ్‌లో చేన్జ్ తెచ్చాను.

శ్రీ ఎన్. యతిరాజారావు:- సర్వే నెంబరు అంటే ప్రతి సర్వే నెంబరుకి ఒక టైటిల్ డీడ్ ఇవ్వండి. పది సర్వేనంబర్లు నాకు ఉంటే వాటిని తీసుకు వస్తే బ్యాంకులో పెడితే నేను 50 వేలు తీసుకొంటే మిగతా 50 వేలు బ్లాక్ డౌతుంది నేను తీసుకోవడానికి లేకుండా పోతోంది. కాబట్టి రైతులకు సర్వే నెంబరుకి ఒక టైటిల్ డీడ్ ఇవ్వాలి లేకపోతే 5 సంవత్సరాల నుంచి వేసిన ఎక్సర్సైజ్ అంతా నష్టమై పోతుంది. అని రామిరెడ్డి గారికి మనవి చేస్తున్నాను. మా తెలుగుదేశం పార్టి ఉద్దేశ్యం ఏమంటే షావుకారులుఅంటే రోషయ్య గారు కాదు. బాగా వ్యాపారం ఉన్నవారు అంతా ఓ. డి. తీసుకొంటారు అంటే వారికి యిండస్ట్రీ ఉంటే దానిని బ్యాంకు వారికి ఇది ఇచ్చేస్తున్నాని ఇచ్చేస్తారు, నేను అనేది ఏమంటే మాకు ఇంత భూమి ఉంది దాని విలువ ఇంత అని ఆర్.డి.ఒ. ధృవపరుస్తారు మరి ఋణము ఎలాంటి తాకట్టు పెట్టకుండా ఇవ్వాలి అన్నది మాతెలుగు దేశం పార్టి ఉద్దేశం. ఏవిదంగా చెక్కు బ్యాంకులో ఇస్తే డబ్బు యిస్తారో అదేవిదంగా చేయాలని మా ఉద్దేశ్యం. టైటిల్ డీడ్ చేశారు చాలా సంతోషం. సర్వే నెంబరు వారిగా చేయలేక పోతే ఇబ్బంది జరుగుతుంది రైతులకు లాభం జరగదు. ఒక టైటిల్ డీడ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. లేక దానిని మీరు ఏవిధంగా పాస్ బుక్‌లలో మారుస్తారో మాకు అభ్యంతరం లేదు. నేను ఒక కొఆపరేటివ్ బ్యాంకులో అప్పు తీసుకున్నాను నేడు 10 వేలు తీసుకుంటాను దానికి ఎంట్రివేసే పాస్ బుక్ ఆయన దగ్గర పెట్టుకోంటున్నాడు, నాకు ఎం.డి.ఒ. లోనో ఏదోతీసుకోవాలంటే ఇబ్బంది పడవలసి వస్తోంది. తమకు కూడా తెలుసు, కాబట్టి తాకట్టు పెట్టే విధానం కాకుండా ఒక సర్వే నెంబరు పెట్టండి, దానికి సంబంధించి భూమి పెట్టండి మొత్తం పాస్ బుక్ పెట్టవద్దని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. సర్వేపూర్తి చేయనిదే ఈ పాస్ బుక్ ఇవ్వడంలో అనర్థం ఉంది. ఆంధ్రా ఏరియాలో అడంగళ్లు, పహణీలు చాలా నక్కిమంగా ఉన్నాయి కానీ ఇక్కడ పటేల్, పట్వారీల వ్యవస్థ ఉంది, వారికి జీతాలు లేవు అటువంటి వ్యవస్థ పెట్టుకొని ఇన్ని రోజులు రాజ్యం చేశాము ఈ మధ్య మేము తీసివేస్తే మరి మళ్లీ మీరు మా ప్రాణం మీదకు పెట్టారు. ఇంతవరకు రికార్డ్ ఆఫ్ రైట్స్ చేయించుతాం అంటున్నారు, మళ్లీ అది పాత పద్ధతి, బౌన్డరీస్ సర్వే నెంబర్స్ లేకపోవడం వల్ల దాదాపు 50 సంవత్సరాల నుండి ముఖ్యంగా తెలంగాణా ఏరియాలలో సర్వే జరగలేదు. దీనితో పట్టాదారు పాస్ పుస్తకాలను అపమానడం లేదు, సర్వే తప్పకుండా చేయించండి. అది చేస్తే వారికి ఎంత భూమి ఉందో

·తెలుస్తుందని మనవి చేస్తున్నాను లేకపోతే సర్వే ఔన్నరి యాక్ట్ మీద ఇప్పుడు తెలంగాణాలో సర్వే చేయడం జరిగింది· 3114 గ్రామాలు సర్వే చేశారు దానికి సంబంధించినది ఏదైతే ఉందో రెండు కోట్ల రొంభై ఏడు లక్షల రూపాయలు రైతుల వద్ద బకాయి ఉంది అని వసూలు చేస్తున్నారు· అది అయిపోయింది. ఈ సర్వేని ఆపు చేశాము· 1985 నుంచి సర్వే లేకుండా చేశాము· ఇక్కడ స్పిన్‌టింగ్ ఆఫ్ జాయింటు పట్టాల క్రింద ఒక రెండు కోట్ల దాదాపు మూడు నాలుగు కోట్ల రూపాయలు రైతుల వద్ద నుంచి శిస్తు బకాయిలు రెవిన్యూ రికవరీ యాక్ట్ క్రింద వసూలు చేయడం న్యాయం కాదు· ఈ రిపోర్టులో కోరిన ప్రకారం దాదాపు నాలుగు కోట్ల రూపాయలు సర్వే పేరు మీద వసూలు చేసి జాయింటు పట్టాలు స్పిన్‌టింగ్ మాఫీ చేయాలి అని ఈ సందర్భంగా కోరుతున్నాను· ఎందుకంటే అధ్యక్షా, దానిని మొత్తం ఆపు చేశాం కాబట్టి రైతుల లాభం కోసం దానిని రైట్ ఆఫ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది· అంటే నాలుగు కోట్లు మాఫి చేయమనడం లేదు· ఒక కోటి, రెండు లక్షల రూపాయలు స్పిన్‌ట్ ఆఫ్ జాయింట్ పట్టాల క్రింద రెండు కోట్ల రొంభై ఏడు లక్షల రూపాయలు తెలంగాణా ఏరియాలలో మాఫీ చేయవలసి ఉంది· అని మనవి చేస్తున్నాను· ముఖ్యంగా నేను కోరేది పాస్ బుక్స్ ఇచ్చిన తరువాత లోనింగ్ ఏజన్సీ పాస్ బుక్కులను నోట్ చేసుకొని అది మాకు ఇస్తే మంచిది· మీరు ఏమంటున్నారంటే పాస్ బుక్కు ఇవ్వకూడదు అంటున్నారు. ఎందుకంటే అది ట్రైటిల్ డీడ్ అంటున్నారు. అందుకు సర్వే నెంబరు వారీగా ఇస్తే మంచిది.

మిస్పర్ స్పీకర్:– ఇప్పుడు పాస్ బుక్ చెప్పారు ఒక వ్యక్తి మొత్తము లోన్ ఎంత కావాలి అంటే అది ఇచ్చి ఎంట్రీ చేసుకోమన్నారు, అయితే ఇప్పుడు రెండు పాస్ బుక్కులు మేన్‌టేన్ చేయవలసి వస్తుంది కదా? మరి ఎట్లా చేస్తారు· అక్కడ పట్టా వాపసు తీసుకొని పెట్టకుండా చేస్తే రిజిస్ట్రేషన్ కావాలి కదా·

శ్రీ ఎన్·యతి రాజారావు:– మీరు ఇచ్చిన దాంట్లో రెండు పాస్ బుక్కులు ఉన్నాయి అధ్యక్షా·

శ్రీ కె·రామిరెడ్డి:– పాస్ బుక్కు వేరు ట్రైటిల్ డీడ్ వేరు, పాస్ బుక్కు రైతు దగ్గర ఉంటుంది ట్రైటిల్ డీడ్ బ్యాంక్ వారి దగ్గర ఉంటుంది.

శ్రీ ఎన్·యతిరాజారావు:– పాస్ బుక్కు, ట్రైటిల్ డీడ్ రెండూ ఉన్నాయి. వారు ఏది పెట్టుకొన్నా మీకు ఇబ్బంది జరిగే విషయమే ఇది· పోతే నేను కోరేది ఏమంటే ఈ బ్యాంకులు రెవిన్యూ రికవరీ యాక్ట్ క్రింద వసూలు చేయమన్నారు మంచిదికానీ ఎక్కడైతే నాచురల్ కలామిటీస్ మొదలగు కారణాల వల్ల కాని ఏదైనా స్మాల్ ఫార్మర్స్, కానివ్వండి మార్జినల్ ఫార్మర్స్ కాని బ్యాంకులు ఇవ్వని పరిస్థితి ఉంటే అక్కడ కూడా బ్యాంకులకు అధికారం ఇస్తున్నాం, అక్కడ ఉన్న రెవిన్యూ ఆఫీసర్ వాస్తే ఆయన వసూలు చేయాలని చెపుతున్నాం· దీంట్లో ఇబ్బంది ఏమంటే దీంట్లో బీదవారు నలిగిపోయే పరిస్థితి ఉంది· విల్‌ఫుల్ డిఫాల్టర్లను మీరు ఏమి చేయరు అందుకని రెవిన్యూ రికవరీ యాక్ట్‌లో ఒక

కండీషన్ ఏమీ వేర్చాలంటే యాక్ట్ అమెండ్‌మెంట్ చేస్తే మంచిది లేకపోతే చాలా ఇబ్బంది. ఎక్కడైతే నామరల్ కలామిటీస్ మొదలైనవి రైతుకి ఇబ్బంది తెచ్చే పరిస్థితి వస్తే రైతే దెబ్బతింటే మాత్రం రికవరీ ఆపాలని మనవి చేస్తున్నాను. ఇందులో రెండు మూడు విషయాలు మీ దృష్టికి తీసుకువస్తాను. దీంట్లో రికార్డ్ ఆఫ్ రైట్స్ మీరు 2.20
పెట్టారు. మేము కోరింది కూడా అదే దాంట్లో ఇబ్బంది ఏమీ లేదు. మ. కాకపోతే యిప్పటివరకూ ఈ పాస్ బుక్సు యివ్వడం జరుగలేదు. ఎప్పటి వరకు ఈ కార్యక్రమం పూర్తిచేస్తారు? ఇంతకుముందు 8 నెలల క్రితం సమావేశం అయినప్పుడు యిదే రెవిన్యూమంత్రి 6 నెలల లోపు చేస్తామని చెప్పారు. ఆరోజు మీరు, ఈ రోజు దీనికి మీరు యస్ అనండి, మేము ఆర్డినెన్సు తీసుకుని రాష్ట్రపతి దగ్గరకు వెళ్ళి వారి ఆమోదం పొంది నవంబరు లోపల యిస్తాం అన్నారు. కానీ నవంబరు దాటిపోయింది. వచ్చే నవంబరుక్కైనా యిస్తారని నమ్మకం లేదు. కాబట్టి దీనిలో 2, 3 లొసుగులు వున్నాయి వాటిని సవరించి మళ్ళీ పూర్తి చేస్తారా? అలా చేస్తారని నేను ఆశిస్తున్నాను లేకపోతే మీరు యివ్వకపోతే మేముపచ్చి, మేము వచ్చిన తరువాత యివ్వడానికి చూస్తాం. మీరసలు చేయలేరు, ఎందుకంటే మీకు అవకాశం లేదు, సమయం లేదు, ఉద్దేశ్యం కూడా లేదు.

మిస్టర్ స్పీకర్:- విఠల్‌రెడ్డిగారు!

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, 1991లో దీనిని యాక్టు చేశారు. అది అసంబద్ధమైన సవరణలతో దీనిని తీసుకురావడం జరిగింది. 1971 తరువాత దీనిని చాలా మంది చర్చించి, వివరాలు సేకరించిన అనంతరం తెలుగుదేశం గవర్నమెంటు వున్నప్పుడు దానికి సవరణలు తీసుకు రావడం జరిగింది. కాని యిప్పుడు మళ్ళీ అమెండుమెంటుతో రామిరెడ్డిగారు ప్రవేశ పెడుతున్నారు. సంతోషం. ఇప్పటికి అయినా గమనించి ఈ యాక్టు ప్రవేశపెడుతున్నందుకు వారికి నా ధన్యవాదాలు. కానీ యిది పూర్తిగా సమగ్రమైనది కాదు. సంపూర్ణమైన బిల్లుకాదు. దీనిలో కొన్ని మార్పులు చేయాలి. ఎందుకంటే ఆంధ్రప్రాంతంలో సర్వే జరిగి సెటిల్మెంటు జరిగి, అన్ని రికార్డులు సక్రమంగా వున్నాయని యింతకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పారు. కాని తెలంగాణా పరిస్థితి వేరు. ఇక్కడ ఫ్యూడల్ వ్యవస్థ వుండేది. నిజాం పరిపాలన వుండేది. జాగీరుదారులకు, మక్తాదారులకు, దేశ్‌ముఖులకు సామంతులు యిచ్చారు. ఒకటే సర్వే నెంబరు మీద సర్వేచేయకుండా, సెటిల్మెంటు లేకుండా 800, 1000, 500, 5వేల ఎకరాల భూములు యిచ్చారు. బహుశా మీకు తెలుసో తెలియదోకానీ మా తెలంగాణా ప్రాంతంలో మాత్రం యిలా జరిగేది అయితే అది ఫ్యూడల్ వ్యవస్థ పోయిన తరువాత కూడా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఆ భూములను సర్వే చేయడం గానీ, సెటిల్మెంటు చేయడం గానీ జరగలేదు. అసలువాటికి రికార్డులేవు. కొన్ని వేల ఎకరాల భూములు అవి. కాబట్టి వాటిలో లక్షలాది పేద, బలహీన వర్గాల వారు ఉపయోగింప కోవచ్చు. కొంత మంది క్రింద 40 ఏళ్ళుగా భూములు వున్నా వాటికి సర్వేన సెటిల్మెంటు లేదు. అవి కౌలుదారుల క్రిందవున్నాయి. కొంత పట్టాలు వున్నాయ కానీ అవన్నీ

ఊహాతీతమైన విధంగా కాయితాలపై వున్నాయి. వాస్తవంగా సెటిల్మెంటు మాత్రం జరగలేదు. ప్రత్యేకంగా మీరు ఏవిధంగా టైటిల్ డీడ్ యిస్తున్నారు? మీరు అలా చేయడానికి వీలు లేదు. సర్వే, సెటిల్మెంటు లేకుండా పాస్‌బుక్స్ యివ్వడానికి ఎలా వీలు అవుతుంది. ఈ పాస్‌బుక్స్ పెట్టి రికార్డులు రెడీ అంటూ సవరణ తీసుకు వచ్చారు. కనుక యిది సమగ్రమైంది కాదు. ఎందుకంటే మీరు సర్వే రికార్డ్స్ మాసినట్లయితే, సెటిల్మెంట్ చేసినట్లయితే నేను మీరు ఈ యాక్ట్ చేసినందుకు 2, 3 సార్లు అభినందన తెలిపేవాడిని. యిప్పుడు మాత్రం ఒక్కమాటే అభినందిస్తున్నాను. అసలు యాక్ట్ చేసినందుకు రెండో విషయం ఫ్యూడల్ వ్యవస్థలో గ్రామోద్యోగులు వాళ్ల రికార్డులు సరిగా వుంచలేదు. ఒకరి పేర వుందనుకుంటే భూమి ఒకరి ఆధీనంలో వుంది. ఒకరి ఆధీనంలో వున్న భూమి యింకొరి పేర వుంటుంది. యిలాంటి వాటిని మీరు ఏ విధంగా సర్వేచేస్తారు? కనుక దీని వల్ల గ్రామాలలో యం. ఆర్. ఓలు రెవిన్యూ అధికారులూ లక్షలాది రూపాయలు తింటున్నారు. ఈ రికార్డులను మీరు చెక్‌చేయకపోతే మంచి జరగదు. కనుక ప్రధానంగా ఆలోచించిచేయాలి. యింకో విషయం జాయింటు పట్టాదారుల విషయం చూసి వాటిని విడదీయాలి. కుటుంబాలలో పంపణీ చేసుకుంటున్నారు. వెంటనే రెవిన్యూ అధికారులు, తహసీల్దారులు గ్రామాలను దర్శించి వాళ్లు భాగాలు చేసుకున్న ప్రకారం పట్టాన్ని అమలు చేయాలి. ఈ అభివృద్ధికరమైన చట్టం అమలు జరపవలెనంటే యావత్ రాష్ట్రం వాళ్లకే సహకరించాలి. రెండోది వారిది యింత భూమి, వీరిది యింత భూమి అని సరిగా తెలియడం లేదు. ఈ మధ్యలో భూసంస్కరణలు వచ్చాయి. సర్టిఫికేట్స్ భూసంస్కరణల చట్టం ప్రకారం ఇవ్వడం జరిగింది. లక్షలాది ఎకరాలు, వేలాది ఎకరాల భూములు బలహీనవర్గాల వారికి యిచ్చాము అయితే ఎవరికి. ఎంత భూమి వుంది. ఎవరికి ఎక్కడ భూమి వుంది? ఎంత హద్దు. అన్న విషయాలు మాత్రం ఎవరికి తెలియడం లేదు. దీనితో చాలా పరేశాన్‌గా వుంది. కనుక మనం ఈ నాడు గమనించవలసిన విషయం ఏమిటంటే సమగ్రమైన టోటల్ డీడ్ కావాలంటే, యివ్వాలి అంటే సమగ్ర పరిశీలన, సర్వే, సెటిల్మెంటు చేసి మాడాలని తమ ద్వారా నేను మనవి చేస్తున్నాను. కొన్ని గ్రామలలో యిప్పటికి కూడా సర్వే సెటిల్మెంటు లేని భూములు వున్నాయి. ఉదాహరణకు నా నియోజకవర్గములోని నవాబుపేట అక్కడ భూమి సెటిల్మెంటు కాలేదు. రికార్డులు లేవు. 100 సంవత్సరాల నుంచి కొన్ని గ్రామాలలో ఎన్నో ఎకరాల భూమి అలా వుంది. దానివల్ల వివాదాలు చెలరేగుతున్నాయి. చాలా మంది భూమి మాది అంటున్నారు. ఒకే సర్వే నంబరుతో ఎంతో మంది పట్టాలు మాపుతున్నారు కనుక ఈ సవరణ సమగ్ర పరిశీలనానంతరం చేయవలసిందనీ రికార్డులన్నీ. పరిశీలించవలసిందనీ, భూములను సెటిల్మెంటు చేయించి గ్రామాలలో పరిస్థితులు చక్కదిద్దవలసి వుంటుందని చెపుతున్నాను. కొన్ని గ్రామాలలో భూమి ఒకరి పేర,
2·30 అధీనం ఒకరి చేత వుందని చెపుతున్నాను. ఆయన పేరు పట్టా ఉన్నది నా ఆధీనంలో
మ ఉన్నాయి భూములు ఆయన పేరు పట్టా భూములు ఇంకొరి ఆధీనంలో ఉన్నాయి. మరి ఏవిధంగా పరిష్కారం చేస్తారో నాకు అర్థం కావడంలేదు. కాబట్టి ఇవి మళ్లీ మీరు ఆలోచించి తమరు ఒకసారి ఒక సమగ్రమైన టైటిల్ డీడ్ ఎప్పుడైతే రైతు పాస్ బుక్ తీసుకుపోయి బ్యాంకులో పెడితే దానికి విలువ ఉండాలి. ఇన్ని డబ్బులు బ్యాంకు నుంచి తీసుకోనే అవకాశం ఉండదు. కాబట్టి పునరాలోచన చేసి సమగ్రంగా ఆలోచించి రైతు

నాయకుల యొక్క అభిప్రాయాలు సేకరించి శాసన సభ్యుల అభిప్రాయం సేకరించి ఆలస్యమైన కాని మీరు సమగ్రమైన ఈ పాస్ బుక్ చట్టం రికార్డ్స్ యాక్ట్ తీసుకొని వచ్చినట్లైతే రైతులకు విముక్తి పరపతి లభిస్తుంది. వాళ్లకి అభివృద్ధి అయ్యే అవకాశం ఉంటుంది. విప్లవాత్మకమైన మార్పు తీసుకురావలసిన అవసరం ఎంతో ఉన్నది. ఇదీ గమనించి ఇప్పటికైనా మీరు కార్యక్రమానికి పూనుకోవాలి అని మీ ద్వారా రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను, మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-అధ్యక్షా! రికార్డ్స్ ఆఫ్ రైట్స్ చట్టాన్ని నేను పూర్తిగా సమర్థించాలి. కాని చట్టం ఏదైతే ఉన్నదో ఎన్నడో 1990 ఉగాదినాడు నాలుగు సంవత్సరముల తరువాత కొండనుత్రవ్వి ఎలుకను పట్టినట్లు ఉంది. ఇప్పటికి సమగ్రంగా లేదని నా అభిప్రాయం. శ్రీ యతిరాజారావు గారు చెప్పినట్లు టెంటిల్ డిడ్‌లో సర్వే నెంబరు లేదు. ఈ పాస్ బుక్ సమగ్రంగా లేదు. ఇది 4 సంవత్సరాల జరిపి శ్రీ సమరసింహారెడ్డి గారి కాలం నుంచి మొదలు పెట్టినారు. అప్పులు ఎవరికి కావాలి. బీలో పావరటీ అంటే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిపైన తీసుకువచ్చినది. తెలంగాణా ప్రాంతంలో ఈనాం దారులు చాకిరి ఈనాంలు ఎన్నో ఉన్నాయి. చాకలి, మంగలి, కుమ్మరి, హరిజనులు అందరూ ఉన్నారు వారిపట్టాలు పూర్తిచేయలేదు. పాస్‌బుక్ రావడం లేదు. ప్రభుత్వం బంజరు భూములు ఎవరు వేసుకొంటున్నారో వాళ్లకు పట్టాలు ఇచ్చి, పాస్ బుక్ లేదు కౌలుదార్లు వాళ్లకు ఏమి ఇచ్చారో తెలియదు. అందులో ఏమిలేదు ఇంతవరకు అక్యుపెంటు పాస్‌బుక్ ఇస్తారని ఇప్పుడు అది కూడ పోయింది. ఇంకా పెద్ద బుక్ పెద్ద బుక్ శ్రీ యతిరాజారావు చెప్పింది. పాస్ బుక్ బ్యాంకులో కుదవపెడితే టెంటిల్ డీడ్ అందులో కుదవపెట్టి వస్తాడు తరువాత అన్ని సరంజామాలు అందులోకి పోతాయి. రైతుకు మొత్తం మీద అప్పుపై పరిమితి నిర్ణయించి 10 ఎకరాలకు 50 వేల రూపాయలు పరిమితి విధించి ఆ 50 వేల రూపాయలు ఏ బ్యాంకు నుంచి ఇవ్వమని 5 వేల రూపాయలు ఒక బ్యాంకు నుంచి దీంట్లో రానినట్లైతే ఎగ్రిమెంటు తో సమానం అని చెప్పి ఫీరు ఒక చట్టాన్నిచేయండి. విచిత్రం ఏమిటంటే చట్టానికి 4 సంవత్సరాలు డిల్లీ తిరిగారు నాకు అర్థం కావడంలేదు అసలు పట్టా ఎవరు గీస్తే వచ్చింది ప్రభుత్వం గీస్తేవచ్చింది. అపట్టా ఎట్లా గీస్తే అట్లా వస్తుంది అందుకని ఒక బుక్ పెద్దది ఏర్పాటు చేసి ఈ బుక్‌లో ఖచ్చితంగా ఉన్న అప్పు నమోదు మొత్తం వివరాలు నమోదు దాని మీద రాస్తే సరిపోతుంది. అది ఎగ్రిమెంటు ఇచ్చినట్లే పుస్తకంలో రాసుకోగా ఆ పుస్తకం రైతు దగ్గర ఉంటుంది. ఖజ్జా ఎవరో రాయాలి. అడుంగుల్ కాపీ ఎవరు తేవాలి. ఇప్పుడు ఏమంటే బ్యాంకు దగ్గరకు పోగానే పహనీ నకలు తెమ్మని అంటాడు. అట్టా కాపీ ఎవరు తేవాలి. మళ్లీ అట్లా తిరుగుడే ఉంటుంది. అందుకని ప్రొసేషన్ రాసే పద్ధతి ఉండాలి. ఇందులో ప్రతి సంవత్సరం పట్వారీ రాస్తే ఇప్పుడు విలేజి ఆఫీసరు రాస్తాడు కష్టం ఉంటే మాత్రం రైతుకు తెలియదు రెండు సంవత్సరాలు, గొడవ జరగడానికి స్కోపు ఉంది. గొడవ పడకుండా రాస్తే అంటే నా పుస్తకంలో ఎందుకు రాయలేదు అని రైతు పంచాయితీకి పోతాడు. తప్పనిసరిగా రాయించుకొంటాడు రైతు దగ్గర పుస్తకం ఉంటే వారి భూమి వివరాలు మొత్తం వారి దగ్గరే ఉండేటట్లు ఉండాలి అట్లా ఏర్పాటు చేయాలి. ఇక సర్వే మీరు ఇప్పటికి ఇప్పుడే చేయించకపోవచ్చు. ఈ అన్ని ఏర్పాట్లు చేసి తరువాత అయినా సర్వే చేయించండి. దాంట్లో వారు అప్పు ఎప్పుడు తీసుకొన్నాడు ఎప్పుడు తీర్చినాడు

దాంట్లో పెట్టండి. అదే విధంగా బెఫెన్ ప్రకారం నక్సాలీసి ఆ బెఫన్ ప్రకారం జమ కడితే సరిపోతుంది అదే విధంగా దీనితో జతచేయండి. వారియొక్క వివరాలు మొత్తం ఈ పుస్తకం చేతపట్టుకొని పోతే వారి యొక్కపట్టా పుస్తకం కూడా ఉండాలి. వారి పాస్ పుస్తకంమే కాదు వాడు ఎంత అప్పు ఉన్నాడు ఎంత తీర్చినాడు బ్యాంకు నుంచి ఎంత తెచ్చుకొన్నాడు, ఎన్నాడు కట్టినాడు అన్నీ దాంట్లో ఉండాలిఉంటేచాలఉత్తమంగాఉంటుంది వేరే చోటికి పోవలసిన అక్కరలేదు అట్లాంటి పద్ధతి ఏర్పాటు చేయమని కోరుతున్నాను. అట్లా కాకుండా ఇప్పుడు ఆదారాబాదరాగా తెచ్చి కొలు దారికి వేరే ఇవ్వండి. ఈనాందారికి వీరికి ఇవ్వండి. పొరంబోకు చేసుకొనేవాడికి ఇవ్వండి అసలు ఏదీవక్కగాలేకుండా ఎవరికోకొందరికి ఇచ్చి అయ్యా నాపేర పట్టా కావాలి మానాయన చచ్చిపోయినాడు అంటే నీవు సాగుచేసుకోపట్టా అయన పేరనే వస్తుంది అటువంటి పద్ధతిలో ఉంది. పట్టా అమ్మినా కొన్నా వెంటనే రిజస్టరు చేయాలని ఇందులో పెట్టినారు. అదే విధంగా అమ్మితే నాపాస్ బుక్ నుంచి తీసివేసి వచ్చినాయన పాస్‌బుక్‌లో ఎక్కించే విధంగా చేయండి. వీరిది తగ్గించి వారికి ఎక్కిసే సరిపోతుంది. అందుకని ఈ కన్సీస మార్పులు లేకుండా మీరు పట్టా ఇస్తే పాస్ పుస్తకం సమగ్రంగా ఉండదుశ్రీ రామిరెడ్డిగారు మరిచి పోతున్నాను 1971లో మేమే చట్టం చేసామని చెపుతున్నాడు. 1953-54లో కాస్తాపహాని రాసినారు. అదిపోయింది. 1971లో చేసినారు 1978లో పాస్ పుస్తకాలు రికార్డు ఆఫ్ రైట్సు తయారు చేసినారు. హైకోర్టు దానికి శాక్షిటి ఇవ్వలేదు. అదిపోయింది. మరల తరువాత 1989-90లో ఇది వచ్చింది. ఇప్పుడు 4 సంవత్సరాలు అయినది. ఏడ ఉండు అయ్యగారు అంటే రాసింది వెరుపుతున్నాను అన్న కాడా ఉన్నారు తప్ప 1953 నుంచి 1993 దాకా ఒరవల మన పంచాయితీ. ఇస్తాము అన్నపాస్ బుక్ ఇవ్వలేకపోయినాము అంటే మన ప్రభుత్వం బలహీనత మాత్రమేనని అర్థం అవుతుందని మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా సమగ్రమైన చట్టం తెచ్చి ఆ రైతు మళ్ళి తిప్పలు పడకుండా చేయండి మీరు 30 రూపాయలు కాదు 50 రూపాయలు చేయండి సంతోషిస్తాను. బైండు చేసిన పుస్తకం ఇవ్వండి.

సి.హెచ్. విద్యాసాగరరావు:-అధ్యక్షా ఈబిల్లుమీద మాట్లాడం అంటే ప్రతిపక్షం వైపు నుంచి ఏది మాట్లాడినా ఏదో అధికార పక్షాన్ని విమర్శించడానికి మాత్రమే ఈ వేదికను ఉపయోగించుకుంటున్నారు. అనే అభిప్రాయానికి రావడం సరైనది కాదు. ఇవ్వాళ ఇంతకు ముందే ఒక బిల్లును పాస్ చేసుకోవడం జరిగింది. దానిని కూడా వ్యతిరేకించాము. ఈ బిల్లులో ఉన్నటువంటి అంశాలను చూస్తే చాల్లా విచిత్రమైనటువంటి పరిస్థితి కనబడుతుంది. కావాలని అసలు ఈ కాంగ్రేసు పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో త్వరగా పోవాలని కూడా కుట్ర జరుగుతూ ఉంటే కుట్రను ముఖ్యమంత్రి గారు కాని శ్రీ రామిరెడ్డిగారు కాని ఆలోచించకుండా ఇటువంటి బిల్లును ప్రవేశపెట్టడం ఈ రాష్ట్రంలో వ్యతిరేకతను కావాలని తెచ్చుకొంటున్నారు. అనేటటువంటి విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

పోతే నవంబరు 1, పోతే మళ్ళీ తిరిగి రాదనే ఆదుర్దాతో పట్టాదారు పాసు బుక్కులు 2.4
కొన్ని పంచారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఒకటే అయినప్పటికి రెవిన్యూ చట్టాలకు మ.
సంబంధించినంతవరకు రాఘవరెడ్డి గారు చెప్పినట్టుగా 54, 55 ఖాస్రా పహణి
తెలంగాణాలో వుంటుంది. ఇక్కడ తెలంగాణాలో వున్న టెనన్సీ చట్టం అటు ఆంధ్రాలోగాని
రాయలసీమలో గాని లేదు. మేము ఎన్నో సార్లు ఆ ప్రాంతాలు పర్యటించాము. ఆంధ్రా,
రాయలసీమ ప్రాంతాలలో కూడ హెరిటెక్డ్ టెనన్సీ యాక్టు 38 (ఇ) వుంటే అక్కడ
వున్నటువంటి హరిజనులకు, వేద బడుగు వర్గాల వారికి లాభం కలుగుతుంది, అది అవసరం
వుంటుందని ఎన్ని సార్లు చెప్పినా రాష్ట్రం వ్యాపితంగా బకే కొల్దారు చట్టం తీసుకువచ్చి
అక్కడి ధళిత సోదరులకు భూమి హక్కులు కల్పించడములో విఫలం అయిన ప్రభుత్వం పబ్లిసిటీ
కొరకు, నవంబరు 1, పోతే మళ్ళీ దొరకదనే తాపత్రయముతో కొన్ని పట్టాదారు పాసు
పుస్తకాలను ప్రింటు చేసి కొంత మంది రైతులకు యివ్వడం జరిగింది. చట్టం ప్రకారం
మూడ్నే యిదివరలో 71 చట్టం సవరించారు. ఒక కొత్త పద్ధతిలో యీ చట్టాన్ని ప్రవేశ
పెట్టారు-భారతదేశము మొత్తములోని అప్పుడు తెలుగు దేశము పార్టీ ప్రభుత్వం దీనికి బాలా
క్రిడిట్ తీసుకొని శాసనం చేశారు. ఆ చట్టం అయిన తరువాత వెంటనే కాంగ్రెస్ పార్టీ
అధికారములోకి వచ్చిన తరువాత, యీ మంత్రులు, మీగతా అధికారులు మారిన తరువాత
వారికి అభిప్రాయం కలిగింది. ఈ చట్టం ద్వారా పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు
యిచ్చే ముందు మళ్ళీ అన్ని పార్టీల నాయకులతో చర్చించవలసిన అవసరముందని భావించి
అప్పటి రెవిన్యూ మినిస్టరు సమరసింహా రెడ్డి గారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.
ఎందుకు చెబుతున్నానంటే ఏయిర్ కండిషన్ రూమ్స్‌లో, హైదరాబాదులోని సెక్రటేరియట్‌లో
కూర్చుని రైతాంగం యొక్క జీవన విధానాన్ని అవగాహన చేసుకోకుండా ఒక చట్టం రైతుల
మీద రుద్దడం పొరపాటు అని - వాస్తవ పరిస్థితులకు భిన్నంగా చట్టాలు తయారు
చేసున్నారు. ఏదో కొంత మంది ఆఫీసర్లు చాలా యిష్టం వుండి రికార్డు ఆఫ్ రైట్స్ చట్టం
అమలు పరచాలనే ఆదుర్దాతో వుంటే, యిప్పుడు ముఖ్యమంత్రి గారు, మంత్రిగారు ఆ
అవకాశాన్ని తీసుకొని ఏదో పబ్లిసిటీ కొరకు అమలు పరచడం మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ
అధికారంలోకి వచ్చిన తరువాత సమరసింహా రెడ్డి గారు ఒక మీటింగు పెట్టడం జరిగింది. ఆ
మీటింగులో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ చట్టంలో సరిగా లేవు. దీనిని పగడ్బందిగా
చేయకపోతే రైతులకు అన్యాయం జరుగుతుందని ఆ సమావేశములో చెప్పాము. అందులో
పెద్ద సమస్య ఏమంటే ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు ఒకే విధమైన చట్టాలు లేవు.
తెలంగాణాలో ప్రోగ్రెసివ్ చట్టం వుంది. కారణాలు ఏమైనా గాని ఆ చట్టంలో వున్న
స్పిరిట్‌ను యీ చట్టంలో తీసుకు వచ్చి అమలు చేయాలనే ఆలోచన వుంది. ఉద్దేశం మంచిదే
కావచ్చు. కాని యీ పట్టాదారు పాసు పుస్తకం అనేది రైతుల పాలిట మంగళ సూత్రము
లాంటిది. పట్టాదారు పుస్తకము లేకుండ రైతు భూమి కొన్నా, అమ్మినా రైతు
శిక్షార్హుడు అని పెనాల్టీ పెట్టారు. ఎంతో పెద్ద పెద్ద నిబంధనలు పెట్టారు. పట్టాదారు
పుస్తకం లేకుండా ఏ రైతు భూమి కొనడానికిగాని అమ్మడానికి గాని మీలు లేదు ఏ బ్యాంకు
నుండి లోన్ తీసుకోడానికి వీలు లేదు. తీసుకుంటే శిక్షార్హుడు అవుతాడు, ఆ విధంగా
పగడ్బందిగా చేశారు. దీనిని అలోచించడం కొరకు అనాడు సమరసింహా రెడ్డి గారు
సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశాలు అన్ని మరిచిపోయినారు. ఒక కోటి

పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలనుకున్నారు. కాని కేవలం 25 వేల పాసు పుస్తకాలు ప్రింటు చేశారు. ఇంకా 99 లక్షల 75 వేల పుస్తకాలు ప్రింటు చేయడానికి ఒక సంవత్సరం పడుతుందో, అయిదు సంవత్సరాల టైం పడుతుందో ఎవరికి తెలియదు. 99 లక్షల 75 వేల పట్టాదారు పాసు పుస్తకాలు ప్రింటు చేయకుండానే మంత్రి గారు ఏ విధంగా సమర్పించుకుంటున్నారు. అంతే గాదు, పట్టాదారు పాసు పుస్తకాలు పంచక ముందే సంబంధిత అధికారుల నుండి ఒక రోజు ఒకసర్కులర్ జారీ అయింది బ్యాంకులకు-పట్టాదారు పాసు పుస్తకం పొందక ముందే, పట్టాదారు పాసుపుస్తకం లేకుండా ఏ బ్యాంకుకు వెళ్లినా అప్లికేషన్ పెట్టినా అది తీసుకోడానికి వీలు లేదని సర్కులర్ యిస్యూ చేశారు. పంచింది 25 వేల పాసు పుస్తకాలు. ఇంకా 99 లక్షల 75 వేల మంది రైతులు బ్యాంకుల నుండి సహాయాన్ని పొందకుండా సర్కులర్ ఏ విధంగా యిచ్చారు? దీనిని నైతికంగా ఏ విధంగా సమర్పించు కుంటారు? దీనిని నెపంగా తీసుకొని యీనాడు బ్యాంకులు అంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మాండంగా ఫస్టు నవంబరు నాడు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణి చేసింది, సర్కులర్ యిస్యూ చేశారు అని. ఆ సర్కులర్ ప్రకారము పట్టాదారు పాసు పుస్తకం వుంటే నేను అప్పుయిస్తాను లేకపోతే తిరస్కరిస్తాను అని బ్యాంకు చెప్పే ప్రమాద పరిస్థితి ఏర్పడింది. ఇది' రాను రాను తెలుస్తుంది మీకు, యిప్పుడు తెలియదు. ఖచ్చితంగా ప్రమాదకరమైనటువంటి పరిస్థితి రైతుల పాలిట వొంచి వుందని మనవి చేస్తున్నాను. ఆనాడు రెవిన్యూ శాఖ మంత్రిగారు ఏర్పాటు చేసిన సమావేశములో స్పష్టంగా చెప్పాము. ఈ ల్యాండు సర్వే జరుగ లేదు. వీరల్‌రెడ్డి గారు అన్నారు ఆంధ్ర ప్రాంతంలో జరిగిందని. కాని రాష్ట్రములో 70 సంవత్సరాల నుండి ల్యాండు సర్వే కాలేదు 20 సంవత్సరాలకు ఒకసారి కావాలి. దానికి 115 కోట్ల నుండి 120 కోట్లు కావాలి ఆలోచన చేస్తామని ఆనాడు ప్రభుత్వం అంగీకరించింది. ఆనాడు దానికి కావలసిన సహాయాన్ని తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యాయాలనే ఆలోచన జరిగింది. అంతేగాకుండా ఆనాడు మంత్రిగారికి చెప్పడం జరిగింది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో గ్రామాలలో హైకోర్టు, సుప్రీం కోర్టుల న్యాయం కంటే ఒక్కొక్కసారి బాగా న్యాయం జరుగుతుందని ఎందుకంటే నోటి మాట మీద భూముల అమ్మకం జరుగుతుంది. చాలా మంది అట్లా నోటి మాటల మీద అమ్మకాలు చేసుకున్న సంగతి వుంది. వాటి అన్నింటిని

లీగల్‌నెట్ చేయదలచుకుంటే 20 సంవత్సరాల క్రితము అమ్మిన వాడు బొంబాయిలో వున్నాడో, దుబాయ్‌లో వున్నాడో తెలియదు· ఈ చట్టం ప్రకారము వాడికి నోటీసు యివ్వవలసిన అవసరం వుంది· నోటీసు యిస్తే వాడు మళ్ళీ డబ్బు ఎక్కువ అడుగుతాడు· దీని వల్ల గ్రామ జీవితం అంతా చిన్నాభిన్నం అవుతుంది· అందుకని ఒరిజినల్ సెల్లర్‌కు నోటీసు యివ్వడం అనేది డిస్పెన్స్ చేయాలి· అంతేగాకుండా స్టాంప్ డ్యూటిని వేవ్ చేయాలి· లేకపోతే మారుమూల ప్రాంతాలలో అవినీతికి అస్కారం వుంటుంది· దానికి ఎగ్జంప్షన్ తీసుకు వస్తే ట్రాన్జాక్షన్స్ పూర్తి అవుతాయి· రిజిస్ట్రేషను ఆఫీసుకు పోవలసిన అవసరం వుండదు· సులభంగా లీగల్‌నెట్ చేసి పట్టాదారు పాసు పుస్తకాలు యివ్వవచ్చునని చెప్పడం జరిగింది· ఇది సెంట్రల్ యాక్టు, దానిని అమెండు చేయాలి గదా, అంటే అమెండు చేయడానికి ఆలస్యం అవుతుంది, ప్రయత్నం చేస్తాము అని యీనాడు ఆర్డినెన్సు యిచ్చారు· బ్యాంక్సు ట్రెటిల్ డీడ్‌ను గుర్తించాలంటే రిజర్వ్ బ్యాంకు అబ్జక్ట్ చేసిందా, ఏ బ్యాంకు వారు అబ్జక్ట్ చేశారో మంత్రిగారు చెప్పారు· ఆర్డినెన్సు జారీ చేశారు· సంక్రాంతికి ట్రెటిల్ డీడ్ యిస్తామన్నారు, అసలు ఏ బ్యాంకు వారు అబ్జక్ట్ చేశారు? ఈ ట్రెటిల్ డీడ్ పదాలు మార్చి యాజమాన్యపు హక్కుపత్రాన్ని యిచ్చినట్లయితే రిజర్వ్ బ్యాంకు అనుమతి యిచ్చిందా లోన్ యిస్తామనీ· రిజర్వు బ్యాంకు రూల్సు ఉన్నవి· బ్యాంకింగ్ రూల్సు వున్నవి· ఆ రూల్సును అధిగమించి యాజమాన్యపు హక్కు పత్రాన్ని యిస్తే లోన్ యిస్తామని ఎవరు చెప్పారు? రాష్ట్ర శాసన సభ ముందు ఏ పేపర్ వుంచలేదు· ఒకవేళ బ్యాంకు వారు చెబితే కోర్టు ఏ విధంగా నమ్ముతుంది? పాసు పుస్తకం కొరకు గవర్నరు గారి చేత ఆర్డినెన్సుజారీ చేయించి రాష్ట్ర శాసన సభలో బిల్లు పెట్టి పాసు చేస్తే కోర్టు ఒప్పుకుంటుందా? మీరు యిచ్చేది పద్ధతా? ఏ ఆలోచన లేనటువంటి విషయము· కేవలం కొంత మంది అధికారులకు ఉత్సాహం వుంటే, దీనిని అమలు పరచడానికి ప్రభుత్వం యీ విధంగా చేయడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను, ముగ్గురు ముఖ్యమంత్రులు ముగురు రెవిన్యూ మంత్రులు మారిపోయినారు· సమరసింహారెడ్డిగారి సమావేశం తరువాత పెండింగ్‌లో పడిపోయింది· తరువాత వచ్చిన రవీంద్రారెడ్డి గారు రాష్ట్ర శాసన సభలో స్పష్టంగా చెప్పారు – రీ సర్వే కాక పోతే పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం వల్ల లాభం లేదని –రీసర్వే కావాలని కేంద్ర ప్రభుత్వానికి పంపించాము, వంద కోట్లు కావాలి,

(4) 1993, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల రికార్డు మరియు పట్టాదారు పాసు పుస్తకముల (సవరణ) బిల్లు

సర్వే అండ్ సెటిల్‌మెంటు అథారిటీ వారిచేత రీ సర్వే చేయించి ఎవరి భూమి ఎంత తేలిన తరువాత పట్టాదారు పాసు పుస్తకాలు యిస్తే బాగుంటుందని రవీంద్రారెడ్డి గారు అన్నారు. అంత వరకు యివ్వడానికి వీలులేదన్నారు. వాట్ మేడ్ ది ప్రెజంట్ రెవిన్యూ మినిష్టర్ – గౌరవనీయులైన రామిరెడ్డి గారు వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలు యివ్వడానికి ఒప్పుకుంటారు ఒక మంత్రి ఒకటి అంటారు, మరొక మంత్రి మరొకటి అంటారు, మీ ప్రాతృత్వములోనే – ఇద్దరు మంత్రులు అన్న విషయం మరిచిపోయి, ఏ సమావేశం లేకుండా ఏ చర్చలు లేకుండా ఆర్డినెన్సు తీసుకువచ్చి...

శ్రీ కె. రామిరెడ్డి:–సమావేశం జరిపాము వోర్డర్ లీడర్సుతో.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:–నేను రెవిన్యూ ఎగ్జంప్షన్స్ గురించి చెప్పాను. స్టాంప్ డ్యూటీని పేవ్ చేయాలి, ఒరిజనల్ సెల్లర్‌కు నోటీస్ యివ్వాలనేది డిస్పెన్స్ చేయారి, అని సమరసింహారెడ్డి గారు ఏర్పాటు చేసిన సమావేశములో చెప్పాము. దాని గురించి చర్చ చేశారా? ముగ్గురు ముఖ్యమంత్రులది పరస్పర విరుద్ధమైన వైఖరి, ముగ్గురు మంత్రులది పరస్పరవిరుద్ధమైనటువంటి వైఖరి. ఏ విధంగా అమలు పరుస్తారు? అంతేగాకుండా, పట్టాదారు పాస్ పుస్తకాలు అని బ్రహ్మాండంగా యిందులో యిచ్చారు. నాలుగు రకాల పట్టాదారు పాసు పుస్తకాలు యిస్తున్నారు. ఒకటి ఓనర్‌కు యిస్తున్నారు. ఒకటి, టెనెంట్‌కు యిస్తున్నారు. ఇంకొకటి మార్టిగేదీకి యిస్తున్నారు, నాలుగవది, ఇనాం ల్యాండు అధీనములో వున్న వారికి యిస్తున్నారు. వీటి అన్నింటిని గురించి రాష్ట్రములో సంబంధిత అధికారులు–అన్ని జిల్లాల కలక్టర్లకు–లెటర్స్ వ్రాశారు వాటి చిక్కుల గురించి–యూజ మాన్యపు హక్కులు, పట్టాదారు పాసు పుస్తకాలు యివ్వాలను కున్నాము. అని, వాటి చిక్కుల గురించి అన్ని జిల్లాల కలక్టర్లు వ్రాస్తున్నారు ల్యాండ్ రెవిన్యూ కమీషనరు గారికి.—

అయ్యా, మాకు ఇది అర్థం కావడం లేదు అది అర్థం కావడం లేదు అని వ్రాసారు. 2 50 దానికి వారు హైదరాబాద్ నుంచి జవాబు వ్రాసారు. నాయనా – ఇది ఈ విధంగా అర్థం చేసుకో, ఆ విధంగా అర్థం చేసుకో నేకు అర్థం కాకపోతే లేగల్ సహాయాన్ని పొందు అని లెటర్ను వ్రాయడం జరిగింది. ఈ విధంగా కలెక్టర్ను, హైదరాబాద్లోనే అడిషనల్ కమిషనర్ను కరస్పాన్డెన్సు జరిగింది. వీరియొక్క ఉత్తర ప్రత్యుత్తరాలు – ఇవన్నీ మూడు వాల్యూమ్ను ప్రింటు చేసారు. మీరు వాటిని ఒకసారి శాసనసభ ముందు పెట్టండి. అప్పుడు కలెక్టర్లకు ఏవిధంగా అమలు చేయాలో పట్టాదారుపాస్ పుస్తకాలు అని అంటే ఇది మూడు వాల్యూమ్ను అయినాయి. ఇవి ప్రభుత్వ ప్రింటింగు ప్రెస్లో ప్రింటు అయినాయి. ఈ మూడు వాల్యూమ్ను చదివితే ఒక విచిత్రమైన పరిస్థితి కనిపిస్తుంది. ఏ పని లేక ఏదో చేసినట్లు ఉంది తప్ప అందులో ఒక్కదానికి కూడా ఆలోచన లేదు ఉదాహరణకు బ్యాంకింగు రెగ్యులేషను యాక్టు ఉంది. దానిని అధిగమించి ఎవరో బ్యాంకువారు వేసేసి యాజమాన్యపు హక్కుగా గుర్తిస్తామని అంటే మీరు ఏదో అమెండుమెంటు తేసుకొని వచ్చి ఏదో పట్టాదారు పాస్ పుస్తకము చేయాలని అంటున్నారు. కాని ఈనాడు మీరు కోస్తాలను క్లాసిఫై చేసి చెయలేరు. ఓనరు అన్నారు, ఆక్యుపెంటు అన్నారు. టెనెంటు అన్నారు. నాలుగు రకాల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడంలో ఎవరికీ ఆలోచన లేదు. మొదటి ఒకసారి ఓనరు అన్నారు పట్టాదారు పాస్ పుస్తకం. అలాగే టెనెంటుకు అన్నారు. తరువాత టెనెంటును తీసిపడేసారు. ఎందుకంటే టెనెంటు అని అంటే హరిజన గిరిజనులకు హక్కులు కలుగుతాయి 38-ఇ లో ఉన్నటువంటి Split can be used to them. మొత్తం ఆంధ్రరాయల సీమ ఏరియాలో 20, 30 సంవత్సరాలనుంచి కొబ్బరి తోటలలో కాని మిగిలినచోట్ల కాని పనిచేసేటువంటి రైతు కూలీల నోట్లో మట్టి కొట్టడానికి ఆ టెనెంటు అనే పదం తీసిపడేసారు. తీసివేసి ఆక్యుపెంటు అని అన్నారు. అయ్యా, గౌరవనీయులైన మంత్రి శ్రీ రామిరెడ్డిగారిని నేను అడుగుతున్నాను. ఈవేళ మీరు ఇక్కడ మంత్రిగా ఉన్నారు.

మిస్టరు స్పీకరు:– ఇక కూర్చోండి.

శ్రీ సివాచ్.విద్యాసాగర రావు:– అధ్యక్షా, ఈ పుస్తకాలు మూడు వాల్యూమ్ను అయినాయి అందులో ఉన్నటువంటి అంశాలు చెప్పాలి. ఈనాడు ప్రభుత్వం సర్కులర్ ఉందా, లేదా అని అడుగుతున్నాను. పట్టాదారు పాస్ పుస్తకంలో ఈ యాజమాన్యపు హక్కు పత్రాన్ని సంక్రమింపజేస్తాము కాని నవంబరు 1 నాడు ఇచ్చినటువంటి ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు ఎవరి దగ్గర ఉన్నాయో ఆ తరువాత ఇచ్చేవి కూడా కేవలం ఒకే ఒక ఆక్యుపెంటే ఇమ్మని అన్నారు ఓనరుకు కాదు. ఈ నాలుగు రకాల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని అన్నప్పటికి ఒకే పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలి – ఎవరైతే భూమిని దున్నుతున్నాదో వారికి మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలి – మిగిలిన మూడు రకాల పట్టాదారు పాస్ బుక్కు ఎప్పుడు ఇవ్వాలో, ఏమి ఇవ్వాలో స్పష్టం చేయలేదు. ఈనాడు ఒకటి పట్టాదారు పాస్ పుస్తకం ఇమ్మని అంటున్నారు. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. మీకు భూములు ఉన్నాయి. మీరు మంత్రిగా ఉన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం ఎవరికి ఇవ్వాలి?

మీకు ఇవ్వడానికి వీల్లులేదు· మీరు ఇక్కడ మంత్రిగారు· Because you are a Minister, you are always engaged in Assembly. You are not Ploughing the land as per the అదర్శమంత్రి· మి భూములు దున్నుతున్నటు ఎంత Ploughing the land as per the Act మి గ్రామంలో మీ భూములు దున్నుతున్నటు హరిజన, గిరిజనులు ఎవరైతే ఉన్నారో వారికి మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఈ చట్టం చెబుతున్నది· దానికి మీరు ఈనాడు సిద్ధంగా ఉన్నారా అని అడుగుతున్నాను ఈనాడు టీచర్సు ఉన్నారు, ఉద్యోగస్థులు ఉన్నారు· దీని ప్రకారంగా పట్టాదారు పాస్ పుస్తకం ఎవరికి ఇవ్వాలో? కరీంనగర్ జిల్లాలో ఈ విధంగా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తే గ్రామ ప్రజలు చింపి పడేసారు· రైతులు కష్టపడి సంపాదించిన లక్షలాది రూపాయల డబ్బును కొల్లగొట్టే విధంగా మీరు ఈ చట్టాన్ని చెసి దానిని అమల చేయ లేకపోతున్నారు· మీ పరస్పర విరుద్ధమైన వైఖరులవల్ల· మీ అలోచనలవల్ల ఈనాడు ప్రతి మారుమూల ప్రాంతాలలో అవినీతికి అస్కారం కలిగింది· ప్రతి గ్రామ పంచాయతీలలో సేల్ డీడ్సు క్రియెట్ చేసారు· ఎందుకంటె స్టాంపు డ్యూటిని ఎవేడ్ చేయడానికి· ఈ విషయం శ్రీ సమరసింహా రెడ్డిగారికి మనవిచెస్తున్నాను· దానిమీద ఒక ప్రయత్నం చేసి స్టాంపు డ్యూటి వెవ్‌చెస్తె సింపుల్ సేల్‌డీడ్స్ అన్ని క్రియేట్ అయ్యేవి కావు· ప్రతి గ్రామ పంచాయతీలో 10, 20 సంవత్సరాల క్రితం భూమి కొన్నట్లు, అమ్మినట్లుగా సేల్‌డీడ్సు పెట్టి రిజిస్ట్రెషను ఆఫీసుకు పంపిస్తున్నారు· దినివల్ల ఎంతో అవినీతికి అస్కారం ఏర్పడుతున్నది· కర్నాటకలో ఈ విధంగా జరిగితే అధికారులు అయా గ్రామాలకు పోయి 2, 3 రోజులు కూర్చొని రైతు కూలి భూమిని దున్నతూ ఉంటే దానిని డిమార్కుచేసి అప్పటికపుప్పడు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చిన పరిస్థితి ఉంది· కాని ఈనాడు మీరు అవిధంగా కాకుండా, గ్రామ ప్రజలు ఏవిధంగా ఉన్నాడో చూడకుండా మీరు ఇక్కడ ఎయిర్ కండిషన్లు రూమ్ములో కూర్చొని కలెక్టర్లతో సంప్రదించి మీరు ఇటువంటి చట్టాన్ని తీసుకొని వచ్చారు· అందువల్ల రాష్ట్రి వ్యాప్తంగా అవినీతి కార్యకలాపాలు జరుగుతున్నాయి· రైతులు తమ కొట్లాది రూపాయల ధనాన్ని అవసరంగా వెచ్చించే పరిస్థితి తీసుకొని వచ్చారు· ఇప్పటికి కూడా అసలు పట్టాదారు పాస్ పుస్తకాలు ఎవరికి ఇవ్వాలో? ఓనరు అంటె ఎవరు· టెనెంటు అంటె ఎవరు, ఆక్యుపెంటు అంటే ఎవరు, మార్టిగేడ్ అంటె ఎవరు? ఇవన్ని మీరు సరిగా చేప్పలేదు·· చెప్పకపోవడంవల్ల సామాన్య మానవునికే కాకుండా శాసనసభ్యులకే కాకుండా ఐఎఎస్ ఆఫీసర్సుకే అర్థం కాని విషయాలు ఉన్నాయి· అది ఈ మూడు వాల్యూమ్సు చూస్తే స్పష్టంగా తెలుస్తుంది· ఎ భూమిని బి కి అమ్మినా, బి భూమిని సి కి అమ్మినా, సి భూమిని డి కి అమ్మితే డి కి పట్టాదారు పాస్ బుక్ ఇవ్వాలా వద్దా అంటే ఏ ఇనాందారు సిద్ధంగా లేదు· ఈ మధ్య ఏదో తగవు వచ్చింది· 'A' is not ready to give his consent. Then what happens to 'B'? ఈ అంశానికి వచ్చినప్పుడు ఇది మళ్లీ దాటి వేసారు· మళ్లీ కోర్టుకు పోవాలని అన్నారు· దీనిని మీరుడెవిల్ డీడ్ అంటున్నారు· అటువంటప్పుడు యాజమాన్యపు హక్కు యొక్క శాంక్టి ఏమిటి? కనుక అది కోర్టులో ఆగదు· ఇన్ని చిక్కులు పెట్టకండి· ప్రశాంత జీవితంలో ఉన్నలువంటి రైతులను ఇబ్బందులపాలు చేయకండి· మీరు వెంటనే సర్వే

చేయించండి. ఇటువంటి పట్టేదారు పాస్ పుస్తకాన్ని రైతుకు ఇవ్వడంలో మాకు అభ్యంతరం లేదు. కాని కేవలం పేరుకోసం ఇచ్చి మీరు రైతులను కష్టాలపాలు చేయకండి. పట్టేదారు పాస్ పుస్తకం పొందడానికి కొంత లంచం ఇచ్చి ఓనరు తన పేర వ్రాయించుకొంటున్నారు, ఆక్యుపెంటు తన పేర వ్రాయించు కొంటున్నారు, టెనెంటు తన పేర వ్రాయించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఈవిధంగా గ్రామ కక్షలు వచ్చే ప్రమాదం ఉంది. ఇది రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడంలో అసాధ్యం అవుతుంది కనుక దీనిని సెలక్టు కమిటీకి పంపించాలని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. వీరప్ప :–అధ్యక్ష, రెవిన్యూ మినిస్టరుగారు ఇంట్రడ్యూస్ చేసిన ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను, నేను వెల్కం చేస్తున్నాను. ఎంతోకాలంగా రైతులకు ఇది నా భూమి అని చెప్పుకొనడానికి ఏవిధమైన రికార్డు, ఆధారం లేకుండా ఉంది. రైతులు విలేజి అసిసెంటును దగ్గరనుంచి రోజుకో సర్టిఫికేట్ తీసుకొని రావలసి వచ్చేది. విలేజి మునిసిఫ్‌లు ఉన్నప్పుడు కూడా వారి దగ్గరనుంచి రోజుకోసర్టిఫికేట్ తీసుకొని రావలసి వచ్చేది. దాని విక్రయ పత్రం వ్రాయించుకోవలసి వచ్చినా ఒక సర్టిఫికేట్ తీసుకొని రావాలి. ఇలాగే ఏదైనా లోను కావాలని అంటే ఒక వెయ్యి రూపాయిలు లేక 2 వేల రూపాయలు ఇచ్చి ఇది వ్రాయించుకొని సబ్‌మిట్ చేస్తేనే కాని రాదు. ఇప్పుడు ఈ పట్టేదారు పాస్ పుస్తకం ఇవ్వడంవల్ల ఇది నా భూమి, ఇది నా అస్థి అని చూపించడానికి అవకాశం కలుగుతుంది. ఇది ఎప్పటినుంచో పెండింగు ఉన్నటువంటి సమస్య. ఈ నాడు వారు సాహసంగా ఈ పట్టేదారు పాస్‌బుక్ పద్ధతిని ప్రవేశపెట్టుటకు ఈ బిల్లును తీసుకొని వచ్చినందుకు నేను వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అసలు లిటిగేషను అంతా ఇది నా భూమి, ఇది నీ భూమి అనేదగ్గరే వస్తున్నది. రోజురోజుకు ఈ లిటిగేషను పెరుగుతూనే ఉన్నాయి, కోర్టులు పెరుగుతున్నా లిటిగెషన్సు మాత్రం తగ్గడం లేదు. రోజురోజుకు కేసులు పెరుగుతున్నాయి. లిటిగేషను ఎట్లాగ తగుతాయనే అభిప్రాయంతో ఆలోచించి చేస్తే సరిపోతుంది. కోర్టులను పెంచితే అవి తగ్గేది కాదు. కనుక రైతులకు ధైర్యంగా ఇది నా అస్థి, దీనిపైన లోను తీసుకొనడానికి ఈ పట్టేదారు పాస్ బుక్ ఉంది అన్నే అభిప్రాయం కలుగుతుంది. బ్యాంకుల దగ్గరకుపోతే పోయినప్పుడు ఒక సర్టిఫికేట్ తీసుకొని పోతే ఇంకొక సర్టిఫికేట్ కావాలని అంటారు. అప్పుడు మరల అది తీసుకొని పోవాలి.

(డా!! టి. వెంకయ్య అధ్యక్ష స్థానంలో వున్నారు)

అనేకమంది మిత్రులు ఈ బిల్లు మీద మాట్లాడుతూ అనేకమైన అనుమానాలు వ్యక్తము చేశారు. దీని విషయంలో ఏమైనా యిబ్బందులు ఉంటే, తరువాత సవరించుకోవచ్చును. కావలసి ఉంటే దీనికి ఒక ఎమెండుమెంటు తీసుకుని రావచ్చు. వెంటనే కనుక అనుకున్నది అనుకున్నట్లుగా దీనిని అమలు చేసినట్లయితే మనం అనుకున్న ధ్యేయాన్ని నెరవేర్చిన

వారము అవుతాము. రైతులకు మనం మేలు చేసిన వారము అవుతాము. రీసర్వే ఇప్పటికి చేయించలేకపోతున్నాము. ఎప్పుడో బ్రిటిష్ కాలములో జరిగిన సర్వే తప్పించి తిరిగి సర్వే చేయించబడలేదు. తాత పేరు మీద పట్టాలు ఉంటే ఆ పట్టాలు ఈనాటికి తాత పేరు మీదనే ఉంటున్నాయి. వీటన్నింటిని ఆధిగమించాలనే ఉద్దేశ్యంలోనే రికార్డ్స్‌లోకి తీసుకుని వెళ్ళాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం తీపుకుంటున్నా. దీని వలన రైతులు సుఖ పడతారు. వీరికి ఎంత త్వరగా టైటిల్ డీడ్, వీరికి యిస్తే అంత మంచిది. డిశంబరులోగా యిస్తామని చెబుతున్నారు. ఎంత తొందరగా యిస్తే అన్ని కోట్ల రూపాయలు తగ్గించినవారము అవుతాము. దీనికి తేవ్రమైన ఇష్యూగా తీసుకోవాలి. యిప్పటికైనా ఏదో రకంగా ఎమెండుమెంటు తీసుకుని వస్తున్నాము. దీనికి ఒక టైము బాండు పెట్టుకుని టైటిల్ డిడ్స్ తయారు చేసి పాసు బుక్స్ తయారు చేయడానికి నియమ నబంధనలు పెట్టుకోవాలి. రైతులకు ఈ డిపార్టుమెంటులోని వి ఎ ఒ ల వలన. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ల వలన లిటిగేషను వస్తుంది. సర్వే నెంబరు కావాలని వెళ్ళితే అది యింకొకరి పేరుతో ఉంటుంది. అక్కడే టైము సరిపోతుంది. జాయంట్ పట్టాలు పోయి సబ్ సర్వే నంబర్ను వచ్చినట్లయితే వారికి న్యాయం జరుగుతుంది. రీసర్వే చేయించాలి. దీనికి ప్రాధాన్యత యివ్వాలి. వీరికి తగాదాలు లేకుండా లిటిగేషను లేకుండా చూడాలి. అటువంటప్పుడు అక్కడ సంతోషం ఉంటుంది. ఎక్కడ సంతోషం ఉంటుందో అక్కడ సౌభాగ్యము ఉంటుంది. దీని విషయంలో ఖర్చుకు వెనకాడకూడదు. త్వరగా రైతులకు పాసు బుక్స్, టైటిల్ డీడ్స్ యిప్పించాలి. రీసర్వే చేయించాలి. తకరారు ఎక్కడ వచ్చినా బలహీనవర్గాల వారికే వస్తున్నది. పేద వాడి మీదకు పోతాడు నా భూమి. ఏదో నాబోటి వాడి మీదకు రాలేడు కాని బలహీన వర్గాల వారి మీదకు చాలా మంది పోతూ ఉంటారు ఆస్థి విషయంలో. పాసు బుక్స్ యిచ్చి నట్లయితే యిది నా ఆస్థి అని చూసుకుని సంతోషపడతాడు. దీనిని వెంటనే అమలు పరిస్తే బాగుంటుందని. ఈ బిల్లును తిసుకుని వస్తున్నందులకు రెవిన్యూ మినిష్టరు గారిని అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :- గౌరవనీయులైన సభ్యులు పాసు బుక్స్ రైతులు తీసుకుని నా ఆస్థి అని రైతులు సంతోషిస్తారు అని శలవిచ్చారు. నెజాము కాలములో ఈ బుక్స్‌ను ఫాల్ బుక్స్ అని అనేవారు. ఈ బుక్స్ వలన ఏమీ ఉపయోగం లేదు.

శ్రీ ఎ. వీరప్ప :- బుక్స్ చూసుకుని నాది అని సంతోషిస్తారు.....

శ్రీ యం. కోదండరెడ్డి :- (ముషీరాబాద్) అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూ శాఖా మాత్యులు ఆంధ్రరాష్ట్రములో ఉన్నటువంటి రైతులకు పాసు బుక్స్ యివ్వాలనే నిర్ణయంలో శాసనసభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా మద్దతు పలుకుతూ వారిని అబినందిస్తూ, అదే విధంగా మన ప్రియతమ నాయకుడు, ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు కూడా అయన యిదే సభలో యిదివరలో సహకార శాఖామాత్యులుగా ఉన్నప్పుడు వారికున్న ఉద్దేశ్యాన్ని, వారికున్న అభిప్రాయాన్ని ఈ రోజున ఉన్న రెవిన్యూ శాఖామాత్యులు సఫలీకృతంచేయడమే కాకుండా. ఈ బిల్లు ప్రవేశ పెట్టడం ద్వారా రైతులకు మేలు చేసే విధంగా మంచి ఉద్దేశ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని

మనవి చేస్తున్నాను· ఈ బిల్లును ప్రవేశ పెట్టడం పట్ల ప్రతిపక్ష పార్టీ సభ్యులు హర్షించుతారు అని అనుకున్నాను;; దురదృష్టవశాత్తు నాకన్నా ముందు మాట్లాడిన ప్రతిపక్ష నాయకులు శ్రీ రాఘవరెడ్డి గారు· ఈ బిల్లును అమలు చేయడంలో ఉన్నటువంటి లోటుపాట్లను సవరించుకోవలసి ఉంటుందని, దానికి కొన్ని సూచనలు , చేయడం జరిగింది· అది మంచిదే, కాని అదే విధంగా భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు ప్రభుత్వ నిర్ణయాన్ని వీమర్శించుతూ కనీసము ఏ సూచన చేయకుండా తన ప్రసంగాన్ని ముగించుకుని బయటకు వెళ్లిపోవడం అనేది చాలా విచారకరమైన విషయం· నాకంటె పెద్దలు శ్రీ రాఘవ రెడ్డి గారు· శ్రీ విఠల్ రెడ్డి గారు రైతుల సమస్యలు గురించి ఎన్నో పోరాటాలు సల్పిన నాయకులు వారు· మీ అందరూ కూడా చెబుతున్నారు· కాంగ్రెసు పార్టీ వారు కూడా చెబుతున్నారు· ఆ విషయాన్నే నిర్ణయంగా తీసుకుని దీనిని అమలు పరచాలని ప్రయత్నం చేశారు· ఈ సాహసోపేతమైన నిర్ణయాన్ని అమలు చేయడానికి రెవిన్యూ శాఖామాత్యులు శ్రీ కె· రాంరెడ్డి గారు తొందరగా అమలు చేయకపోతే గ్రామ ప్రాంతాలలో ఉన్నటువంటి చిన్న రైతులు చాలా కష్ట పడతారు· పేద రైతు తన బావికి కరెంటు కావాలన్నా· మోటరు కావాలన్నా· లోన్సు కావాలన్నా· ఫెర్టిలైజర్సు కావాలన్నా· పెస్టిసైడ్సు కావాలన్నా· ఏదైనా కొనుక్కోవాలన్నా· ఏ ఆపద వచ్చినా అప్పు తీసుకోవాలన్నా· ఏదైనా భూమి కొనుక్కోవాలన్నా ఏరకంగా యిబ్బందులు ఎదుర్కొంటున్నసమయంలో యిది చాలా ఉపయోగకరంగా ఉంటుంది· అనుభవజ్ఞులు ఈ నిర్ణయాన్ని అభినందించారు· హర్షించారు· యిది రైతులకు క్రెడిట్ కార్డు లాంటిది· క్రెడిట్ కార్డు బ్యాంకులో యిస్తే బ్యాంకు క్రెడిట్ ఏ అవసరం వచ్చినా ఏవిధంగా వాడుకుంటున్నామో అదే విధంగా రైతులు ఈ పట్టా పాసు బుక్కులు పొందడం ద్వారా తమ అవసరాలను తీర్చుకుంటారని, వారికి ఎంతో ఉపయోగపడుతుందని అనే విషయం మన రాష్ట్రములో కన్నా పొరుగు రాష్ట్రాలు మనం తీసుకున్న నిర్ణయం మంచిది అని హర్షించారు అనే మాటను మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను· పాడావుడిగా 1-11-1993వ తేదీన నామమాత్రంగా కొన్ని పాసు బుక్స్ యిచ్చిన తీరును కొంతమంది ప్రతిపక్ష నాయకులు చేసిన ఆరోపణలను నేను ఏమీ సమర్థించడం లేదు· వాస్తవానికి కాలహరణ జరుగుతుందనే సందర్భంలో – శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి గారు ఢిల్లీ వెళ్లినప్పుడు – కేంద్ర మంత్రితో మాబాడి ఏది ఏమైనా· 1-11-1993వ తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు అమలు జరగాలని, తరువాత అంచెల వారిగా పంపకం జరగాలని నిర్ణయించారు· ప్రతిపక్షాలు, మేము అందరం అంగీకరించాం· లోటుపాట్లు సరిదిద్దాలని అన్నారు· ఎవరో పొలము దున్నుతూ ఉంటే రికార్డులో ఎవరి పేరు మీదనో ఉంటున్నందువలన కొన్ని యిబ్బందులు వస్తున్నవి· కేంద్రములో వున్నకాంగ్రెసు పార్టీ ఒక నిర్ణయము తీసుకున్నది· సెటిల్మెంట్ ద్వారా సర్వే అవసరమైతే చేయించాలని, ఖర్చు తామే భరిస్తామని చెప్పారు· తొందరలో సర్వే చేయించాలి, గ్రామ స్థాయిలో, రైతులకు ఎంత త్వరలో వీలైతే అంత త్వరలో పట్టాదార్ 3·1
పాస్ పుస్తకాలను పంపిణీచేయాలనే నిర్ణయం తీసుకున్న ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను· మ·
మన రెవిన్యూ మంత్రి గారు ఇతర రాష్ట్రాల రెవిన్యూ మంత్రులలో ఒక మీటింగు ఏర్పాటు చేసి· రాష్ట్రములో దేశములో అందరి కంటే ముందు వుండాలని ఎంచి, ఇతర రాష్ట్రాల రెవిన్యూ

మంత్రుల సమావేశమునకు రైతులను పిలిచి, సమర్థులను, అనుభవం వున్న పెద్దలను పిలిచి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నమాట నేను విన్నాను· మీరు గుంటూరు జిల్లాకు ప్రాతినిధ్యము వహిస్తున్నారు· గతములో అధికారంలో వున్న తెలుగు దేశం పార్టీ కూడా పలు సందర్భాలలో కొన్ని లక్షల రూపాయలు ఖర్చుచేసి, ప్రకటనలు అడ్వర్టైజ్‌మెంట్స్ చేయడం జరిగింది· కానీ రైతుల గురించి ముసలి కన్నీరు కార్చడం న్యాయం కాదు· రైతులందరికి న్యాయం చేయాలి· అది వారి హయాంలో చేయలేదు· రైతులపట్ల వారికి చిత్తశుద్ధిలేదు అనేది రైతులకు తెలిసిపోయింది· నిన్న మొన్న ఒక ప్రశ్న వచ్చినపుడు, చాలా దురదృష్టకరం సహకార మంత్రి గారి పైన రుణాలవైన ఒక ప్రశ్న వేసినపుడు, దాన్నివారు తప్పుతోవ పట్టించి, ఈరాష్ట్ర ప్రభుత్వము

(ఇంటరప్షన్)

శ్రీమతి కె· ప్రతిభాభారతి:– మేమేమి తప్పుతోవ పట్టించలేదు వారే····

శ్రీ ఎం· కోదండరెడ్డి:– ఈ రైతులకు ఈ ప్రభుత్వము అధికంగా అప్పులు ఇవ్వడానికి ప్రభుత్వము చేస్తూవుంటే, ఆ ప్రశ్నలోవున్న జవాబును తప్పుగాభావించి, తెలుగు దేశం సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు· అది సబబు కాదు· ప్రచారానికి సభ నుండి వాకౌట్ చేశారన్నది రైతులు గుర్తించారు· ఈనాడు కాంగ్రేసు పార్టీ రైతుల గురించి ముఖ్యమంత్రి గారు, కోట్ల విజయభాస్కరరెడ్డి గారు·

(ఇంటరప్షన్స్)

చైర్మన్:– సీతారామమ్మ గారు తరువాత మాట్లాడుతారు·

శ్రీ కె· కోదండరెడ్డి:– ఈ రాష్ట్రములో గతములో ఎన్నో ఎంతో కాలంగా త్యాగటానికి నీరులేకుండా, పశువులకు మేత లేకుండా వుంటే, అందరికి మేలు చేయాలనే తలంపుతో, ప్రియతమ నాయకుడు కోట్ల విజయభాస్కరరెడ్డిగారు కేంద్రముతో, ఆర్థికంగా రైతులకు ఎంతోమేలుచేయటానికి, దాదాపుగా 150 కోట్ల రూపాయలు కేంద్రము నుండి మంజూరుచేయించి, పశువులకు మేత అందించడానికి, త్యాగడానికి నీరు అందించటానికి, రైతులు పండించిన పంటకు న్యాయమైన ధర, మద్దతు ధర ఇవ్వటానికి, ఇంకా వారి దగ్గరున్న నిల్వలను వెంటనే ఆయా కార్పొరేషన్స్ పర్చేజి చేసి, రైతులకు పట్టా పాస్‌పుస్తకాలు ఇవ్వాలనే ఈ ప్రభుత్వ ప్రయత్నానికి మీరు అందరూ చేయూత ఇవ్వాలితప్ప, విమర్శలు చేయడం మంచిదికాదు· అపుడే మనము రైతులకు న్యాయము చేసినవారమవుతాము· ఏమైనా వుంటే సూచనలివ్వండి· పట్టాపాస్ పుస్తకాలు అందజేయడంలో కోట్ల రూపాయలు ఖర్చు కావు· ప్రభుత్వ చిత్తశుద్ధికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇవ్వాలని వారిని వినయపూర్వకంగా కోరుతూ, పట్టాదార్ పాస్‌పుస్తకాల సప్లయి

విషయంలో ఆలస్యము జరుగకుండా చూడాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్న ఈ కృషికి మీద్వారా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. యతిరాజారావు:– అధ్యక్షా, మేము ఏదయితే వుందో, ఇప్పటివరకు వారు ఏమి చెబుతున్నారంటే, కార్పొరేషన్ విషయం చెప్పారు. మావైపు నుండి మేము మంచి సూచనలిచ్చాము. ఎన్నో అవసరమైన సూచనలు పి.ఏ.సి. / రిపోర్టుద్వారా ఇచ్చాము; ఈ రోజు సభలోకూడా చెప్పాము. కాని విమర్శించలేదు. ఇంకా రైతులకు లాభము జరగాలని కోరుతున్నాము.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– అధ్యక్షా, రెవిన్యూ శాఖామాత్యులు రామిరెడ్డిగారు ఈవాళ ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషంగానేవుంది. ఈ పట్టాదార్ పాస్ పుస్తకాలు విషయం చూస్తే, రైతాంగానికి ఎంతవరకు ఈ పాస్ పుస్తకాలు అందచేశారు? ఇదివరలో పుస్తకాలు ఇచ్చి వున్నారు. దానివల్ల న్యాయం ఏమైనా జరిగిందా? లేదు అంతేకాకుండా, 1958లో అనంతరామన్ కమిటీ రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని సిఫారసు చేసింది. అపుడు పాస్ పుస్తకాలు ఇవ్వవలసిన ఆ టైంలో కరణాలకు ఈ ప్రభుత్వము ఆదేశాలు జారి చేసింది. కరణాల ముందున్న పట్టాదార్ పాస్ పుస్తకాలు రైతులకు ఇవ్వడానికి, అక్కడున్న భూమి విస్తీర్ణము, సర్వే నెంబర్లు కావలసిన వారికి శిస్తు మొదలైనవి అన్నీ వున్నాయా లేవా అని దానిమీద ఆనాడు రాష్ట్ర ప్రభుత్వము కరణాలకు రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు కావలెనని అపుడున్న ప్రభుత్వము ఆదేశాలు జారి చేసింది; అయినపన్నటికే కూడా, పట్టా పుస్తకాలు ఏమైనప్పటికీ, 1965 వరకు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన పాస్ పుస్తకాలు విషయం ఏమిటంటే, రైతులకు పాస్ పుస్తకాల్లో ఏముందో తెలియదు. ఎందుకంటే రైతులకు, కరణాలకు జాయింట్ పట్టాదార్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. కరణాలను మభ్యపెట్టి రైతులకు జాయింట్ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వడంవల్ల, వాటిని తీసుకొని పోయి ఏ బ్యాంకుకు పోయినా, ఎవరు కూడా బ్యాంకుల నుండి ఋణ సౌకర్యము పొందలేదు. జాయింట్ పట్టా కాబట్టి, అందులో అందరి సంతకాలు కావలసి వుంది. అందువల్ల రైతులు దానివల్ల లాభము పొందలేదు. జాయింట్ అయినందున రైతు ఎక్కువ శిస్తు కట్టవలసి వచ్చింది. ఈ రోజు జరిగిన ఈ పాట్టాదార్ పాస్ పుస్తకాలవల్ల రైతాంగము దెబ్బతిన్నది. రైతులకు రావలసిన పాట్టాదార్ పాస్ పుస్తకాలు అక్టోబరు నెలలో హరీ బరీగా పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. వాస్తవంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు కాదు. అక్కడున్న అధికారులు ఏ సర్వే నెంబరు లేకుండా చేసినందు వల్ల, పట్టాదార్లకు ఎలాటి లాభము లేదు. వాటిల్లో చాలా వివరాలు లేవు. సర్వే మరల చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. 1978–79లో, 1989లో పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చారని చెప్పారు. అది అంతా హంబగ్. కావాలని కరణాలు ఈ విధంగా మభ్యపెట్టి చేశారు. 1983లో అంచనాల కమిటీ వారే ఏమి జరగలేదని, ఇచ్చిన పట్టాదార్

పుస్తకాల వల్ల లాభము జరగలేదని అన్నారు· అదేవిధంగా జాయింట్ పట్టాదార్ పుస్తకాలు 1965లో ఇచ్చారు· జాయింట్ పట్టాదార్ పుస్తకాలవల్ల ఇది జరిగే పనికాదు·

5-20 ము

(శ్రీ ఇ· సీతారామమ్మ కం·)

అంతే కాకుండా బినామీ పేర్లతో అనేక వందల ఎకరాలు ఈ వేల ఉంది· దానిని అంతా సర్వే చేస్తారా? లేదా? నేను మీ ద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను· ఈ భూసంస్కరణల విషయంలోకి వస్తే బినామీ పేర్లతో జమిందారులు, జాగీరుదారులు, పాలకవర్గాలు, పెద్ద భూస్వాములతో ఈ భూమి అంతా ఉండడం జరిగింది· వారి బీతగాళ్లు, వారి బంధువులు వారి అసామీల దగ్గరే భూములు ఉన్నాయి బినామీ పేర్లతో కాని ఎక్కడా ఒక్క ఎకరం కూడా బయటకు పోలేదు· ఇది అంతా కూడా తీయాలి· సర్వే చేయాలి దీనిని అంతా· ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడానికి వీలులేదని చెప్పి మంత్రివర్యులకు చెపుతున్నాను, అదే కాకుండా దేవాలయాల భూములు ఉన్నాయి· వీటిని ఏమి చేస్తారో చెప్పండి·, నాలుగు లక్షల ఎకరాల దేవాలయాల భూములు ఉన్నాయి· ఇది అంతా ఎవరి పేర ఉంది· మీరు సర్వే చేశారా? ఈ భూములు బలహీన వర్గాలు, బడుగు వర్గాల, పేద వర్గాల వారికి ఇవ్వాలని అంటున్నాము· ఏ వర్గాల వారికి ఇస్తారని నేను అడుగుతున్నాను· ఈ దేవాలయాల భూముల వల్ల రూ· 4 కోట్ల ఆదాయం వస్తుందని చెపుతున్నారు·, ఇది అంతా హంబక్‌గా ఉంది· నాలుగు కోట్లు కాదు నాలుగు పైసలు కూడా రాదు· దీని మీద మళ్లీ సర్వేచేయించాలి· ఈదేవాలయాలలో దీపారాధనచేయడం కాని నైవేద్యం పెట్టడం కాని జరగడం లేదు· ఈ బిల్లును మేము అంగీకరించడం లేదు· రైతుల శ్రేయస్సును, రైతుల ఔన్నత్యాన్ని కోరినట్లయితే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వకుండా సర్వే చేయించి బినామీ పేరుతో ఉన్న వాటిని బయటకు తీసి ఇప్పించవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను· బిలకలూరిపేట విషయం నేను చెప్పాను· మొన్న ఎరువులకు బిలిపించి కాల్పేశారు· ఎరువుల ఇస్తాము శమ్మన్నారు· ఇద్దరు చచ్చిపోయారు· రైతాంగము అంటే ఈ ప్రభుత్వానికి ప్రేమ ఉంది· మా ప్రభుత్వానికి ప్రేమ అనుకున్నాము· ఎవరు ఏది చేసేది, ఏ విధంగా చేసేది ప్రజలకు తెలుసు ఒకరిని ఒకరు ఎంచుకొనే పనిలేదు· నేను చెప్పేది ఏమిటంటే ఈ బిల్లును మేము అంగీకరించడం లేదు, మళ్లీ సర్వే చేయించాలి· ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ వి· పురుషోత్తమరావు :- (సిరిపూర్) అధ్యక్షా, రెవెన్యూ మినిస్టర్‌గారు ప్రతిపాదించిన ఈ బిల్లును సమర్థిస్తూ, అదేవిధంగా కొన్ని విషయాలను వారి దృష్టికి తేసుకు వస్తున్నాను· ముఖ్యంగా తెలంగాణా ప్రాంతములో ఈ భూముల విషయం వారికి తెలియనిది కాదు· నోటిఫైడ్ ఏరియాగా అనండి, గిరిజన ఏరియా అనండి, మక్తాలు, ఇంతకు ముందు మక్తాలుగా ఉన్న మీగతా భూములు కానివ్వండి, జమిందారుల భూముల విషయములో ఇపుడు ఉన్న కొన్ని అవకతవకలు సరిచేయకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తే సరయిన ఉపయోగం ఉండదు ఉన్న పరిస్థితులలోకొన్ని గ్రామాలలో ఒక్కొక్క సర్వే ఇస్తే సరయిన ఉపయోగం ఉండదు అని కొంతమంది ప్రజలకుమాకు అనుమానము కలుగుతుంది· ఎందుకంటె ఇప్పుడు ఉన్న పరిస్థితులలోకొన్ని గ్రామాలలో ఒక్కొక్క సర్వే నెంబరులో మూడు వేల ఎకరాలు,అయిదు వేల ఎకరాలు సర్వే నెంబరు కూడా ఉన్నది· సర్వే

నెంబరులో మనము తీసుకుపోయి అయ్యా ఇది నా భూమి అని మాపెడితేనే తెలిసే పరిస్థితి ఉంది కాని రికార్డులో కాని నక్షాకి పోడిచేసికాని ఏది లేకుండా ఉంది. ఈ భూములు, అవే భూములలో 38డి పట్టా ఉంటుంది. అదే సర్వే నెంబరులో సీలింగ్ దానిలో పట్టా ఉంది. అవే భూములు ఎస్సెన్‌మెంట్ మనము పూర్ పీపుల్‌కి ఎస్సెన్ చేసినవి మూడు నాలుగు తరీకుల భూమి ఉంది. దానికి మొదలు ఎవడు 50 సంవత్సరాల క్రింద అసలు పట్టాదారు ఎవడు, ఈ 38 వెళ్లక ముందు ఈ ర్నెతు అమ్ముకున్నాడు, తరువాత 38 వెళ్లినపుడు, అసలు పట్టాదారు ఎటు పోయాడు, అతనికి ఉన్న కాస్తుకారునికి తగాదా. అదే విధంగా సీలింగ్. ఒక మక్తాదారు ఒక భూమిని సీలింగ్‌లో అమ్ముకున్నాడు. అదే సర్వే నెంబరులో 38గా డబ్బు తీసుకున్నాడు గవర్నమెంటు నుండి. మరి ఈ విధంగా మూడు నాలుగు చేతులు మారి లాస్ట్‌కి నాలుగు, ఐదవ వాడి చేతిలోభూమి ఉంది. మనము ఈ పరిస్థితులలో పట్టాదారు పాస్ బుక్స్ ఇచ్చినపుడు సరయిన విధంగా మనము సర్వే చేసి, ఎన్ని ఎకరాలు 82, 83, 84 ప్రాంతములో ఎంతో మంది కొలిచారు. కాని నేత్‌వారి అమలుకాలేదు. దానికి నక్షాలో బౌండరీస్ ఫిక్స్‌అప్ కాలేదు. అటువంటపుడు మనము అక్కడికి తీసుకువెళ్లి అయ్యా, 'ఇది నా భూమి అని చెబితే కాని తెలియదు. ఎందుకంటే నక్షా మ్రింటు అయి ఉంటే ఇక్కడ కూర్చుండి ఫలానా మూలకు ఈ బండ ఉంది, ఫలానా మూలకు ఈ వస్తువు ఉంది అని చెప్పే పరిస్థితి పట్వారీకి, గిరిధావర్‌కు, తహసిల్దారుకు ఉంటుంది. అది లేదు. ఇటువంటి పరిస్థితులలో ఈ వేళ ఎన్నో తగాదాలు; కోర్టుకు పోతే, మీకు తెలునోలేదో, మీ ప్రాంతములో ఉన్నదో లేదో మాగ్రామములో ఒకటే సర్వే నెంబరులో, 99 సర్వే నెంబరులో మూడువేల ఎకరాలపట్టా; అపట్టాలో ఎక్కడ ఎవరికి ఉన్నదోతెలియదు; అందులో మనము ఎసెస్‌మెంట్‌చేశాము, అందులోనే 38 ఇచ్చాము. ర్నెతులకు ర్నెతులకు తగాదా; పట్టాదారుకు పట్టాదారుకు తగాదా. ఇదిఒక బర్నింగ్ ఇస్యూ. అదే విధంగా నోటిఫైడ్ విలేజస్‌లో, గిరిజన ప్రాంతములో నాన్-ట్రయిబల్‌కి నాన్ ట్రయిబల్‌కి అమ్ముకొనే హక్కులేదు. అదే విధంగా దీనిలోక్లాసిపికేషన్‌చేయాలి; ఎన్నోభూములు ఇప్పటికి పట్టాలుకాకుండా. గవర్నమెంట్‌లాండ్ అంటే పట్టాలేని భూమి నాన్‌ట్రయిబల్స్ చేసుకున్నారు. అటువంటి భూమికి వారికి ఈవేళ బ్యాంకు లోన్ కాస్తు ప్రకారంగా క్యాస్‌లోన్ ఇస్తున్నాము. దీర్ఘకాలిక, స్వల్పకాలిక లోన్ ఇవ్వడం లేదు. ఒక్కక్యాప్ లోన్ మాత్రమే ఇస్తున్నాము. అది మాత్రం ఇవ్వడం జరుగుతోంది. మరి నాన్‌ట్రయిబల్‌కి ఉన్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు నాన్‌ట్రయిబల్స్‌కి నోటిఫైడ్ విలేజెస్‌లో ఉపయోగ పడుతుందా? దీనికి ఏమైనా చేయడానికి రెవిన్యూ మంత్రిగారు ఆలోచన చేయాలి. మాప్రాంతములోమాకు ఈ భూసమస్య తీవ్రంగా ఉంది. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతములో భూసమస్య లేదు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ సమస్య ఉంది. వీరప్పగారు చెప్పినట్లు 50 సంవత్సరాల క్రింద తండ్రి చనిపోయాడు. కొడుకు పుట్టాడు, కొడుకికి కొడుకు పుట్టాడు కాని ఇప్పటివరకు ట్రాన్స్‌ఫర్‌కాలేదు. జమాబందీలు అమలు చేయలేదు. పార్టిషన్ చేయలేదు. ఇలాంటివి ఎన్నో భూసమస్యలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని చేయాలి. ఇందులో భూస్వామి ఎవరు నష్టపోవడం లేదు. భూస్వామి ఎపుడో సీలింగ్‌లో సర్రెండర్ చేశాడు, 38డి క్రింద డబ్బు తీసుకున్నాడు, ఇంకా థర్డ్ పార్టీకి అమ్ముకున్నాడు. మూడు నాలుగు రకాలుగా భూస్వామి కాని మిగతావారు కాని ఆరామ్‌గా ఉన్నారు. ర్నెతులకు ర్నెతులకు తగాదా వస్తోంది. అటువంటి

దానాని దృష్టిలో పెట్టుకొని దీనిని సక్రమంగా మనము సర్వే చేసి పొడిచేసి మనము ఏమైన చేస్తే, బాగుంటుంది· అదే విధంగా నోటిఫైడ్ విలేజెస్‌లో నాన్‌ట్రయిల్స్‌కి పట్టాదారు పాసు పుస్తకాలు ఏవిధంగా ఉపయోగ పడతాయో ఆలోచన చేయవలసిదిగా మనవి చేస్తూ రాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎన్· వి· కృష్ణయ్య:– అధ్యక్షా, ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఈ బిల్లును పాస్ చేసుకోవాలని అనుకుంటున్నది· ప్రభుత్వానికి ఇది సరయినది కాదు· గత 40, 45 సంవత్సరాలుగా, ఎప్పుడో ఆంధ్రలో కూడా, తెలంగాణాలోనే కాదు, రాయలసీమలో కూడా దాదాపు ఎప్పుడో 40 సంవత్సరాల క్రితము సర్వే అండ్ సెటిల్‌మెంట్ జరిగింది· ఆ తరువాత సర్వే అండ్ సెటిల్‌మెంట్ జరగలేదు· అనేకమైన కుటుంబాలలో భాగాలు పోయినారు, అంతేకాకుండా రిజస్ట్రేషన్ జరిగాయి· సబ్‌డివిజన్ పెట్టకుండా, సర్వే నెంబర్‌ని, ఖచ్చితమైన సబ్‌డివిజన్ పెట్టకుండా ఎంత చేసినా లాభం లేదు· ఇంతకుముందు ప్రభుత్వాలు ప్రకటించాయి చాలా అనుభవముతో· సర్వే అండ్ సెటిల్‌మెంట్ చేయాలంటే ఒకటి రెండు నెలలుకాదు, కనీసం ఆరు మసాలు, ఒక సంవత్సరం అయినా పడుతుందని, దీనికి రు· 100 కోట్ల ఖర్చు అవుతుంది అని చెప్పినటువంటి పాలక వర్గాలు ఈనాడు ఎందుకు ఇంద హడావిడా పడుతున్నారో నాకు అర్థం కావడం లేదు· అందుకని రీ సర్వే అండ్ రీ సటిల్‌మెంట్ చేయకుండా మీరు ఎన్ని చేసినా, మాకు అనుభవం ఉంది· భూముల మీద, ఉపయోగం లేదు· అందువల్ల ఎన్ని చేసినప్పటికి కూడా అది సక్రమం కాదు· కోర్టులలో ఇది నిలుస్తుందా లేదా అన్నది వేరే విషయం కాని ఇప్పుడు మీరు ప్రకటించినటువంటి ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు మాత్రము, రికార్డ్ ఆఫ్ రైట్స్ పుస్తకాలు, ఇవి అదనపు తగాదాలు, అదనపు గొడవలు, ఇప్పుడు ఉన్నవి కాకుండా తేవడం తప్ప, రెవెన్యూ అధికారుల జేబులు, రెవెన్యూ అధికారుల యొక్క బ్యాంకు బాలన్స్‌లు పెరగడానికి ఉపయోగపడతాయి తప్ప ఇంక దేనికీ మాత్రం ఉపయోగపడదు· అందుకని కొంత ఆలస్యం అయినా సరే ఫరవాలేదు, ప్రభుత్వం రీ సర్వే అండ్ రీ సెటిల్‌మెంటు సబ్‌డివిజన్స్ పకడ్‌బందీగా పెట్టి ఆ రూపములో మొత్తం రికార్డులను తయారు చెయవలసిందిగా నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను· అది కాకుండా మీరు ఎన్ని చేసినా సమస్యలు పరిష్కారం కావని నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను·

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ కె· రామిరెడ్డి:– ... అధ్యక్షా, సభ్యులు సూచనలు ఇస్తారు అనుకున్నాను కాని ఏదోచెప్పాలని – మీకు తెలుసు, నేను అసెంబ్లీలో 1967 నుంచి ఉన్నాను, అప్పటి నుంచి చూస్తున్నాను· అపోజిషన్ ఎప్పుడూ మాట్లాడదలచుకోలేదు.....

మిస్టర్ స్పీకర్ : అప్పటి నుంచి ఉన్నారా ?

శ్రీ కె. రామిరెడ్డి :- కొన్ని రోజులు కౌన్సిల్‌లో ఉన్నాను, అప్పటి నుంచి పెద్దలు యతిరాజారావుగారు, రాఘవరెడ్డిగారు కూడా ఉన్నారు, నేను అప్పటినుంచి చూస్తున్నాను, కాని ఎప్పుడూ మాట్లాడలేదు. సరైన సూచనలు చేసేవిధంగా మాట్లాడడం బాగుంటుంది. ఎన్నో రోజులనుంచి రైతులకు పాస్‌బుక్స్ ఇచ్చి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాలు తాపత్రయపడ్డాయి. అయితేదీనిని కొందరు బలపరచవచ్చు, కొందరు కాదనవచ్చేమో కాని రైతులు ఋణాలు తీసుకొనడానికి గాని, ఇతరత్రాగాని ఏమీ ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి సౌకర్యాలు కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం తప్ప రెండవది కాదు. దీనిని సరైన పద్ధతిలో అవగాహన చేసుకొకుండా విద్యాసాగర్‌రావుగారు చాలా మట్లాడారు. అయినా నేను దానిలోకిపోకుండా గౌరవ సభ్యులు మాట్లాడిన కొన్ని విషయాలగురించి మాత్రం ప్రస్తావిస్తాను. యతిరాజారావుగారు మాట్లాడుతూ మళ్లీ సర్వే చేయాలని అన్నారు. సర్వేకూ, దీనికీ సంబంధంలేదు. సర్వే చేస్తేనే ఈ పాస్‌బుక్స్ ఇష్యూచేయాలి, లేకుంటేలేదు అనికాదు అనేప్రశ్నే ఉత్పన్నం కాదు, ఎందుకంటే ఈ పాస్‌బుక్‌లో సర్వే నెంబర్, ఓనర్‌సిప్ డిటైల్, అంటే అతనికి ఏవిధమైన హక్కు ఉంది అనేసి పేర్కొంటూ ఇచ్చే పుస్తకం తప్ప ఇంకొకటి కాదు. ఇందులో వారి భూమి ఎక్కడ ఉంది అనేది మ్యాప్‌లో చూపించి మ్యాప్‌తోసహా పాస్‌బుక్ ఇస్తున్నాం, భూమి సర్వే నెంబర్ ఎంత, విస్తీర్ణం ఎంత లొకేషన్ ఎక్కడఅనే వివరాలు కూడా చూపిస్తూ తయారుచేసిన మ్యాప్‌ను జతపరచి పాస్‌బుక్ ఇస్తున్నాం. అందువల్ల రేపు సర్వే చేసినప్పుడు రైతుల వద్ద వున్న పాస్‌బుక్ వెంట మ్యాప్ కూడా వుంటుంది. కాబట్టి రైతులకు ఇబ్బంది కలగదు. అదువల్ల సర్వే చేయనిదే పాస్‌బుక్ ఇచ్చి లాభం ఏమిటి అనేమాట ప్రమంజసం కాదు. ఇట్ ఈజ్ ఓన్లీ టు క్రియేట్ లోన్ ఫెసిలిటీస్ టు ఫార్మర్స్. పవాణీ, చౌపస్లా, అడంగల్ మొదల్నైన వాటికోసం ఎం. ఆర్. ఓ. చుట్టూ తిరగకుండా, అట్లాగే నానే ఇంకబౌరెన్స్ సర్టిఫికేట్ మొదల్నైన వాటికోసం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు చుట్టూ తిరగకుండా వుండేందుకు రైతుకు ఈ పాస్‌బుక్ ఎంతో ఉపయోగపడుతుంది. దీనివల్ల రైతులు సులభంగా ఋణాలు పొందాలన్న ఉద్దేశమే తప్పవేరేది కాదని మనవిచేస్తున్నాను. అయితే యతిరాజారావుగారే ఇంకో సూచనకూడా చేశారు. అది ఏమిటంటే రైతుతీసుకొనే అప్పులకు సంబంధించింది. ఒక ఆసామీకి లక్ష రూపాయలు లోన్ తీసుకొనే ఎలిజిబిలిటీ ఉంటుంది అనుకోండి, అతను అంత డబ్బు ఒకేసారి అవసరంలెదు. కనుక మొత్తం డబ్బు ఒకేసారి తీసుకోక మొదటిసారి 10 వేల రూపాయలు తీసుకోవచ్చు. మళ్లీ అవసరం వుండి లోన్ కోసం వెడితే అంతకుముందు తీసుకొన్న పది వేలు తిరిగి చెల్లించమని అడుగుతారు కనక దీనిగురించి ఆలోచించమని యతిరాజారావుగారు సూచించారు. ఇది మంచి సూచన, దీనిగురించి తప్పక ఆలోచనచేస్తాము. దీనిగురించి బేంకర్స్‌తో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు తెచ్చిన ఎమెండ్‌మెంట్ గురించి పెద్దలు చెప్పారు. ఎప్పుడో 1989లో వచ్చింది. ప్రెసిడెంట్‌గారి ఎసెంట్‌కూడా అయిందనే మాట చెప్పారు. ప్రెసిడెంట్‌గారి ఎసెంట్ వచ్చినతరువాత ఏ ఏ అబ్జక్షన్స్ రిజర్వ్ బ్యాంక్‌నుంచి వచ్చాయో వాటిని దృష్టిలో పెట్టుకొని మళ్లీ కొన్ని ఎమెండ్‌మెంట్స్ తేవలసిన అవసరం కలిగింది. ఆ మేరకు ఎమెండ్‌మెంట్స్ తెచ్చి

గవర్నమెంట్ ఆఫ్ ఇండియానుంచి కన్సెంట్ తీసుకొన్న తరువాత నవంబరులో ఏవిధంగానైనా పాస్‌బుక్స్ ఇవ్వాలని మాట ఇచ్చినందుకు ఆ పని త్వరలో చేయాలన్న ఉబలాటంతో ఈ ప్రభుత్వం ఉంది; కాబట్టి మీరందరూ సహకరించాలన్నప్పుడు వారందరూ ఒప్పుకోవడంతో అక్టోబరు 31న ఆర్డినెన్స్ తేవడం జరిగింది. ఆర్డినెన్స్ తేవలసిన అవసరం ఏమిటని కొందరు ప్రతిపక్ష నాయకులు అన్నారు. ఆనాడు అసెంబ్లీ సెషనలో లేనప్పుడు, మార్చెపు నవంబరులో పాస్‌బుక్స్ ఇష్యూచేయవలసి వున్నప్పుడు ఆర్డినెన్స్ లేకుండా ఇంకేం చేయగలమో వారే ఆలోచించాలనిమనవిచేస్తున్నాను. అందువల్ల ఆర్డినెన్స్ తెచ్చి, ఆర్డినెన్స్ తెచ్చాక తెచ్చాక ఫస్ట్ నవంబర్‌న మేము పాస్‌బుక్స్ ఇష్యూ చేయడం జరిగింది. ఇక బెటిల్ డీడ్‌గురించి మీకు తెలుసు. ఆర్డినెన్స్ తెచ్చిన తరువాత లెజిస్లేచర్‌లో ఎమెండ్‌మెంట్ తెచ్చిన తరువాత రూల్స్ ఫ్రేమ్‌చేశాక అబ్జక్షన్స్ కాల్‌ఫర్ చేయడానికి 45 రోజులు టైం ఇవ్వవలసివుంటుంది. ఈ ప్రొసీజర్ ఫార్మాలిటీస్‌ను ఫుల్‌ఫిల్ చేయడానికి కొంత టైం పడుతుంది కనుక సంక్రాంతిక్కి ఏవిధంగా అయినా బెటిల్ డీడ్ వుండాలన్న ఉద్దేశంతో ఆమాట కూడా ఇవ్వడం జరిగింది. అమేరకు ప్రయత్నం చేస్తున్నాం. టైం బౌండ్ పెట్టినందుకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందరూ ఎంతోకాలంగా ఎంతో ఉబలాటంతో ఎదురుచూస్తున్న పాస్‌బుక్స్ ఇచ్చే తరుణం ఇప్పుడువస్తే అందుకు అభినందించవలసింది పోయి కొందరు తమకు ఇష్టంలేదని మాత్రం చెపుతున్నారు. మీకు తెలుసు, ఈ మధ్యన సర్వేకూడా చేయించాలని తాపత్రయపడుతున్నాం. ముఖ్యమంత్రిగారు ఒప్పుకోవడం జరిగింది. ఈ విషయమై సర్వే ఆఫ్ ఇండియావారితో మాట్లాడితే పూర్తి సర్వే చేయడానికి కనీసం ఏడు సంవత్సరాలు పడుతుందని వారు చెప్పడం జరిగింది. అయితే నెక్స్ట్ ఇయర్‌లో సర్వేను ప్రారంభించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. తప్పక సర్వేకూడా మొదలుపెడతామని చెపుతున్నాను. కాని సర్వే చేయకుంటే ఇబ్బందులు వున్న మాట వాస్తవం. మన ఒక్క ప్రాంతమనేకాదు. భారతదేశం మొత్తంలో 50, 60 సంవత్సరాల క్రితం చేసిన సర్వే తప్ప ఈ రోజు కూడా అదేవిధంగా ఉన్నాయి. ఏవిధంగా న్యాయం చేయగలుగుతామన్నది. సర్వే చేశాకే బయటపడుతుంది. ఎక్కడ చూసినా లిటిగేషన్స్ ఉన్నాయి. ఇందాకా పెద్దలు వీరారెడ్డిగారే చెప్పారు. వెనకట జాగీర్స్ ఉన్నాయి, మక్తాలు ఉన్నాయి. ఎవరి భూమి ఎక్కడ ఉందన్న సంగతి కూడా తెలియదు. ఈ ప్రాక్టికల్ ఇబ్బందులగురించి మాకు కూడా తెలుసు కనుక సర్వే చేస్తే తప్ప ఇలాంటి ఇబ్బందులు తొలగిపోవు. కాబట్టి తప్పకుండా సర్వేచేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. ఇక ఏవేవో లిటిగేషన్స్ ఉన్నాయి. ఇందాకా కృష్ణయ్యగారు చెప్పారు, ఖబ్జా ఒకరిది ఉంటే రికార్డులలో ఇంకొకరి పేరు ఉంది. ఇలాంటి లిటిగేషన్స్ ఉన్నాయి. ఇలాంటి లిటిగేషన్స్ ఉన్నవాటికి మేము ఇప్పుడు ఇవ్వడంలేదు. ఈ రోజువరకు సర్వేచేసి 28 వేల ఎకరాలలో నూటికి 50 నుంచి 60 వంతు వరకు పాస్‌బుక్స్‌ను పూర్తిచేయగలిగాము. ఇంకా కొంత చేయవలసి ఉంది. కనీసం 70 పర్సెంట్‌వరకు పూర్తిచేస్తామన్న ఆశ ఉంది. ఆ 70 పర్సెంట్ వరకు లిటిగేషన్స్ లేకుండా ఏన్నెతే ఆర్. ఓ. ఆర్. ప్రకారంగా రికార్డ్ చేశారో అవి పుస్తకంలో పొందుపరిచి ఇస్తామనే మాట మనవి చేస్తున్నాను. ఇక జాయింట్ పట్టేదార్ల విషయంకూడా చెప్పారు. అన్ని

విషయాలను దృష్టిలో పెట్టుకొనే 1971లో ఆర్· ఓ· ఆర్· ఆక్టును తీసుకురావడం జరిగింది· వెనుకటినుంచి ఏవైతే జాయింట్ పట్టాలు ఉన్నాయో వాటిని డివిజన్స్ ఎవరికి హక్కు వుంటుందో వారి పేరుమీద నమోదుచేసి పాస్‌బుక్స్ ఇవ్వాలని 1971 నుంచి ఈ ఆర్·ఓ· ఆర్· తీసుకురావడం జరిగింది· ఆ ఆక్టు యొక్క ముఖ్య ఉద్దేశం ఇది అనేది తెలుసుకోవాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను· అయితే ల్యాండ్ రిఫామ్స్ పూర్తి అయిన తరువాత పాస్ బుక్స్ ఇవ్వాలని అనుకోవడంవల్ల కొంత జాప్యం జరిగింది· మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, నేను మంత్రిగా వచ్చిన తరువాత తప్పకుండా పాస్‌బుక్స్, టైటిల్ డీడ్స్ ఇవ్వాలి, రైతులకు ఈ సౌకర్యాన్ని కల్పించాలన్న దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నాం· మా ఉద్దేశం ఒక్కటే· సర్వేకో, దీనికో సంబంధంలేదు· ఈ రోజు రైతులకు టైటిల్ డీడ్, పాస్‌బుక్స్ ఇస్తున్నామంటే టు క్రియేట్ లోన్‌ఫెసిలిటీస్· దీనిగురించి ఈమధ్యన బేంకర్స్‌తో ఒక మీటింగ్ పెట్టడం జరిగింది· బ్యాంకర్స్ ఇంట్రస్ట్‌కు వ్యతిరేకంగా మనం ఏమీచేయంలేం· వారి ఇంట్రస్ట్ కాపాడకపోతే బ్యాంకర్స్ ముందుకురారు· రిజర్వ్ బ్యాంక్‌తో సంప్రదించమని విద్యాసాగర్‌రావుగారు చెప్పారు· రిజర్వ్ బ్యాంక్‌వారు, బ్యాంకర్స్, క్రెడిట్ ఏజెన్సీస్ చేసిన సూచనల ప్రకారమే ఈ ఎమెండ్‌మెంట్‌ను తీసుకురావడం జరిగింది· ఇంకో ఎమెండ్‌మెంట్ కూడా ఉంది, అది మూవ్‌చేస్తాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– క్లారిఫికేషన్ – స్పీకర్‌సార్, మంత్రిగారు జవాబుయిచ్చారు· సంపూర్ణమైన జవాబు మాత్రం కాదు· మేము పట్టాదారు పాసుబుక్కులు యివ్వడంలో వ్యతిరేకించడం లేదు· పట్టాదారు పాసుబుక్కులు కావాలి కాని మళ్లీ ఆలోచించి చేయాలి అన్నాము· కొన్ని క్లారిఫికేషన్స్ మంత్రిగారు యివ్వాలి? 1· రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశాలమేరకు యీ శాంక్షన్ తీసుకుంటామని చెప్పారు· ఒకవేళ శాంక్షన్ తీసుకున్నట్లయితే, తరువాత దీని టైటిల్ డీడ్‌కు సవరించిన తరువాత అప్పు యిస్తామని హామీ యిచ్చింది· రెండవది, 31–10–93న ఒక సర్కులర్ ఇష్యూ చేశారు· దాని ప్రకారంగా ఎవరు అయితే భూమి కబ్జాలో ఉన్నారో – ఎక్కువ్చయల్ ఆక్యుపెంట్సుకు మాత్రమే యివ్వాలని మిగతా వారికి యివ్వవద్దు అన్నారు వాస్తవంకాదా? 3· పట్టాదారు పాసుబుక్ ప్రతి రైతూ పొందేవరకూ అతను అప్పు తీసుకోవడానికి వీలులేదు అని బ్యాంక్సుకు మీరు సర్కులర్ యిచ్చిన మాట వాస్తవమా? నాలుగవది – పట్టాదారు పుస్తకాలు యిచ్చారు; నేనయిన,ఎవరు అయినా, సభ్యులు అయినా, మేము శాసన సభ్యులము, మంత్రులుగాని యివి యీనాడు అక్కడ సంబంధిత కలక్టరుగారు, ఎం· ఆర్· వో గాని దున్నేవానికి, కబ్జాదారుకు, రియల్ ఆక్యుపెంటుకు యివ్వాలి· మా భూములు వేరే వారికి యివ్వాలనా చెప్పండి?

శ్రీ కె· రామిరెడ్డి:– అధ్యక్షా, దున్నేవారు, ఎవరు అయితే స్వంతంగా చేస్తే వారికి యిస్తారు· ఎప్పుడూ అసెంబ్లీలో కూర్చోరు కదా?·····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– నేను జీతము తీసుకుంటున్నాను· మంత్రిగారు

యిప్పుడే భయపడుతున్నారు· Yours own Circular dated 31st October clearly indicates that the Collectors are strictly instructed to issue pattadar pass books only to persons who are ac tuallycultivating the landa and not to the owners. We are not the cultivators; we are only the owners. దున్నేవారికి భూమి కల్పిస్తున్నారు· కలక్టరుగారు యిస్తారు· మళ్ళీ మంత్రిగారు సమాధానం యిచ్చేవరకు తమ హక్కులను తాము రక్షించుకొంటున్నారు· మీ సర్కులర్ వుందా లేదా చెప్పండి? మీకు యివ్వడానికి వీలు లేదు; మాకు యివ్వడానికి వీలు లేదు; భూమి దున్నేవారికి·····

శ్రీ కె· రామిరెడ్డి:- తప్పు - సర్కులర్ ఏమీ లేదు· రెండవది, బ్యాంకు అప్పు యివ్వకూడదని బ్యాంకుకు కూడా చెప్పింది ఏమీ లేదు·

మిస్టర్ స్పీకర్:- దున్నేవారికి భూమి మీద మీ ప్రశ్న కాదు· వారు సర్కులర్ గురించి అడుగుతున్నారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు.-నేరుగా పట్టాదారు పాస్‌బుక్ అక్కుపెంటుకు యివ్వమంది· తమకు కూడా ఇవ్వము అన్నారు· దున్నేవారికి, లేదా టెనెంటుకు, ఇనామ్‌దారుకు యివ్వమన్నారు ఫ్లెనల్ డాక్యుమెంటు· అందులో మీరు వాస్తవంగా సాగు వేస్తున్నారా? వారికి మాత్రమే పాసు బుక్ యివ్వాలి అన్నారు· అక్కుపెంటు అఫ్‌ది లాండు-మంత్రిగారు సాగు వేయడంలేదు; ఎవరో సాగుచేస్తున్నారు, అతనికి యివ్వాలి; మీకు యివ్వడానికి వీలులేదు· ఒకవేళ యిస్తే ఏరకమైన పాస్‌బుక్ యిస్తారో చెప్పండి?

శ్రీ కె రామిరెడ్డి:-ఓనరు పట్టాదార్‌కు యిస్తారు: మరియు దున్నేవాడికి వేరే యిస్తారు· టెనెంటుకు, యినామ్‌దారుకు యినామ్ ఎబాలిషన్ ఏక్టు తరువాత కబ్జాదారుకు, అక్కుపేంట్సుకు పాసుపుస్తకాలు యిస్తారు· పి·టి· వుంటే, వారికి కూడా యివ్వడం జరుగుతుంది; వారికి వేరేరకమైన పాసుపుస్తకం యిస్తారు· రికార్డునుబట్టి యిస్తారు·

శ్రీ సి·హెచ్· విద్యాసాగరరావు:- నాలుగురకాలైన పాసు పుస్తకాలను యిస్తామన్నారు· ఓనరు, అకుపెంటు అంటె ఏమిటి?

శ్రీ కె· రామిరెడ్డి:-టెనెంట్ ఓనరు····

శ్రీ సి· హెచ్· విద్యాసాగరరావు:-టెనెంట్ హోల్డర్ అయినప్పటికీ he shold not

be given patadar passbook. Only the person who is ploughing the land should be given. You please verify.

శ్రీ కె· రామిరెడ్డి:– టెంటిల్ ఓనర్‌షిప్ వుంటె యివ్వమన్నారు· వేరే టెనెన్సి వుంటె, టెనెన్స్ బుక్ యిస్తారు· బ్యాంక్సుకు ఏది అయితే చెప్పారో అది తప్పు·

శ్రీ ఎస్· యతిరాజారావు:– మంత్రిగారు, నేను చెప్పిన విషయాన్ని వేరే విధంగా చెప్పుతున్నారు· అది నేను వారికి క్లారిఫై చేయదలచుకున్నాను· సర్వే లేకుండా పాసుపుస్తకాలు యివ్వకూడదని చెప్పలేదు· చెప్పింది ఏమిటి అంటె, పాసుబుక్కులు యివ్వండి? సర్వే పేరు మీద యిపట్టాదారు పాసుబుక్కులను ఆపవద్దని చెప్పడం జరిగింది· తప్పనిసరిగా యివ్వండని చెప్పడం జరిగింది తరువాత, రెవిన్యూ రికవరి ఏక్షు కింద బ్యాంకు నుంచి రావలసిన రుణాలను ఆపాలని చెప్పారు· అది – డిస్‌బ్రోషన్‌లో వున్న రైతులు, ప్రకృతివైపరిత్యాలు, సెక్లోన్స్ లాంటి యిబ్బందులున్నప్పుడు ఏదైన వోవిజన్ అందులో పెడతారా అని అడిగాను·

శ్రీ కె· రామిరెడ్డి:– దానికి ఏమీ యిబ్బంది ఏమీవుండదు· సర్వే చేసిన తరువాత యివ్వండని చెప్పింది శ్రీ రాఘవరెడ్డిగారు అనుకుంటాను· మీరు కాదు· రెవిన్యూ రికవరి ఏక్షు కింద ఏదైనా ప్రకృతివైపరిత్యాలు కలిగి రైతులు పంటలు నష్షు వొయినప్పుడు వారి దగ్గర రికవరి ఆపడానికి చర్యలు తీసుకొకూడదని చెప్పారు· సర్వే పేరు మీద 82 లక్షలు యివ్వడం జరిగింది· ఏమి ఏమైనప్పటికి రిషెడ్యూలు చేయవలపి వుంది· డ్రాట్ కండిషన్స్, సేవరల్ కమిటిస్, సైక్లోన్స్ వచ్చినప్పుడు అదె అప్లయి అవుతుంది· రు· 82 లక్షలు తెలంగాణాలో సర్వే గురించి యిచ్చింది మాత్రే జరిగింది·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:– సర్వేచేసి తెలంగాణా ప్రాంతంలో అమలులోకి రాలేదు కనుక వారి మీద చార్జిచేయడం అన్యాయం వారి మీద చార్జిచేయడం అన్యాయం అందుకని రద్దుచేస్తారా అని అడుగుతున్నాను· కొంత చేసిన తరువాత ఆపివేశారు· అది ఒక భాగం· దానితో పాటుగా నేను కొన్ని అడిగానుసారు – అప్లికేషన్స్ పనెట్టుకున్నవారికి పట్టా చేస్తారా? తరువాత లేదు అన్నారు· సూమోటోచేయాలని అడుగుతున్నాను· అదివరకు వచ్చిన మంత్రులకు చెప్పాను· చేస్తాము అని చెప్పి చేయకుండానే వోయారు· మీరు అదే పద్ధతిలో వోదోతున్నారు·

మిష్టర్ స్పీకర్ :– సుయిమోటోగా తీసుకుంటే ఏమీవోయింది?

శ్రీ యస్· రాఘవరెడ్డి :– సయిమోటోగా పట్టేదార్ పాస్‌బుక్ యివ్వండి, ఇవాందారీ

ఎందుకు? చట్టంలో ఆ మాట పెట్టడం లేదు. వారికే యినాందారి సర్టిఫికేట్ యిస్తారట.

Mr. Speaker:- If he is an occupant?

శ్రీ యన్. రాఘవరెడ్డి:- పట్టేదారు పాస్‌బుక్ యాక్టు చేశారు. రెండవది దున్నతున్న వారికే పట్టాలు దేసి, పట్టేదారు పాస్‌బుక్ యివ్వండి. అప్పటి వరకు ఆపండి అని చెప్పలేదు. సర్వే కూడా యిప్పుడున్న ప్రకారం చేసి నక్షా పెట్టండి. భవిషత్తులో సర్వే చేసినప్పుడు ఆ ప్రకారం పెట్టండి. ఇప్పుడు పాస్ బుక్ యివ్వండన్నాము. సర్వే తరువాత చేయండన్నాము.

మిస్టరు స్పీకరు:- సర్వే చేయడం ఒక యిస్యూ. ఫలానా డేట్ అని పెట్టి ఆ లోపల అప్లికేషన్ పెట్టిన వారికి పాస్‌బుక్ యిస్యూ చేశారు. ఇనాందారుకు సుయి మోటో పట్టా ఎందుకు యివ్వకూడదు?

శ్రీ కె. రామిరెడ్డి:- ఇంతకు ముందే ఈ విషయం చెప్పాను అధ్యక్షా.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు అపార్థం చేసుకోవద్దు. పట్టేదారు పాస్‌బుక్కు 25 వేలు ప్రింటు అయ్యాయి. కనుక వాటిని పంచారు. మేము మంత్రిగారిని కోరేది ఏమంటే యింకా 99 లక్షల పుస్తకాలను కేటాయించి యివ్వాలి. ఇప్పుడున్న పరిస్థితులలో సర్వే కూడా కండక్టు చేసి, స్మాల్ సీమన్‌గా అందజేయండని కోరుతున్నాను. మేమేమీ అవోడ్ చేయడం లేదు. పట్టేదారు పాస్ బుక్స్ ఆపండని చెప్పడంలేదు.

శ్రీ డి. చిన మల్లయ్య:- అధ్యక్షా, పాస్‌బుక్ యిస్యూ అయిన తరువాత క్రయ విక్రయాలలో చేర్పులు, తీసివేతలు చేసే అధికారం రెవిన్యూ యిన్స్పెక్టర్సుకు లేదా రెవిన్యూ అధికారులకు కలిగిస్తున్నారు. ఆర్.ఓ.ఆర్. వున్న వారికి పాస్ బుక్ యిస్యూ చేస్తున్నారు. తిరిగి పట్టేదారులు సాక్ష్యాలు కావాలంటే వారి నుండి విపరీతంగా డబ్బు కాజేసి సాక్ష్యాలు యిస్తున్నారు.

మిస్టరు స్పీకరు:- ఆర్.ఓ.ఆర్ రెక్టిఫై చేసుకుంటే, ఎవరెవరు పోసెషన్‌లో వున్నారో, వారి దగ్గరకు వెళ్లే అవసరం పడదు.

శ్రీ డి. చినమల్లయ్య:- ఇంతవరకు ఆర్.ఓ.ఆర్ వున్న వారికి పాస్‌బుక్ యిస్యూ చేయడం జరుగుతుందా? అలా చేయనందువల్ల వారికి సాక్ష్యాలు, అవీ యివీ కావాలంటే వారి నుండి విపరీతంగా డబ్బు కాజేస్తున్నారు.

శ్రీ కె. రాంరెడ్డి:- స్టేటుమెంటురికార్డు చేస్తే ఆర్.ఓ.ఆర్ అవసరం వుండదు.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, రెవిన్యూ అధికారులు విపరీతంగా డబ్బు తీసుకుంటున్నారు. దీని పైన కఠిన చర్యలు తీసుకుంటారా?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:– అధ్యక్షా, మూడు క్లారిఫికేషన్లు అడుగుతున్నాను. ఒకటి – జాగీరు భూములు వున్నాయి. జాగీరుదారులు ఏమి చేశారంటే, ఎవరయితే తరతరాల నుండి సేద్యం చేస్తున్నారో, అటువంటి రైతులకు విక్రయం చేయకుండా, భూములను రిజిస్టర్ చేయకుండా వేరే వారికి రిజిస్టరు చేశారు. ఆ భూముల పైనా సిరుపేద రైతులు, పేదవారు, బలహీన వర్గాల వారు వున్నారు. వారు ఎన్నో సంవత్సరాలుగా సేద్యం చేస్తున్నారు. ఇప్పుడు రికార్డుల ఆఫ్ రైట్సులో ఎవరి పేరున అయితే రిజిస్టరు చేశారో, వారి పేరు వ్రాస్తున్నారు. వారికే పాస్‌బుక్కు యిస్తారు. దీని వల్ల ఎన్నో సంవత్సరాలుగా సేద్యం చేస్తున్నవారు అవహేళనపాలు అవుతున్నారు. ఈ విషయంలో స్పష్టంగా క్లారిఫికేషన్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. రెండు – ఆర్.ఓ.ఆర్. పాస్‌బుక్కు గతంలో రైతులకు యిచ్చారు. అందులో వారి పేర్లు వున్నాయి. కాని క్రొత్తగా యిప్పుడు వాళ్లకిచ్చిన పాసు పుస్తకాలలో వాళ్ల పేర్లను తప్పించి వేరే పేర్లతోపాసుబుక్కు యిస్తున్నారు. ఈ విషయంలో కూడా క్లారిఫికేషను కావాలి. మూడు–మనం పేదలకు యినాం క్రింద భూములను యిచ్చాము. ఆ భూములను కబ్జా లేని వారికి, అమ్మకాలకు యిచ్చినట్లు వ్రాసి, ఎక్కడో హైదరాబాదులో నివసించే వారికి పట్టా సర్టిఫికేట్లు యిచ్చినట్లు, కొన్ని గ్రామాల్లో చేశారు. నిజానికి పేద వారు ఆ భూములపై వున్నారు. వారికి రికార్డుల ఆఫ్ రైట్సులో పేర్లు వస్తున్నాయి. క్లారిఫికేషను స్పష్టంగా చప్పవలసిందిగా కోరుతున్నాను. దీని వల్ల లక్షలాది రూపాయలను యం ఆర్ వోలు లంచంగా తీసుకుంటున్నారు. మీకు కూడా తెలిసే వుండవచ్చు. దీన్ని ఆధారంగా చేసుకొని బహిరంగంగానే లక్షలాది రూపాయలు లంచంగా తీసుకుంటున్నారు. దీన్ని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? స్పష్టమైన క్లారిఫికేషను యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్సరు స్పీకరు:– మీరు అడిగింది జాగీర్ అడ్మినిస్ట్రేషను అబాలేషన్ తరువాత భూములను కాజేసిన విషయం ఒకటి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :– అధ్యక్షా, ఈ విషయంలో మీకు 304 క్రింద కూడా ఎన్నో నోటీసులు యిచ్చాను. ఐలాపూర్‌లో రెండు వేల ఏకరాల భూమికి యిప్పటి వరకు పట్టాలు యివ్వలేదు. తమరు న్యాయం చేకూరుస్తారా? జాగీరు భూములు వేరే వారికి రిజిస్టర్ చేసినవి ఎన్నో వున్నాయి.

శ్రీ కె. రామిరెడ్డి :– యాక్సువల్ పొసెషన్ ఎవరికి దొరుకుతుందో వారందరూ రావలసిందే. యాక్సువల్ పొసెషన్ ఎవరు వుంటే వారి పేర్లు వ్రాయవలసిందే. ఏదయినా లిటిగేషన్ వుంటే కోర్టు ద్వారా తెల్చుకోవాలి. కాస్తు లేనిది వ్రాయడం తప్పు. ఎవరి కాస్తు వుంటే వారి పేరే వ్రాయాలి. లేదా మాకు రిపోర్టు చేస్తే మేము తగు చర్య తీసుకుంటాము.

రెండు – ఆర్ వో ఆర్ టెన్టిల్ వుంటే యివ్వాలన్నప్పుడు యాక్చువల్ సెటిల్‌మెంట్ రికార్డు అయిన తరువాత పాస్‌బుక్ ఎంట్రీ చేస్తాము· లేకపోతే పోసెషన్‌లో చేతులు మారిన తరువాత అంటే, లాభం లేదు· సెటిల్‌మెంట్స్ అమ్మిన వారిది, కొన్న వారిది రికార్డు చేశాక ఆర్ వో ఆర్‌లో వ్రాయడం జరుగుతుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– అమ్మిన వాడు వుండకపోతే?

శ్రీ కె· రామిరెడ్డి :– నూటికి 60, 70 శాతం మనం చేయగలుగుతాము· లిటిగేషన్స్ వుంటే చేయలేము·

మిస్టర్ స్పీకర్ :– రామిరెడ్డి గారూ, ఈజీగా పోవాలంటే 50 – బి క్రింద ట్రాన్సాక్షన్స్ తీసుకున్నప్పుడు, కొన్న వారిది అమ్మిన వారిది కాన్‌సెంట్ తీసుకుంటే ఈజీ అవుతుంది· జాగీర్ అబాలిషన్ తరువాత 51 యాక్టు ప్రకారం, కౌలుదారి చట్టం యాక్టు ప్రకారం ఎల్లయ్య పేరు వుంటుంది· మల్లయ్య కాస్తు లోకి వస్తారు· దాని ప్రకారం ఆర్ వో ఆర్ లోకి వస్తుంది· కాస్తువున్న 51 యాక్టు ఛేంజ్ చేయలేము· 50 – బి కూడా యింప్లిమెంట్ కావాలి· ఎవరయితే కాస్తులో వున్నారో వారికి పట్టా సర్టిఫికేట్ దొరకాలి· ఈ రెండు తప్ప క్లారిఫికేషన్స్ లేవు·

శ్రీ కె· రామిరెడ్డి :– అధ్యక్షా! Prior permission of the Collector was necessary· ఆ తరువాత 50 – బి నోటీసు చేయడం జరిగింది· 50 – బి ప్రకారం అమ్మినా, కొన్నా సెటిల్‌మెంట్ రికార్డు అవుతుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు :– అమ్మిన వాడు విదేశాలకు వెళ్ళాడు· అప్పుడు ఏమి చేయాలి?

మిస్టర్ స్పీకర్ :– అవి కొద్దిగా స్టడీ చేయండి·

00 శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు :– అట్లా కాదు అధ్యక్షా ఉదాహరణకు రాంరెడ్డిగారు మీకు భూమి అమ్మితే, మీరు రాఘవ రెడ్డి గారికి అమ్మితే, వారు నాకు అమ్మితే, నాకు కన్సిడర్ చయ్యడానికి వారు సిద్ధంగా ఉన్నారు· వారు దేశాలలో ఉంటారు· అప్పుడు పాస్‌బుక్ ఎవరికి చెందుతుంది? ఈ విధంగా టోటల్ 90 శాతం వరకూ లిటిగేషన్స్‌లో ఉన్నాయి· హద్దులు కూడా లేవు·

శ్రీ కె· రామిరెడ్డి :– 90 శాతం అన్నది రాంగ్.

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు :– కమీషనర్‌గారే అన్నీ రీసర్వే కాకుండా కాదు అని అన్నారు·

శ్రీ కె· రామిరెడ్డి :– 50 నుంచి 60 శాతం వరకూ రేడీగా ఉన్నాయి· రెండు రకాల ఎంక్వయిరీస్ చూశాము· ఎంక్వయిరీ చేసి ఆర్ హో ఆర్ తయారుచేశాము·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు :– భూమి రాంరెడ్డిగారిది· అయితే వారికి వస్తుందా? భూమిదున్నే వాడికి వస్తుందా? ఎవరికి?

శ్రీ కె· రామిరెడ్డి :– రాంరెడ్డి దున్నితే రాంరెడ్డికే వస్తుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు :– ఓనర్ పేరు, అక్యుపెంట్ పేరు అయితే పాస్‌బుక్ ఎవరికి వస్తుంది?

శ్రీ కె· రామిరెడ్డి :– ప్రొటెక్టెడ్ టెనెంట్ అని ఉండే వారి పేరున వస్తుంది· రికార్డులో ఇనాందారు పేరుంటే వస్తుంది·

శ్రీ సి॥ హెచ్॥ విద్యాసాగరరావు:– ఇనాందారీ వ్యవస్థ ఆంధ్ర ప్రాంతంలో లేదు· తెలంగాణాలోనే ఉంది· తిరిగి వారు వొరబడుతున్నారు· ఎట్లా కన్సిడర్ చేస్తారిప్పుడు? 38–ఇ ఆంధ్రలో లేదు· కేవలం తెలంగాణాలోనే వుంది॥

మిస్టర్ స్పీకర్ :– ఇనాందారీ యాక్ట్ పోయిన తరువాత సువోమోటోగా డేట్ పెట్టారు· ఆ డేట్‌లోగా ఎందుకు తీసుకోరాదు? ఆటోమేటిక్‌గా వోసెషనర్ పట్టాదార్ అవుతాడు· సువోమోటోగా ఎందుకు తీసుకోకూడదు?

శ్రీ కె· రామిరెడ్డి :– దానిని కన్సిడర్ చేస్తాము·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు :– అధ్యక్షా, ఆసక్తితో అడుగుతున్నాను· రాంరెడ్డిగారు పట్టాదార్ అవుతారా, ఎవరు అవుతారు అన్నది· తేలితే సమస్య పరిష్కారం అవుతుంది·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి :– రామిరెడ్డిగారికి, విద్యాసాగర రావు గారికి ఉన్న పంచాయతీకాదిది· ఓనర్ అంటే తాను, తన పాలేర్ల ద్వారా సాగు చేస్తే, దాని గురించి కాదు· అక్యుపెసెంట్ ఎవరు, ఓనర్ ఎవరు అన్నది ఆ డెఫినిషన్ వచ్చినప్పుడు పోతాయి; ఇప్పుడు అది అనవసరం· వారు ఇచ్చిన అర్థరే గొడవగా ఉందంటున్నారు· పాస్‌బుక్స్ ఇవ్వలేదు· అది లేని వారికి అప్పు ఇవ్వరాదని అర్థర్ వేశారు· అటువంటి గొడవ ఉంది· ఈ రోజు నుంచి పాస్‌బుక్‌నే లెక్కల్లోకి తీసుకోవాలనిఅంటే ఎట్లా?

శ్రీ కె· రామిరెడ్డి :– పాస్‌బుక్ ఉన్నవారికి తప్ప అప్పు ఇవ్వరాదని లేదు· ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు· శ్రద్ధ వహిస్తాము·

శ్రీ జె. రత్నాకరరావు :– (బుగ్గారం) వాస్తవంగా గ్రామాలలో జరిగేదేమంటే ఆర్ వా ఆర్ క్రింద డెప్యూటీ తహసిల్దారు గ్రామాలలో 10 రోజులుండి, 15, 20 సంవత్సరాల క్రితం భూమినమ్మితే, అతను సెటిల్‌మెంట్ ఇవ్వలేక పోతే, ఈ ప్రక్క, ఆ ప్రక్కవారి సెటిల్‌మెంట్ ఆధారంగా చేస్తున్నారు. ఇప్పుడు అక్కడ జరిగేది అదే. నా భూమిని ఒక సంవత్సరం లీజుకు ఇస్తే నా పేరుతోనే పాస్‌బుక్ ఇస్తున్నారు లీజు తీసుకున్న అతనికి మాత్రం ఇవ్వడం లేదు. ఇది వాస్తవం..

మిస్టర్ స్పీకర్ :– ఒక సంవత్సరం కాస్తు వుంటే కాస్తుదారు పేరు మీద పాస్‌బుక్ ఇవ్వాలని అంటున్నారు. అంతేగా ?

శ్రీ జె. రత్నాకర రావు :– అట్లా ఇవ్వడం లేదు. పట్టాదారుకు ఇస్తున్నారు.

శ్రీ కె. రామిరెడ్డి :– ఆంధ్రలో కూడా ఉంది. 5 సంవత్సరాలు నిరంతరాయంగా పొసెషన్‌లో ఉంటే ఇవ్వాలని ఉంది.

మిస్టర్ స్పీకర్ :– 5 సంవత్సరాలన్నది వాస్తవమేనా?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :– జాగీర్ అబాలిషన్ యాక్ట్ క్రింద ఆ భూములు పేదలకు పట్టా చెయ్యలేదు. అటువంటి గ్రామాలలో పాస్‌బుక్స్ ఇవ్వరా ? ఎక్కడయితే జాగీర్ అబాలిషన్ యాక్ట్ క్రింద ఏ గ్రామాలలో పట్టాలు ఇవ్వడం జరగలేదో అక్కడ ఆర్ వా ఆర్ క్రింద పాస్‌బుక్స్ ఇస్తారా లేదా చెప్పమనండి.

శ్రీ కె. రామిరెడ్డి :– జాగీర్ అంటే సర్వే చెయ్యాలి. సరే.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :– ఇప్పుడు ఆ గ్రామాలను పిడిచి పెడతారా?

శ్రీ కె. రామిరెడ్డి :– ఎస్.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :– ఆధీనంలో ఉన్న వారికి ఇస్తారా ?

శ్రీ కె. రామిరెడ్డి :– ఎటువంటి ఆధీనం ?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :– సంవత్సరాల కొద్ది ఉన్న వారికి ఇస్తారా ?

మిస్టర్ స్పీకర్ :– సవరణ చేసినా రూల్ క్రింద కొన్ని కన్సిడర్ చెయ్యవచ్చు. సెటిల్‌మెంట్ క్రింద కానీ పొసెషన్ క్రింద కానీ చెయ్యవచ్చు.

శ్రీ కె. రాంరెడ్డి:- తప్పకుండా కన్సిడరేషన్‌లోకి తీసుకుంటాను. విద్యాసాగర రావు గారు చెప్పిన దానికి క్లియర్‌గా ఉంది. 'Provided that after three months from the date of publication of the notification under sub-section (2) of Section 3, in the Andhra Pradesh Gazette, no loan shall be granted by any credit agency to a owner pattadar without the production of the title deed and pass book and to others without the production of their pass books.'

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- 31 అక్టోబరున సర్కులర్ పంపారు.

శ్రీ కె. రామిరెడ్డి :- సర్కులర్ పంపిన మాట అబద్ధం.

మిస్టర్ స్పీకర్ :- ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- 31 అక్టోబరున సర్కులర్ ఇచ్చారు. దానిలో రెండు విషయాలు చెప్పారు. పట్టాదారు పాస్‌బుక్స్ ఒకటే ఇవ్వాలి.

శ్రీ కె. రామిరెడ్డి:- అమెండ్‌మెంట్ 31న వచ్చింది. 1వ తేదీ నవంబరున ఇవ్వాలని సి.ఎం. గారు ఢిల్లీలో ఉంటే మాట్లాడి సంతకం పెట్టించి 1వ తేదీ నవంబరున అయినా తనీసం ఇవ్వాలని తాపత్రయపడి, ఆర్డర్స్ ఇచ్చాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- మంత్రిగారి తాపత్రయానికి ధన్యవాదాలు, కాదనడం లేదు. ఒక రోజు మొదలే మీరు ఇచ్చిన సర్కులర్ – బిల్ కాదు. వచ్చింది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి కమీషనర్, సర్వే సెటిల్‌మెంట్ ఇచ్చారు. దానిలో చెప్పారు. బ్యాంకులకు పాస్‌బుక్స్ లేకుండా లోన్ ఇవ్వరాదని అన్నారు. నాలుగు పట్టేదారు పాస్‌బుక్స్‌లో ఇప్పుడు ఒకటే బుక్ ఇవ్వాలని, భూమిని దున్నే వారికే ఇవ్వాలని చెప్పారు. ఇంకా మిగతావన్నీ ఇవ్వనంత వరకూ ఎవరికీ లోన్‌రాదు. ఎవనీది యాక్యువల్ పొసెషనో, ఎవరు ఓనరో కన్‌ఫ్యూజన్‌గా ఉంది. దానిని క్లియర్ చెయ్యమనండి. సర్కులర్ ఉంది. లేదంటే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మీ ముందు పెడతాము. లేదా ఓపెన్‌గా క్షమాపణ కోరతాము.

మిస్టర్ స్పీకర్:- 50 టి క్రింద వచ్చినా, ఆర్ ఓ ఆర్ క్రింద ఆర్డర్ చేసి తీసుకున్నారు.

Mr. Speaker:- Now, the question is :

"That the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 1993 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 to 9

Mr. Speaker :- There are no amendments to Clauses 2 to 9. Now, the question is :

"That Clauses 2 to 9 do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 9 were added to the Bill.

CLAUSE 10

Mr. Speaker:- For Clause 10 there is one official amendment.

Sri K. Ram Reddy:- Sir, I beg to move:

"For Sub-Clause (5) of Clause 10 substitute the following:

"(5) The title deed issued under sub-section (1) and duly certified by the Mandal Revenue Officers, on such other authority as may be prescribed, shall be the title deed in respect of an owner pattadar and it shall have the same evidentiary value with regard to the title for the purpose of Transfer of Property Act, 1889 as a document registered in accordance with the provisions of the Registration Act, 1908 has, under the Law."

Central Act of 1882.
cental Act 16 of 1908.

Mr. Speaker:- Now, the question is:

" For sub-Clause (5) of Clause 10 substitute the following:

" (5) The title deed issued under sub-section (1) and duly certified by the Mandal Revenue Officers, on such other authority as may be prescribed, shall be the title deed in respect of an owner pattadar and it shall have the same evidentiary value with regard to the title for the purpose of creation of equitable mortgage under the provisions of the Transfer of Property Act, 1882 as a document registered in accordance with the provisions of the Registration Act, 1908 has, under the law."

Central Act 4 of 1882.
Central Act 16 of 1908.

(PAUSE)

The motion was adopted and the amendment was carred.

Mr. Speaker:- Now, the question is:

" That Clause 10, as amended, do stand part of t' Bill."

(PAUSE)

The motion was adopted and Clause 10, as amended, was added to the Bill.

CLAUSES 11 to 17, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker :- There are no amendments to Clauses 11 to 17, Clause 1, Enacting Formula and Long Title.

Now, the question is :

" That Clauses 11 to 17, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and Clauses 11 to 17, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ashoka Gajapathi Raju :- We shall congratulate the Congress Party for mobilising the strength today which was totally absent yesterday.

Mr. Speaker :- I shall now request the Minister for Revenue to move the motion for passing the Bill.

Sri K. Ram Reddy :- Sir, I beg to move :

" That the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 1993 (L.A. Bill No. 16 of 1993) be passed. "

Mr. Speaker :- Motion moved.

The question is :

" That the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 1993 (L.A. Bill No. 16 of 1993) be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

ప్రకటన

27-12-1993 తీసుకొనబోవు బిల్లులు.

Mr. Speaker :- I am to announce to the House that the following Bills will be taken up by the Assembly on Monday, the 27th December, 1993...

(INTERRUPTION)

Just a minute..... I have not announced.....I am going to take up The Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 1993 and 304 also.....

(INTERRUPTION)

1. The Andhra Pradesh Excise (Amendment) Bill, 1993.

2. The Andhra Pradesh Apartments (Promotion of Construction and Ownership) (Amendment) Bill, 1993 and

3. The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1993.

We will now take up the A.P. Electricity Duty (Amendment) Bill, 1993.....

Sri P. Ashoka Gajapathi Raju :- This is totally unfair, Sir, We are not in a mood to do it now.....

(INTERRUPTION)

Mr. Speaker :- A.P. Electricity Duty (Amendment) Bill, 1993 also on Monday... Now 304... Anybody starts?

Sri P. Ashoka Gajapathi Raju:- Even that also we can take up on Monday, Sir...

Mr. Speaker :- The House is adjourned to meet again at 8-30 a.m. on Monday, the 27th December, 1993.

(The House then adjourned at 4.12 p.m. to meet at 8.30 a.m. on Monday, the 27th December, 1993.)

* * *